సంపుటము – VII
వె॰3

28 సెప్టెంబర్, 1996
శనివారము
(శక సం.1918, ఆశ్విన్ 6)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

		పేజి సెం.
1.	సభా కార్యక్రమము వాయిదా తీర్మానం గురించి	231
2.	ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు	231
3.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు	253
4.	సభా కార్యక్రమము	265
5.	ముఖ్యమంత్రిగారి ప్రకటన: టెండర్లు విధానం గురించి	268
6.	సభా కార్యక్రమము	268
7.	రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: జడ్చర్ల వైద్య కళాశాలకు గుర్తింపును ఇవ్వకపోవడాన్ని గూర్చి	274
8.	సభ సమక్షములో ఉంచిన పత్రములు	283
9.	ప్రభుత్వ ప్రతిపాదన:	283
	"1963, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపుల చట్టపు (1963 సం.పు 5వ చట్టపు) మొదటి అనుసూచికకు, ఆ చట్టంలోని 17వ సెక్షను (1) పబ్ సెక్షను ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ చేయ తలపెట్టిన ముసాయిదా సవరణను, ఆ చట్టంలోని 17వ సెక్షను క్రింద ఆవశ్యకమైన విధంగా, ఆమోదమునకై సభా సమక్షములో ఉంచడమైనది".	
10.	కమిటీల నివేదికల సమర్పణ:	284
	1. విశేషాధికారముల కమిటీలు-నివేదికలు (సమర్పించబడినవి)	
	2. అనుసూచి వర్గముల సంక్షేమ కమిటీ నివేదిక (సమర్పించబడినది)	
	3. మహిళా, శిశు సంక్షేమ కమిటీ నివేదిక (సమర్పించబడినది)	

Cont'd.3rd cover

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమిషనరు గారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.

69 1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
		శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.వెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జావందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనిబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఖాజామొయినుద్దిన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారీ
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదవ శాసనసభ

ఎనిమిదవ సమావేశము ఇరవై ఏడో రోజు

శనివారము, 28 సెప్టెంబరు, 1996

(సభ ఉదయం 6.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభా కార్యక్రమము--వాయిదా తీర్మానము గురించి

శ్రీ ఆర్.దామోదరరెడ్డి:- అధ్యక్షా...

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER: Yes, I have received on Adjournment Motion given by S/Sri R.Damodar Reddy, K.R. Suresh Reddy, D. Nagender, M. Kodanda Reddy, P. Purushothama Rao and Y. Kista Reddy relating to the neglected Telangana area development. It has been dis-allowed. The discussion on Backward areas in the State has been already put on Agenda. If time is available, you can discuss then.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి:- సమావేశాలు ఇంక రెండు రోజులే ఉన్నాయి.

MR. SPEAKER:- It is in the Agenda. Please don't waste the time of the House.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- మీరు మాకు ఎస్యూరెన్స్ ఇచ్చారు.

శ్రీ పి. పురుషోత్తమరావు:- 30వ తేదీ కర్ఫ్యూ అని ఉంది. ఇది వస్తుందో, రాదోనని కానీ వేరే ఉద్దేశం లేదు.

MR. SPEAKER: It all depends upon the time available in the House. Today, we have got a lot of Agenda. Besides that, we have constitutional obligation to discuss and complete the Demands. I request all the Members to co-operate with the Chair. All the Demands will be put together for discussion.

ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

251-

రాళ్ళోని చెరువు, పరికల వాగు చెరువులకు మరమ్మతులు

2590- సర్వశ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (పవపర్తి), సి. కృష్ణ యాదవ్ (హిమాయత్‌నగర్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గిరిజన భూములతో సహా మొత్తం 2000 ఎకరాలకు నీటిపారుదలకై 1958 సంవత్సరంలో ఖమ్మం జిల్లాలో పెనుబల్లి మండలంలో రాథోని అనే పేరుగల చెరువును నిర్మించిన విషయం వాస్తవమేనా;

(ఆ) గిరిజన భూములకు నీటిపారుదలకై రాథోని చెరువును నింపేందుకుగాను 1978లో నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి ఎత్తిపోతల పథకాన్ని తలపెట్టిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అదే మండలంలోని పరికల వాగు చెరువుకు 1990-91లో పడిన గండిని పూడ్చందువలన గిరిజన భూములకు ఇక్కట్టు కలుగుచున్నదా;

(ఈ) అయినచో, రాథోని చెరువు, పరికలవాగు చెరువులకు మరమ్మతులను, ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తారా?

చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)

(అ) అవునండి

(ఆ) ఎ.పి.ఎస్.ఐ.డి.సి ఎత్తిపోతల పథకాల ద్వారా చెరువులకు నీరు అందించటానికి 31-1-1978 తేదీ జి.ఓ.ఎం.ఎస్ నెం. 48 ప్రకారం అనుమతి లభించనందున 24-10-1977 తేదీ జి.ఓ.ఎం.ఎస్. నెం.438 ద్వారా ఆమె ఆమోదించినట్లుగా నాగార్జున సాగరు కాల్వ నుండి రతోని చెరువుకు నీరు అందించాలనే ప్రతిపాదనను 2-7-1987 తేదీ జి.ఓ.ఎం.ఎస్. నెం. 211 ద్వారా నిలిపి వేయడం జరిగింది. అయితే, ప్రారంభంలో రతోని చెరువు క్రింద ఉద్దేశించిన ఆదనపు ఆయకట్టును ఆ తర్వాత మూడు ఎత్తిపోతలసాగునీటి పథకాల క్రింద అంటే 1) తాళ్ళపెంట, ఎత్తిపోతల సాగునీటి పథకం 2) కప్పల బంధం ఎత్తిపోతల సాగునీటి పథకం 3) టేకులపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద ప్రతిపాదించటం జరిగింది. 1000 ఎకరాలకు నీటి సరఫరాకు ఉద్దేశించిన టేకులపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకం కొనసాగుతున్నది.

(ఇ, ఈ) రతోని చెరువుకు గండి పడలేదు, 1990-91లో పరికల వాగు చెరువు అడ్డుకట్ట (వైర్) భాగంలో 7 మీటర్ల పొడవున గండి పడింది. ఆయకట్టును రక్షించటానికి తాత్కాలికంగా చుట్టూ గట్టును (రింగ్‌బండ్) ఏర్పాటు చేయడం జరిగింది. రాతితో కట్టిన అడ్డుకట్ట (మేసనర్ వైర్ పోర్షన్) భాగంలో పడిన గండిని పూడ్చడానికి రూ.2.96 లక్షల వ్యయం కాగల అంచనాను మంజూరు చేయటం జరిగింది. టెండర్లను పిలిచిన తరువాత పనిని అప్పగించడమయింది. పనిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, గిరిజన భూములున్నాయి. వాటికి

సంబంధించిన పథకం. ప్రస్తుతం ఈ గిరిజన భూములకు నీరు అందుతోందా? పరికలవాగు చెరువు 1991లో ప్రారంభమయింది. ఇప్పటికి 5 సంవత్సరాలయింది. నిధులు కేటాయించామన్నారు. దీనిని ఎప్పటిలోగా పూర్తి చేసి వినియోగదారులకు నీరు అందచేస్తారు? బీడు భూములకు నీరు ఇచ్చే చర్యలు తీసుకుంటారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ చెరువుకి సంబంధించిన భూములకు 1000 ఎకరాలకు గాను 300 ఎకరాలకు గిరిజన భూములకు సంబంధించి సాగుకు నీరు ఇచ్చే టేకులపల్లి ఎత్తిపోతల పథకం కొనసాగుతోంది. పరికలవాగు చెరువుకు రిపైర్స్ వర్క్ చేసి, రాబోయే సీజన్‌లో, కంపల్సరీగా నీరు ఇవ్వడానికి చర్యలన్నీ తీసుకోవడం జరిగింది.

శ్రీ కోనేరు నాగేశ్వరరావు (కొత్తగూడెం): ఈ రతోని చెరువు నా నియోజకవర్గంలో ఉంది. దీని మీద లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టాలని చాలా సంవత్సరాల నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1989లో సర్వే చేశారు. కానీ ఈ రతోని చెరువుకి లిఫ్ట్ ఇరిగేషన్ వదిలిపెట్టి, రాజకీయంగా ఇతర చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టేందుకు ప్రయత్నం జరుగుతోంది. ఇక్కడ అనేక సంవత్సరాల నుంచి మన మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు వచ్చినప్పుడు కూడా లిఫ్ట్ ఇరిగేషన్ పెడతామని వాగ్దానం చేశారు. మంత్రిగారి సమాధానం సరైంది కాదు. అక్కడ ఆల్‌రెడీ చెరువు ఉంది. 900 ఎకరాల ఆయకట్టు ఉంది. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అయిదారు గ్రామాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. 1983 నుంచి ఇప్పటివరకూ ప్రయత్నం చేస్తున్నా, ఇంతవరకూ ఎటువంటి చర్యా లేదు. దీనిపైన ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో 3 లిఫ్ట్ ఇరిగేషన్స్ శాంక్షన్ చేశారు. అక్కడ రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక వెంటనే శాంక్షన్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఎ.పి.ఐ.డి.సి వారు చెప్పిన ప్రకారం చెరువును నింపి సాగు భూములకు నీరు ఇచ్చే అవకాశం లేక డైరెక్ట్ ఇరిగేషన్ కాకుండా ఎత్తిపోతల పథకం మంజూరు చేశారు. ఈ చెరువు క్రింద ఆయకట్టును కూడా టేకులపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద తెచ్చే ప్రయత్నం చెయ్యడం జరిగింది.

వజ్రకరూర్‌లో వజ్రాల అన్వేషణ

252–

***888– శ్రీ పి. కేశవ్:**– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూర్‌లో అత్యంత విలువైన వజ్రాలు లభ్యమగు విషయం వాస్తవమేనా;

(ఆ) వజ్రాల అన్వేషణకై ఏవైనా విదేశీ సంస్థలు ప్రభుత్వమును అభ్యర్థించినివా; అయినచో, ఆ అన్వేషణ పనివట్ల ఆసక్తి చూపుతున్న విదేశీ సంస్థల పేర్లేమి;

(ఇ) ఆ ప్రాంతంలో లభించే వజ్రాల అంచనా విలువ ఎంత?

ముఖ్యమంత్రి తరపున భారీ నీటిపారుదల శాఖ మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు) :-

(అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) ఇప్పటివరకు అంచనా వేయడం జరుగలేదు.

శ్రీ పి. కేశవ్:- ప్రశ్నకు మంత్రిగారు పూర్తిగా సమాధానం చెప్పలేదు. సంస్థల పేర్లు చెప్పలేదు. వజ్రాల అన్వేషణలో గ్లోబల్ టెండర్స్ పిలిచారు. దాని రెస్పాన్స్ ఎట్లా ఉంది? ఆగస్టు 30న టెండర్స్ క్లోజ్ చేశారు. ఆ వివరాలు చెప్పాలి. ఈ చేపట్టబోయే కార్యక్రమంలో నిరుద్యోగులకు అవకాశం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- 27 కంపెనీల పేర్లు ఉన్నాయి. వాటిలో మెస్సర్స్ సి.ఆర్.ఎ ఎక్స్‌ప్లోరేషన్ ప్రయివేట్ లిమిటెడ్, ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియన్-ఇండియన్ రిసోర్సెస్, మెస్సర్స్ డీపీర్స్, సౌత్ ఆఫ్రికా, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆస్ట్రేలియన్ ట్రిక్యులర్ డైమండ్స్ లిమిటెడ్, వెస్ట్ ఆస్ట్రేలియా, ఇంపీరియల్ గోల్డ్ మైన్ నేషనల్ లిమిటెడ్, ఆస్ట్రేలియా, మెస్సర్ ఆస్టన్ మైనింగ్ ఇండియా లిమిటెడ్, ఆస్ట్రేలియా- ఈవిధంగా చాలా ఉన్నాయి. వీటన్నిటినీ పరిశీలించడానికి ఆగస్టు చివరి వరకూ టైం ఇచ్చాము. ఈ 27 కంపెనీలే కాకుండా ఇంకా వచ్చినవి కూడా తీసుకుని స్క్రూటినీ చేస్తాము. కమిటీని దీని కోసం వేశాము. టర్మ్స్ అండ్ కండిషన్స్ పెట్టాము. ఏరియా లేవయితే ఉన్నాయో, ఎక్కడ దొరుకుతాయో సర్వే చేయడం కోసం ఏరో మాగ్నటిక్‌లో సర్వేకి అధికారాలు ఇవ్వడం జరిగింది.

8.40

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వజ్రాల విషయంలో సంఘాన్ని వేయడం జరిగింది. విశాఖపట్టణంలో పిట్టగడ్డ ప్రాంతంలో కొన్ని విలువైన రత్నాలు దొరికాయని చెప్పడం జరిగింది. ఆ రత్నాలను ఒరిస్సా వ్యాపారస్తులు వచ్చి కొనుక్కుని, వాటిని మద్రాసుకు తీసుకువెళ్ళి, అక్కడ నుంచి అమెరికాలో వున్న ఎగ్జిబిషన్‌లో సుమారు రూ.2 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు అమ్మడం జరిగింది. ఈ రంగురాళ్ళ విషయంలో ఒక ఎం.ఎల్.ఏకు సంబంధం వున్నదని చెప్పడం వలన, జరిగిన అవకతవకలపై మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు ఫ్లోర్ లీడర్స్‌తో కమిటీని వేయడం జరిగింది. విచారణ చేయమన్నారు. ఫ్లోర్ లీడర్స్ ఆ ప్రాంతానికి

వెళ్ళడం జరిగింది. ఆ కమిటీకి ఒక చైర్మన్‌ను కూడా ఇంతవరకు నియమించలేదు. చైర్మన్‌ను వేయకుండా ఎలా విచారణ జరుగుతుంది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా 4,5 సార్లు తీసుకుని రావడం జరిగింది. ఎవ్వరిని అయినా రక్షించడానికి విచారణ చేయడం లేదా? రెండు సంవత్సరాలు అయినా కమిటీ చైర్మన్‌ను నియమించలేదు. ఫ్లోర్ లీడర్స్ అంతా కమిటీలో ఉన్నారు. జి.ఓ కూడా వున్నది. కోట్లాది రూపాయల ఖరీదు గల విలువైన రత్నాలు విదేశాలకు వెళ్లడం జరుగుతున్నది. దానిపైన ఏమి చర్య తీసుకుంటారు? కమిటీ చైర్మన్‌ను అప్పాయింట్ చేస్తారా?

డా. కోడెల శివప్రసాదరావు:- రంగురాళ్ళ గురించి ప్రత్యేకమైన ప్రశ్న రూపంలో వస్తే దానికి సమాధానం చెబుతాను. ఇది వజ్రాలకు సంబంధించినది. దీనికి కావలసిన సమాచారం అడిగితే చెప్పగలను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం) :- అధ్యక్షా, కొన్ని కంపెనీలు ముందుకు వచ్చినట్టు మంత్రిగారు చెప్పడం జరిగింది. మరి ఆ సంస్థలకు అప్పజెప్పడానికి అగ్రిమెంట్లు ఏమయినా కుదిరాయా? ఇంతవరకు లభించిన వజ్రాల విలువ ఎంత అంటే అంచనా కట్టలేదని అంటున్నారు, ఎప్పటిలోగా అంచనా కట్టి సభకు తెలియజేస్తారు?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) :- విశాఖపట్టణం జిల్లా, అరకు, అనంతగిరి, చింతపల్లి, పాడేరు, నర్సీపట్టణం ఏరియాలలో నిన్న రాత్రి రూ.30 లక్షల వ్యాపారం జరిగిందని పేపర్లలో వచ్చింది. దానిని కట్టుదిట్టం చేస్తారా? ఫారెస్ట్ వాళ్ళు మాది అంటున్నారు. మైనింగ్ వాళ్ళు వాళ్ళదని అంటున్నారు. ఈ రంగురాళ్ళు కొనే వ్యాపారస్తులతో విశాఖపట్టణం లాడ్జీలు కిటకిటలాడుతున్నాయి. ప్రతిరోజు కొన్ని కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. దానిని కంట్రోల్ చేస్తారా?

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, నేను ముందుగానే మనవి చేశాను. వజ్రాలకు సంబంధించిన సమాచారం యివ్వడానికి అభ్యంతరం లేదు. రంగురాళ్ళకు సంబంధించి వేరే ప్రశ్న రూపంలో వస్తే సమాధానం చెబుతాను. గౌరవ సభ్యులు రామకృష్ణగారు అడిగారు. ఆగస్టు చివరి వరకు అందరికీ దరఖాస్తులు చేసుకోడానికి అవకాశం వున్నది. దీనికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియలజీ, ఎ.పి.ఎం.డి.సి మేనేజింగ్ డైరెక్టర్, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ రిప్రజెంటేటివ్స్, అదేవిధంగా ఫైనాన్స్ నుంచి ఒక రిప్రజెంటేటివ్, వీరితో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ దరఖాస్తులనన్నిటినీ పరిశీలించి సర్వే చేయడం కోసం వారి సామర్థ్యతను, నిపుణత కనుగొనే వారిని సర్వే చేయడం కోసం అంచనాలు వేయడం జరుగుతుంది. అది ఎంత విలువ అయిన ఖనిజమో అంచనా వేయడం

జరుగుతుంది.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల):– అధ్యక్షా, విశాఖ జిల్లా, పిట్టగడ్డ ప్రాంతం నా నియోజకవర్గంలో ఉన్నది. అక్కడ చాలా వరకు రంగురాళ్ళు దొరికిన మాట వాస్తవం. అన్ని పార్టీలు వివక్షత లేకుండా దోచుకుంటున్నాయి. గౌరవ మంత్రిగారు యాక్షన్ తీసుకునే ప్రయత్నం ఏమయినా చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– రంగురాళ్ళకు, ఇప్పుడు ఇక్కడ వున్న ప్రశ్నకు సంబంధం లేదు. వజ్రాల గురించి ప్రశ్న వున్నది. ఏమయినా వుంటే వజ్రాల గురించి అడగండి. సమాధానం చెబుతారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు, ప్రశ్న దీనికి సంబంధించినది కాదు కాబట్టి వివరాలు ఇవ్వలేమన్నారు. టెక్నికల్‌గా అది కరెక్టే. సమాచారం రాకపోవచ్చు. దీనిమీద కమిటీని వేశారు. ఒకటి, రెండు సమావేశాలు జరిగాయి. తరువాత ఎందుకు జరగలేదంటే దీని మీది రెండుసార్లు చర్చ జరిగింది. కమిటీ చైర్మన్‌ను అప్పాయింట్ చేయలేదన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో వున్న దశలో ఈ ఖనిజ సంపదలో మనకు కోట్ల రూపాయలు పోతున్నట్లు అనుకుంటున్నాము. కనీసం ఆ మేరకు అయినా వారు ముఖ్యమంత్రిగారితో సంప్రదించి ఆ కమిటీని పని చేయించే విషయం చెప్పడానికి అభ్యంతరం లేదు గదా? అందుకని దయచేసి మంత్రిగారు చెప్పాలి.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనను తప్పకుండా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళడం, దానిమీద చర్చ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, సమాచారాన్ని రాబట్టడం కోసం తమరు ఈ అవకాశాన్ని మాకు కల్పిస్తున్నారు. కాకపోతే అడిగిన ప్రశ్నకు మొదటే మంత్రిగారు సమాధానం ఇస్తే సప్లిమెంటరీలు వేసే అవకాశం ఉండదు. విదేశీ సంస్థల పేర్లు అడిగాము. ఆ లిస్ట్ మాకు పంపించండి. అది చెబితే మాకు కూడా ఒక సప్లిమెంటరీ మిగిలేది. మాకు అవకాశాలు కల్పించే ప్రయత్నాలు కానీ, ఆలోచన కానీ ప్రభుత్వానికి వున్నదా? స్థానికులు దీని మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. ఏవో విదేశీ సంస్థలు వస్తాయని, కోట్లాది రూపాయల ఇన్వెస్ట్‌మెంట్ జరుగుతుందని, ఏవో విదేశీ సంస్థలు వస్తాయని, కోట్లాది రూపాయల ఇన్వెస్ట్‌మెంట్ జరుగుతుందని, స్థానికులకు ఉద్యోగాలు వస్తాయని ఆశలు పెట్టుకున్నారు. టెండర్లు ఎప్పటిలోగా ఫైనలైజ్ చేస్తారు? స్థానికులకు అందులో ఏమయినా అవకాశాలు ఉన్నాయా, లేదా?

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, దీనిని సర్వే చేయడం కోసం, ఎక్స్‌ప్లోర్ చేయడానికి ఎస్టిమేషన్స్ ఇచ్చి దరఖాస్తులు పెట్టుకున్నారు. లిస్ట్

కావలసి వస్తే గౌరవ సభ్యులకు ఇవ్వడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఆ దరఖాస్తులను స్క్రూటినీ చేయడం కోసం ఒక కమిటీని వేస్తున్నాము. అందులో ఎవరికి అర్హత వున్నదో, ఎవరికి సామర్థ్యం ఉన్నదో అనేది చూసిన తరువాత వారికే ఇస్తాము. డైమండ్స్ అవేలబుల్ లొకేషన్ కొరకు ఒక ఏజెన్సీకి అప్పజెబితే వాళ్ళు ఏదో మాగ్నటిక్ ద్వారా అంచనా వేస్తారు. అసలు ఎంత మందికి వజ్రాలు దొరుకుతాయి, వాటి విలువ ఎంత, అనేది చేస్తారు? చేసిన తరువాత ఎక్స్‌ప్లోరేషన్ మొదలు అయినప్పుడు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

ముమ్మిడివరంలో ఫిల్టర్ పాయింటుల కేటాయింపు

253-

*3359- సర్వశ్రీ పి.జనార్దన్‌రెడ్డి (ఖైరతాబాద్), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), కె. బాపిరాజు (అత్తిలి), ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్), గాదె వెంకట్‌రెడ్డి (పర్చూరు), కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ), జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్). సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు) ఇ.ప్రతాపరెడ్డి:- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తూర్పుగోదావరి జిల్లాలోని ముమ్మిడివరం మండలంలో 1996 మే నెలలో జరిగిన ఫిల్టర్ పాయింటుల కేటాయింపులో పెద్దయెత్తున అవకతవకలు, అవినీతి చోటుచేసుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్య ఏమి?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు)

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు 'లేదు', 'తావు లేదు' అన్నారు. ముమ్మిడివరం మండలంలోని సన్నకారు, చిన్నకారు రైతులకు డి.ఆర్.డి.ఎ ప్రోగ్రాం ద్వారా 1995-96వ సంవత్సరంలో ఫిల్టర్ పాయింట్లు ఏమయినా లబ్ధిదారులకు మంజూరు అయ్యాయా? మంజూరు అయితే ఎంత మందికి అయ్యాయి? డి.ఆర్.డి.ఎ మంజూరు చేసిన వాళ్ళకే లభించిందా? లేక వేరే వాళ్ళకు కూడా యివ్వడం జరిగిందా?

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రశ్న చూస్తే తెలుస్తుంది. 1996వ సంవత్సరం మే నెలలో తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం మండలంలో ఫిల్టర్ పాయింట్లు కేటాయింపు జరిగినప్పుడు పెద్ద ఎత్తున అవకతవకలు జరిగి అవినీతి చోటు చేసుకున్న విషయం నిజమేనా అంటే లేదు అనడం జరిగింది. ఇప్పుడు గౌరవ

సభ్యులు 1995-96వ సంవత్సరం అని అడిగారు. 1995-96వ సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం మండలంలో 301 ఫిల్టర్ పాయింట్లు మంజూరు అయ్యాయి. జిల్లాకు 2,141 ఫిల్టర్ పాయింట్లు శాంక్షన్ అయ్యాయి. ఇవి పూర్తి చేయడం జరిగింది.

ఉ.8.50

శ్రీ పి.జనార్దనరెడ్డి:- డి ఆర్ డి ఎ కింద ఎవరికి అయితే శాంక్షన్ ఇచ్చారో, మండల పరిషత్తు వారు వారికే యిచ్చారా? లేక వేరే లబ్ధిదారులకు ఇచ్చారా? పేర్లు మార్చారా?

శ్రీ కె. విద్యాధరరావు:- నా దగ్గర ఆ సమాచారము లేదు. తెలియదు. తెలుసుకుని చెపుతాను. కంప్లయింట్సు కూడా లేవు డి ఆర్ డి ఎ వారు శాంక్షన్ చేశారు. ఎం.డి.ఓ ప్రతిపాదన చేశారు; డి ఆర్ డి ఎ వారు శాంక్షన్ చేయడం జరిగింది, పేమెంటు చేసేటప్పుడు ఫిల్టర్ పాయింటు చోట బెనిఫిషరిని నిలబెట్టి ఫొటో తీసి పంపడం జరుగుతుంది. దాన్ని బట్టి చేయడం జరుగుతుంది. ఎం.డి.ఓ ఎవరిని అయితే సెలెక్షన్ చేశారో వాటిని శాంక్షన్ చేయడం జరిగింది. ఇంతవరకు రిటెన్ కంప్లయింట్సు రాలేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- దీంట్లో మెయిన్ అలిగేషన్ ఏమిటంటే, డి.ఆర్.డి.ఎ కింద ఫిల్టర్ పాయింట్సు వారికి యిచ్చారు అంటే, భాగ్యవంతులకు, పెద్దపెద్దవారికి యిచ్చారు. గోల్‌మాల్ చేశారని అలిగేషన్. రెండవది- ఏది అయితే ఫిక్సుడు ఎమౌంటు కాకుండా ఎక్కువ ఎమౌంటు, ఎక్కువ ధరకు డి.ఆర్.డి.ఎలో కేటాయించి వారు పంచుకున్నారు అని అందరు అనుకుంటున్నారు; నేను చూడలేదు చెప్పడానికి. బాగా పేపర్లో పబ్లిష్ అయింది. ఎంక్వయిరీ చేయడం జరిగింది. మండలానికి సంబంధించినంత వరకు రాజకీయ నాయకులు గాని, అధికారులు గానీ కుమ్మక్కు అయి చేశారు అని అభియోగం వున్నది. ప్రభుత్వం సమాధానం చెప్పాలి?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇందాక తమ ద్వారా మనవి చేశాను. The selection of beneficiaries is made by the MDOs and the MPP is also aware of it. వారు సెలక్టు చేశాక, అప్రూవ్ చేసి, మంజూరు చేశాక, మళ్లీ డ్రిల్లింగు చేసిన తరువాత మళ్లీ ఎం.డి.ఓ ఆఫీసుకు వస్తుంది. డ్రిల్లింగు చేశాక పేమెంటు చేయడం జరుగుతుంది. ఫిల్టర్ పాయింటు దగ్గర బెనిఫిషరీస్ యొక్క ఫొటోగ్రాఫ్ తీయడం, అది పంపించడం జరుగుతుంది. రెండవది- దానికి మెటీరియల్ అవసరం వుంటుంది. మెటీరియల్ సప్లయర్‌కు పేమెంటు జరుగుతుంది. డ్రిల్లింగు కాస్టు 4,344 రూపాయలు అవుతుంది. ఇది బెనిఫిషరీ పెట్టుకోవాలి. 4000 రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. If you want sir, I will give material. The cost of which is directly given to the suppliers.

So, there is no scope for any mis-appropriation or any excess money being paid. ఎందుకంటే లేబరు కంపొనెంటు యిందులో చాలా తక్కువగా వున్నది.

MSB Class 3Q 100 MM normal diameter as per ISI length of 3 meters approximately in three pieces. 9 Meters length medium quality 4.55 MM wall thickness ISI mark.

మొత్తం 9 మీటర్లు. 246 రూపాయల చొప్పున మీటరుకు అయితే మొత్తం రూపాయలు 2214 అవుతుంది; యిది మెటీరియల్ సప్లయర్‌కు యివ్వడం జరిగింది. ఫిల్టర్ పాయింటు 4.5 మీటర్లు లెంత్, 4 ఇంచ్‌ల కవ్‌లింగ్, 5 మీటర్లు; ఒక మీటరుకు 148 చొప్పున మొత్తం 748 రూపాయలు అవుతున్నది. Material is given to them. డ్రిల్లింగు అయ్యాక మండల ఇంజనీరింగు ఆఫీసర్ చూసిన తరువాత యివ్వడం జరుగుతుంది. ఏదైనా అవకతవకలు జరిగి వుంటుకుంటే, ప్రజా ప్రతినిధులు వున్నారు; అన్ని పార్టీల నుండి ఎన్నికై ఉన్నారు. ముమ్మిడి వరం పంచాయతీలో, మా జిల్లాపరిషత్తులోనూ ఉన్నారు. డి.ఆర్.డి.ఎ మీటింగ్సు జరిగాయి. కంప్లయింట్సు లేవు. మా దృష్టికి రాలేదు. స్పెసిఫిక్ గా వస్తే we will take action. There is nothing to hide.

ఫిల్టర్ పాయింట్స్‌కు సంబంధించి ఇందులో కుంభకోణం ఏమీ లేదు; because crores of Rupees is not involved.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెద్దకూరపాడు):– ఒరిజినల్ ఎలాటీస్–బెనిఫిషరీస్ ఒకరేనా? ఎలాట్‌మెంటు ప్రాసెస్ జరుగుతుంది. ప్రాసెస్‌లో ఎక్సెస్ అయిందని మా కంప్లయింటు. వాటి మీద ఎంక్వయిరీ జరిపిస్తారా?

మిస్టర్ స్పీకర్:– డిటెయిల్స్ పంపించండి?

శ్రీ కె. విద్యాధరరావు:– వారికి ఆ అనుమానం ఉంది. మంజూరిలో జరిగాయని అడిగారు. I am not against it. You give me details. I will take action. పత్రికల్లో వచ్చాయని అన్నీ నిజమనుకుని వ్రాస్తే ఎలా? ఎవరు అయితే పత్రిక చూపించి ఆరోపణ చేశారో, వారే అన్యాయం, అక్రమంగా పత్రికలు వ్రాశాయని మా వెంకటరెడ్డిగారు ఆ ప్రతికను బేసిస్ చేసుకుని అనడం జరిగింది.

MR. SPEAKER: Let us not go into those.

SRI KANNA LAKSHMINARAYANA: Issue is raised: ఎవరు అయితే అన్యాయంగా, అక్రమంగా ఆరోపించారు అని అన్నారు కాని, మీరు ఆరోజు ప్రతిపక్షంలో వుండి, అన్యాయంగా. అక్రమంగా స్టోరీలు అల్లారు బాగానే ఉంది. ఈ రోజు పత్రికల్లో వచ్చింది. చేతనైతే ఎంక్వయిరీ చేయించి ప్రూవ్ చేయించండి?

శ్రీ కె.విద్యాధరరావు:- చేతనయ్యేది ఏమి వుంది? ఆది కూడా మీకు చేత కాలేదు కాబట్టి మమ్మల్ని అడుగుతున్నారు. ఎంక్వయిరీ చేయిస్తాము; పంపించండి.

MR. SPEAKER: Members seemed to have not been conscious of time.

శ్రీ పి.జనార్దనరెడ్డి:- మా ప్రశ్న చాలా క్లియర్ కట్‌గా ఉన్నది. తూర్పుగోదావరి జిల్లాలోని ముమ్మిడివరం మండలంలో 1996 మే నెలలో జరిగిన ఫిల్టర్ పాయింటుల కేటాయింపులో పెద్దయెత్తున అవకతవకలు, అవినీతి చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా? మేము అడిగిందే కూడా అదే. డి.ఆర్.డి.ఎం బెనిఫిషరీస్ ఎవరు అయితే వున్నారో వారిని కాదని మండల్ డెవలప్‌మెంటు ఆఫీసర్ వేరే వారికి యిచ్చారని చెపుతున్నాము. దాంట్లో అవకతవకలు జరిగాయి. ఎంక్వయిరీ వేయండి. సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేయండి. నిజమా లేదా బయటపడుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఇంతకుముందే చెప్పాను. మా జనార్దనరెడ్డి గారికి జుడిషియల్ ఎంక్వయిరీ అనే పదం ఎప్పుడూ నోట్లోనే వుంటుంది అనుకుంటాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- మంత్రిగారి మైండ్ ఇక్కడ పనిచేయడం లేదు.

SRI K.VIDYADHARA RAO: Enquiry is made by the Collector. I also said that no such thing had taken place. 1996లో యిచ్చినవి క్యారీ ఆన్ చేయడం జరిగింది.

శ్రీ పి.జనార్దనరెడ్డి:- మీకు పంపించాను (స్పీకరు గారికి పంపించారు.) ఇదివరకు మీరు వైట్ పేపరు చూపించి జి.ఓ అనేవారు- ఇక్కడ కూర్చుని.

అన్నవరం స్పిన్నింగ్ మిల్లు మూసివేత

255-

***2244- సర్వశ్రీ సిహెచ్.రామచంద్రారెడ్డి (వాయల్పాడు), జి.వీరశివారెడ్డి (కమలాపురం), జి.విజయ రామారావు(గజ్వేల్)-** ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) అన్నవరంలో స్పిన్నింగ్ మిల్లును శాశ్వతంగా మూసివేయమని పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ మండలి సిఫారసు చేసినదా;

(ఆ) మిల్లు పునరుద్ధరణకై వడ్డీలేని ఋణాలను పొందడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనందున, కో-ప్రమోటర్ తప్పుకున్నందు వలన దానిని మూసివేయమని మండలి సిఫారసు చేసినదా;

(ఇ) అయినచో, ఆ మిల్లును తెరచుటకు ప్రభుత్వం తీసుకొనదలచిన చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్) (అ) అవునండి.

(ఆ) అవునండి. ఈ యూనిటుకు ఆర్థికపరంగా స్వయంపోషకత్వం లేకపోవడం వల్లనే ఆవిధంగా సిఫారసు చేయడమయింది.

(ఇ) ఇది ఒక ప్రయివేటు మిల్లు. మేనేజిమెంటు బి.ఐ.ఎఫ్.ఆర్ నియమించిన ఆపరేటింగు ఏజెన్సీ పునరావాసం కోసం ప్రతిపాదనలను తయారు చేయవలసి ఉన్నది.

శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం):- కొన్ని వందల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఈ మిల్లును మూసివేస్తే వారు అంతా వీధినపడిపోతారు. అక్కడ పనిచేసే వారికి ఏదైనా ఆల్టర్‌నేటివ్ ఫదుపాయం యాజమాన్యం చేత కల్పించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- దీనిని బి.ఐ.ఎఫ్.ఆర్ క్లోజ్ చేయాలని ఫైనల్‌గా చెప్పడం జరిగింది. దీంట్లో 127 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దీనిని రివైజ్ చేయడానికి ఎలాంటి అవకాశం లేదు దానిపై అప్పీలుకు కూడా ఎవరూ వెళ్ళలేదు. కనుక హైకోర్టు లిక్విడేటరును ఎప్పాయింటు చేసింది. లిక్విడేటరు ద్వారా క్లోజ్ చేయడం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ఉ. 9.00

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) :- అధ్యక్షా, నెల్లూరులో కూడా ఒక కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ వున్నది. దానికి తగినంత వర్కింగ్ క్యాపిటల్ లేక, ఇంకో విధంగా పాత మిషనరీ రినోవేట్ చేయడానికి డబ్బు లేక మూత వేసే పరిస్థితి వున్నది. అది మూత వేయడం జరిగితే అక్కడున్న కార్మికులంతా ఉపాధి కోల్పోతారు. స్పిన్నింగ్ మిల్లుకు కావలసిన స్థలం గాకుండా ఇంకా ఎక్కువ ఖాళీ స్థలం ఉన్నది. కాబట్టి దానికి గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చి బహిరంగ వేలం వేస్తే రూ. 2 కోట్ల వరకు వస్తుందని, ఆ డబ్బుతో ఫ్యాక్టరీకి కావలసిన లేటెస్ట్ మిషనరీ తెచ్చుకొని ఫ్యాక్టరీని నడుపుకొనేందుకు అవకాశం వుంటుందని కార్మికులంతా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అందుచేత ప్రభుత్వం ఆ ప్రతిపాదనను అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నదా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, మొత్తం రూ. 97 లక్షలు రివైవ్‌కు కావాలని మొదట్లో అనుకున్నారు. ఆ రూ.97 లక్షలు రాజీవ్ అనే వ్యక్తి తీసుకువస్తానని చెప్పారు. ఆ తరువాత కాకతీయ టెక్స్‌టైల్స్ వాళ్ళు రూ.50 లక్షలు పెట్టి తీసుకుంటామని మొదట్లో పెట్టడం, మరి దేనివలననో ప్యాకేజీ ఇవ్వకుండా వెనక్కుపోవడం వలన చివరగా బి.ఐ.ఎఫ్.ఆర్‌లో మూడుసార్లు హియరింగ్ జరిగిన తరువాత వారు ముందుకు రాని కారణం చేత ఫైనల్‌గా

26-12-95 నాడు మిల్లు మూసివేతకు చెప్పారు. బి.ఐ.ఎఫ్.ఆర్ రిజిస్ట్రార్ దానిని 3-1-96న హైకోర్టు ఒపీనియన్‌కు పంపించడం జరిగింది. కానీ ఎలాంటి ప్రపోజల్స్ రాని కారణంగా చాలాసార్లు హియరింగ్‌కు వేసిన తరువాతనే, చాలా అవకాశాలు ఇచ్చిన తరువాతనే దీనిని రివైవ్ చేయడానికి అవకాశం లేదని నిర్ణయం తీసుకున్నారు. 1990వ సంవత్సరంలోనే రూ. 1 కోటి, 96 లక్షలు ఎక్యూమిలేటెడ్ లాసెస్ వున్నాయి. ఇప్పటికి రూ. 4 కోట్లో లేదా రూ. 5 కోట్లకు వచ్చిందని అంటున్నారు. ఇది ప్రయివేట్ ఫ్యాక్టరీ. కనుక ఎలాంటి స్కోప్ లేదనే ఉద్దేశంతో బి.ఐ.ఎఫ్.ఆర్ ఒపీనియన్ ఇచ్చింది. ఆ తరువాత ఎవరు ముందుకు రాని కారణంగానే హైకోర్టు లిక్విడేటర్ పరిధిలోకి వచ్చిందని చెప్పడం జరిగింది. ప్రపోజల్స్ అన్నీ వాళ్ళ దగ్గర వుంటాయి. ఫైనల్ డెసిషన్ కోర్టు వారు తీసుకుంటారు.

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ):- అధ్యక్షా, ఇది ప్రయివేట్ మిల్లు. అందుచేత అక్కడి భూమి అమ్మితే రూ. 2 కోట్లు రాదు. మహా ఉంటే ఎకరం రూ.10,000లు లేదా రూ.15,000లు వుంటుంది తప్ప అంతకంటే ఎక్కువ వుండదు. ఇది ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అప్పు వున్నందున, ఫైనాన్స్ కార్పొరేషన్ వాళ్ళు దీనిని హండోవర్ చేసుకున్న తరువాత శ్రద్ధ తీసుకుని అక్కడ సరైన కాపలా పెట్టకపోవడం వలన మూడు మిషన్లు ఎత్తుకుపోవడం జరిగింది. అందచేత ఎవరయినా కొనడానికి వచ్చినా దాని పరిస్థితి చూసి వెనక్కుపోతున్నారు. కనీసం అక్కడి కార్మికులకు ఉద్యోగం ఇచ్చే కండిషన్‌లో ఎవ్వరయినా ప్రయివేట్ వ్యక్తులు మిల్లును కొంటామంటే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, వ్యవహారం ప్రభుత్వానిది కాదు. ఇంతకంటే దీనికి స్కోప్ లేదని, మూసివేయమని క్లియర్‌గా బి.ఐ.ఎఫ్.ఆర్ చెప్పింది. అయితే హైకోర్టు లిక్విడేటర్స్ వాళ్ళు కొద్దిగా దానిపైన చర్య తీసుకోవాలి. దానికి తగ్గట్టుగా మనకు మనంగా అక్కడ దూరి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కొన్ని ఇచ్చాయి. వాస్తవమే. వారికి అడ్వకేట్‌ను ఎప్పాయింట్ చేశారు.

మిస్టర్ స్పీకర్:- ఈ స్పిన్నింగ్ మిల్లు మా నియోజకవర్గంలో వున్నది.

Dr. G. VIJAYARAMA RAO (Gajwel):- Now the industry is under sick. The BIFR has rejected it. Now, a number of workers are there. What is the compensation being paid to these workers?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, అన్నవరంలోని స్పిన్నింగ్ మిల్లు ముఖ్యంగా తమరి నియోజకవర్గంలో వున్నదని చెప్పడం జరిగింది. కనీసం అక్కడన్నా కార్మికులకు అన్యాయం కలుగకుండా చూడాలని మంత్రిగారికి

మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ ప్రశ్న అసెంబ్లీలో వచ్చింది. తమరు స్పీకర్‌గా వున్నారు. అందుచేత ఏదన్నా న్యాయం జరుగుతుందేమోనని వాళ్లు టి.వి.లో ఎంతో ఆశతో చూస్తూ వుంటారు. ఈ కర్మాగారంలో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు? ఈ మిల్లు మూతపడ్డ దగ్గర నుంచీ వాళ్లు నిరుద్యోగులుగా వున్నారు. ఇప్పుడి పరిస్థితులలో వాళ్లు ఎక్కడికి వెళ్లినా ఉద్యోగము దొరకని పరిస్థితి వున్నది. వారికి ఎక్కడయినా వేరే ఫ్యాక్టరీలలో ఉద్యోగం యిప్పించగలుగుతారా? మరి కార్మికుల దగ్గర నుంచి వసూలు చేసిన ప్రావిడెంట్ ఫండ్‌ను యాజమాన్యం ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో డిపాజిట్ చేసిందా, లేదారు మరి వారి ప్రావిడెంట్ ఫండ్ ఎంత డిపాజిట్ అయింది? మ్యానేజ్‌మెంట్ మిస్‌యూజ్ చేసిందని చెబుతున్న విషయం వాస్తవమేనా?

శ్రీ ఎం. ఎ. గఫూర్ (కర్నూలు) :- అధ్యక్షా, ఇప్పుడు జవాబు పరస్పర వైరుధ్యంగా వున్నది. ఇప్పుడు బి ఈ ఎఫ్ ఆర్ లిక్విడేషన్ రెకమెండ్ చేసిందని పైన చెబుతున్నారు. తరువాత 'సి'లో బి. ఐ. ఎఫ్. ఆర్ నియమించిన ఆపరేట్ ఏజెన్సీ పునరావాసం కోసం ప్రతిపాదన తయారు చేయవలసి వున్నది. అంటే లిక్విడేషన్ ఒకసారి రెకమెండ్ అయిన తరువాత ఆపరేటింగ్ ఏజెన్సీ మరల ప్యాకేజ్ తయారు చేసే ప్రశ్న ఎక్కడి నుంచి వస్తుంది? అది క్లారిఫై చేయాలి. ఇప్పుడు ఒక ఇండస్ట్రీ పెడితే గవర్నమెంట్ కొన్ని రాయితీలు ఇస్తుంది. తరువాత వర్కర్స్ అప్పాయింట్ అవుతారు. అలాంటప్పుడు ఇండస్ట్రీ క్లోజ్ అయితే వర్కర్స్ వీధిపాలు అవుతారు. కాబట్టి ఈ ప్యాకేజ్ తయారు చేయడం కోసం గవర్నమెంట్ శ్రద్ధ తీసుకోవాలి. బి. ఐ. ఎఫ్. ఆర్ మీద మాట విసరడం చాలా సులభం. బి. ఐ. ఎఫ్. ఆర్ ఏమి చేస్తుంది? ఎవరు ముందుకు రాలేదని వైండప్ చేస్తుంది. అదేనా ప్రభుత్వం బాధ్యత? గవర్నమెంట్‌కు ఇండస్ట్రీ కావాలి. ఆ ఇండస్ట్రీ వలన ఒక ఏరియా డెవలప్ అవుతుంది. కాబట్టి ప్యాకేజ్ తయారు చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకొంటుందా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఈ మిల్లులో 127 మంది కార్మికులు పనిచేస్తున్నారు. 1982వ సంవత్సరంలో మిల్లు కట్టారు. 1987వ సంవత్సరంలో ప్రొడక్షన్‌కు వచ్చి, 199వ సంవత్సరంలో సిక్ అయిపోయింది. రెండు సంవత్సరములు మాత్రమే పనిచేయడం, తరువాత సిక్ అవడం జరిగింది. సిక్ అయిన తరువాత బి ఐ ఎఫ్ ఆర్ ఇండస్ట్రియల్ రీ కన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను వాళ్లు ఫ్యూడల్ ఏజెన్సీగా పెట్టి ఏమయినా దీనిని రివైవ్ చేయడానికి అవకాశాలు వున్నాయా అనేది పరిశీలించమని చెపారు. ఆ తరువాతనే వాళ్లంతా రెకమెండేషన్స్ చేశారు. స్కోప్ లేదని చెప్పారు. అడ్వటైజ్ చేశారు. ఎంతో మంది తోటి నెగోషియేషన్స్ చేశారు. ఫైనల్‌గా ఇది రివైవ్ కావడానికి అవకాశం లేదని చెప్పిన తరువాతనే బి ఐ ఎఫ్ ఆర్ రిజిస్ట్రార్ దీనిని నోటిఫై చేశారు. దీనిని వైండప్ చేయమని చెప్పారు. అందుచేత ఆ విధంగా చేయడం జరిగింది. ఇది

ప్రయివేట్ ఫ్యాక్టరీ. మరి దీనిలో ప్రభుత్వం పాత్ర ఏమిటని జనార్దనరెడ్డిగారు అడిగారు. కార్మికుల పి. ఎఫ్. కానీ, ఇంకా ఇతర బెనిఫిట్స్ ఏమయినా వున్నట్లయితే వాటినన్నిటిని జాగ్రత్త చేసుకోవడం జరుగుతుంది. లేబర్ డిపార్ట్‌మెంట్ వారిని కోరుతాము. అదేవిధంగా హైకోర్టు లిక్విడేటర్ పర్‌వ్యూలోకి వచ్చింది ,గనుక ఈ కేస్ కూడా వారు తీసుకొంటారని, అది డిస్‌పోస్ చేసేటప్పుడు వర్కర్స్ ఇంటరెస్ట్ ఎక్కడా దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొంటారని తెలియజేస్తున్నాను.

మల్లేపల్లి గ్రామంలోని జాగీరు భూమి అమ్మకం

256

★ 3234 - శ్రీ జి. విజయరామారావు, శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), శ్రీ ఎ. జె.వి.బి. మహేశ్వరరావు, శ్రీమతి కె. ప్రతిభాభారతి (అల్లవరం), శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి), రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) హైదరాబాద్ నగరంలోని గోల్కొండ మండలంలోగల మల్లేపల్లి గ్రామంలో 990 ఎకరాల విస్తీర్ణంగల భూమి గతంలో జాగీరు గ్రామంగా ఉన్నదా;

(ఆ) ఆ భూమిలో 660 ఎకరాలు, హైదరాబాద్ సైన్యం ఆధీనం నుండి ఆ తరువాత కంటోనెటుకు బదిలీ చేయబడి, ఆ పిమ్మట 1951లో హైదరాబాద్ కలెక్టర్ ఆధీనంలోకి వచ్చినదా;

(ఇ) జాగీరు భూముల అమ్మకంపై ఆంక్షలు విధిస్తూ 1956లో ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీచేసినదా;

(ఈ) ఆ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ జాగీర్దార్ వారసులు ఆ భూమిలో కొంత భాగాన్ని అమ్మివేయగా, కొంత భూమిని దురాక్రమణదారులు ఆక్రమించుకున్నారా;

(ఉ) ఇప్పుడు, ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలెవ్వి?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- (అ) అవునండి. (ఆ) అవునండీ.

శ్రీ జి. విజయరామారావు :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 1358 ఫసలీ చట్టం ప్రకారం ఈ జాగీరు భూములను అమ్మడంకానీ, అన్యాక్రాంతం చేయడంకానీ, కౌలుకు ఇవ్వడం కానీ, చట్టవిరుద్ధం, చట్టప్రకారం నేరం. అయితే ఇది నిన్న, ఇవాళ జరిగిన కుంభకోణంకాదు. 1950వ సంవత్సరం నుంచీ కంటిన్యుయెస్‌గా జరుగుతున్నది. ప్రభుత్వానికి ఈ వ్యవహారం అంతా తెలుసు. ఏ సందర్భంలో కూడా ఈ భూ ఆక్రమణను కానీ, భూములు అమ్మడం కానీ ఆపలేదు.

అయితే ఇప్పుడు ఈ ప్రశ్నకు సమాధానంగా హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులోనూ, హైకోర్టులోనూ పెక్కు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పడం జరిగింది. ఒక ప్రక్కన ఏమో 1950 తరువాత నుండి వారసులు చట్టం ప్రకారం అమ్ముకొంటూ ఉన్నారు. మరొక ప్రక్కన ఏమో 46 సంవత్సరాల నుండి కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. కోర్టుల్లో ఎంతకాలం కేసులు రన్ అవుతాయి? మిగిలిన భూముల విషయమై ప్రభుత్వం ఏమి చేయబోతున్నది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఇది నవాబ్ మఖ్‌బూబ్ అలీ అనే జాగీర్‌దారునికి సంబంధించిన భూమి. అందుకు సంబంధించిన భూములన్నీ మల్లేపల్లి, మసాబ్ ట్యాంకు లోపలి మొత్తం ఏరియా మొదట్లో జాగీర్‌దార్ భూములుగా ఉండేవి. ఆ తరువాత నవాబ్ తన యొక్క ఆర్మీ కొరకు, కంటోన్మెంట్‌కు ల్యాండ్ షిఫ్ట్ చేశారు, మిగతా 330 ఎకరాలు మాత్రం అదేవిధంగా ఉండిపోయింది. ఈ 330 ఎకరాల్లో మళ్ళీ 1949లో ఒక 153 ఎకరాలు మాత్రం అదేవిధంగా ఉండిపోయింది. ఈ 330 ఎకరాల్లో మళ్ళీ 1949లో ఒక 153 ఎకరాలు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డుకు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఇప్పుడు విజయనగరకాలనీ, మిగతా కాలనీలు రావడం జరింది. అదేవిధంగా మనం కొంత ల్యాండ్స్‌ను గవర్నమెంట్ పాలిటెక్నిక్‌కల్‌కు, స్కూలు, గవర్నమెంట్ బిల్డింగ్స్‌కు అలాట్ చేయడం జరిగింది. అవి పోగా, మిగతా భూములకు సంబంధించి 17 కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఆ కేసులన్నీ ఇప్పుడు హియరింగ్ స్టేజ్‌లో ఉన్నాయి. వాటన్నింటిని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ వర్‌ష్యూ చేస్తున్నారని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి వై.సీతాదేవి:- అధ్యక్షా, వారు చెప్పిన సమాధానానికి రెండు, మూడు చిన్న చిన్న క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. మొట్టమొదట ఈ ల్యాండ్‌కు సంబంధించే రికార్డ్స్ ఉన్నాయా? సర్వే నంబర్ 162లో ఆక్రమణ జరిగిందని చెబుతున్నారు. కాకపోతే, డావెన్స్ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ద్వారా తెలిసింది ఏమిటంటే, There are no such survey Nos.

మల్లేపల్లిలో సర్వే నంబర్ 68 మాత్రమే ఉందని చెబుతున్నారు. అది వాస్తవమా కాదా? రెండవది, ఇప్పుడు పెండింగ్‌లో వున్న కేసుల్లో ఎన్ని ఎకరాలు క్లెయిమ్ చేశారు? కోర్టు ఆ కేసుల్ని డిస్మిస్ చేసిందా, లేదా? గవర్నమెంట్ యాక్షన్ తీసుకోకపోవడం వల్ల ఆక్రమలు ఎక్కువ అవుతున్నాయి. అసలు వాటికి సంబంధించి రికార్డ్స్ ఎస్టాబ్లిష్ అయ్యాయా లేదా? రికార్డ్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా? లేదా? ఎన్‌క్రోచర్స్ దగ్గర నుండి వాల్యూ కట్టి డబ్బులు తీసుకోవడానికి చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా; సీతాదావిగారు చెప్పినట్లు సర్వే నంబర్స్‌లో కొంత కన్‌ఫ్యూజ్ ఉన్న మాట వాస్తవమే. వాస్తవమానికి చెప్పాలంటే

రికార్డ్స్ అన్నీ గందరగోళంగా ఉన్నాయి. నిన్నటి నుండి నేను చాలా కనెక్టడ్ రికార్డ్స్ చూశాను. రికార్డుల్లో కొన్ని పొరపాట్లు ఉన్నాయి. అధ్వీవాస్తవమే. కొంత ల్యాండ్ పూర్తిగా గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్‌కే అలాట్ చేయడం జరిగింది. అప్పుడు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డుకు ఇచ్చిన 153 ఎకరాల్లోనే ఇప్పుడు విజయనగర్ కాలనీలో హౌసింగ్ బోర్డు కాలనీ, ఐ.టి.ఐ.బిల్డింగ్స్, సైఫాబాద్ కాలనీ, పోలీసు క్వార్టర్స్, పాలిటెక్నిక్ కాలేజీలకు ఈ ల్యాండ్ నుండే ఇవ్వడం జరిగిందని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను. ఇప్పుడు ఓపెన్ ఏరియా పెద్దగా లేదు. ప్రస్తుతం 17 కేసులున్నాయి. అయితే ఈ వ్యవహారమం ఒక రోజులో జరిగింది కాదు 100 సంవత్సరాల నుంచి జరుగుతున్న వ్యవహారం కాబట్టి రికార్డ్స్ సరిగా మెయిన్‌టెయిన్ చేయలేదు. ఎప్పుడయితే జాగీర్దారు అబాలిషన్ యాక్ట్ వచ్చిందో అప్పుడు ట్రాన్స్‌ఫర్ ఆఫ్ రికార్డ్స్ సరిగా జరగలేదు. కొన్ని రికార్డ్స్ మాత్రమే మన వాళ్ళు చూశారు. ఉన్న కాడికి కేసుల్ని డివైండ్ చేయడం జరిగింది.

శ్రీ సి.హెచ్.విఠల్ రెడ్డి:- అధ్యక్షా, జాగీర్దారు రద్దు చట్టం ప్రకారం ఈ భూమిని ప్రభుత్వం అధీనంలోకి తీసుకొన్నదా లేదా? రెండవది మీరు వారికి నష్టపరిహారం చెల్లించారు. చెల్లించిన తరువాత ప్రభుత్వ భూమిగా మారుతుంది. అప్పుడు వెంటనే మీ ఆధీనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. ఆవిధంగా తీసుకొన్నారా లేదా? ఈ చట్టం వచ్చిన తరువాత జాగీర్దారు వారసులు భూమిని విక్రయించడానికి అధికారం ఉండదు. ఆవిధంగా అమ్మిన వారి మీద మీరు ఏమి చర్యలు తీసుకొన్నారో చెప్పండి. మూడవది, కొంతమంది ఇతరుల ఆక్రమణలో ఉన్నదని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. ఆ ఆక్రమణదారులు ఎవరు? వారి వివరాలు చెప్పండి. ఆక్రమించుకొన్న భూమి విస్తీర్ణం ఎంత? దానిని వాపసు తీసుకోవడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది. వీటికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ప్రభుత్వం ఆ భూముల్ని హ్యాండోవర్ చేసుకొన్న తరువాత వాటిని సి.బి.ఐ.కి ఇవ్వడం జరిగింది. ఆ బోర్డు తరువాత అభివృద్ధి పనులు చేపట్టి, విజయనగర కాలసీ, ప్రభుత్వ ఐ.టి.ఐ, ఏ.జి.కాలనీ, సైఫాబాద్ కాలనీ, రైడింగ్ క్లబ్, ఎ.పి.ఎస్.ఎఫ్.డి.సి., యు.ఎన్.ఐ,, ఏ.సి.గార్డ్స్ మొదలైన కాలనీలు, ప్రభుత్వ బిల్డింగ్‌లకు ఆ ల్యాండ్స్‌ను అలాట్ చేసింది. అయితే విఠల్ రెడ్డిగారు అడిగినట్లుగా ఆక్రమణదారుల పేర్లు వివరాలు చెప్పాలంటే పెద్ద లిస్ట్ అవుతుంది. మీరు అనుమతి ఇస్తే, వాటి అన్నింటిని చదివి వినిపిస్తాను. otherwise I wil forward a list.

మిస్టర్ స్పీకర్:- లిస్ట్ పంపించండి. లేకపోతే టేబుల్‌మీద పెట్టండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- జిరాక్స్ కాపీలు తీయించి గౌరవ సభ్యులకు కాపీలు అందజేస్తాను. అధ్యక్షా, ఇవి చాల కాస్ట్‌లీ ల్యాండ్స్. దీనికి సంబంధించిన మొత్తం విస్తీర్ణం 990 ఎకరాలు. అందులో 660 ఎకరాలు జాగీర్దారు ల్యాండ్స్‌ను

మిలిటరీకిచ్చారు. మిగతా 330 ఎకరాల్లో 130 ఎకరాలకు మాత్రమే మా వాళ్ళు లెక్కలు చెపుతున్నారు. మిగతా వాటికి రికార్డ్స్ సరిగా మెయిన్‌టెయిన్ చేయలేదు. It is a fact that 66 acres f land is under encroachment. మిగతా 66 ఎకరాల భూమికి సంబంధించి కేసులు పరిష్కారమయితే తేలుతుంది. వివిధ ప్రాంతాలలో ఉన్న ఆక్రమణదారులు, జాగీర్దారు అబాలిషన్ యాక్ట్ వచ్చిన తరువాత, వాళ్ళీ లీగల్ హెయిర్స్ అమ్మేసుకొన్నారు. ఇప్పుడు ఆ కేసులన్నింటిని పర్‌స్యూ చేస్తున్నారు. కేసులన్నీ డివెరెటర్ స్టేజెస్‌లో ఉన్నాయి. ఇంకా సమగ్రమైన సమాచారం రావలసి ఉంది. వాటన్నింటిని కంప్లీట్ చేసి, సమాచారం తెప్పించుకొని, ప్రభుత్వానికి దక్కవలసిన ల్యాండ్స్ దక్కేటట్లు ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారసులు ల్యాండ్స్ అమ్మేసుకున్నారని మంత్రిగారు అంగీకరించారు. దానికి సంబంధించి కేసులు నడుస్తున్నాయి. అయితే కేసుల్లో ఆక్రమణదారులు కొన్ని కాగితాలు సృష్టించే అవకాశం ఉంది. జాగీర్దారు రద్దు చట్టం వచ్చిన తరువాత ఆ తేదీ నాటికి భూములు జాగీర్దారు స్వాధీనంలో వుంటే, జాగీర్దారుకు చెందుతాయి, లేకపోతే ఎవరి స్వాధీనంలో వుంటే వారికే చెందుతాయి. స్వాధీనంలో వున్న వారికి పట్టాలు ఇచ్చే అవకాశం ఉందని చట్టం చెబుతున్నది. అయితే ఆ చట్టాన్ని అడ్డం పెట్టుకొని ఏమి చేస్తున్నారంటే, చట్టం వచ్చే నాటికి పలానా వాళ్ల స్వాధీనంలో ఉందని దొంగ కాగితాలు సృష్టించే అవకాశం ఉంది. అవిధంగా రికార్డులు తయారుచేసి, ఒక ముద్ర గుద్ది భూముల్ని అమ్ముకొంటున్నారు. జాగీర్దారు, జమీందారు భూముల విషయంలో ఇదే జరుగుతున్నది. జాగీర్దారు భూములకు సంమంధించి రికార్డ్స్ వుంటే, వాటిని స్వాధీనం చేసుకొని వాదిస్తే, తప్పు కేసుల్లో మీరు గెలవరండి. దయచేసి దాని కొరకు తీవ్ర ప్రయత్నం చేస్తే తప్ప సాధ్యపడదు. దానికోసం మంత్రిగారు తగు కృషిచేస్తారా?

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి మొన్ననే జీరో అవర్‌లో రెయిజ్ చేయడం జరిగింది. దీనికి అప్పుడు హోమ్ మినిస్టర్‌గారు చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఈ ల్యాండ్స్ నా నియోజకవర్గంలో ఉన్నాయి. ఈ భూమి సరిహద్దులు ఏమిటో మంత్రిగారు చెప్పగల్గుతారా? రెండవది, విజయనగర్ కాలనీలో లక్ష్మీనగర్ ఐ.టి.ఐ., మాసాబ్ ట్యాంక్ ల్యాండ్స్, ఎస్.డి.హాస్పిటల్ కొరకు ఈ ల్యాండ్స్ ఇచ్చారు. అదేవిధంగా ఎక్స్ సర్వీస్‌మెన్ కొరకు ఇచ్చిన ల్యాండ్స్‌ను రెగ్యులరైజ్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారికి కూడా వాళ్ళు పిటీషన్ ఇచ్చుకున్నారు. కాబట్టి వాళ్ళ ల్యాండ్స్‌ను రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకొంటారా? ల్యాండ్ గ్రాబర్స్ ఉంటే వాళ్ళ మీద చర్య తీసుకోండి. నేను వద్దనడం లేదు కాని ఈ ఎక్స్‌సర్వీస్ మెన్ వాళ్ళకు ఇచ్చిన ల్యాండ్స్ రెగ్యులరైజ్ చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందా?

మిస్టర్ స్పీకర్:- బద్దం బాల్‌రెడ్డి.....

శ్రీ డి.నాగేందర్, మంత్రిగారూ- ఆన్సర్ చెప్పండి. ఆన్సర్ చెప్పరేమిటి? ఆన్సర్ చెప్పండి.

SRI T.DEVENDER GOUD:- Mr.Nagender, you please address the Chair.

మీ ఇష్టం వచ్చినట్లు చెప్పు..... చెప్పు అంటే ఎట్లా?

MR. SPEAKER:- I will ask the Minister to reply. You plese sit down.

ఉ.9.20

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్) :- అధ్యక్షా, మ్యల్లేపల్లి క్రింద వున్న 990 ఎకరాల భూమి గురించి మంత్రిగారు లెక్కలు చెబుతున్నారు. విజయనగర్ కాలనీ, శాంతినగర్, ఐటిఐ పాలిటెక్నిక్‌ల వద్ద ఎక్స్‌సర్వీసుమెన్‌కు యిచ్చేక, మిగిలిన భూమి యింకా కొంత యిప్పటికీ వుంది. విజయనగర్ కాలనీ, మసాబ్ ట్యాంకు పాలిటెక్నిక్ ప్రక్కన గ్రౌండ్స్ వున్నాయి. ధోంగ డాక్యుమెంట్స్ సృష్టించి, కేసులు పెడుతున్నారు. నేను మీ ద్వారా కోరేది, ఈ దొంగ డాక్యుమెంట్స్‌ను తొలగించి, వాళ్ళనుంచి భూములను స్వాధీనం చేసుకోడానికి ఏం చర్యలు తీసుకుంటారా? వెంటనే చర్యలు తీసుకోవాలి.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పారు. ఏరోజు చూసినా ఈ సమస్య యిసుకపాతరలో పాపాల పుట్టలాగా బయటపడుతూ వుంది. మొత్తం 990 ఎకరాలు ఈ పాలం. ఇందులో 660 ఎకరాలు హైదరాబాద్ కలెక్టర్ నియంత్రణలో వచ్చిందన్నారు. 660 ఎకరాలు పోగా 330 ఎకరాలు వున్నదా? 660 ఎకరాల ఖర్మ ఏమిటి? ప్రభుత్వ స్వాధీనం వున్నదా? ఆక్రమణలకు గురైందా? ఇవి ఎప్పుడు బయటకు వస్తాయో తెలియవు. సమాధానంలో వాస్తవాన్ని అంగీకరిస్తున్నారు, సంతోషం. కోట్లాది రూపాయల ఆస్తులు పోతూ వుంటే, అధికారులు కుంభకర్ణ విద్రపోతూ ప్రశ్న వేస్తే తప్ప బయటకురావడం లేదు. మొత్తం 660 ఎకరాలలో మిగులు 330 ఎకరాలు మొత్తం యితర్లు ఆక్రమించుకున్నారు. దీని లిస్టు బయట పెడతామని అన్నారు. టేబిల్‌మీద పెట్టండి. మొత్తం ఆక్రమణ కింద వున్నదా?

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్ల):- హైదరాబాద్ నగరానికి ఆనుకుని వున్న రంగారెడ్డి జిల్లా, నల్గొండ జిల్లా మొత్తం ఈ ప్రాంతాలలో వ్యవసాయభూములు ఆనాడు జాగీరు ఈనాం చట్టాన్ని ధిక్కరించడం వల్ల మిత్రులు చెప్పినట్లు దొంగ కాగితాలు సృష్టించి అమ్ముకున్నట్లు, కొనుక్కున్నట్లు సృష్టిస్తున్నారు. వందల కేసులు వున్నాయి. మినిస్టరుగారు ప్రశ్న వేసినపుడు సమాధానం చెబుతున్నారు. ప్రతిసారీ కాగితాలు యిస్తాము, పరిశీలిస్తాము అని చెబుతున్నారు. నా సలహా ఏమిటంటే, ఎబాలిషన్ ప్రకారం ఎన్ని కేసులు మీ దృష్టికి వచ్చాయో, వస్తున్నాయో పరిశీలించి, వాటిమీద ప్రభుత్వ అధికారులు,

అడ్వకేట్స్ క్రింద కోర్టులలో వుండి బాధ్యతగా, సరిగా పనిచేయడం లేదు. ఇలాంటి ల్యాండ్ దురాక్రమణలే కాదు, అగ్రికల్చర్ ల్యాండ్స్‌లో కూడా చట్టాలను ధిక్కరించి లిటిగేషన్‌లో వున్న కేసుల సమాచారాన్ని సేకరించి, కోర్టుల్లో న్యాయం జరిగేలా బాధ్యత ఇచ్చి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను రెవిన్యూ నుండి అపాయింట్ చేస్తారా? చేస్తే యిలాంటి ప్రశ్నలకు తావుండదు. సమస్య పరిష్కారానికి అవకాశం వుంటుంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చెప్పారు. సుల్తాన్‌పూర్ ల్యాండ్స్ విషయంలో ఈవిధంగా జరిగింది. వాళ్ళు ఏవిధంగా ఆక్రమించుకుని, అనుభవిస్తూ వున్నా, వాళ్ళ బిల్డింగ్‌లను పడగొట్టే కార్యక్రమం కాదు. స్పష్టమైన విధానంతో వచ్చి, ఆ రకంగా చేయాలనుకుంటున్నారా? లేకపోతే పెనాలిటీస్ వేసి డబ్బు వసూలు చేయాలి. డిమోలిష్ చేసి సమస్య పరిష్కారం చేయాలనుకుంటే మొత్తం చాలా ప్రాపర్టీస్ నిజాంకి చెందినవి కూడా వున్నాయి. ప్రభుత్వం ఒకవిధానం ప్రకటిస్తే బాగుంటుంది. వాటిని లీగలైజ్ చేయాల్సిన అవసరం కూడా వుంది. గజానికి వందో రెండు వందలో ఫిక్స్‌చేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాలను కూడా పరిశీలిస్తున్నారా?

శ్రీ పాపెచ్ విద్యాసాగరరావు (వెంపల్లి):- మంత్రిగారి రికలెక్ట్ తీసుకోవడం కోసం చెబుతున్నాను. నిజాం ప్రాపర్టీస్ కోట్ల రూపాయలకు సంబంధించినవి. వీటిపై రిపోర్టు కూడా యివ్వడం జరిగింది. ప్రభుత్వం ఒక ప్రత్యేక రెవిన్యూ విభాగాన్ని, పోలీసు విభాగాన్ని, మునిసిపల్ అధికారులతో కూడా రూపొందించడం అవసరం. ఆ విధంగా రూపొందించి, వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని కాంగ్రెస్ పార్టీ వారు సూచించడం జరిగింది. దీనిమీదా ఫాలోఅప్ యాక్షన్ లేదు. నిజాం ప్రాపర్టీస్‌కు సంబంధించిన ఒక ప్రత్యేక డిపార్ట్‌మెంట్‌ను కాన్స్టిట్యూట్ చేయండి. ఇటువంటి భూములలో రాజకీయ నాయకులతో అధికారులు కొల్యూడ్ అయి వున్నారు. అందువల్ల పెనాల్టీ వేస్తే కొన్ని కోట్ల రూపాయలు వచ్చే అవకాశం వుంది. పెద్దలు సూచించినట్లు కమిటీని కాన్స్టిట్యూట్ చేయండి. నిజాం ప్రాపర్టీకి సంబంధించి హౌస్ కమిటీ రిపోర్టు వుంది. గవర్నమెంట్ వద్ద పెండింగ్ వుంది, 2-3 విభాగాలు ప్రభుత్వ అధికారులతో వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు:- అధ్యక్షా, కలెక్టరు గారికి వచ్చిన 660 ఎకరాలు కొన్ని డిపార్ట్‌మెంట్స్‌కు పోను ప్రస్తుతం ఉన్న భూమి ఎంత? ఆక్రమిత భూముల విషయంలో కేసులు ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? మిగిలిన భూములకు యిప్పటికైనా బౌండరీస్ వేసి, మన ఆధీనంలో వుంచుతున్నారా?

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అనుబంధ ప్రశ్నలకు చాలామంది గౌరవ సభ్యులు వాస్తవాలను దృష్టిలో వుంచుకుని కొన్ని సూచనలు చేశారు. కొన్ని నిజాలిందులో వున్నాయి. అంగీకరించాలి కూడా. టోటల్‌గా వున్న ల్యాండు

చట్టంలో వస్తున్న రకరకాలైన మార్పుల మూలంగా అన్యాక్రాంత అయిపోయింది. ఉన్న కొద్ది ల్యాండునైనా ప్రొటెక్టు చేయడానికి చర్యలు చేపట్టడం అవసరం. కేసులు చూస్తున్నారు. సూచనల కోసం అల్‌పార్టీ మీటింగు పిలిచాము. సరౌండింగ్‌గు ఏరియాలలో వున్న బ్యాంకులను ఏవిధంగా ప్రిజర్వు చేయాలని తమరు డిస్‌కషన్ సందర్భంలో సూచనలివ్వడానికి ఈరోజు పిలవడం జరిగింది. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు,,, ఈ సాయంత్రం 3 గంటలకు కలుస్తున్నాము. నిర్ణయం కూడా తీసుకోవాలి. టోటల్ జాగిరుల్యాండ్‌కు సీనియర్ అధికారిని వేసి, డివిజన్ ఓపెను చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఇవి 25-30 ఏళ్ళ నాటివి. ఎన్నో కేసుల్లో కోట్లాది రూపాయలు ఇన్‌వాల్వ్ అయివున్నాయి. అన్యాక్రాంతం అయిపోయాయి. ఏంచేస్తే బాగుంటుందో ఆలోచన చేయాలి. గవర్నమెంట్ వరంగా గౌరవ సభ్యులు కోరిన విధంగా అవసరం అయితే సీనియర్ ఆఫీసరును వేసి కేసులు త్వరగా డిస్‌పోజ్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వున్నాం. ప్రభుత్వం అందుకు సిద్ధంగా వుందని తెలియజేస్తున్నాను. డిస్‌కస్ చేయవచ్చు. క్వశ్చిన్లకు జవాబులు వస్తున్నాయి. సమాచారం వస్తోంది. చాలా కేసులున్నాయి. వీటన్నింటిని ఆలోచన చేసి శాశ్వతంగా వెంకటరెడ్డిగారు చెప్పినట్టు పెద్ద పెద్ద బిల్డింగ్స్, స్ట్రక్చర్స్ వున్న చోట్ల ఏకరంగా చేయాలి? ఏ పద్ధతి అవలంభించాలో ఆలోచన చేయాలి. ఈరోజు మీటింగ్‌లో ఆలోచన చేద్దాం. లేకపోతే యింకో మీటింగ్ పెట్టడానికైనా సిద్ధంగా వున్నాను. టోటల్‌గా డిస్‌కస్ చేశాక దాని ప్రకారం నడచుకుందాం. ఎక్స్ సర్వీస్‌మెన్ లేరని అధికారులు చెబుతున్నారు. నాగేందర్ గారు చెప్పేది నాకు తెలియదు. నా రికార్డ్స్ ప్రకారం వాళ్ళకు యివ్వలేదని, అందుబాటులో వున్న సమాచారం వరకూ చెబుతున్నాను. వారు ఎక్కడి సర్వీసు వారో, నిజాం ఎక్స్‌సర్వీసు మెన్నా, లేక మనం సృష్టించిన ఎక్స్‌సర్వీసు మెన్నా చూడాలి. సమగ్రమైన నిర్ణయం తీసుకుందాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఈరోజు 4 గంటలకు గోదారి బేసిన్ ప్రాజెక్టు మీద మీటింగ్ పెట్టారు. చెరువులకు సంబంధించి మీరు కూడా 4 గంటలకు మీటింగ్ పెట్టారు. అసెంబ్లీ ఎప్పటిదాకా నడుస్తుందో తెలియదు, అదే వేరే విషయం. దేవేందర్‌గౌడ్‌గారు 10రోజు టైము తీసుకొని మెటీరియల్ సప్లయిచేస్తే విస్తృతంగా మట్లాడానికి అవకాశం ఉంటుంది అనేది నా అభిప్రాయం. ఈ విషయాన్ని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈరోజు అయితే బ్యాంకు బెడ్స్‌మీద మీటింగ్ కంటిన్యూ కానీయండి. ఎందుకంటే చాలా బ్యాంక్సు ఎన్‌క్రోచ్ అవుతున్నాయి. మొత్తం సమాచారంతో అధికారులు వస్తున్నారు. ఇనామ్ ఎబాలిషన్ యాక్టు మొదలైన వాటిమీద కంప్లీటుగా నోటు తయారు అవుతున్నది. ఎజండా కూడా తమకు అందజేస్తాను. దానిమీద మీ సలహాలు ఇవ్వడానికి

అవకాశం వుంటుంది. అక్టోబర్ 11వ తారీఖు తరువాత మీటింగ్ పెట్టడాని నాకు ఏమీ అభ్యంతరం లేదు. మా అధికారుతో పూర్తి సమాచారం తెలియజేయమని చెబుతానని మీ ద్వారా తెలియచేస్తున్నాము.

ప్రభుత్వ భూములలో పెక్కు అంతస్తుల భవన సముదాయాలు

257-

3135- 1.**కె.రాంభూపాల్ రెడ్డి:-** రెవిన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖాళీగావున్న ప్రభుత్వ భూములను విక్రయించుటకు బదులుగా, నిరంతరంగా ఆదాయాన్ని పొందేందుకు ప్రభుత్వ భూములలో పెక్కు అంతస్తుల భవన సముదాయాలను నిర్మించి, వాటిని అద్దెకు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేమా;

(ఆ) వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించని ప్రభుత్వ అసమగ్ర విధానంవల్ల అనేక ప్రభుత్వ భవనాలు ఖాళీగావడియున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో తీసుకోదలచిన చర్య ఏమి?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- (అ) లేదండి. సాధ్యమైనంతవరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే భవనంలో ఏర్పాటయ్యే విధంగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ- పశ్చిమ): అధ్యక్షా, ఈ ప్రభుత్వ భూములలో అన్ని కార్యాలయాలు ఒకేచోట వచ్చేటటువంటి పద్ధతి చేస్తామని చెప్పారు. అదే సందర్భంలో గ్రౌండ్ ఫ్లోరులో వ్యాపార సముదాయాలకు అనుమతి ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ఆలోచన చేసి, ఆదాయం పెంచుకోడానికి ఏమి చర్యలు తీసుకుంటారని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా ఒకేచోట వుంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో కొన్ని భూము అమ్మేసి ఆ డబ్బుతో ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోటకు తేవాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. జిల్లా కలెక్టర్స్‌ను కూడా ప్రపోజల్స్ ఇవ్వమని అడిగాము. ఇంతవరకు పశ్చిమగోదావరి, నెల్లూరు, వరంగల్, నిజామాబాద్, కర్నూలు, చిత్తూరు జిల్లాల నుంచి ఈ యొక్క కాంప్లెక్స్‌లు కట్టడానికి పరిశీలించమని ప్రభుతాన్ని పంపారు. హైదరాబాద్‌కు సంబంధించి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌తో బాటు అన్ని డిపార్ట్‌మెంట్లను ఒకే దగ్గరకు తీసుకురావాలని ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉంది. But it is not ofr commercial purpose.

MR. SPEAKER:- Question No.2213 (258) and 2838 (259) are post-

poned at the request of the Members.

మూసీ ప్రాజెక్టు షట్టర్ల శిథిలావస్థ

260–

2454– సర్వశ్రీ ఎన్.రాఘవరెడ్డి, ఎన్.నరసింహారెడ్డి: పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టు షట్టర్లు శిథిలావస్థలోనున్న విషయం వాస్తవమేమా;

(ఆ) గేట్లు కూలిపోతాయేమోనన్న భయం వల్ల రిజర్వాయర్ పూర్తిస్థాయికి నీటిని నిల్వ చేయుట లేదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, గేట్లను సరిచేయుటకు ఎంత మొత్తం అవసరం అవుతుంది. కొత్త గేట్లను ఎప్పటికి అమరుస్తారు?

డా.కోడెల శివప్రసాదరావు :– (అ) మూసీ స్పిల్‌వే పై 20 గేట్లు ఉన్నాయి. వీటిలో 12 గేట్లు బాగా పనిచేస్తున్న స్థితిలో వున్నాయి. 5 గేట్ల స్థానే క్రొత్త గేట్లను అమర్చడం జరిగింది. మిగతా మూడు గేట్లు మంచి స్థితిలో లేవు. వాటిని మార్చవలసి వున్నది.

(ఆ) 1995లో పూర్తి రిజర్వాయరు మట్టం వరకే కాకుండా, వరద నీటిని విడుదల చేయడం జరిగింది. 1996లో 645.00 ల పూర్తి రిజర్వాయరు మట్టాని 2 అడుగులు తక్కువగా నీటిమట్టం ఉండేట్లు చూడడం జరిగింది.

(ఇ) రూ.35.00 లక్షల మొత్తాన్ని జమచేయడం జరిగింది. ఒక క్రొత్త గేటు సిద్ధంగా వుంది. మరో 2 గేట్లు ఒక నెలలోగా సిద్ధమవుతాయి. రిజర్వాయరు లోని నీటి మట్టం క్రెస్ట్ మట్టానికి తగ్గినపుడు ఈ గేట్లను అమర్చడం జరుగుతుంది.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ సమస్య వేరుసగా [illegible] సంవత్సరముల నుంచి వస్తున్నది. నీరు రావడం, గేట్లు కూలిపోవడం వల్ల ఒక సంవత్సరం నీరు మొత్తం పోయింది. గత సంవత్సరం 2 అడుగులు నీరు తక్కువ పెట్టారు. దానివలన ఆయకట్టు తగ్గుతున్నది. మొన్న ముఖ్యమంత్రిగారు జిల్లాకు వచ్చినపుడు క్రెస్ట్ గేట్లకు అవసరమైనటువంటి డబ్బు కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. ఇపుడు ఒక గేటు పెడతామని అంటున్నారు. మిగతా రెండు గేట్లు ఎప్పటిలోగా పెడతారు? ఎంత కాలంలోగా దీనిని ఫీట్ చేస్తారు? నీరు అంతా కూడా వృధాగా పోతున్నది. చాలా ఘోరంగా ఉంది. ఈ సంవత్సరం ఎంత డబ్బు కేటాయిస్తారు?

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, మొత్తం 20 గేట్లు ఉన్నాయి. వీటిలో 12 గేట్లు బాగానే ఉన్నాయి. 8 గేట్లు బగా లేకపోవడం వలన 1991–93 మధ్యలో మార్చడం జరిగింది. ఇంకా 3 గేట్లు మార్చాలి. ఒక

గేటు సిద్ధంగా ఉంది. ఇంకా రెండు గేట్లు ఒక నెల, రెండు నెలల లోపల అవుతాయి. 610 అడుగులు నీరు వుంటేనే గేట్లను మార్చడం సాధ్యం కాదు. ఇప్పుడు మొత్తం 643 అడుగుల ఎత్తున నీరు ఉన్నది. వ్యవసాయ పనులు పూర్తి అయిన తరువాత సీటి లెవెల్ తగ్గినపుడు మాత్రమే మార్చడానికి అవకాశం ఉంటుంది. ఈ లోపల మార్చడానికి అవకాశం లేదు. డబ్బు ప్రాబ్లం లేదు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఒక గేటు తెచ్చి అక్కడ పెట్టారు. మిగతా రెండు గేట్లకు ఆర్డరు కూడా ఇవ్వలేదు. నీరు తగ్గేలోపల మిగతా రెండు గేట్లు చేయిస్తారా? ఇప్పుడు రెండు అడుగుల నీరు తక్కువ పెడుతున్నారు.

డా.కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, మన ప్రక్కన వున్న వర్క్ షాపులోనే గేట్లు తయారు అవుతున్నాయి, నేను చూశాను. ఈ మూడు గేట్లు కలిపే రిప్లేస్ చేయడం జరుగుతుంది.

స్వల్పవ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

స్వల్పవ్యవధి ప్రశ్న నె. 3599 – టి

Will the Chief Minister be pleased to State: a) whether it is a fact that farmers of Karimnagar, Nizamabad and Medak Districts are agitating for the non-payment of amounts for the Sugarcane crushed in Sugar Factories in the respective districts.

b) if so, the details of the dues payable to framers; and

c) the time by which the Government is going to clear the dues?

Sri K.vidyadhara Rao:

a) Yes Sir.

b) The details of the cane price payable to the farmers at various units of the Company for 1995-96 season are given below.Rs. in crores

Shakamagar	7.17
Madhunagar	3.12
Miryalaguda	0.50
Hindupur	1.63
Metpally	2.02
Medak	4.23
Latchaiahpet	2.59
Total:	21.26

In addition to the above, the company has to pay an incentive cane price out of purchase tax at Rs. 20 per M.T amounting to Rs.3.13 crores.

e) In order to clear the above cane price amounts, the Andhra Pradesh Civil Supplies Corporation has advanced an amount of Rs.12.00 crores and the Social Welfare Department has released an amount of Rs. 3.276 crores to Nizam Sugars Limited and the Company is taking steps to clear the dues to the farmers. Chief Minister held a number of meetings to arrange of release of funds to Nizam Sugar Limited to effect payments to framers. Chief Minister has also addressed letters to Government of India, Finance Ministry and Reserve Bank of India to relax cash credit limits to Sugar Factories so as to enable them to clear the farmers dues.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, వ్యవసాయదారులకు చెల్లించవలసిన డబ్బుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు సంబంధిత వ్యవసాయ సంఘాలతో ఒక్కనాడు కూడా సమావేశం పెట్టని మాట వాస్తవమేనా? పర్చేజి ట్యాక్సులో 20/– రూపాయలు పర్ మెట్రిక్ టన్నుకు ఇన్‌సెంటీవ్ ప్రయిస్ క్రింద ఇవ్వాలి. ఇది గత 6 సంవత్సరాలనుంచి ప్రభుత్వం రైతులకు చెల్లించని మాట వాస్తవమేనా? దాదాపు 25 కోట్ల రూపాయల మొత్తం డబ్బు చెల్లించవలసిన పరిస్థితి ఉన్నది. రైతులకు వడ్డీతో సహా ఎన్ని రోజులలో చెల్లిస్తారు?

ఉ.9.40

SRI K.VIDYADHARA RAO:- I think if the Honble Member has followed my answer, he would not have made such an uncharitable remark against the Honble Chief Minister. ముఖ్యమంత్రిగారు అసలు ఈ సమస్య గురించి రైతు సంఘాలతో కలవలేదని వారు చెప్పడం న్యాయం కాదని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సమస్య యొక్క తీవ్రతను గుర్తించబట్టే 1995–96 క్రషింగ్ సీజన్‌లో....

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:– రూ.25–00 కోట్లు రైతులకు చెల్లించడంలో ముఖ్యమంత్రిగారు ఒక్కసారి కూడా సంబంధిత రైతులతో సమావేశం పెట్టని మాట వాస్తవమేనా అని అడిగితే అన్‌ఛారిటబుల్ రిమార్క్ నేను పాస్ చేశానని అనడం సమంజసమేనా? Is it uncharitable remark Sir?

SRI K.VIDYADHARA RAO: Again I repeat it that if the Member had followed my answer, he would not have made such an uncharitable remark against the Honble Chief Minister. సి.ఎం గారు సమస్య యొక్క తీవ్రతను గుర్తించబట్టే 1995–96 క్రషింగ్ సీజన్‌లో ఫ్యాక్టరీ లాసెస్‌లో ఉంది, రైతులకు అప్పు చెల్లించలేదు, కేస్‌కు చెల్లించవలసిన ఖరీదు చెల్లించాలనే

ఆందోళనతో అనేక సమావేశాలు ఏర్పాటుచేసి, సివిల్ సప్లయిస్ కార్పొరేషను ద్వారా అడ్వాన్సుగా రూ.12.00 కోట్లు రైతులకు చెల్లించడ్డ జరిగింది. రూ.21.26 లక్షలు చెల్లించడం జరిగింది. అదేకాక ఎస్.సి. కార్పొరేషన్ నుంచి రూ.3.27 కోట్లు కూడా రిలీజ్ చేసి, పేమెంట్ చేయబోతున్నాం. ఆ రూ. 3.27 కోట్లు, ఈ రూ 12.12 కోట్లు, రూ 43.00 లక్షలు ఎస్.ఎస్.ఎఫ్ పే చేయడం వల్ల ఈనాడు బాకీలు 4.56 లక్షలకు తగ్గింది. ఇది కూడా ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకుని నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాస్ కార్పొరేషను ద్వారా జిల్లా కలెక్టరుకు అక్కడ ఉన్న ఎస్.ఎస్.ఎఫ్ భూమి ఏమైతే ఉందో, అది బి.సిలకు కేటాయించి, ఆ బాకీలు రూ 4.56 లక్షలు త్వరలోనే చెల్లించడానికి అన్నిరకాల ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. పర్చేజ్ టాక్సు గురించి చెప్పారు. The same will be paid at the end of the season. వారికి తెలుసు, షుగర్ మార్కెట్‌లో గట్లో ఉండడంవల్ల క్రాప్.... as per the information available with me - గట్లో ఉండడం వల్ల షుగర్ ప్రైసస్ పడిపోవడం వల్ల ఈనాడు ఎస్.ఎస్.ఎఫ్‌కు సంబంధించిన రూ.60.00 కోట్ల విలువ చేసే షుగర్ ఈనాడు గొడౌన్‌లో ఉంది. దానిని రూ.50.00 కోట్లకు హైపోతికేట్ చేసుకోవడం జరిగింది. ఇంకా రూ.10.00 కోట్ల మార్జిన్ అందులో ఉంది. As and when the prices of sugar goes-up, we will be able to liqudate the farmers dues and the factory will be in a position to run to some extent and the Honble Chief Minister is taking Personal interest in this matter.

ఇందాకే వారికి మనవి చేశాను నా సమాధానంలో కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వు బ్యాంకుకు వారు లెటర్స్ వ్రాయడం వల్ల క్రెడిట్ లిమిట్ కూడా 3 నెలల రిలీఫ్ వచ్చింది. సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు ఎక్స్‌టెండ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, రైతులకు చెల్లించవలసిన డబ్బును తప్పకుండా చెల్లించాలి. ఒకవైపు ముఖ్యమంత్రిగారు నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను, రిజర్వు బ్యాంకును కోరుతున్నాను, అక్కడ నుంచి తెచ్చి ఇస్తాను, ఇక్కడ నుంచి తెచ్చి ఇస్తాను అంటే, రైతులు అంతవరకు ఆ అప్పులతో బాధపడాలా అని అడుగుతున్నాను. ఈ రోజు గొడౌన్స్‌లో షుగర్ నిలువ పెట్టుకున్నామని అంటున్నారు. మీరు నిలువ పెట్టుకుంటే ఏమిటి, అమ్ముకుంటే ఏమిటి, లేకపోతే సివిల్ సప్లయిస్ క్రింద సప్లయి చేసుకుంటే ఏమిటి? అది మాకు అనవసరం. రైతులు బాధపడుతున్నారు కొన్ని సంవత్సరాల నుంచి. ఒకవైపు షుగర్ ఫ్యాక్టరీలను అమ్ముకుంటామని అంటున్నారు, రైతులకు డబ్బు ఇవ్వమని అంటారు. రైతులకు డబ్బు చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నపుడు, సాంఘిక సంక్షేమ శాఖ నుంచి రూ.3.00 కోట్లు ఇస్తున్నామని, సివిల్ సప్లయిస్ వారి నుంచి రూ.12.00 కోట్లు ఇస్తున్నామని అంటున్నారు.

ఇంకా రూ.4.56 కోట్లు బాకీలు ఉన్నాయని అంటున్నారు. ఈ రూ. 4.56 కోట్లు మీరు ప్రభుత్వ నిధి నుంచి కాని, సివిల్ సప్లయిస్ నుంచి కాని ఎప్పటిలోగా ఇస్తారు? కేంద్రం నుంచి ఎదురుచూస్తే సరిపోదు. కేంద్రానికి, షుగర్‌కు సంబంధంలేదు.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఎన్.ఎన్.ఎఫ్ పరిశ్రమలున్నాయి. రైతులకు అవి ఇవ్వవలసిన పేమెంటు ఎంత ఉంది?

మిస్టర్ స్పీకర్:- మిగిలింది రూ. 4.00 కోట్లని చెప్పారు.

శ్రీ సిహెచ్.విఠల్‌రెడ్డి:- రూ. 4.00 కోట్లు కాదు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారంగా రూ. 21.00 కోట్లు రిలీజ్ చేశారు. ఇంకా ఎంత డబ్బు చెల్లించవలసి ఉంది? షుగర్ కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల ప్రకారం స్టాక్ ఉంది. విక్రయించడానికి వీలులేదు. ఇంత షుగర్ పెట్టుకుని రైతులకు చెల్లించవలసిన డబ్బు చెల్లించకుండా ఉంటే, కేంద్ర ప్రభుత్వం యొక్క నిబంధనావళి వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది కాబట్టి ఈ నిబంధనావళిని సడలించడానికి ప్రభుత్వం ఏమి రికమండ్ చేస్తుంది? కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి, నిబంధనలను సడలించడానికి ఏమి చర్యలు తీసుకుంటారో చెబుతారా?

శ్రీ కె.బాపిరాజు:- అధ్యక్షా, తమ ద్వారా ఎన్.ఎన్.ఎఫ్‌తో పాటు పాలకొల్లు షుగర్స్ గురించి తమరిని మొన్ననే అడిగాము.

మిస్టర్ స్పీకర్:- ఇది కరీంనగర్, మెదక్‌కు సంబంధించింది.

శ్రీ కె.బాపిరాజు:- వారికి అది కూడా అవగాహన ఉంది కాబట్టి చెబుతారేమోనని అడుగుతున్నాను. రూ. 2.00 కోట్లు పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీ, వర్కర్స్‌కు బాకీ ఉంది.

MR. SPEAKER:- That is a different question

శ్రీ కె.బాపిరాజు:- దయచేసి... అస్యూరెన్స్ ఇచ్చి, పావం నిరాహారదీక్ష చేస్తున్నవారిని లేపేశారు..... తమరికి ఎక్స్‌ట్రార్డినరీ పవర్స్ ఉన్నాయి, ఆయనకు అవగాహన ఉంది కాబట్టి అడుగుతున్నాను, హోల్‌సేల్‌గా ఆ ఫ్యాక్టరీని అమ్మేస్తే అవకాశం ఉందా అని మంత్రిగారిని ఆడగమని తమరిని కోరుతున్నాను. మళ్ళీ మళ్ళీ అవకాశం రాదు, అసెంబ్లీ ఎన్నాళ్ళకు పెడతారో తెలియదు. కనీసం సమాధానం ఆఖరులో అయినా ఇప్పించండి.

శ్రీ జి.రంగారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, మిర్యాలగూడలో ఒక ఫ్యాక్టరీ ఉంది. రైతులకు రూ. 50.00-లక్షలు ఇవ్వాలి. ఈ నిజాం షుగర్స్ మొత్తం ప్రైవేటుపరం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. నిజాం షుగర్స్‌ను ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన ఎందుకు చేస్తున్నారు అంటే, రైతులకు పేమెంట్ టైమ్ ప్రకారం చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. షుగర్ కేన్ వేయడానికి రైతులు ముందుకు రావడంలేదు. రైతులు షుగర్ కేన్

వేయడంలేదు కాబట్టి ఇప్పుడు నిజాం షుగర్స్ మొత్తం యూనిట్లన్నీ మూలబడే పరిస్థితి ఉంది. రూ. 50.00 కోట్ల షుగర్ స్టాక్ పెట్టుకున్నారు. రైతులకు చెల్లించవలసిన అమౌంట్ తక్కువ ఉంది. అక్కడ స్టాక్ పెట్టుకోవడం ఏమిటి, ఇక్కడ రైతులకు ఇవ్వవలసిన అమౌంట్ ఇవ్వకుండా ఉండడం ఏమిటి? రైతులు ఇబ్బందిపడుతున్నారు.

ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులకు డబ్బులు చెల్లించాలి. ఎస్.ఎస్.ఎఫ్ యూనిట్లు బాగు చేయించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. వీటిని ప్రైవేటుపరం చేయాలని ఆలోచన చేస్తున్నారు. ఇది సెపరేట్ సబ్జక్టు అయినప్పటికీ, సందర్భం వచ్చింది కాబట్టి తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు:– విఠల్‌రెడ్డిగారు చాలా ముఖ్యమైన ప్రశ్న వేశారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను సడలించి, అదనంగా షుగర్ రిలీజ్ చేసి, ఉన్న స్టాకులను విడుదల చేయించుకునే విషయంలో, రైతులకు బాకీ చెల్లించే విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందని, అంత స్టాకు ఎందుకు పెట్టుకున్నారని అడిగారు. బహుశ వారికి అవగాహన లేక ప్రశ్న వేసి ఉంటారు. ఈనాడు స్టాక్స్ ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం కాని, మేనేజ్‌మెంట్ కాని ఇష్టం వచ్చినట్టు విక్రయించడానికి వీలులేదు. ఫ్రీ సేల్స్ కాని, ప్రొక్యూర్‌మెంటు క్రింద కాని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం చేయాలి. ఎన్.ఎస్.ఎఫ్‌కు ప్రస్తుతం కోటా 10,000 టన్నులు నెలకు యావరేజ్‌న విడుదల చేయవచ్చు. దానిని 20,000 టన్నులకు పెంచాలని మన ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేసి, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి అనుమతి పొందడానికి సర్వదా ప్రయత్నం చేస్తున్నారు. అందుకని ఈనాడు రూ. 60.00 కోట్ల చక్కెర ఉంటే, కేవలం రూ. 4.5రో కోట్లు రైతులకు చెల్లించవలసిన అమౌంట్ ఉంటే, అది చెల్లించలేవి పరిస్థితిలో ఉన్నాము. అందుచేత రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే వేరేవిధంగా రైతులకు ఇవ్వవలసిన అప్పులు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. ఈ కర్మాగారాలు అనేక కారణాలవల్ల నష్టపోయాయి. మొలాసిస్ లాసుల వల్ల అనుకోండి, లేకపోతే, ఈనాడు అదనంగా పెట్టుబడి పెట్టడంవల్ల, ఎక్స్‌పాన్షన్ అవడంవల్ల కాని, వడ్డీకి అదనంగా ఎక్కువ చెల్లించడం వల్ల కాని లేకపోతే డిప్రిసియేషనువల్ల కాని, లేక బొబ్బిలి యూనిట్ క్రొత్తగా పెట్టడం వల్ల కాని ఈ లాసెస్ వచ్చాయి. దానిని కవర్ చేయడం కోసం, రైతులను ఇబ్బంది పెట్టకుండా ఉండడంకోసం, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా రూ. 12.00 కోట్లు, ఎస్.సి కార్పొరేషను ద్వారా రూ. 3.27 కోట్లు, బి.సి వెల్‌ఫేర్ శాఖ ద్వారా – బి.సిల ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి ఆ భూమిని కేటాయించి, నేషనల్ బి.సి కార్పొరేషన్‌కు సిఫార్సు చేసి, కొంత నిధులు తీసుకువచ్చి రైతులకు త్వరలోనే బాకీలు చెల్లించడానికి ప్రభుత్వం సదా కృషి చేస్తోంది.

2, 3 సీజన్లు బాకీ కాదు, లాస్ట్ సీజన్ నుంచి బాకీ ఉన్న మాట నిజమే. ఫ్యాక్టరీ ఇబ్బందిలో పడింది. రైతులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశ్యంతో అన్నివిధాలా ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకుని, ఈనాడు చర్య తీసుకోవడం వల్ల రూ. 21.00 కోట్ల చిల్లర నుంచి రూ. 4.50 కోట్లకు బాకీలు దిగాయి. అది కూడా త్వరలోనే పేమెంటు చేయడం జరుగుతుంది.

ఉ.9-50

శ్రీ గాదె వెంకటరెడ్డి:- నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రింద చాలా ఫ్యాక్టరీస్ ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. దాదాపు అన్ని ఫ్యాక్టరీస్ ఈ నిజాం దాని క్రింద పనిచేసేవి. ఒకటిరెండు తప్ప అన్ని నష్టాలలో నడుస్తున్నాయి. మొన్ననే ముఖ్యమంత్రిగారు ఫ్లోర్ లీడర్స్ అందరితో మీటింగ్ కండక్ట్ చేశారు, ముందు రైతులకు డబ్బులు చెల్లించండని అడిగాము. మూడు, నాలుగు రోజులలో విచారించి నిర్ణయం చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రిజర్వ్ బ్యాంక్‌కి, కేంద్ర ప్రభుత్వానికి దీనికి సంబంధించి లెటర్స్ వ్రాశారు. How are they concerned? I would like to know how they are related.

శ్రీ కె.విద్యాధరరావు:- షుగర్ రిలీజ్‌కి సంబంధించి ఇందాకే మనవిచేశారు. ఈనాడు నిజాం షుగర్ ఫ్యాక్టరీలో 10,000 టన్నుల కోటా ఉంది. ఇప్పుడున్న స్టాక్‌ని 20,000 టన్నులకు పెంచడానికిగాను కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం అంటే షుగర్ డిపార్ట్‌మెంట్ క్లియరెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఈనాడు రూ.60 కోట్లు మీద రూ. 50 కోట్ల వర్కింగ్ క్యాపిటల్ తీసుకున్నాము. అది సెప్టెంబర్‌తో అవుతుంది. అది పే చేయాలి. ఆ క్రెడిట్ లిమిట్స్ 3 నెలలు పెంచడానికి రిజర్వ్‌బ్యాంక్‌కి వ్రాసి అనుమతి పొందడం జరిగింది. ఇప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఈ డ్యూస్ లిక్విడేట్ చేయడంకోసం 3 నెలలు ఎక్స్‌టెన్షన్ టైమ్ దొరికింది. ఈవిధంగా రిజర్వ్ బ్యాంక్‌కి వ్రాసి క్రెడిట్ ఫెసిలిటీ పెంచుకోడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈనాడు షుగర్ స్టాక్ రిలీజ్ చేయడం జరిగింది.... బాపిరాజుగారు పాలకొల్లుకి సంబంధించి అడిగారు.

The Government is seized of the matter. Government is making all efforts to resolve the issue.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- డేట్ ఇవ్వాలి. డేట్ ఇవ్వమనండి.

MR. SPEAKER:- What date you want? Date and time cannot be given on the floor of the House.

శ్రీ పి.వి.జి. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. రైతులందరూ ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో సంబంధిత ఫ్యాక్టరీలను అమ్మబోతున్నారు. ఈ వార్త పేపర్లో వచ్చింది. దానివల్ల రైతుల ఆందోళన ఎక్కువ అయ్యింది. మంత్రిగారి జవాబు చూస్తే వారు కేవలం

ముఖ్యమంత్రిగారిని పొగడడం కోసం అవకాశం తీసుకున్నట్టుగా కనబడుతున్నది. రాష్ట్రంలో ఈ రోజు ఎగవేతదారు ఎవరూ అంటే నంబర్ వన్ ప్రభుత్వమే. వీరు ఇచ్చిన సమాధానం ఎలా ఉందంటే సత్యదూరమయిన సమాధానం వీరికి అధికారులు అందజేశారు అన్నట్లు ఉంది. వర్చేజ్ టాక్స్‌కి సంబంధించి టన్నుకు రు.20/– చేయవలసినది చాలా సంవత్సరాల నుండీ డ్యూ ఉంది. అది గమనించవలసి ఉంది. 60 కోట్ల రూపాయల షుగర్ స్టాక్ సంబంధిత ఫ్యాక్టరీస్‌లో ఉండడం కాదు. రైతులకు చెల్లించవలసిన డబ్బు అంతా అక్రమ పద్ధతిలో ఆ ఫ్యాక్టరీ ఎక్స్‌పాన్షన్ కోసం ఉపయోగించి బిన్ని కంపెనీ, తదితర కంపెనీలకు కోట్లాది రూపాయలు సంబంధిత అధికారుల అసమర్థతవల్ల వారికి ఇవ్వడం జరిగింది. 3 సంవత్సరాలు జాప్యం చేసి ఈనాడు రైతులకు బకాయివడ్డారు. మొలాసిస్, షుగర్ స్టాక్ అమ్మడం కారణం కాదు. ఈనాడు వీరుచేసిన పొరపాటుకి రైతుకు బకాయిలు ఏ తేదీలలో ఇవ్వబోతున్నారు? 20 కోట్లు రూపాయలు చెల్లించవలసి వుంది. నీటి తీరువ, విద్యుత్ ఛార్జీలను పెంచారు. రైతులకు చెల్లించవలసిన డబ్బు చెల్లించడం లేదు. ఆ నైతిక బాధ్యత వీరిది. ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపల వారందికి చెల్లిస్తారా? సరయిన కటాఫ్ డేట్ ఇవ్వవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జనార్దన రెడ్డి:– అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ చెరకు సప్లయి చేసే రైతులకు బాకీ ఉన్నారు. చెరకు సప్లయి చేయడానికి అక్కడున్న కార్మికులు ఇబ్బంది పాలయినారు. వారికి పనిలేని పరిస్థితి ఏర్పడింది. చెరకు రైతులకు డబ్బు చెల్లించే విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వారందరికీ చెల్లిస్తే చెరకు సప్లయి అవుతుంది. మళ్ళీ ఫ్యాక్టరీ బాగా నడుస్తుంది. వర్కర్స్‌కి పని ఉంటుంది. ఈ విషయంలో ఇంతకుముందు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌కి పిలిచారు. ఇప్పుడు కూడా దీనిని చర్చించడానికి వెంటనే సమావేశం ఏర్పాటు చేయమనండి. చెరకు సప్లయిచేసిన వారికి డబ్బులు చెల్లించాలి. ప్రభుత్వం వారికి అప్పు ఉంటే ఎలా? ఇప్పుడు రైతుల మీదలేని టాక్స్ లేదు. నీటి తీరువ, కరెంట్ ఛార్జెస్ అన్నీ పెంచారు. రైతులను ఇబ్బంది పాలు చేస్తున్నారు. ఎంతోమంది చనిపోవడం జరిగింది. మంత్రిగారు వెంటనే రైతులకు ఈ బాకీలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియజేయాలి. వారందరికీ చెల్లించినట్లయితే కార్మికులకి పని కల్పించినట్లు అవుతుంది.

శ్రీ ఎస్.రామవరెడ్డి:– చక్కెర విలువ వల్ల ధర తగ్గి ఎంత నష్టం వచ్చిందో చెప్పాలి. ఇంకా నిలువ పెటకటుకోవడం వల్ల మరింత నష్టం వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తొందరలో దీనిని రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎక్కువ నష్టాలు రాకుండా వున్న చక్కెరను అమ్మడానికి ప్రయత్నించండి. మంత్రిగారు ఈ రెండు సమస్యలను త్వరలో తేల్చకపోతే నష్టం జరుగుతుంది. బిన్ని కంపెనీకి ఎక్స్‌పాన్షన్ ఇచ్చి, మిషనరీ కోసం దివాలా తీసిన కంపెనీ ఆసలు

స్తోమత లేదని ప్రకటించినా ఏదిఏమయినా రు.80 కోట్ల నష్టానికి ప్రభుత్వం వారు గురయినారు. ఈ విధంగా తన బిడ్డను తానే చంపుకునే పరిస్థితి ప్రభుత్వం చేసింది. చక్కెర ధర తగ్గకుండా క్లియరెన్స్ తెచ్చుకుని అమ్ముతారా? అమ్మే లోపల ఈ బాకీలు చెల్లిస్తారా?

శ్రీ కె.విద్యాధరరావు:– గౌరవ సభ్యులు విద్యాసాగర రావుగారు ఏదో ఆరోపణ చేయాలని చేస్తున్నారు. ఇందులో వాస్తవాలు గ్రహించి వుంటే ఆరోపణ చేసేవారు కారు. ఎక్స్‌పాన్షన్ చేయడంవల్ల కోట్లాది రూపాయల నష్టం వచ్చింది. కాబట్టి చేయలేకపోయారని చెబుతున్నారు. బిన్ని కంపెనీకి ఇచ్చింది 1990లో గతంలో జరిగిన దానిని ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని రైతుల కష్టాలను గుర్తించారు. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు దేనివల్ల నష్టాలు వచ్చాయని అంటే, మొలాసిస్ వల్ల రు.5.2 కోట్లు ఆదాయం పడిపోయింది. ఇంట్రస్ట్ బర్డన్, పెట్టుబడులు తీసుకుంటే రు.7.45 కోట్లకి పెరిగింది. వేజ్ రివిజన్ వల్ల రు. 7.48 కోట్లు వచ్చింది. బొబ్బిలి ఫ్యాక్టరీ కొత్తగా పెట్టడం వల్ల డిప్రియేషన్ రు.1.85 కోట్లు వచ్చింది. విద్యాసాగరరావు చెప్పారు. నేను సత్యదూరమయిన సమాధానం అధికారులు ఇచ్చింది చెప్పానని అన్నారు. వర్చేజ్ టాక్స్ 6 సంతవ్సరాల డ్యూస్ వున్నాయని చెప్పారు. లేదని చెప్పాను. ఇందులో ఉన్న ఫ్యాక్టరీలో 1994-95కి వర్చేజ్ టాక్స్ బాకీ ఉన్న మాట వాస్తవం. 1995-96 we have not considered. Already it is overdue. This is the season for whcih we have to pay. It is paid at the end of the season.

అది పే చేయవలసిన అవసరం ఉంది. రాఘవరెడ్డిగారు స్టాక్ గురించి అడిగారు. బాకీలు చెల్లించమని అన్నారు. ఈనాడు రు.60 కోట్లు విలువయిన షుగర్ ఒక రోజున అమ్ముకోవాలన్నా అమ్మడానికి అవకాశం లేదు. అది విడుదల చేస్తే మార్కెట్‌ల కూడా....

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– చక్కెర ధర తక్కువ అయ్యింది. ఇప్పుడయినా క్లియరెన్స్ తెచ్చుకుని అమ్ముతారా?

శ్రీ కె.విద్యాధరరావు:– 10,000 టన్నులు ఉంటే 20,000 టన్నులు చేయడానికి ముఖ్యమంత్రి సర్వదా కృషిచేస్తున్నారు. రెండు పర్యాయాలు చెప్పాను. రైతులకు, కార్మికులకి ఉపాధి లేకుండా పోతోందని జనార్దన రెడ్డిగారు అన్నారు.

రైతులకు త్వరగా బాకీలు చెల్లించాలని అన్నారు. For want of supply of cane and for not paying the dues, Factory will not be allowed to be closed down. This Government is seized of the matter. We will immediately come to the rescue of the farmers by paying their dues. We have already cleared more than roughly Rs.16 crores. The remaining Rs.4.5 crores will also be paid at the earliest. Government is taking all steps.

ఇందాకే మిత్రులు అడిగారు. ప్రతిపక్ష నాయకులతో ముఖ్యమంత్రి సమావేశం జరుపుతారా అని అడిగారు. మళ్ళీ ఇది వారి దృష్టికి తీసుకువస్తాను. తప్పకుండా వారికి పేమెంట్ చేయడం జరుగుతుంది.

I cannot tell them the cut off date. It is the question of money. We have to make arrangement The factory is sick. The Government is coming to its rescue. The House should appreciate the attempt made by the Government. More than 75 percent of the dues have been paid. For the remaining 25 percent, the Government is taking all necessary steps. We are assuring that we will clear it.

ఉ. 10.00

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- తప్పుడు సమాచారం ఇచ్చారు సార్

(అంతరాయం)

MR.SPEAKER: You give a notice of breach of privilege. You cannot say that the Government has given wrong information.

(అంతరాయం)

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- ఐ విల్ ప్రూవ్ ఇట్ సార్. నిజామాబాద్ జిల్లాలోని బోధన్‌కి సంబంధించి.... మైక్ ఇవ్వండి సార్...Officer was also kidnapped.

(అంతరాయం)

If they give wrong answers, we can atleast submit to you.

MR.SPEAKER: You cannot say that hea has given wrong answer. He can also say that you have put wrong question. It is not the way. If you want to ask clarification, you ask clarification.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- మంత్రిగారు ఇచ్చిన జవాబులో వర్చేజ్ ట్యాక్స్‌కి సంబంధించి ఈ సంవత్సరాంతంలో ఇస్తామని చెప్పారు. ఈ ఫ్యాక్టరీలు ఏ నియోజకవర్గాలలో ఉన్నాయో అక్కడ ఉన్న శాసనసభ్యుల బాధని మీ వ్యక్తము చేస్తున్నాము. మంత్రిగారు వర్చేజ్ ట్యాక్స్‌కి సంబంధించి ఈ సంవత్సరంలో ఇస్తామన్నారు. కానీ గ్యాలరీలో ఉన్న అధికారులు మీకు చెపితే కొన్ని ఫ్యాక్టరీలకు ఇచ్చింది వాస్తవమే అన్నారు. సత్యదూరమైన సమాచారం నేను ఇచ్చానా లేక ఆయన ఇచ్చారా? మీరు వర్చేజ్ ట్యాక్స్ ఒక సంవత్సరానికే చెల్లించారా?

(అంతరాయం)

SRI K.VIDYADHARA RAO: Sir, he is unnecessarily misleading the House.

SRI CH.VIDYASAGAR RAO: I am not misleading the House.

SRI K.VIDYADHARA RAO: He has got the uncanny knack of twisting the facts.

SRI CH.VIDYASAGAR RAO: Sir, there is no question of twisting the facts.

MR. SPEAKER: You are saying what he is saying is not correct and he is saying what your are saying is not correct. What can the House do?

SRI CH.VIDYASAGAR RAO: You have to find it out.

MR.SPEAKER: We have discussed at length. (To the Minister for Panchayati Raj) you hold a meeting with the Floor Leaders.

(అంతరాయం)

SRI K.VIDYADHARA RAO: Sir, I stand on facts. We have released Rs.12 crores. Orders have been passed.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు పేమెంట్స్‌కి సంబంధించి సమావేశం ఏర్పాటు చేయలేదు. ఈ ఫ్యాక్టరీలను అమ్మడానికి మాత్రమే సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్స్ మా దగ్గర ఉన్నాయి. మేము చాలా డిస్కస్ చేశాము. మీరు ఒక కటాఫ్ డేట్ చెప్పండి. When that amount is going to reach? పేపర్ రిలీజ్ చేశారు.

(అంతరాయం)

SI K.VIDYADHARA RAO: In a day. Let the Hon.Member know. He has said that we have not paid purchase for the last six years.

1994–95లో కొన్ని ఫ్యాక్టరీలలో పర్చేజ్ ట్యాక్స్ చెల్లించలేదన్నారు. దానికి కారం ఏమంటే 90 రూపాయలకి పర్చేజ్ ట్యాక్స్ పెంచడంవల్ల 90 రూపాయలు చెల్లించలేదు. ఈనాడు నిజాం షుగర్ ఫ్యాక్టరినే కాకుండా....

(అంతరాయం)

డ్యూస్ కలెక్షన్ అయినాక పేమెంట్ చెల్లించడం జరుగుతుంది.

I have said very clearly.

MR.SPEAKER: You hold a meeting with the floor leaders on this issue.

SRI K.VIDYADHARA RAO: Sir, the Chief Minister has already held a meeting on this.

MR.SPEAKER: On this issue.

SRI K.VIDYADHARA RAO: The Chief Minister is fully concerned about it. The Chief Minister has committed himself to pay the amount. He

has released more than 75%. What is remaining is only Rs.4.65 crores. The chief Minister is taking all interest to get the money released and paid to the farmers. అందుకని డబ్బు పే చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఈ విషయంలో మేము విభేదించినా, జాప్యం చేసి నిర్లక్ష్యం చేసినా అప్పుడు వారి సూచనలను తీసుకోవచ్చు. We are committed. We are going to pay.

(అంతరాయం)

SRI CH.VIDYASAGAR RAO: Let him convene a meeting in his chambers.

MR.SPEAKER: You convene a meeting with the floor leaders.

MR.SPEAKER: On 30h you convene a meeting.

SRI K.VIDYADHARA RAO: On 30th at 4.00 P.M. I will hold a meeting.

3600–వి శ్రీ ఆర్.గాంధి :– మద్యనిషేధ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

రాష్ట్రంలోని ఆబ్కారీ కాంట్రాక్టర్ల నుండి కోట్లాది రూపాయల ఆబ్కారీ బకాయిలను వసూలు చేయవలసినవున్న విషయం నిజమేనా?

అయితే, ఆబ్కారీ కాంట్రాక్టర్ల నుండి వసూలు చేయవలసి వున్న బకాయిల మొత్తమెంత?

ఎప్పటిలోగా ఈ బకాయిలను వసూలుచేస్తారు?

మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– అ) అవునండీ.

ఆ) 30-6-1996 నాటికి రూ.64.40 కోట్ల మొత్తం వసూలు చేయవలసి వున్నది.

సి) బాకీ మొత్తాన్ని వసూలు చేయడానికి అన్ని చర్యలను శీఘ్రతరం చేయడం జరుగుతుంది.

శ్రీ కె.రామకృష్ణ (అనంతపురం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 30.6.96 నాటికి 6.60 కోట్ల రూపాయల బాకీ ఉందని చెప్పారు. రాష్ట్రంలో సారా నిషేధం విధించి ఒక సంవత్సరం 9 నెలలకు పైన కావచ్చింది. మంత్రిగార్కి, ప్రభుత్వానికి, మద్యనిషేధం ఎవరైతే విధించారో వారికి ఈ ఎక్సైజ్ కాంట్రాక్టర్లపై ఇంత ప్రేమ ఎందుకు ఉంటుందో నాకు అర్థం కావడంలేదు. ఇది షార్ట్ నోటీస్ క్వశ్చన్ అయినప్పటికీ 30.6.1996 నాటికే సమాధానం చెప్పారు. లేటెస్ట్ సమాచారం ఇవ్వలేదు. ఎప్పటిలోగా ఈ బకాయిలను వసూలు చేస్తారంటే సమాధానంలో చర్యలు తీసుకొంటున్నామని అంటున్నారు. మీరు చర్యలు ఎప్పటివరకు తీసుకొంటారు? ఎప్పటిలోపు బకాయిలు వసూలు చేస్తారు? ఈ ఎక్సైజ్ కాంట్రాక్టరు కోట్లాది రూపాయలు ఉన్నవారే. అయినా ప్రభుత్వానికి బకాయిలు ఎగవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వీరి ఆస్థులను మీరు జప్తుచేస్తారా? ఏవిధంగా వసూలు చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– వీటికి ప్రధానమైన అవరోధం మద్యనిషేధం అమలు చేయడమే. కాంట్రాక్టర్లు ఆ వ్యాపారంలో లేకపోవడం వల్లే ఈ బకాయిలు పెండింగ్‌లోకి వచ్చిన మాట వాస్తవం. 1947వ సంవత్సరం, స్వాతంత్ర్యం వచ్చిన తెల్లవారు జాము నుంచి ఉన్న బకాయిలు మొత్తం రు.64 కోట్లు. కాంట్రాక్టర్ల యొక్క ఆస్తులను జప్తుచేస్తారా? అని సభ్యులు అడిగారు. తప్పకుండా చేస్తాము. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి ఆర్.ఆర్. యాక్ట్ క్రింద కూడా బుక్‌చేసి వారి ఆస్తులు జప్తుచేసైనా వసూళ్ళు చేయమని చెప్పడం జరిగింది.

ఉ.10.10

ఇప్పటినుంచి రెవ్యూ కూడా పెట్టి ప్రతి మూడుమాసాలకు ఒకసారి జిల్లాల వారీగా ఈ బాకీలు వసూలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– ఈ బకాయిలు ఏ సంవత్సరం ఎక్కువ వున్నాయి? ఎప్పటినుంచి ఎప్పటివరకు ఇప్పటికి ఎంత వసూలు చేశారు? ఇప్పటివరకు వసూలు చేయడానికి కారణాలు ఏమిటి? ఇప్పుడు కాంట్రాక్టర్ల ఆస్తులే కాకుండా జమానతు కూడా తీసుకుంటారు కనుక, జమానతుదారుల నుండి, లేక కంట్రాక్టర్ల నుండి వారి ఆస్తులను ఎందుకు జప్తుచేయలేదు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– 1947 నుంచీ బకాయిలు వున్నాయి. 1994-95, 1993-94, 1992-93, 1991-92, 1990-91, 1989-90, 1988-89 సంవత్సరాలలో ఎక్కువ వున్నాయి. కొన్ని కేసులు కోర్టులలో వున్నాయి. వారు స్టే తెచ్చుకున్నారు. కనుక అవి ఆగిపోయి వున్నాయి. మిగిలిన వాటిని వసూలు చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన చర్యలను శీఘ్రతరం చేస్తామని తెలుపుతున్నాను. వివరాలన్నీ సభ్యులకు పంపుతాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మంత్రిగారు చెప్పిన విషయం చాలా విచిత్రంగా వుంది. 1947లో అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడలేదు. అందువల్ల 1947 మొదలుకొని 1965 వరకు ప్రొహిబిషన్ ఆంధ్రదేశంలో వుంది. ఆ తరువాత 1969లో తెలంగాణాలో ఎక్స్‌టెండ్ చేశారు. నా మనవి ఏమంటే, ఈ విషయంలో అప్పులు/ఎరియర్స్ ఎంత వున్నాయి? 1990-91, 1991-92 వరకు మనం కొత్త ఎక్సైజ్ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పటివరకు వచ్చిన బాకీలు, వున్న బాకీల వివరాలు పేర్లతో సహా తెలుపండి. నాకు తెలిసినంతవరకు 58 కోట్ల రూపాయలు పాత బాకీల ఎరియర్స్ వున్నాయి. మీరు 1992, 91 వరకు అంటున్నారు. 1990-91 వరకు ఎంత అన్న వివరాలు చెప్పండి. అంతేగాని ఈవిధంగా హౌసును తప్పుత్రోవ పట్టించవద్దు. ఈ వివరాలన్నీ క్షుణ్ణంగా విచారించి, సమస్యను ఏరకంగా పరిష్కరించాలి, వివరాలన్నీ సభకు తెలియజేయవసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఇయర్‌వైజ్, జిల్లా వారీ డిటేల్స్ అన్నీ గౌరవ సభ్యులకు ఈ సభలో టేబుల్స్‌పై పెడతామని చెపుతున్నారు. ఆ పేర్లతో సహా జిల్లావారీ, సంవత్సరాల వారీ వివరాలు టేబుల్స్ మీదకు పంపించడానికి సిద్ధంగా వున్నాము.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు):- ఎక్సైజు బకాయిలు వున్న వ్యక్తులుగాని, ఆస్తులు గానీ మొత్తం ఎంత వుంది? ఆ వ్యక్తుల, ఆస్తుల పేర్లను సభా సమక్షంలో వుంచండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- సుమారు 12 వేల కోట్లు వున్నాయి. పేర్లతో సహా సభముందు పెడతాను.

(అంతరాయం)

సభా కార్యక్రమము

MR.SPEAKER: Now, 304 (Interruptions)

No Zero-Hour. No Special Mentions. I have taken decision.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి): నిన్న మాకు జరిగిన ఇన్‌జస్టీస్ గురించి మీకు చెప్పవలసిన అవసరం వుంది.

MR.SPEAKER: What injustice has been done to you? No. I am not allowing any Zero-Hour or Special Mention. Straightaway, I am going to 304, What is this?

శ్రీ జె.సి.దివాకరరెడ్డి: ఈ ప్రభుత్వం రైతులకు యిచ్చే కరెంటు, నీటి పారుదల విషయాలను, వేసే పన్నుల విషయంలో ముఖ్యమంత్రిగారికి తెలుపుకునేందుకు అనంతపురం జిల్లా నుండి రైతులు, నిన్న యిక్కడికి వచ్చారు. మీకు తెలిసిన విషయమే. దక్షిణ భారతదేశంలో అతి తక్కువ వర్షపాతం కలిగిన జిల్లా అనంతపురం. ఎడారి నివారణ పథకం క్రింద దక్షిణ భారతదేశంలో అనంతపురం కూడా వుంది. అటు కేంద్రప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని గుర్తించాయి. ఈ సందర్భంగా పెంచిన కరెంట్ ఛార్జీలను, పన్నులను గూర్చి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి విన్నవించుకోవాలన్న ఉద్దేశ్యంతో నిన్నటి రోజున అనంతపురం నుంచి సుమారు 2 వేల మంది యిక్కడకు వచ్చారు. నేను వర్సనల్‌గా ముఖ్యమంత్రిగారిని కలిసి "దయజేసి వారు చెప్పే మాటలను వినండి, వారికి న్యాయం చేయండని" చెప్పాను. అప్పుడు వారు నేను బయటకు వచ్చి ఎవరినీ రిసీవ్ చేసుకోను. ఎటువంటి వినతి పత్రాలను తీసుకోను అన్నారు. అయితే మీ సహచర మంత్రి దేవేంద్ర గౌడ్ గారిని అయినా పిలిపించి వారి మనవి వినవలసిందిగా కోరాను. అయినా అందుకు కూడా వారు ఒప్పుకోలేదు. నిన్నటిరోజున మాజీమంత్రి రఘువీరా రెడ్డిని, మాజీ మంత్రి శమంతకమణిని, అనంతపురం మాజీ మంత్రి అనంత వెంకటరెడ్డిని అరెస్టు చేశారు. వారిని వివరీతంగా పోలీసులు

చితకబాదారు. ముగ్గురు రైతులను రక్తం కారేట్లుగా పోలీసులు గాయపరచారు. వీరందరికీ నీరు, ఆహారం యివ్వకుండా అక్కడ వుంచారు. మీ ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తుందన్నారు.

(అంతరాయం)

MR.SPEAKER: What injustice has been done to you? You can meet the Minister and tell. You ae putting it for discussion. On 30th it is coming up or discussion. Now I do not allow it. You tell me, what injustice has been done to you.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- అనంతపురం జిల్లాలో లక్షా 28వేల కరెంట్ కనెక్షన్స్ వుంటే, రైతులు ఈ ఛార్జీలు చెల్లించలేక ముఖ్యమంత్రిగారితో విన్నవించుకోవాలని నిన్నటి రోజు యిక్కడికి వచ్చారు. మరి ప్రభుత్వం ఈ విషయాలను గుర్తించాలి. ఈ ప్రభుత్వానికి రైతులపైన ఎటువంటి ప్రేమా లేదు.

MR.SPEAKER:-just wait. Plese let me know what is that bundle.

(At this juncture, mike is withdrawn to Sri. J.C.Diwakara Reddy)

MR.SPEAKER: I am asking one question. What are the contents in that bundle?

(Interruptions)

Please answer my question. What are the bundles which you have brought without permission of the chair? I am asking one question.

SRI J.C.DIWAKARA REDDY: Sir, as per rules...

MR.SPEAKER: I know the rules, please. Let me ask one questions, please. I will permit you later. Without the permission of the Chair no Member is supposed to bring any bundles. How to control the House? I have not given any permission to you to bring bundles. Having brought them into the House, now, you are trying to take my permission. It is illegal and against the rules. You have brought so many bundles.

(Interruptions)

No. He told that some inustice has been done to him. But, you are not supposed to bring bundles.

SRI D.NAGENDER (Asifnagar): Sir,

MR.SPEAKER:what is that? What Nagnder? Your leader is on is legs.

SRI J.C.DIWAKARA REDDY: Sir, please hear me.

MR.SPEAKER: You are not supposed to bring any bundles to the House without my permission. It is not good. Rules do not permit. I have

to verify. Tell me what injustice has been done to you, Please take out those bundeles out of the House. Symbolic presentation is enough. First, you take out those bundels.

(Interruptions)

MR.SPEAKER: You have brought so many bundles.

You take those bundles out of the House. Then, I will give permission to speak.

నాకేమీ అభ్యంతరం లేదు. నాగేందర్ గారూ. మీ లీడర్ నిలబడి వున్నారు. మీరెండుకు లేచి మాట్లాడుతున్నారు?

శ్రీ పి.జనార్దన రెడ్డి: నెక్స్‌టైం దీనిపై ఏదయినా డెసిషన్ తీసుకొందాము. ఇప్పటికి మాత్రం 2 నిముషాలు పర్మిషన్ ఇవ్వండి సార్.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: అధ్యక్షా, తమకు తెలియంది కాదు. అనంతపూర్ జిల్లా కరువు జిల్లా. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం ఎడారి నివారణ పథకం క్రింద తీసుకొని అక్కడ సహాయం చేస్తున్నారు. ఈ మధ్య రాష్ట్రప్రభుత్వం పెంచిన ఎలక్ట్రిసిటీ ఛార్జీలు చెందినదానికి నిరసనగా అనంతపూర్ జిల్లాలో 1 లక్ష 25వేల కనెక్షన్లు వుంటే 1 లక్ష 20 వేలమంది ముఖ్యమంత్రిగారికి జాబులు రాసి తెచ్చారు. మేము ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారిని అడిగాము. వచ్చిన డెలిగేట్స్‌తో మాట్లాడండి, మీకు తీరికలేకపోతే దేవేందర్ గౌడ్ గారిని పంపమని అడిగాము. దానికి కూడా రెఫ్యూజ్ చేశారు. వారంతా గాంధీభవన్ నుండి ఇక్కడకు వస్తుంటే పోలీసులు దురుసుగా ప్రవర్తించి బాయ్‌నెట్స్‌తో కొడితే ముగ్గురు గాయపడ్డారు. వారు ముగ్గురూ కూడా అక్కడి గ్రామాలలో సర్పంచ్‌లు...

MR.SPEAKER: Give it to me, please. You handover the rest of the bundles also.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి: అన్యాయం జరుగుతోందని అంటే నిన్న జనార్ధన రెడ్డిగారిని, నన్ను అరెస్ట్ చేశారు. మరి ఎవరయినా చస్తే వారి దగ్గరకు వెళుతున్నారు కానీ.....

MR.SPEAKER: Please take your seat. It is over. We are after the time. Day after tomorrow the subject is coming and you can discuss on it. I have requested you several times. Today we are after the time. That is over.

శ్రీ పి.జనార్దనరెడ్డి: రెండు నిముషాలు ఇవ్వండి అధ్యక్షా.

Mr. Speaker :- That is over. The Chief Minister wants to make statement. Please take your seats. No. I cannot help. Day after tomorrow you can raise it.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : రైతులు వారి బాధ చెప్పుకోడానికి వస్తే ఇది న్యాయమేనా సార్? మమ్ములను అరెస్ట్ చేశారు.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు లేచి నిలబడి సమయం కావాలని కోరసాగారు)

శ్రీ కె.బాపిరాజు :– దయచేసి 2 నిమిషాలు ఇవ్వండి సార్.

Mr. Speaker :- I have given enough time to him. Please take your seats. Do not discuss all details. You tell what injustice has been done to him? I have requested several times the floor leaders and the Hon'ble Members to co-operate because today there is constitutional obligation. What is your conclusion, please?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి :– నిన్నటి రోజును 300 కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన రైతులతో మాట్లాడడానికి తీరిక లేదు. శ్రద్ధ లేదు. ప్రజల మీద ప్రేమ లేదు. ప్రజలు చనిపోతే తప్ప ఈ ప్రభుత్వం వినదారు కదలదారు ఇది ఏమి చెవిటి, గుడ్డి ప్రభుత్వమో మాకు తెలియడం లేదు అధ్యక్షా, మాకు అర్థం కావడం లేదు.

MR.SPEAKER: Please take your seat. I am once again requesting the floor leaders and the Honble Members toco-operate. We have got constitutional obligation to be fulfilled. We have to complete the Demands. Please Co-operate with the Chair.

ముఖ్యమంత్రిగారి ప్రకటన: టెండర్స్ విధానం గురించి

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఇంతకుముందు ఈ సభలో గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. ఎక్కడయితే అవినీతి, లేకపోతే పబ్లిక్ మనీ స్కోప్ వుందో ఆ సిస్టం మార్చాలి. దీనివలన వీలయినంత కరప్షన్ ఎరాడికేట్ అవుతుంది. కరప్ట్ ఫ్రీ అని చెప్పలేను గానీ దీనిని వీలయినంతవరకు మినిమైజ్ చేయాలని ఈ చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా ఎడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ అంటే సిస్టంలో మార్పులు చేర్పులు తెచ్చి ఎఫిషియంట్‌గా పనిచేసే బెటర్ సర్వీస్ ఇవ్వాలని....

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి:– స్టేట్‌మెంట్ కాపీలు మాకు ఇవ్వలేదు సార్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:– అన్నీ సర్క్యులేట్ చేస్తున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఫ్లోర్ లీడర్స్‌కు ఇస్తే సరిపోతుందా.

MR.SPEAKER: All the Honble Members will be supplied with copies within one minute.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:– వెంకటరెడ్డిగారూ మొత్తం నేను చదువుతాను. ఇంటికి వెళ్లి డిటెయిల్డ్‌గా చదువుకొని సూచనలు ఇవ్వండి కావాలంటే. దీనిపై ఒక నిర్ణయం తీసికొని కొన్ని డిపార్ట్‌మెంట్స్ మీద యాక్షన్

తీసికోవడం జరుగుతుంది. ముందుగా పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో ఇప్పుడు ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేస్తున్నాము. దీనికి కాంప్రహెన్సివ్ రూల్ తేవాలనే విధంగా ఏ డిపార్ట్‌మెంట్‌ను ఏవిధంగా స్ట్రీమ్‌లైన్ చేయాలనేది ఆలోచిస్తున్నాము. ఇందులో సబ్‌స్టాన్షియల్ డిలే అవుతోందని అందరికీ తెలుసు. పను కాకపోవడమే కాకుండా విపరీతమయిన కాస్ట్ ఇన్‌వాల్వ్ అవుతోంది. ఎక్స్‌పెండిచర్ కూడా మనం పెట్టింది వృధా అవుతోంది. దీనికి కారం అలోచిస్తే కంట్రాక్టర్స్ అందరు కొల్యూడ్ కావడం, రింగ్ కావడం డిక్టేట్ చేసి ఎక్సెస్ కోట్ చేయడం జరుగుతోంది. వర్క్ చూస్తే లో క్వాలిటీ ఉండి, దీనిపై సరైన సూపర్‌విజన్ కూడా లేకుండా మనం దెబ్బతింటున్నాము. ఇదేకాకుండా కోర్టుకు వెళ్ళి అనెవాయిడబుల్ లిటిగేషన్ పెట్టి సంత్సరాల తరబడి గడువు పెంచడంవలన కాస్ట్ విపరీతంగా పెరుగుతోంది. మాల్‌ప్రాక్టీస్ చేయడం, బయటనుండి ఇన్‌ఫ్లూయన్స్ చేసి టెండర్లు ఫలానా వారికి ఇవ్వండని చెప్పడం జరుగుతోంది. ఇది కాకుండా టెండర్స్‌లో వుండే కొన్ని డిఫెక్ట్‌లను పట్టుకొని ఒక్కొక్క వర్క్‌కు ఒక రేటు వుంటుంది కాబట్టి బాగా ప్రాఫిట్ వచ్చే పనులు చేసి లాభం లేని పనులు వదిలిపెట్టడం జరుగుతోంది. ఇవన్నీ ఆలోచించి ఒక కాంప్రెన్సివ్ పాలసీ తీసుకొని రావాలని నిర్ణయించాము. ఆ ప్రకారంగానే ఈరోజు కంట్రాక్టర్స్ అందరినీ పిలిచి మాట్లాడాను. ఇంజనీర్స్‌ను పిలిపించి మాట్లాడడం జరిగింది. ఆఫీసర్స్‌తో మాట్లాడాము. పబ్లిక్‌తో మాట్లాడాలని అనుకొంటున్నాము. మీకు తెలపడం జరిగింది. పబ్లిక్ డాక్యుమెంట్స్‌గా థరో డిస్కషన్ జరిగిన తరువాత మీ అందరితో మాట్లాడిన తరువాత దీనిపై డెసిషన్ తీసుకొంటాము. ఈరోజు కంట్రాక్టర్లకు ఎస్టిమేట్ లేకుండా వర్క్ శాంక్షన్ చేస్తున్నాము. తరువాత ఎస్టిమేట్ తయారుచేసి కంట్రాక్టరును కూర్చోబెట్టి ఎస్టిమేట్స్ తయారుచేసే పద్ధతులు తయారయినాయి. అందువలన దీనికి రెండు స్టేజ్‌లు పెట్టుకొని మొదటి స్టేజ్‌లో డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ చేయడం, ల్యాండ్ ఎక్విజిషన్ చేయడం, క్లియరెన్స్ ఇవ్వడం, ప్రిపరేషన్ ఆఫ్ డిజైన్ డ్రాయింగ్ తయారుచేసిన తరువాత సెకండ్ స్టేజ్‌కు వెళుతున్నాము. ఇందులో అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ శాంక్షన్ చూచి టెండర్స్ పిలవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇక రేట్ల విషయం వస్తే స్టాండర్డ్ షెడ్యూల్డ్ రేట్లు రియలిస్టిక్‌గా లేవు. మార్కెట్‌లో వున్నరేట్లు కాకుండా ఇష్టం వచ్చిన పద్ధతిగా చేసేందుకు స్కోప్ ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. ఇన్‌పుట్ రియలిస్టిక్ బ్రైస్‌తో ఎస్ఎస్ఆర్ తయరుచేయాలని అనుకొన్నాము. ఈ వర్క్స్ సిస్టం చూసుకొని వాటర్ వయబిలిటీ వచ్చే విధంగా జనవరిలో రడీచేసి టెండర్స్ పిలిచి వానాకాలం పూర్తికాగానే వర్క్స్ స్టార్ట్ చేయాలనే దీనిని వాటర్ ఇయర్ క్రింద పెట్టామని తెలియజేస్తున్నాను. డెలిగేషన్ ఆఫ్ పవర్స్ చూస్తే 80 సంవత్సరాల క్రితం ఏదయితే ఉన్నాయో అదే కాపీ ఇప్పుడు కూడా వున్నాయి.

కాస్ట్ ప్రొడక్షన్, దాని ప్రకారం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ పెంచడం జరగలేదు. ఎడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ పవర్స్ ఎక్కువ రియలిస్టిక్‌గా ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. అదేవిధంగా రిజిస్ట్రేషన్ రూల్స్ కూడా కంట్రాక్టర్స్ ఎవరయితే చేసుకుంటున్నారో ఆ రిజిస్ట్రేషన్ రూల్స్ కూడా ఎప్పుడో తయారుచేశారు. అవి కూడా ఈ మధ్య అప్‌టుడేట్ చేయలేదు.

ఉ.10.30

1984లో తయారు చేయడం జరిగింది. అవి కూడా రివైవ్ చేస్తున్నాము. అంతేకాకుండా వారు కట్టవలసినటువంటి డిపాజిట్ కూడా తక్కువగా వుంది. దానిని రెండు నుంచి ఐదు టైమ్స్ ఆ టెండర్ వాల్యూనిబట్టి పెంచాలని చెప్పి డెసిషన్ తీసుకుంటున్నాము. ఇదే కాకుండా కన్సర్వ్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ డిపార్ట్‌మెంట్‌లో రికార్డ్స్ అన్నీ ఎస్టాబ్లిష్ చేసి ఎవరి గురించి అయితే మనము మాట్లాడుకుంటున్నామో, అసెంబ్లీలో ఎన్నోసార్లు చర్చించామో ఎప్పుడూ ఒక కంట్రాక్టర్ని కూడా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన పాపాన పోలేదు.. మంచివాడు కాని చెడ్డవారు కాని అందరిని సమానంగా చూస్తున్నాము. అందుకని చెడ్డవారు ఎక్కువ అవుతున్నారు. మంచివారు కనుమరుగైపోతున్నారు అని మీకు తెలియజేసుకుంటున్నాను. అందుని ఈ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ ఎవరైతే కంట్రాక్టర్స్ ఉన్నారో వారి లిస్టు పెట్టుకోవడం, బాగా పనిచేయకపోతే వీడింగ్ ఔట్ కాని, డిమోషన్ కాని, బ్లాక్‌లిస్టింగ్ కాని పీరియాడికల్‌గా చేయమని చెప్పి తయారు చేస్తున్నామని చెప్పి మీకు తెలియజేస్తున్నాము. ఇ.ఎమ్.డి మీరు చూస్తే ఇంతవరకు ఇది కరెక్ట్‌గా తిరిగి ఇచ్చేటప్పుడు మనకు కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. దీనిని సింప్లిఫై చేయాలని అనుకుంటున్నాము. ఆవిధంగా డెసిషన్ తీసుకుంటామని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా డిఫాల్ట్ లయబులిటీ– ఈరోజు పనిచేస్తున్నారు, మూడు నెలల్లో ఆ వర్క్ పోతోంది. దానిని అడిగే నాధుడు లేడు. ఇప్పుడు ఉన్న టెండర్స్‌లో మాత్రం ఆరునెలలు గ్యారంటీ ఇస్తున్నారు. ఆరునెలలు కాకుండా ఒక సంవత్సర ఈ రోజు పనిచేసిన తరువాత ఒక సంవత్సరం లోపల పని బాగా లేకపోయినా, ఇన్‌ఫీరియర్ క్వాలిటీ వున్నా, లేకపోతే డేమేజెస్ వచ్చినా టోటల్‌గా రికవరీ చేసే క్లాజ్ కూడా పెడుతున్నామని మీకు తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా డిస్కౌంట్ ఆఫ్ టెండర్స్ – ఈ రోజు కొంతమంది మామూలుగా లెస్ కోట్ చేసేస్తున్నారు. లెస్ కోట్‌చేసి పనిమాత్రం ఒకటి రెండు బిల్స్ తీసుకొని పారిపోతున్నారు. ఆవిధంగా కూడా ఏక్చువల్‌గా ఎంతయితే ఎమౌంట్ వుందో దాని కటే లెస్ ఎంత కోట్ చేస్తున్నారో, మినిమమ్ 50 శాతం డిపాజిట్ చేయమని చెపుతున్నాము. లేకపోతే వారు వుండే పరిస్థితి లేదని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. పెర్‌ఫార్మెన్స్ బాండ్ కూడా ఈరోజు పెర్‌ఫార్మెన్స్ బాండ్‌తో ఎవరయితే వున్నారో రు.40 లక్షల పైన పని ఉంటే కంపల్సరీగా 15 శాతం బ్యాంక్ గ్యారంటీ ఇవ్వమని చెప్పి పెడుతున్నామని

మీకు తెలియజేస్తున్నాను. ఇంతకుమునుపే నేను మీకు చెప్పాను. మామూలుగా ఒక వర్క్ ఉంటే వీక్‌మీల్‌గా పెడుతున్నాము. ఒకోదానికి ఎస్టిమేట్స్ ఇచ్చి రేట్స్ ఇస్తున్నారు. ఏ రేట్స్ వయబుల్‌గా ఉంటే ఆ రేట్స్‌ది మాత్రమే చేస్తున్నారు. ఏదయితే నష్టం వస్తుందని అనుకుంటున్నారో దానిని తప్పించుకొని వెళ్ళిపోతున్నారు. ఆ విధంగా కాకుండా ఓకపని వచ్చినట్లయితే మొత్తం రేట్స్ కాలిక్యులేట్ చేసి టోటల్ వాల్యూ ఆఫ్ ది టెండర్ ఎంత ప్లస్ వచ్చారో, ఎంత మైనస్ వచ్చారో చూసుకొని కంప్లీట్‌గా వర్క్ కంప్లీట్ చేయాలనే క్లాజ్ పెడుతున్నాము. దీని వల్ల పని పూర్తయ్యే దానికి అవకాశం ఉంటుందని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మెటీరియల్స్ కూడా – సిమెంట్ మనము ఇస్తున్నావు. ఇసుక ఆయనను తెచ్చుకోమంటున్నావు. ఇంకోటి తెచ్చుకోమంటున్నాము, దీనివల్ల మీరు సకాలానికి ఇవ్వలేదు కాబట్టి ఆన కాస్ట్ ఎస్కలేషన్ క్రింద మళ్ళా క్లెయిమ్ చేసుకొని కోర్టుకి పోయి డబ్బులు కలెక్ట్ చేసుకొనే పరిస్థితి ఉంది. దానివల్ల సిమెంట్ కాని, స్టీలు కాని, తారుకాని ఇవన్నీ వారు తెచ్చుకొనేలా పెడుతున్నాము. దానివల్ల కాస్ట్ ఎస్కలేషన్ మనకు లేదని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ప్రయిస్ కూడా ఏదయితే ఎస్కలేషన్ క్లాజ్ ఉందో ఎవరికి అంటే వారికి ఇచ్చేస్తున్నాము. అట్లా కాకుండా రెండుకోట్లు మినిమమ్ ఉండి 18 నెలలు అంటే బియాండ్ గవర్నమెంట్ తప్పువల్ల పోతే తప్ప మిగిలిన వారికి కాస్ట్ ప్లస్ ఎస్కలేషన్ క్లాజ్ వర్తించదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. వర్క్స్ కూడా డీసెంట్రలైజేషన్‌కి కొంత పవర్స్ ఇవ్వాలనుకుంటున్నాము. ఒకోసారి పని మధ్యలో నేమ్ రేట్స్‌కి కూడా ఆగిపోతోంది. వానికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలంటే మళ్ళీ పైకి రావలసి ఉంటుంది. ఆవిధంగా కాకుండా క్రింది అధికారులకే అధికారం ఇచ్చి ఆ రేట్స్‌కే ఇమ్మీడియెట్‌గా కంప్లీట్ చేయించడం, కొంతమంది మధ్యలో వదిలిపెట్టిపోతే ఇమ్మీడియట్‌గా ఎన్ఎన్ఆర్ రేట్స్, ఆ ప్రజంట్ రేట్స్ తీసుకొని ఎస్టిమేట్స్ తయారుచేసి వర్క్ కంప్లీట్ చేయమంటున్నామని మీకు తెలియజేస్తున్నాను. టోటల్ కంట్రాక్టర్స్ అందరిని కూడా కంప్యూటరైజ్ చేసి వారి ఫెర్‌ఫార్మెన్స్ చూసుకుంటూ ఎవరయినా ఏ డిఫాల్టర్ అయినా అదర్ డిపార్ట్‌మెంట్స్‌లో కూడా బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డెసిషన్ తీసుకోవాలని అనుకుంటున్నాము. అదేమాదిరిగా అందరికి ఐడెంటిటి కార్డ్స్ ఇచ్చి, ఎందుకంటే చూస్తున్నాము ఎవరు పోతున్నారో, ఎవరు టెండర్ బాక్స్‌లో వేస్తున్నారో, టెండర్ బాక్స్‌లు ఎత్తుకొని వెళ్ళిపోవడం ఇలాంటివి మనమే చూశాము. కాబట్టి ఐడెంటిటీ కార్డ్స్ ఇచ్చి ఐడెంటిటి కార్డ్స్ ఎత్తుకుపోయి టెండర్ బాక్స్‌లో వేసేవిధంగా, అదేవిధంగా బై పోస్ట్‌కాని, రెండు మూడు దిక్కుల పెట్టడం కాని, ఆ డిటెయిల్స్ అన్నీ ఉన్నాయి, అవన్నీ చదవవలసిందిగా మిమ్ములను కోరుకుంటున్నాను.

అదేవిధంగా ఎక్సెస్ కాని లెస్ కాని ఈరోజు మనము ఆనందపడుతున్నాము. కోటి రూపాయలది రు.25లక్షలకు చేస్తాను అంటే మనము సంతోషిస్తూ ఉంటాము. రు.25 లక్షలకు ఏ కంట్రాక్టరు స్వంత డబ్బులు పెట్టి చేయరు. ఇన్‌ఫీరియర్ క్వాలిటీ చేయాలి లేకపోతే సగముచేసి వదలిపెట్టి వెళ్ళిపోవాలి. కాబట్టి ఎక్సెస్ కాని రియలిస్టిక్ రేట్స్ ఇస్తున్నాము కాబట్టి ఎక్సెస్ కాని లెస్ కాని 25 శాతం కంటే ఎక్కువ వుంటే మనము దానిని ఎంటర్‌టెయిన్ చేయమని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాము. ఆవిధంగా కూడా ఆలోచిస్తున్నాము. దీనిపైన బెటర్ సిస్టమ్ వుంటే సజెషన్స్ ఇవ్వవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. అదేమాదిరిగా ఫార్మర్స్ అందరినీ మోటివేట్ చేసి వాటర్ యూజర్స్ అసోసియేషన్ తయారుచేసి ఈ కెనాల్స్ కాని డ్రెయిన్ కాని రైతులకు అప్పచెప్పాలనుకుంటున్నాము. అది కూడా దీనిలో వస్తుందని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా అన్ని గ్రామాలలో శ్రమదానం క్రింద ఎవరయితే బెనిఫీషియరీస్ ఉన్నారో వారు ముందుకు వస్తే పనులు ఆన్నీ వారికే ఇవ్వాలని అనుకుంటున్నాము. ఆవిధంగా టోటల్ వర్క్స్ అన్నీ కూడా వారికి ఇస్తామని మీకు తెలియజేస్తున్నాను. అయితే పెర్‌ఫార్మెన్స్ కాని క్వాలిటీ దగ్గర మాత్రం కాంప్రమైజ్ లేదని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా దీనికి డిటెయిల్డ్‌గా ఈరోజు ఇంకా మొత్తం డాక్యుమెంటు ఉంది. సాయంత్రం లోపల మెంబర్స్ అందరికీ సర్కులేట్ చేస్తున్నాము. మీరు స్టడీ చేయండి, కొంతమంది ఇంజనీర్స్ ఉన్నారు, కొంతమంది లాయర్స్ వున్నారు. లిటిగేషన్ ఎట్లా ఎవాయిడ్ చేయాలో అని స్టడీ చేయండి. కంట్రాక్టర్స్ కూడా ఉన్నారు. మీ యొక్క లాభాల కోసం కాకుండా గవర్నమెంట్‌కు లాభం వచ్చేలా కంట్రాక్టర్స్‌ని ఆలోచించమని చెపుతున్నాను. నా ఉద్దేశం ఒకటే. మనము ఖర్చుపెట్టే ప్రతి ఒక్క పైసా కూడా ఆ వర్క్ మీదే ఖర్చు పెట్టాలి. మేగ్జిమమ్ వర్క్ జరగాలి. అంతేకాకుండా ఎవరయితే టాక్స్‌పేయర్స్ ఉన్నారో ఎవరయితే ఈ డబ్బులు కడుతున్నారో తిరిగి బెనిఫీషియరీస్ యొక్క మంచికోసం, వారి బెనిఫిట్ కోసం పోవాలని ఈ విషయం చెపుతున్నాము. అవసరం అయితే ప్రతి సంవత్సరం కూడా మనం డిస్‌కస్ చేసుకుంటూ ఇంకా ఏమైనా ఇంప్రూవ్‌మెంట్స్ తేగలిగితే, ఇంకా పెర్‌ఫెక్షన్ చేసుకుంటూ ఇంకా ఏమైనా ఇంప్రూవ్‌మెంట్స్ తేగలిగితే, ఇంకా పెర్‌ఫెక్షన్ తేగలిగితే అది చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. 1976లో కొన్ని రూల్స్ ఫ్రేమ్ చేశాము. 1984లో కొన్ని చేశాము. తరువాత ఎవరూ పట్టించుకోలేదు. పట్టించుకోకుండా పోవడానికి కూడా కారణం ఒకటి ఉండవచ్చు. ఎందుకంటే అక్కడ ఎక్కడయినా కొన్ని క్లాజెస్ వుంటే లూప్‌హోల్స్ వుంటే ఎక్స్‌ప్లాయిట్ చేసుకోవచ్చుననే ఆలోచన కూడా ఉండవచ్చు. ఇవన్నీ ఒక పుల్‌ప్రూఫ్ సిస్టమ్‌లో వీలైనంతవరకు పెట్టుకొనే ఉద్దేశంతోనే ఇది ప్రవేశపెడుతున్నామని మీకు తెలియజేసుకుంటూ ఇంకా మిగిలిన డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ఆ డిపార్ట్‌మెంట్స్‌కి తొందరలోనే నేను మీ దగ్గరకు తెస్తానని

తెలియజేసుకుంటున్నాను. కాబట్టి ఇవన్నీ కూడా మీరు ఆలోచించి ఇప్పుడు మీరు ఇంటర్‌ఏక్ట్ అయితే స్పీకర్‌గారు టైమ్ ఇస్తే సరే కాని మొత్త డాక్యుమెంటు ఇవ్వడం జరిగింది. మీరు ఎమ్.ఎల్.ఏస్‌తో మీటింగు పెట్టమన్నా పెడతాను. మీ సజెషన్స్ అన్నీ ఇచ్చి ఒక మంచి కార్యక్రమానికి అందరూ సహకరించాలని మిమ్ములను అందరినీ కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

సభాకార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- 304....

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారిని కంగ్రాట్యులేట్ చేయనివ్వండి.

శ్రీ వి.జనార్దన రెడ్డి:- కొన్ని విషయాలు మేము అడిగినవి ఎంక్వయిరీ....

MR.SPEAKER :- I will see the proceedings and I will ask the Government. Whatever they have promised they will place it before the House.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి: వాయిదా వేసిన ప్రశ్నలు ఎప్పుడు వస్తాయి?

MR.SPEAKER: Tomorrow or day after tomorrow.

శ్రీ వి.జనార్దన రెడ్డి: మైక్ ఇవ్వండి....

MR.SPEAKER :X I told you that I will see the proceedings and then only take a decision. Please take your seat.

శ్రీ పి.జనార్థనరెడ్డి:- ఈ సెషన్‌లో కొన్ని విషయాలు అడగడం జరిగింది. వాటిల్లో కొన్నిటికి ఎంక్వయిరీ చేయించమని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో యూకలిప్టస్ ట్రీస్, కమల్‌నాయుడు విషయములో 15 రోజులలో ఎ.సి.బి. రిపోర్టు పెడతామని 18 జూలైన చెప్పడం జరిగింది. ఇంకా రిపోర్ట్ పెట్టలేదు. అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు టెక్స్ట్ బుక్స్ విషయములో అవకతవకలు జరిగాయని దానిమీద ఏమి ఏక్షన్ తీసుకుంటారనేది చెపుతామని, ఇట్లా చాలామంది మినిస్టర్స్ చెప్పడం జరిగింది. వారి వారి రిపోర్ట్ పెట్టలేదు. లక్షలాది రూపాయల కుంభోకోణాలు జరిగాయి. లక్షలాది రూపాయలు తిన్నారు. ప్రభుత్వం స్పందించకుండా ఉంది. వాటిమీద రిపోర్ట్స్ పెట్టాలని. ఏమి ఏక్షన్ తీసుకున్నది చెప్పాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Whatever the Govenment have promised they will keep all the relevant papers on the table of the House. I will see that those papers will be kept on the Table of the House.

ఉ.10.40

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా నార్నే ఎస్టేట్స్‌పై ప్రివిలేజ్ నోటీసు ఇచ్చాను.

MR.SPEAKER: I have received it. I will get it examined.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఒక నిమిషం అవకాశం ఇవ్వండి. ఈ నెల 19వ తారీఖున అసెంబ్లీలో నార్నే ఎస్టేట్ వారు భూదాన భూమిని గానీ, ప్రభుత్వ భూమిని గానీ కబ్జా చేసిన విషయం ప్రస్తావనకు వచ్చింది, అయితే మరుసటి రోజున ఆ సంస్థ చీఫ్, అదేవిధంగా పి.ఆర్.ఓ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, ఆ కాపీని కూడా మీకు ఇస్తున్నాను. స్టేట్‌మెంట్‌లో ఇట్లా ఉంది. "Busy Bodies who harass the developers for their personal gains and pose themselves as representatives of the Weaker Sections." శాసనసభ యొక్క గానీ, శాసనసభ్యుల యొక్క గానీ గౌరవాన్ని భంగపరిచే విధంగా వారి మాటలు ఉన్నాయి. శాసనసభ్యులకు అసలు పనిలేదు, వాళ్ళంతా బిజీ బాడీస్‌గా ఫోజ్ కొడుతున్నారు, వీకర్ సెక్షన్స్ అన్న పేరుతో వాళ్ళు డెవలపర్స్‌ను అడ్డుకొంటున్నారని ప్రెస్ స్టేట్‌మెంట్‌లో వచ్చింది. శాసనసభ్యుల హక్కుకు, గౌరవానికి భంగం కలిగే పదజాలంతో కూడిన 4 పేజీల ప్రెస్ స్టేట్‌మెంట్‌ను వారు ఇచ్చారు. కాబట్టి వెంటనే ప్రివిలేజ్ నోటీసును శాసనసభా హక్కుల కమిటీకి పంపించి, వారిని పిలిపించి తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతూ ప్రెస్ కటింగ్స్ కూడా తమకు పంపిస్తున్నాను.

(ఈ సందర్భంలో నార్నే ఎస్టేట్ వారి స్టేట్‌మెంట్ వున్న పేపర్ కట్టింగ్‌ను గౌరవ స్పీకర్‌కు అందజేయడం జరిగింది)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: జడ్చర్ల వైద్య కళాశాలకు గుర్తింపును ఇవ్వకపోవడాన్ని గూర్చి

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి)- అధ్యక్షా, ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందన్న విశ్వాసంతో జడ్చర్లలోని మెడికల్ కాలేజీకి సంబంధించిన వ్యవహారాన్ని ఎక్కువ సమయం తీసుకోకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లలో యం.డి. చర్చ్ ఆఫ్ ఇండియా పాలక మండలి అల్ప సంఖ్యాక వర్గాల సంస్థ పేరుతో యం.బి. క్రిష్టియన్ కాలేజీని 1992లో నెలకొల్పడం జరిగిందని ప్రభుత్వం తెలియజేసింది. 1992 నవంబరు 11వ తేదీన ఎం.బి క్రిష్టియన్ కాలేజీ పేరిట పత్రికలలో ప్రకటనలు వచ్చాయి. వారు ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్‌ను చదివి వినిపిస్తాను. "Application for admission for the first year, MBBS, for the year 1992/93, are invited from the qualified candidates who have passed the EMCET Examination held for the year 1992-93. The college is likely to commence from this academic year. Applications can be had from the following places:

1 M.B. Medical Centre, Jadcharla. They gave the address. The last

date for the filled in applications is 30th November, 1992, 2-00 PM Sharp.'' డాక్టర్ పి.బి. హార్నాల్డ్, సెక్రెటరీ అండ్ కరస్పాండెన్స్ పేరిట ఈ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. ఈ రకంగా వివిధ పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఇచ్చిన తరువాత ఎంసెట్ పాసైన విద్యార్థులు ఈ కాలేజీలో అడ్మిషన్ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు.

MR.SPEAKER: I advise the Minister not to invite any petitions or representatives in the House. Please co-operate with the Chair. Let us be serious.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- ఈ సంస్థకు సంబంధించిన వ్యవహారాలకు సంబంధించి కొన్ని వివరాలు ఇచ్చి ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వంతో సహకరించడానికి నేను ప్రయత్నం చేస్తాను. ప్రభుత్వం ఇచ్చిన సమాధానాన్ని బట్టి చూస్తే 22-2-93న ఆ కళాశాల అక్రమ నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనను జారీ చేసిందని కూడా పేర్కొన్నారు. అయితే ఈ సంస్థ వారు 1992 నవంబర్‌లో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇస్తే 4 మాసాల తరువాత ప్రభుత్వం వారికి నోటీసు ఇచ్చినట్టుగా చెపుతున్నారు. అయితే నోటీసు ఇచ్చిన తరువాత ఆ కాలేజీ యాజమాన్యం వారు సి.ఐ.డి వారు ప్రారంభించిన ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో రిట్ పిటిషన్ నెం.3218/93 ఫైల్ చేసి స్టే తెచ్చుకున్నారు. అయితే ఆ తరువాత విద్యార్థులకు కూడా ఏమీ నోటీసులు ఇవ్వలేదు. 1992లో వారు విద్యార్థులను అడ్మిట్ చేసుకుంటే దాదాపు 7 మాసాల తరువాత 24-7-93న ఆ కాలేజీకి పర్మిషన్ లేదు కాబట్టి ఆ కాలేజీలో చేరితే మేము గుర్తించమని విద్యార్థులకు మీరు వ్యక్తిగత నోటీసులు ఇచ్చారు. అంటే ఏవిధంగా కాలయాపన జరిగిందో చూడండి, 1992 నవంబరులో వారు పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చి విద్యార్థులను చేర్చుకొన్న తరువాత 4 మాసాలకు సి.ఐ.డి వారు యాజమాన్యంపై కేసు పెడితే యాజమాన్యం కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోవడం, ఏడు మాసాల తరువాత ఆ కాలేజీలోని విద్యార్థులకు కాలేజీలో జాయిన్ కాకూడదని వ్యక్తిగత నోటీసులు ఇవ్వడం జరిగింది. అప్పటికే చాలా కాలయాపన జరిగింది. ఆ విషయం అట్లా వుండగా వైద్య కళాశాల డైరెక్టరు ఆ కళాశాలను మూసివేయాలని యాజమాన్యానికి నోటీసు ఇస్తే వారు తిరిగి హైకోర్టుకు వెళ్ళి రిట్ పిటిషన్ నెం. 14861/93 దాఖలు చేసి కళాశాల కేంపస్‌ను తనిఖీ చేయవలసిందిగా ప్రస్తావించగా కేంపస్‌ను పరిశీలించవలసిందిగా 15-9-93న జారీ చేసిన ఉత్తర్వులలో హైకోర్టు ఆదేశించింది. తరువాత పిల్లలు ఆ కాలేజీలో చదువుతూనే ఉన్నారు, వారికి ఎవరూ నోటీసు ఇవ్వలేదు. కాని సంవత్సరం తరువాత వారు ఎగ్జామినేషన్‌కు పోయినప్పుడు అవస్థ వచ్చింది. ఆ కాలేజీకి పర్మిషన్ లేదు

కాబట్టి పరీక్షలకు అనుమతించమని చెప్పారు. దాదాపు 560 మంది శాసనసభ్యులం విద్యార్థులు ఇచ్చిన విన్నపాన్ని ముఖ్యమంత్రి గారికి ఇచ్చాం. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. సంవత్సరం పాటు ఆ కళాశాలలో చదివిన విద్యార్థులను 129 మందిని ఈ రోజున పర్మిషన్ లేదన్న కారణంగా బయటకు పంపితే వారి పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఆలోచించండి. విద్యార్థులు ఈ రోజున ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తల్లిదండ్రులు లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యార్థుల్ని ఆ కాలేజీలో చేరిస్తే ఈ రోజున పర్మిషన్ లేదంటున్నారు.

ఉ.10.50

అధ్యక్షా, వ్యక్తిగతంగా నేను ఈ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకం. గతంలో కూడా నేను ఎన్నోసార్లు ఈ ప్రైవేట్ మెడికల్ కాలేజీలను, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలను గూర్చి ప్రస్తావన వచ్చినప్పుడు వ్యతిరేకించాను. కానీ ఈ విద్యార్థుల జీవితాలు ఏమి కావాలి? 159 మంది విద్యార్థులు మెడికల్ కాలేజీలో చదివే వారి జీవితాలు ఏమి కావాలి? ఇక్కడ రాష్ట్రంలో ఉన్న వైద్య కళాశాలలో వీరిని అడ్మిట్ చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పూర్తిగా పరిశీలించవలసిందిగా ప్రాధేయపడుతున్నాను. 50 మంది శాసనసభ్యులమందరమూ కలిసి విద్యార్థుల తరపున రిప్రజెంట్ చేస్తున్నాము. ఈ డాక్యుమెంట్ మీకు పంపిస్తున్నాను. దయచేసి పరిశీలించవలసిందిగా కోరుకుంటూ వెంటనే ఆలస్యం చేయకుండా 159 మంది విద్యార్థులను వివిధ కళాశాలల్లో చేర్పించి పరీక్ష వ్రాయడానికి అనుమతిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ కాలేజీ ప్రారంభించిన దగ్గర నుంచి విద్యార్థులు అక్కడ చేరి చదువుతున్నారు. రికగ్నిషన్ ఇవ్వలేదు. దానికి కావలసిన కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయాలన్నప్పుడు 150 బెడ్స్ ఉండాలన్నప్పుడు తనిఖీ చేస్తే 200 పడకల హాస్పిటల్‌గా ఉంది. కోర్టుకు పోయారు స్టే తెచ్చుకునే సరికి 300 పడకలు వచ్చాయి. ఒక బ్యాచ్ ఇంతవరకూ చదువుతున్నారు. ఇంకో బ్యాచ్ కూడా చేరి చదువుకుంటున్నారు. ఈ రెండు బ్యాచ్‌ల సమస్య తీవ్రంగా ఉంది. ఆ కాలేజీకి గుర్తింపు ఇస్తున్నారా, లేదా? అన్న సమస్య వేరు. అది ప్రభుత్వం నిర్ణయించాలి. విద్యార్థుల భవిష్యత్తు తీవ్రమైన సమస్యగా ఉంది. ప్రభుత్వం ఈ విద్యార్థుల భవిష్యత్తు ఏమి నిర్ణయం చేస్తున్నారో చెప్పండి. అదేవిధంగా కాలేజీ గుర్తింపు ఇస్తున్నారా, లేదా? ఈ రెండింటి విషయం ప్రభుత్వం ఇప్పటివరకు ఏమి ఆలోచించింది? విద్యార్థులను ఏవిధంగా బయటకు తెస్తారు? డబ్బు ఖర్చయింది. వారి సమయం వృధా అయింది. చదువుకుని స్టెతస్కోప్ పట్టుకుని శాసనసభ చుట్టూ తిరుగుతున్నారు. వైద్యం చేయవల్సింది

పోయి స్టెతస్కోప్ పట్టుకుని శాసనసభ చుట్టూ చూస్తున్నారు. మంత్రిగారు దీనిని పరిష్కారం చేయాలి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, జడ్చర్ల మెడికల్ కాలేజీ మైనారిటీస్ పేరు మీద ఆ ఇన్స్టిట్యూషన్ పెట్టడం జరిగింది. ఈ విషయం గతంలో కూడా ఎన్నోసార్లు చర్చకు రావడం జరిగింది. కాలేజీకి ఏమీ కాదు. కాని అందులో చేరిన విద్యార్థులు అందరూ ఎంతో ఆవేదనతో ఉన్నారు. వారి భవిష్యత్తును కాపాడాలి. విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడెక్కడి నుంచో డబ్బు తెచ్చి ఎన్నో కష్టాలు పడి పిల్లలను మెడికల్ స్టూడెంట్స్‌గా చేర్చి వారికి మంచి బాటను వేయాలనుకున్నారు. ఈ ప్రభుత్వాన్ని కోరేది విద్యార్థులు వేరే దారులు వెతుక్కునే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో విద్యార్థులకు తగిన న్యాయం జరగకపోతే లేనిపోని ఆలోచనలకు గురవుతారు. సంఘ విద్రోహకర శక్తులుగా మారుతున్నారు. కాబట్టి విద్యార్థులకు న్యాయం చేయవలసిన గురుతర బాధ్యత మన ప్రభుత్వానికి ఉంది. కనుక ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాదులో కాని మిగతా మెడికల్ కాలేజీల్లో కాని ఎకామడేట్ చేస్తే సరయిన న్యాయం చేకూర్చిన వారవుతారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, జడ్చర్ల వద్ద ప్రారంభించదలచిన కాలేజీకి సంబంధించి మీకు తెలుసు. గత కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో అప్పుడు కూడా చర్చకు వచ్చింది. 304 నిబంధన క్రింద మేము కేవలం విద్యార్థుల గురించి వారి భవిష్యత్తు గురించి నోటీసు ఇచ్చాము. విద్యార్థుల విషయం మర్చిపోయి కేవలం కాలేజీ ప్రారంభించడమా లేదా అన్న విధంగా అజెండా వచ్చింది. జవాబు కూడా చూస్తే కాలేజీ మనుగడ, భవిష్యత్తు గూర్చి ఇచ్చినట్లుగా ఉంది కాని విద్యార్థుల గురించి చివరకు ఒక్క మాట చెప్పడం జరిగింది. అది కూడా తృప్తికరంగా లేదు. ఈ కాలేజీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలు బాగానే ఉన్నాయి. సమర్థిస్తున్నాము. ఇప్పటివరకు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకువచ్చినట్లయితే మేము పరిశీలిస్తాము అన్నాము. సక్రమంగా కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని నిబంధనలు పరిశీలించి ఈ కాలేజీకి అవకాశం ఇస్తే మాకు అభ్యంతరం లేదు. అది వేరే సమస్య. ప్రధానంగా ఉన్న సమస్య రెండు బ్యాచ్‌లు చదివారు. ఎమ్‌సెట్‌లో క్వాలిఫై అయిన విద్యార్థులు. గత ప్రభుత్వంలో కూడా మనం ఎన్నో సందర్భాలలో కాలేజీలు ప్రారంభించడం చూశాము. కాలేజీలు వచ్చినట్లే వచ్చాయి. మళ్ళీపోయాయి. తల్లిదండ్రులు మైనారిటీ ఇన్స్టిట్యూషన్ కాబట్టి పిల్లలను చేర్చితే చట్టబద్ధంగా వుంటుందని అందులో వారి పిల్లలను చేర్చారు. రెండు బ్యాచ్‌లు జరిగాయా లేదా అన్న విషయం పోలీసు, సి.ఐ.డి ఇన్‌స్పెక్ట్ చేయడమే కాకుండా కేసు పెట్టడం కేవలం క్రిమినల్ కేసులే కాకుండా హైకోర్టు

పర్మిషన్‌కు సంబంధించి ఇంకా కేసులు వచ్చాయి. ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. Ignorance of law may not be the ignorance of the individual.

అది ఉన్నప్పుడు కూడా ప్రభుత్వం ఎమ్‌సెట్‌లో క్వాలిఫై అయిన విద్యార్థులు అడ్మిషన్స్ కోసం వెళ్ళినప్పుడు ఆలోచించవలసిన అవసరం వుంది. పత్రికా ప్రకటన వచ్చింది. దానిని ప్రివెంట్ చేసే బాధ్యత ప్రక్కన పెట్టింది. నేను మనవి చేసేది ఈ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దండి, వారి భవిష్యత్తు మీ పైన ఆధారపడి ఉంది. రాఘవరెడ్డిగారు అన్నట్లు వారు స్టెతస్కోప్ పట్టుకుని శాసనసభ చుట్టూ తిరుగుతున్నారు. రెండు సంవత్సరాల నుంచి బజారునపడ్డారు. నా సూచన ముఖ్యమంత్రి గారిని ఎన్నో సందర్భాలలో కోరాము. సి.బి.సి.ఐ.డిని పంపించి రిజిస్టర్స్‌లో పేర్లు ఉన్నాయా లేదా అని అడ్మిషన్స్ ఉన్నాయా, లేదా అని తెలుసుకున్నారు. కొంతమంది సంఖ్య తెలిసింది. ప్రత్యేక ఉత్తరువు ద్వారా రాష్ట్రంలో వున్న వివిధ కాలేజీలలో విద్యార్థులకు అడ్మిషన్స్ ఇవ్వండి. నేను కాలేజీ గురించి అడగడం లేదు. ఆ నిర్ణయం మంత్రిగారికే వదిలేస్తున్నాను. విద్యార్థులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న కాలేజీలో మీరు ఇవ్వండి. మెడికల్ కాలేజీలలో అడ్మిషన్స్ ఇవ్వడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అబ్జెక్ట్ చేయవచ్చు. క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయండి. అన్ని రాజకీయ పార్టీల వారితో చర్చించి ఒక ఉత్తర్వు ఈ ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం వుంది. వచ్చిన తరువాత సబ్‌సీక్వెంట్‌గా రికగ్నిషన్ జరగవచ్చు. మంత్రిగారు దీనిమీద అస్యూరెన్స్ ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, మెడికల్ కాలేజీ జడ్చర్ల వద్ద ఎం.బి క్రిస్టియన్ కళాశాల ఉంది. దీనిలో వారు అడ్మిషన్స్ ఇచ్చిన తరువాత ఒక కేసు రిజిస్టర్ చేశారు. నేను ఆ డీటెయిల్స్‌లోకి పోవడం లేదు. వారేమో కోర్టుకు వెళ్ళారు. కోర్టు పర్మిషన్ ఇచ్చింది. Vide Judgements No.4865/93, the High Court has given direction that the matter moved by the petitioner for insection of the College campus etc., may be considered. మళ్ళీ మీరు ఒక కమిటీని ఏర్పాటుచేస్తే వారు అక్కడకు వెళ్ళారు. హైదరాబాదుకు 40 కి.మీ కూడా లేదు. అక్కడ హాస్పిటల్ కనీసం 50 సంవత్సరాల నుంచి ఉంది. మైనారిటీస్ వారు నడుపుతున్నారు. అక్కడ 300 బెడ్స్ ఉన్నాయి. గవర్నమెంట్ పంపిన కమిటీ వెళ్ళి అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదన్నారు. కమిటీ ఏర్పాటు చేయండి. హాస్పిటల్ ఉన్నదా, లేదా అని. నేను పుట్టినప్పటి నుంచి ఆ హాస్పిటల్ చూస్తున్నాను. కనీసం 50 సంవత్సరాల నుంచి ఉంది. క్రిస్టియన్ సొసైటీ వారు. కాలేజీ నడుపుతున్నారు. ఇంత

సత్యదూరంగా కమిటీ రిపోర్టు ఇచ్చింది. వారు అక్కడకుపోయి చూడలేదు. మళ్ళీ హైకోర్టుకు వెళ్ళారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. ఎట్లా రిపోర్టు ఇచ్చారు? ఎసెన్షియల్ సర్టిఫికెట్ కావాలని కోరితే కమిటీ నిరాకరించింది. మళ్ళీ హైకోర్టుకు వెడితే మళ్ళీ డైరెక్షన్ ఇచ్చింది. మీరు వెళ్ళి ఇన్‌స్పెక్ట్ చేశారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.మొన్ననే డిసిషన్ తీసుకున్నారు. మమతా కాలేజీకి **ఉ.11.00** ఇచ్చారు. దానికి హాస్పిటల్ లేదు. ఏమీ లేదు. కోర్టు డైరెక్షన్ మీద ఇచ్చారు. సి.ఎం గారు చెప్పారు. వారికి యిస్తే మాకు అభ్యంతరం లేదు; డెవలప్‌మెంటు చేస్తారు. సంతోషం. అక్కడ 50 సంవత్సరాల నుంచి హాస్పిటల్ ఉన్నది. 300 బెడ్స్ ఉన్నాయి. అది క్రిష్టియన్ ఇన్‌స్టిట్యూట్- క్రిస్టియన్ ఇన్‌స్టిట్యూట్ ఎట్లా ఉంటాయో మీకు తెలుసు. పాపం పిల్లల గురించి కన్‌సిడర్ చేయండి? రిక్వెస్టు చేస్తున్నాము.

శ్రీ కె. మధుసూదనరావు (కొల్లాపూర్):- ఈ మెడికల్ కాలేజీ మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నది. జడ్చర్లలో 1992లో స్టార్టు చేయడం జరింది. పేపర్లో అడ్వర్టయిజ్‌మెంటు చూసిన తరువాత చాలామంది యువతీ యువకులు ఆ కాలేజీలో రెండు రకాలుగా అడ్మిషన్స్ పొందారు. రెండు విధాల అడ్మిషన్స్ వేశారు. చదవడం జరిగింది. రెండు ఏళ్ళు జరిగింది. కాలేజీ పర్మిషన్ మేము ఎప్పుడూ అడగలేదు. రెండు సంవత్సరాలు ఆ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని, మానవతా దృక్పథంతో వీరందరికీ మెడికల్ కాలేజీలో అడ్మిషన్స్ ఇప్పించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల వద్ద ఎం.బి, చర్చి ఆఫ్ ఇండియా, పాలక మండలి అల్ప సంఖ్యాక వర్గాల హోదాలో ఒక కాలేజీ 1992లో నెలకొల్పింది. ఈ కళాశాల వారు రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని, కేంద్ర ప్రభుత్వం నుండి గాని అనుమతి పొందనందున...

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- మేము అడిగింది చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ- అడిగిన వాటికి చెప్పండి?

డా. మెట్ల సత్యనారాయణరావు:- కాలేజీ గురించి కాకుండా, కాలేజీలోని విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. గౌరవ సభ్యులకు తమ ద్వారా విన్నవించుకుంటున్నాను. ఎక్కడైనా అన్ రికగ్నయిజ్ కాలేజీ నుంచి రికగ్నయిజ్ కాలేజీలో చేర్చుకోవడానికి నిబంధనలు ఒప్పుకోవడం లేదు. యు.పిలో ఈ విధంగా ఎస్తే సుప్రీంకోర్టు అక్కడి ప్రభుత్వంపై స్ట్రిక్చర్‌ను పాసు చేయడం జరిగింది. ఆ విధంగా న్యాయవరమైన

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: జిల్లా వైద్య కళాశాలకు గుర్తింపును ఇవ్వకపోవడాన్ని గూర్చి)

ఇబ్బందులున్నాయి. స్టూడెంట్సును చేర్చుకోవడంలో ఏమి చేయాలో ఫ్లోర్ లీడర్సు ముఖ్యమంత్రిగారి దగ్గర అందరూ కూర్చుని నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ఒక కాలేజీలో చట్టపరంగా 5 మంది కంటె ఎక్కువ చేర్చుకోవడానికి అవకాశం లేదు. ఇంతవరకు జరుగుతున్న వద్ధతి అది. రమారమి 120 మంది స్టూడెంట్స్ ఉన్నారు. ఆవిధంగా, చేర్చుకోవాలని అనుకున్నప్పుడు అన్‌రికగ్నయిజ్డ్ వారి ఆ విషయంలో న్యాయపరమైన విషయాలు దీనిలో ముడివడి వున్నాయి. కాబట్టి, తప్పకుండా కూర్చుని ఏవిధంగచేస్తే బాగుంటుంది చెపితే ఆలోచన చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- కాలేజీ గురించి చెప్పారు కాని రికగ్నయిజేషన్ గురించి చెప్పలేదు. రికగ్నయిజ్ చేస్తారా లేదా? కోర్టు డైరెక్షన్ వున్నది. ఖమ్మంలో చేశారు. మమత కాలేజీకి ఇచ్చారు. 50 సంవత్సరాల నుంచి హాస్పిటల్ వుంది. మైనారిటీస్ వారికి సంబంధించి.

డా. మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కాలేజీ విషయం గురించి చెప్పారు. ఇది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో పరిశీలనలో వున్నది. అక్కడి నుంచి ఇంకా నివేదిక అందవలసి వున్నది.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- 120 మంది స్టూడెంట్స్‌ను చేర్చుకోవడానికి ఇబ్బందులు ఉన్నాయి అంటున్నారు. గతంలో కూడా, మైగ్రేషన్ అంటే రష్యా నుంచి విదేశాల నుంచి వచ్చిన విద్యార్థుల కొరకు స్ట్రెంత్‌ను ఇంక్రీజ్ చేసి టరమ్ అయిన తరువాత సీట్స్‌ను క్లోజ్ చేశారు. ఎక్స్‌ట్రార్డినరి సిచ్యుయేషన్ డెవలప్ అయింది. ఈ విద్యార్థుల కొరకు సీట్లను పెంచండి? వీరి కోర్సు అయిన తరువాత... their future is at stake.

ఎందుకంటే, లాస్టు 3 సంవత్సరాల నుంచి తిరుగుతున్నారు. గవర్నమెంటు పొరపాటు ఏమి అయిందంటే, they stated that...

మేము పేపరు అడ్వర్టయిజ్‌మెంటు యిచ్చాము. మాకు తెలియదు అని అన్నారు. పిల్ల భవిష్యత్తు ఆ రోజు ఆలోచిస్తే...

The Government might have acted in some other way, which would benefit the students.

అట్లా కాకుండా పేపర్ అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు. మీరు మర్చిపోయారు.

Keeping in view the future of the students, you can increase the number of seats temporarily.

సీట్స్ క్రియేట్ చేయండి...

డా. మెట్ల సత్యనారాయణరావు:- ఇంతకుముందు గౌరవ సభ్యులకు విన్నవించుకున్నాము. దీనిలో న్యాయపరమైన ఆటంకాలు ఉన్నాయి. అందుచేత ఫ్లోర్ లీడర్స్ ముఖ్యమంత్రిగారి దగ్గర కూర్చుని ఈ విషయంలో చర్చించి

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: జడ్చర్ల వైద్య కళాశాలకు గుర్తింపును ఇవ్వకపోవడాన్ని గూర్చి

తప్పకుండా ఆ విద్యార్థులకు న్యాయం చేయాలని-- అందరం కలిసికట్టుగా చేద్దామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- మెడికల్ కౌన్సిల్ వారు ఒక స్టేట్‌మెంట్‌ను అడిగారు. Whether there is any necessity for a medical college.మన స్టేట్ గవర్నమెంటు సెనెసిటి వున్నదా లేదా యని సర్టిఫికెట్ యివ్వాలి. సెంట్రల్ గవర్నమెంట్ మెడికల్ కౌన్సిల్ రికగ్నయిజ్ చేయడానికి నెసిసిటి వుందా లేదాయని చెప్పండి. నెసిసిటి వుందంటే వారు యిస్తారు. మీరు చెప్పడానికి సిద్ధంగా వున్నారా?

డా. వెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, ఎసెన్సియల్ సర్టిఫికెటు యివ్వడానికి అక్కడ వున్న మౌలిక సదుపాయాలు లేవని చెప్పి నాకు వున్న ఇన్‌ఫర్‌మేషన్ మీకు చెపుతున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అక్కడ హాస్పిటల్ వుంది. 300 బెడ్స్ వున్నాయి. అన్ని సౌకర్యాలు వున్నాయి. వాట్ యీజ్ దట్...?

(ఇంటరప్షన్)

ఉ.11.10

అధ్యక్షా, శాసనసభా కమిటీ ఫార్మ్ చేసి పంపండి.

(ఇంటరప్షన్)

వారి దగ్గర కోట్లాది రూపాయిల డబ్బు వుంది.

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి:- అధ్యక్షా, జడ్చర్ల మెడికల్ కాలేజ్ గురించి అడగడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అనంతపురం మెడికల్ కాలేజికి తప్ప ఇతర మెడికల్ కాలేజెస్‌కు పర్మిషన్ యివ్వము అని చెప్పారు. తరువాత పత్రికల ద్వారా వివిధ కాలేజెస్‌కు పర్మిషన్ యిచ్చినట్లు తెలిసింది. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే అక్కడ విద్యార్థులు లక్షలాది రూపాయిలు డొనేషన్స్ కట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి డొనేషన్స్ కట్టారు. వారు ఎన్నో రోజులుగా సఫర్ అవుతున్నారు.

MR SPEAKER: Government wanted to have a discussion with all of you. Why all these discussions now.

శ్రీ పి.జనార్దన్‌రెడ్డి:- యుపిలో జడ్జ్‌మెంట్ యిచ్చారని చెబుతున్నారు. ఆ జడ్జ్‌మెంట్ ఏ విధంగా వుందో నాకు తెలియదు. స్టూడెంట్స్ జీవితాలు పాడై పోతున్నాయి. వారందరినీ వేరే కాలేజీలో ఎడ్జస్ట్ చేయమనండి. గవర్నమెంట్ కాలేజెస్‌లో సీట్లు పెంచి ఎకామొడేట్ చేయమనండి. ఆ యొక్క 120 మంది విద్యార్థులను గాంధీ మెడికల్ కాలేజీ, ఉస్మానియా మెడికల్ కాలేజ్, కాకతీయ

మెడికల్ కాలేజ్‌లలో ఎకామొడేట్ చేయమని చెప్పండి.

MR.SPEAKER: That point has been raised earlier. Why do you repeat?

డాక్టర్ డి.శివరాం (కందుకూరు):- అధ్యక్షా, మాట్లాడేటప్పుడు సర్దెన్ రూల్స్ ప్రకారం మాట్లాడాలి. స్టూడెంట్స్ గురించే మాట్లాడుతున్నారు. స్టూడెంట్స్ పట్ల అందరికి సానుభూతి వుంది. కానీ ఎక్కార్డింగ్‌టు రూల్స్ స్టూడెంట్స్‌ను ఏకామొడేట్ చేయడానికి వీలులేదు. ఎంసెట్ పాసైన తరువాత వీరికంటే ఎక్కువ మార్కులు వచ్చినవారికి కూడా సీట్లు రాని పరిస్థితి వుంది ఆ సంవత్సరంలో.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈనాడు శాసనసభలో చర్చ అయిన తరువాత అయినా వాళ్ల ఫేట్ డిసైడ్ అవుతుందని పిల్లలు అనుకుంటున్నారు. అందువల్ల చర్చ అసంపూర్ణంగా ముగిస్తే బాగుండదు. తమరే వారి రెస్క్యూకి రావాలి. కాలేజ్ యిస్యూ, విద్యార్థుల యిస్యూ సపరేట్ చేయండి. కాలేజెస్ విషయంలో ప్రభుత్వం చట్టబద్ధంగా పర్మిషన్ యిస్తే అభ్యంతరం లేదు. ప్రత్యేకంగా విద్యార్థినీ విద్యార్థులను గురించి మంత్రిగారు సమావేశం పెడతామని అన్నారు. ఎప్పుడో సమావేశం పెడితే కుదరదు. శాసనసభా సమావేశాలు ముగిసేలోపే సమావేశం పెట్టమనండి. కర్నాటక, యితర ప్రాంతాలలోని విషయాలను గురించి చెప్పారు. అక్కడ ఈనాడు పోస్ట్ గ్రాడ్యుయేట్ కూడా రికగ్నిషన్ లేకుండా చదువుతున్నారు. ఇదేమీ క్రొత్త విషయం కాదు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ప్రకటిస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- ప్రభుత్వం డిస్కషన్స్‌కు పిలిచినప్పుడు చెప్పండి.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- ఈ సెషన్‌లోనే సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటన చేయాలి.

MR SPEAKER:- When the Government call for discussions, you then tell.

SRI Asaduddin Owaisi (Charminar): These candidates are agebarred. They cannot sit for EAMCET examination. Therefore, I request the Government through you to make arrangements in order that they are distributed to various institutions in Andhra Pradesh.

డా. మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేశాను. రికగ్నయిజ్ కాని కాలేజెస్ విద్యార్థులను రికగ్నయిజ్డ్ కాలేజీలల్లో చేర్చుకోవడానికి న్యాయపరమైన అడ్డంకులు వున్నాయి.

న్యాయపరమైన అడ్డంకులను గురించి చర్చించిన తరువాత ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పాను.

MR. SPEAKER: Whether you are going to hold meetins or not?

DR. METLA SATYANARAYANA RAO: Yes

MR. SPEAKER: On 30th you hold the meeting.

Now, all the papers are deemed to have been laid.

సభా సమక్షంలో వుంచిన పత్రములు

1. A copy of the Report of Commission of Inquiry to inquire into the circumstances leading to and the causes for the alleged high handed behaviour of police on two Advocates Sri N.Ramachandra Rao and Sri Ali Adil on 16-11-1993 at Tamaka Cross Roads and on 18-11-1993 at Abid Road, Hyderabad together with the Memorandum of action taken thereon, in accordance with Section 3 (4) of the Commission of Inquiry Act, 1952.

2. A copy of the 24th Annual Report of the A.P. State Police Housing Corporation Limited for the year 1994-95 together with the Audit Report containing the comments of the Comptroller and Auditor General of India, in compliance with Section 619A (3) of the Companies Act, 1956.

ప్రభుత్వ ప్రతిపాదన

MR SPEAKER: The Government Motion is deemed to have been moved.

Sri N.CHANDRABABU NAIDU: Sir, I beg to move:

"That the draft amendment to First Schedule of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963) which it is proposed to make in exercise of the powers conferred by sub-section (1) of Section 17 ias hereby laid before the Andhra Pradesh Legislative Assembly for approval as required under section 17 of the said Act."

MR. SPEKAER: Notion moved. The question is:

"That the draft amendment to First Scheduled of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963) which it is proposed to make in exercise of the powers conferred by sub-section (1) of Section 16 is hereby laid before the Andhra Pradesh Legislative Assembly for approval as required under Section 17 of the said Act."

(PAUSE)

MR. SPEKAER: Motion was adopted.

కమిటీల నివేదికల సమర్పణ

MR. SPEAKER:- Copies of all the Reports of the Committed are deemed to have been presented.

విశేషాధికారములు కమిటీ నివేదికలు

SRI A.V.SURYANARAYANA RAJU: Sir, I beg to present:

(i) ""First Report of the Committee of Privileges on the case relating to the breach of Privilege against Sri T.Krishn Raju, the then Supeintendent of Police, Medak District".

(ii) ""Second Report of the Committee of Privileges on the case relating to the breach of Privilege against Sri A. Raghava Reddy, Deputy Director, Social Welfare Department, Chittoor District".

ఆపసూచిత వర్గముల సంక్షేమ కమిటీ నివేదిక

SRI M.RAJAIAH: Sir, I beg to present:

"First Report of the Committee on Welfare of Scheduled Castes (1995-96) relating to implementation of Rule of reservation in services for Scheduled Castes".

మహిళా, శిశు సంక్షేమ కమిటీ నివేదిక

SMT. P.ARUNA: Sir, I beg to present:

"First Report of the Committee on Welfare of Scheduled Castes (1995-96)"

MR. SPEAKER: Reports presented.

సభా కమిటీల నివేదికలు సమర్పణ

MR SPEAKER: Now copies of all the Reports of the House Committees are deemed to have been presented.

కార్పొరేట్ ఆసుపత్రులపై సభా కమిటీ నివేదిక

DR. D.SIVARAM: Sir, I beg go present:

"Report of the House Committee on Corporated Hospitals"

తరంగ అడ్వర్టైజర్స్‌పై సభా కమిటీ నివేదిక

DR. D.SIVARAM: Sir, I beg to present:

"Report of the House Committee on Taranga Advertisers"

ఉపకార వేతనములపై సభా కమిటీ నివేదిక

SRI A.SUDDERSHAN: Sir, I beg to Present:

"Report of the House Committee on Scholarships"

MR. SPEAKER: Reports presented.

విశేషాధికారముల కమిటీ నివేదికల అంగీకరణ గురించి.

SRI A.V.SURYANARAYAN RAJU: Sir, I beg to move:

"That the recommendations contained in the First and Second Reports of the Committee of Privileges presented to the House today, be adopted"

MR. SPEAKER: Motion moved. The quesion is:

"That the recommendations contained in the First and Second Reports of the Committee of Privileges presented to the House today be adopted"

(PAUSE)

Thr motion was carried and the reports were adopted.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యవపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన (18వ మరియు చివరి రోజు)

SRI P.ASHOK GAGAPATHI RAJU: Sir, with your permission on behalf of Chief Minister I beg to move:

"That the Governement be granted a sum not exceeding Rs.4,58,70,000/- under Demant No.II - Government and Council of Ministers"

"That the Government be granted a sum not exceeding Rs.49,77,97,000/- under Demand No.IV - Elections."

"That the Government be granted a sum not exceeding Rs.82,54,37,000/- under Demand No.XI - Secretariat and other Miscellaneous Administrative Services."

"That the Government be granted a sum not excedging Rs.24,29,37,000/- under Demand No.XXII - Information and Publicity."

"That the Government be granated a sum not exceeding Rs.3,58,49,000/- under Demand No. XIVIII - Tousism."

"That the Government be granted a sum not exceeding Rs. 11,65,16,000/- under Demand No. I - State Legislature."

MR. SPEAKER: Demands moved. Cut-motions are deemed to have been moved.

DEMAND NO. II - GOVERNOR AND COUNCIL OF MINISTERS Rs.4,58,70,000/-

B.Venkateswara Rao:- Sir, I move

To reduce the allotment of Rs. 4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్ని విజ్ఞప్తులు ప్రభుత్వానికి ఇచ్చినా పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

B. Venkateswara Rao :- To reduce the allotment of Rs.4,58,70,000/- ofr Governor and Council of Ministers by Rs.100/-

లిడ్‌కాప్ చైర్మన్‌పై ఎన్ని అవినీతి ఆరోపణలు బహిరంగంగా వచ్చినప్పటికి ఆయనపై ఏ పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోనందుకు మరియు లిడ్‌కాప్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఏ చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

N. RAGHAVA REDDY: Sir, I move

To reduce the allotment of Rs.4,58,70,000/- ofr Governor and Council of Ministers by Rs.100/-

శాసనసభా కమిటీల సిఫారసుల అమలు సక్రమంగా చేయడానికి నిరసనగా

To reduce the allotment of Rs.4,58,70,000/- for Governor and Council of Ministers by Rs.100/-

మంత్రుల కిచ్చిన అభ్యర్థనలకు జవాబు వ్రాయక పోవుచున్నదానికి మరియు కన్సల్‌టేటివ్ కమిటీలు వేయకుండా నడుపుచున్నదానికి నిరసనగా.

D.China Mallaih: Sir, I move

To reduce the allotment of Rs.4,58,70,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

మినిస్టర్స్‌ను సమస్యల అవసరము దృష్ట్యా ప్రారంభోత్సవాలకు శాసనసభ్యులు ఆహ్వానిస్తే జిల్లా మంత్రిగారు చెప్పనిదే లేదా వారినడుగనిదే రాము అని జవాబులిస్తున్నందువలన శాసనసభ్యులను అవమానపరుస్తున్నందుకు నిరసనగా.

DEMAND OF XI - SECRETARIAT AND OTHER MISCELLANEOUS ADMINISTRATIVE SERVICES Rs. 82,54,37,000/-

P. Janardhana Reddy: Sri, I move

To reduce the allotment of Rs. 82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Sevices by Rs.100/-

Due to increasing of unemployment in the State, the Governmetn should Strictly prevent to Re-employment or appoint to any Retired Government Official, in the state in any of the Departments.

B. Venkateswara Rao: Sir, I move.

To reduce the allotment of Rs.82,54,37,000/- fro Secretariat and other Miscellaneous Administrative Service by Rs.100/-

గతంలో మాదిరిగా రూల్ 10 (ఎ) 1 క్రింద తాత్కాలికంగా నియమించిన వారిని ముఖ్యంగా ఎపి. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఒపి 5730/95 తేదీ 19-2-96 ద్వారా తాత్కాలికంగా నియమించిన వారిని రెగ్యులరైజ్ చేయాలని అభిప్రాయం వెలిబుచ్చినా, అట్టివారిని శాశ్వత ఉద్యోగులుగా మార్చేందుకు ఉత్తర్వులను ఎంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

D.S.Redyanaik: Sir, I move.

To reauce the allotment of Rs.82,54,37,000/- for Sceretariat and other Miscellaneous Administrative Services by Rs. 100/-

For neglicence and slow pace of correspondence and failure of giving replies to applicants in all Departments of the Government.

To reduce the allotment of Rs. 82,54,37,000/- for Secretariat and other Miscellaneous Administrative Service by Rs.100/-

For failure of the Government to fill-up vacancies in various Goverment Departments.

To reduce the allotment of Rs.82,54,37,000/- for secretariat ant other miscellaneous Administrative Services by Rs.100/-

For failure of the Government to maintain discipline and honesty in the Administration of services.

D.China Malliah: Sir, I move

To reduce the allotment of Rs.82,54,37,000/- for Secretariat and other miscellaneous Administrative Services by Rs.100/-

సెక్రటేరియట్‌లో గౌరవ మంత్రులకిచ్చిన, గౌరవ ముఖ్యమంత్రి గారికి శాసనసభ్యులు యిచ్చిన అప్లికేషన్‌లు ముట్టినట్లుదాటిని కన్సల్ట్ కార్యదర్శులకు పంపినాము త్వరగా ఫలితం మీకు తెలియ చేయడమౌతుందని లెటర్స్ వచ్చి అనేక మాసాలు గడిచినప్పటికి ఫలితములు రాకపోవడం తెలువక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 82,54,37,000/- for Secretaralat and other miscellaneous Administrative Services by Rs.100/-

శాసనసభ్యుల కోటా నియోజక వర్గ అభివృద్ధి పనుల మంత్రుల పేర్లతో, రాజ్యాంగేతర శక్తుల జోక్యంతో రాజకీయాలు చేస్తూ శాసనసభ్యులను అవమానపరిచే విధానాన్ని అరికట్టలేనందుకు నిరసనగా.

N. Raghave Reddy: Sir, I move

To reduce the allotment of Rs. 82,54,37,000/- for Secretarait and other miscellaneous Adminstrative Service by Rs. 100/-

ముఖ్యమంత్రి, మంత్రుల ఆదేశాలను సెక్షన్‌లలో డబ్బుల్లిస్తే తప్ప ఆర్డర్‌లు ఇవ్వని దాన్ని అరికట్టనందుకు నిరసనగా.

DEMAND NO. XXII - INFORMATION AND PUBLICITY Rs. 24,29,37,000/-

S. Venkateswara Rao: Sir, I move

To reduce the allotment of Rs. 24,29,37,000/- for Information and Publicity by Rs. 100/-

విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక సిబ్బందికి ఎన్ని విజ్ఞప్తులు, ఎన్ని వాగ్దానాలు ఎన్నో సందర్భాలలో చేసినా, ఇంతవరకు వారి ఇండ్ల స్థలాలకై ప్రత్యేక లాండు కేటాయింపు చేయనందులకు నిరసనగా.

DEMAND NO.XLVII-TOURISM Rs. 3,58,49,000/-

P.Janardhan Reddy: Sri, I move

To reduce the allotment of Rs. 3,58,49,00 for Toursim by Rs.100/-

For failure to develop tourism in the State.

K.Ramulu: Sir, I move

To reduce the allotment of Rs.3,58,49,000/- for Tourism by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ చెర్వుకట్ట వద్ద టూరిజం శాఖ భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

S.Venkata Veeraih: sir, I move

To reduce the allotment of Rs. 3,58,49,000/- for Tourism by Rs. 100-

ఖమ్మంలోని లకారం చెర్వును బోట్ షికార్, పర్యాటక కేంద్రముగా వుంచేందుకు ట్యాంక్‌బండ్ నిర్మించాలే ప్రతిపాదన వున్నా ఇంతవరకు పనులు ప్రారంభించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,58,49,000/- for Toursim by Rs.100/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి వద్ద బౌద్ధ విగ్రహాలు దొరికిన ప్రాంతము మ్యూజియంగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన వున్నా అభివృద్ధి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.3,58,49,000/- for Toursim by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ వద్ద పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన వున్నా ఇంతవరకు అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

N. Narsimha Reddy: Sir, I move

To reduce the allotment of Rs. 3,58,49,000/- for Tourism by Rs. 100/

టూరిజమ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పానగల్లు దేవాలయం

వద్ద గెస్ట్‌హౌస్ నిర్మించాలని నేటికి అమలు చేయనందుకు నిరసనగా.

N.Raghave Reddy: Sir, I move

To reduce the allotment of Rs. 3,58,49,000/- for Toursim by Rs.100/-

నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చుటకు అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

D.China Mallaih: Sir, I move

To reduce the allotment of Rs. 3,58,49,000/- for Tourism by Rs.100/-

మన రాష్ట్రంలో టూరిజం డెవలప్‌మెంట్ సక్రమంగా చేయబడుట లేనందుకు నిరసనగా

MR SPEAKER: Cut motion moved.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు

అభ్యర్థన (18వ మరియు చివరిరోజు)

అభ్యర్థన నెం.	II	-	గవర్నరు, మంత్రిమండలి
అభ్యర్థనె నెం.	IV	-	ఎన్నికలు
అభ్యర్థన నెం.	XI	-	సచివాలయము, ఇతర వివిధ పరిపాలక సర్వీసులు
అభ్యర్థన నెం.	XXII	-	సమాచారము, ప్రచారము
అభ్యర్థన నెం.	XLVII	-	పర్యటన
అభ్యర్థన నెం.	I	-	రాష్ట్ర శాసనమండలి (ప్రవేశ పెట్టబడినది)
అభ్యర్థన నెం.	XXXVI	-	గ్రామీణాభివృద్ధి
అభ్యర్థన నెం.	XXI	-	పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం.	XIX	-	స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలకు పరిహారం, ప్రత్యేక కేటాయింపులు.
అభ్యర్థన నెం.	III	-	న్యాయపరిపాలన
అభ్యర్థన నెం.	XI	-	స్టేషనరీ, ముద్రణ శాఖ
అభ్యర్థ నెం.	X	-	ట్రెజరీలు, ఎక్కౌంట్లు, ఇతర ఆర్థిక సర్వీసులు
అభ్యర్థన నెం.	XVII	-	పింఛనులు
అభ్యర్థన నెం.		-	ప్రభుత్వ ఉద్యోగులకు ఋణాలు, ఇతర వివిధ ఋణాలు

అభ్యర్థన నెం.	XII	-	పోలీసు పరిపాలన
అభ్యర్థన నెం.	XIII	-	జైళ్ళ పరిపాలన
అభ్యర్థన నెం.	XVI	-	అగ్నిమాపక శాఖ
అభ్యర్థన నెం.	XLVI	-	సర్వీసులు, గణాంక వివరాలు
అభ్యర్థన నెం.	V	-	రెవిన్యూ, జిల్లా పరిపాలన
అభ్యర్థన నెం.	VI	-	రెవిన్యూ, జిల్లా పరిపాలన
అభ్యర్థన నెం.	VIII	-	స్టాంపులు, రిజిస్ట్రేషన్
అభ్యర్థన నెం.	XXVIII	-	సహాయము, పునరావాసము
అభ్యర్థన నెం.	XXIX	-	ప్రకృతి వైపరీత్యాల గురించి సహాయం
అభ్యర్థన నెం.	XXX	-	దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణ
అభ్యర్థన నెం.	VII	-	ఆబ్కారీ శాఖ
అభ్యర్థన నెం.	XI	-	గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు
అభ్యర్థన నెం.	XI	-	గనులు, ఖనిజములు
అభ్యర్థన నెం.	XXII	-	కార్మిక, ఉపాధి కల్పన శాఖ
అభ్యర్థన నెం.	II	-	గవర్నరు, మంత్రిమండలి
అభ్యర్థన నెం.	IV	-	ఎన్నికలు
అభ్యర్థన నెం.	XI	-	సచివాలయము, ఇతర వివిధ పరిపాలక సర్వీసులు
అభ్యర్థన నెం.	XXII	-	సమాచారము, ప్రచారము
అభ్యర్థన నెం.	XLVII	-	పర్యటన
అభ్యర్థన నెం.	I	-	రాష్ట్ర శాసనమండలి

MR. SPEAKER: Demands are all put together for discussion. Now discussion on Demands

An asterisk beofre the Name indicated confirmation by the member.

శ్రీ కె.సుబ్బరాజు:– అధ్యక్షా, దాదాపు మిగిలిన అన్ని డిమాండ్స్ మీద చర్చ ఒకేసారి ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానంగా నేను మూడు డిమాండ్స్ మీద మాట్లాడి మిగతా సభ్యులకు అవకాశం యిస్తాను. పట్టణాభివృద్ధికి సంబంధించినంతవరకు, పట్టణాలకు, నగరాలకు అవసరాలు ఎక్కువ, కేటాయింపులు తక్కువ అనే పద్ధతిలో ఈ కేటాయింపులు జరిగాయని అభిప్రాయపడుతున్నాను. అదే విధంగా స్థానిక సంస్థలు ప్రధానంగా రాజ్యాంగ సవరం 73–74 తరువాత స్థానిక సంస్థలు మరింత పరిపుష్టి కలిగిన సంస్థలుగా ముందుకు సాగగలవని అందరూ ఆశించారు. దాదాపురెండు, మూడు

సంవత్సరాల కాలం గడుస్తూ వున్నా స్థానిక సంస్థల పరిస్థితి ధిగజారిపోతున్న పరిస్థితి కనబడుతున్నది.

ఉ.11.20

స్థానిక స్వపరిపాలన అని అంటూ వుంటారు. కాని స్థానికం లేదు, స్వయం లేదు, పరిపాలన లేదు. ఈ మూడు లేని పరిస్థితులు కొనసాగుతున్నాయి. అట్లాగే కేంద్ర, రాష్ట్ర, స్థానిక పరిపాలన అనో ట్రీటైర్ సిస్టమ్ మనకు కనబడుతుంది. కాని స్థానిక సంస్థలకు వచ్చేసరికి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా వారికి పరిపాలన మీద కేంద్రీకరణ, అట్లాగే వారికి స్వయం కృషితో కూడినటువంటి చర్యలు అనేటువంటిది కూడా స్పష్టం చేయడం జరిగింది. కాని ప్రభుత్వాలు స్థానిక సంస్థల్ని యధేచ్ఛగా వారి కార్యకలాపాలను కొనసాగించడానికి అవకాశం కల్పిస్తున్న పరిస్థితి కనబడడం లేదు. నిరంతర జోక్యం వల్ల అనేక రకాలైన అక్రమాలతో ఈవేళ స్థానిక సంస్థలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ వేళ రాష్ట్రంలో 114 మునిసిపాల్టీలు ఏడు కార్పొరేషన్లు వున్నాయి. సరే మిగతా రెండు కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు జరిపిస్తామని ఇటీవలే ప్రకటించడం జరిగింది. దానితోబాటు అనేక ప్రాంతాల్లో వున్న జనాభాను, అక్కడి పరిస్థితిలను దృష్టిలోపెట్టుకొని నెల్లూరు, అనంతపురం మున్సిపాల్టీలను కూడా కార్పొరేషన్ వరిధిలోకి తీసుకొని రావలసిన అవసరం వుంది. కార్పొరేషన్లుగా అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. అట్లాగే ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా స్టేట్ ఫైనాన్స్ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాని దురదృష్టకరం ఏమిటంటే, గతంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం 1994వ సంవత్సరంలో ఈ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు ఇవ్వడానికి గాను మూడు సవంత్సరాల గడువునిచ్చింది. మిగిలిన రాష్ట్రాలలో వెస్ట్‌బెంగాల్ కాని, రాజస్థాన్ గాని, ఇతర రాష్ట్రాలు గాని వారి యొక్క స్టేట్ ఫైనాన్స్ కమీషన్స్ రిపోర్టులు ఇచ్చివేయడం జరిగింది. దాని వల్ల ప్రభుత్వాలు నుంచి డబ్బు పొందడం జరిగింది. కాని ఇక్కడ దాదావు 2,3 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, రిపోర్టు దాని కారణంగా ఈవేళ మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లు ప్రజలకు కనీసం అయినంటువంటి సౌకర్యాలు కల్పించలేనటువంటి పరిస్థితుల్లో వుండి, ప్రభుత్వాల మీద ఆధారపడి, ప్రతి దానికి ప్రభుత్వం యొక్క గ్రాంటు కోసం ఎదురు చూసే దుస్థితి ఈ రోజు వుందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల ఈ రిపోర్టు కోసం చూడకుండా, వెంటనే ఇటీవలే పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌కు ఏ విధంగా అయితే ఇచ్చారో, ఆ ప్రకారంగా ప్రభుత్వం గ్రాంట్స్ రిలీజ్ చేయవలసిందని తమరి ద్వారా విజ్ఞప్తి చేసుకొంటున్నాను. ఈ రాష్ట్రంలోని మున్సిపాల్టీలకు, కార్పొరేషన్లకు వెంటనే 150 కోట్ల రూ.ల గ్రాంట్లను రిలీజ్ చేయవలసిన అవసరం వుందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఇచ్చినటువంటి రిపోర్టు ప్రకారం, వెస్ట్ బెంగాల్ బడ్జెట్‌లో స్థానిక సంస్థలకు 16 శాతం కేటాయింపులు చేయడం అనేటువంటిది ఆహ్వానించదగ్గ పరిణామం. దానిని దృష్టిలో పెట్టుకొనవలసిన అవసరం వుంది. అట్లాగే రాజస్థాన్ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టుకు అనుగుణంగా స్థానిక సంస్థలకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రయోజనకరమైన రీతిలో ఫలితాలు చేకూర్చాయనేటువంటి విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అనేకమైన ఇబ్బందులున్నాయి. మున్సిపాల్టీల్లో కార్పొరేషన్లలో జీతాలు చెల్లించలేని పరిస్థితి వుంది. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు. కాని దానికనుగుణంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించలేక పోతున్నారు. దీనికి ప్రధాన కారణం అక్కడ వున్న ఆర్థికపరమైన ఇబ్బందులే.

అట్లాగే, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు అన్ని అధికారాలు సంక్రమిస్తాయని చెప్పడం జరిగింది. కాని ఈనాటి వరకు మేయర్స్‌కు, ఛైర్మన్‌లకు అధికారాలు ఇవ్వలేదు సరికదా, వారు గత రెండు సంవత్సరాలుగా అనేక సందర్భాల్లో అధికారాలు ఇవ్వమని విజ్ఞప్తి చేస్తున్నప్పటికి, వాటిని ఆమోదించడం లేదు. నెల్లూరు, విజయవాడ, గుంటూరు, రాజమండ్రిల్లో అటు ఛైర్మన్లు, ఇటు మేయర్స్ అనేక సదస్సులు నిర్వహించుకొని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. మన గౌరవ మున్సిపల్ శాఖామాత్యుల గారు ఆ సమావేశాల్లో పాల్గొన్నపుడు కావలసిన అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కాని దురదృష్టం ఏమిటంటే ఈనాటి వరకు సరైనటువంటి పద్ధతిలో కనీస అధికారాలు ఇచ్చేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ఈవేళ లక్షలాది మంది ప్రజల చేత ఎన్నుకోబడిన మేయర్లకు. కనీసం గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు వుండేటటువంటి అధికారాలు కూడా ఇవ్వకపోవడం విచారకరం. ఈ పరిస్థితుల్లో మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు ముందుకు సాగడానికి అవకాశం లేని పరిస్థితి వున్నది. అందువల్ల ఈ రకమైన దురదృష్టకరమైన పరిస్థితుల్ని రూపుమాపవలసిన అవసరం వుందని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే కర్ణాటక, కేరళ, వెస్ట్‌బెంగాల్ వంటి అనేక ఇతర రాష్ట్రాల్లో వున్న ప్రభుత్వాలు అక్కడ వున్న స్థానిక సంస్థలకు ప్రధానంగా ఎలక్టు అయిన సభ్యులకు అనేక రకాలైన అవకాశాల్ని అధికారాల్ని కల్పించడం జరిగింది. కాని ఇక్కడ ఈ రాష్ట్రానికి వచ్చేటప్పటికి ఆర్థిక పరమైన ఇబ్బందులు లేని కనీసం అధికారాలైనా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ముందుకు రాకపోవడం అనేటువంటిది ఏ మాత్రం సరైనటువంటి పద్ధతి కాదని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్స్ పాలనలో ఎలక్టెడ్ బాడీస్ వున్నప్పటికీ, వారు 20 లక్షల రూ.ల వరకు ఖర్చు పెట్టే పరిస్థితి చాలా దురదృష్టకరమైన పరిస్థితి. అందువల్ల కమీషనర్ల అధికారాల్ని కుదించవలసిన అవసరం వుంది. మేయర్లు, ఛైర్మన్లు అధికారులు పెంచవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

గత మాసం 29వ తేదీన ఈ రాష్ట్రంలోని మేయర్లందరూ గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చిన సందర్భంలో ఇచ్చిన హామీల్లో ఈ నాటి వరకు కొన్ని అయినా అమలుజరగలేదు. అట్లాగే మొన్న 12వ తేదీన ప్రభుత్వం ఒక మెమో జారీ చేసినట్లు తెలిసింది. ఆ మెమోలో మేయర్లు కోరినటువంటి ప్రధానమైన విషయాలను విస్మరించి, కేవలం జాయింట్‌గా సూపర్‌వైజ్ చేసే అంశాలకు సంబంధించి మాత్రమే దానిలో పేర్కొన్నారు. ఇది ఏ మాత్రం సరైన పద్ధతి కాదని చెపుతున్నాను. అందుకే వాళ్లు మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించే పరిస్థితి కనపడుతున్నది. కాబట్టి వెంటనే వారితో సంప్రదింపులు జరిపి, కనీస అధికారాలనైనా మేయర్లకు, ఛైర్మన్లకు కల్పించవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే ఈవేళ గ్రామాల నుంచి నగరాలకు వలస వచ్చే జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. కాబట్టి ఆ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరాలు కల్పించవలసిన బాధ్యత వుంది. మురికివాడలు పెరిగిపోతున్నాయి. ఒక్క హైదరాబాద్ సిటీలోనే 770 స్లమ్స్ వున్నాయి. విజయవాడ నగరంలో అధికారికంగా 136 స్లమ్స్ వున్నాయి. అనధికారికంగా ఇంకా ఎన్నో వున్నాయి. గతంలో ఎన్విరాన్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్స్ అని రకరకాలుగా స్కీమ్స్ పెట్టి ప్రభుత్వ పరంగా గ్రాంట్స్ ఇచ్చారు. అయితే ఈవేళ ఆ ప్రాంతాల్లో వున్న మురికివాడలను అభివృద్ధి చేసేందుకు ప్రధానమైన గ్రాంట్స్ ఇవ్వడం లేదు. అందువల్ల దీని కోసం ప్రత్యేకమైన గ్రాంట్స్ కేటాయించవలసిన అవసరం వుంది.

అట్లాగే ఈ రోజు స్థానిక సంస్థలకు ప్రభుత్వ ఆదాయం నుంచి వాటా రావలసిన అవసరం వుందని రాజ్యాంగ సవరణల ద్వారా తేల్చి చెప్పడం జరిగింది. అందువల్ల దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న మోటార్ వెహికల్స్ పన్నులో నుంచి 50 శాతం, అమ్మకం పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో 5 శాతం, అట్లాగే ఇసుక, క్వారీలు, సీనరేజ్ ఇన్‌కమ్‌లో 20 శాతం మున్సిపాల్టీలకు ఇప్పించవలసిన అవసరం వుంది. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులపై వచ్చే గ్రాంట్‌ను దాదాపు 20 సంవత్సరాల నుంచి స్థానిక సంస్థలకు అదే పాత రేట్ల ప్రకారం ఇస్తున్నారు. తలసరి ఆదాయవన్నును రూ.10లకు పెంచవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ ప్రాపర్టీస్‌కు సంబంధించి దాని మీద

సర్వీస్ ఛార్జెస్ వసూలు చేసే అవకాశం వున్నా, ఇంతవరకు అది ఆచరణలో అమలు జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుని, సెంట్రల్ గవర్నమెంట్ ఆస్తులపై సర్వీస్ ఛార్జెస్ వసూలు చేసి, స్థానిక సంస్థలకు ఇవ్వడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈవేళ రాష్ట్ర ప్రభుత్వం కనీస కోర్కెలను మన్నించలేని పరిస్థితిలో వుంది. విజయవాడ నగరంలో భూగర్భ మురుగునీటి పారుదల ప్రాజెక్టును 25 కోట్ల రూ.ల అంచనాతో రూపొందించినప్పటికి, ప్రభుత్వం దానికి టెక్నికల్ శాంక్షన్ ఇవ్వక, సంవత్సరాల తరబడి జాప్యం చేస్తూ, నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ రోజు ఆ ప్రాజెక్టును విడనాడుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఆదేవిధంగా అర్బన్ పూర్‌ను ఆదుకొంటమని ఎన్.ఆర్.వై. అని ఎ.ఎం.ఆర్.వై అని రకరకాల పథకాలు ప్రారంభిస్తున్నప్పటికీ ఆవన్నీ పెద్ద పెద్ద వాళ్లకు పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి. కాని, అర్బన్‌పూర్‌కు ఏ పద్ధతిలోనూ ఉపయోగకరంగా లేవని మనవి చేస్తున్నాను. ఏ పేద ప్రజల కోసమైతే ఆటువంటి పథకాలు రూపొందించబడుతున్నాయో, ఆ పేద ప్రజల అభివృద్ధికి అవి ఏ మాత్రం ఉపయోగకరంగా లేవు. ఆ పథకాల ఫలితాల సక్రమమైన రూపంలో పేద ప్రజలకు, ముఖ్యంగా అర్బన్‌పూర్‌కు అందించే పద్ధతిలో నిబంధనలు సడలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే ప్రణాళిక విభాగం ఈ రోజు అవినీతికరమైన పద్ధతుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. మారుతున్న పరిస్థితులకు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అర్బన్ ప్లానింగ్ వారు, టౌన్ ప్లానింగ్ వారు మాస్టర్ ప్లాన్స్ రివైజ్ చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌లో గత రెండు సంవత్సరాల నుంచి ఇన్‌ఛార్జ్ ఉన్నత అధికారులను పెట్టి కొనసాగిస్తున్నారు. కనీసం ఒక రెగ్యులర్ అధికారిని అయినా నియమించుకోలేని స్థితిలో ఈ ప్రభుత్వం వుంది. ఈ రకమైన దానిని అపు చేయవలసిన అవసరం వుంది.

ఉ.11.30

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆర్గనైజేషన్లు అయా ప్రాంతాలలో అనేకరకాలైన భూములను సేకరించి ప్రజలకు నివాసయోగ్యం చేయడాని ఉపయోగపడడం లేదు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విజయవాడలో కేవలం ఉద్యోగుల జీతభత్యాలకే గాని యితరత్రా ఏ విధంగానూ ఏ రకమైన ప్రయోజనంతోనూ ప్రజలకు ఉపయోగపడడం లేదు.

గవర్నమెంటు మునిసిపాలిటీల నుంచి ప్రజల నుంచి వసూలు చేస్తున్న లైబ్రరీ సెస్సులో రూపాయికి 8 పైసలు దీనికి ఖర్చు చేయాలి. అది ప్రజలకు

ఏ విధంగా ఖర్చు పెడతారు? అది ఉపయోగపడటం లేదు. వార్డుల్లోనూ, డివిజన్లలోనూ, రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయడానికి దీనిని మార్పు చేయాలని కోరుతున్నాను.

కాలుష్య ప్రమాదం నగరాలలో పెరుగుతుంది. దీనిని నివారించడానికి చెట్లు నాటడం ఒక్కటే కాకుండా నిర్దిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలి. ధ్వని. పొగవంటి కాలుష్యాలతో పాటు వాటర్ పొల్యూషను కూడా వుంది. డ్రైనేజీ వాటరు విషయంలో త్రాగునీటి లైన్సుతో క్లబ్ అయ్యి, రకరకాల జబ్బులు వస్తున్నాయి. వీటికి శాశ్వతమైన పద్ధతులలో నగరాలు, పట్టణాలలో చర్యలు చేపట్టాలి. శబ్ద కాలుష్యంతో యిబ్బందులు వస్తున్నాయి. అలాగే కల్చరల్ కాలుష్యం. సినిమాలో వచ్చే నగ్న చిత్రాలతో, వాటి పోస్టర్లతో పొల్యూట్ చేస్తున్నారు. వీటి విషయంలో నగరాలలో తగు పద్ధతులలో చర్యలు తీసుకోవాలి. నగరాలలో, పట్టణాలలో క్రీడల కోసం ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలి. లే అవుట్స్‌తో రిజర్వు చేసిన స్థలాను ఆక్రమించుకొని క్రీడలకు అవకాశం లేకుండా చేస్తున్నారు, మురికి వాడలుగా చేస్తున్నారు. కనీసం ఆయా ప్రాంతాలలో నడిచేవారికి, మార్నింగ్ వాక్‌కి వెళ్లే వారికి, సదుపాయాలతో బాటు జిమ్ము వంటి సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. మన ఇంజనీరింగ్ వర్క్స్ వారి క్వాలిటీ లోపించింది. రోడ్ల విషయంలో కనీసం ఒక్క సంవత్సరం అయినా బి.టి. రోడ్డు సిసిరోడ్లు స్టాండర్డు మెయిన్‌టెయిన్ చేయడం లేదు, 3 – 4 మాసాల తర్వాత పోతున్నాయి. క్వాలిటీ కంట్రోల్ ఎక్కడా లేదు. ఈ రోజు ప్రధానంగా పెరుగుతున్న మారుతున్న ధరవరలకు అనుగుణంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు అంచనాలను సవరించి క్వాలిటీ అమలు చేయాల్సిన అవసరం వుంది. ఇక చెత్తాచెదారాల నుంచి ఎరువులు, ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయడానికి పరిస్థితులున్నాయి. విజయవాడలాంటి ప్రాంతాలలో ప్రారంభించారు. ఇతర ప్రాంతాలో కూడా ఎవరైనా చేపట్టే సంస్థలకు దోహద పడాలి.

ప్రధానంగా మరొక విషయం. మొత్తం రాష్ట్రంలో మునిసిపల్ కార్పొరేషన్లు కార్మికులు అక్టోబర్ 11వ తేదీ నుంచి నిరవధిక ఆందోళన చేయబోయే పరిస్థితి వచ్చింది. దీనిని నివారించడానికి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందా? ఎన్ఎంఆర్‌లు, 5 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికులను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనేందుకు, పబ్లిక్ హెల్త్ వర్కర్సును అదనంగా తీసికొని పరిస్థితులలో, రిటైరు అయిన పోస్టులను భర్తీ చేయనందుకు కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం అనేక వాగ్దానాలను అమలు చేయడం లేదు. సమ్మెను నివారించడానికి ప్రయత్నాలు చేయాలి. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషను యాక్టు ఎన్నడో క్రొన్ని దశాబ్దాల క్రితం ఎడాప్టు చేశారు. విజయవాడ, తిరుపతి, విశాఖపట్టణం వంటి నగరాలకు దీనిని వర్తింప చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ కార్పొరేషను యాక్టు పేరుతో దీనిని

సవరించడానికి, మార్పు చేయడానికి ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేయాలి.

లా అండ్ ఆర్డరుకు సంబంధించి, రికవరీ అయిన సొత్తు క్రైమ్ డిపార్టుమెంటులో వుంది. అది ప్రజానీకానికి వెడుతోందా? రికవరీ అయిన సొత్తు దుర్వినియోగం అవుతోంది. మాయం అవుతోంది. ఫిర్యాదుదారులకు అందించాలి.

రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. వాటిని నివారించడానికి, రాత్రి వేళల్లో దొంగతనాలు నివారించడానికి ప్రత్యేకమైన నిఘా విభాగాలను మెట్రిల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి.

జైళ్లల్లో పరిస్థితులు మెరుగుపడడానికి, అక్కడి ఖైదీలలో పరివర్తన తీసుకు రావడానికి ప్రయత్నించాలి. 7 సంవత్సరాలు పూర్తి చేసిన జీవిత ఖైదీలకు రెమిషను యివ్వాలి.

పెన్షను విషయానికొస్తే, రిటైరు అయిన వారు పెన్షను పొందడానికి అనేక పాట్లు పడుతున్నారు. రిటైరు అయ్యేనాటికి వారికి పైనల్ పేమెంట్, పెన్షను వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

రెవిన్యూ విభాగానికి సంబంధించి ఎం.ఆర్.ఓ.లు, అధికారులు – మంత్రులను, కేంద్రం నుంచి వచ్చి వెళ్లే వారినీ స్వాగతం చెప్పే విధంగా కాకుండా ప్రత్యేకించి ఒక విభాగాన్ని ప్రోటోకాల్ పేరుతో ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. జనరల్ కార్యకలాపాలు నిర్వహించే అధికారులు ఈ విషయంలో కాన్‌సెంట్రేట్ చేయాల్సి వస్తున్నప్పుడు పరిపాలన స్తంభించిపోతుంది. అందువల్ల శవ పరీక్షలు మొదలైన వాటికి ప్రత్యేకమైన అధికారులను, విభాగాన్ని యిందు నిమిత్తం ఏర్పాటుచేయాలి. ఎమ్మార్వోలు ఈ ఫనిమీద పోతే పనులు స్తంభించిపోతున్నాయి. అటువంటి కార్యకలాపాలకు సెపరేట్ ఎమ్మార్వోను పెట్టాలి.

ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ప్రమాదాలు జరిగితే నిధులు లేవని చెబుతున్నారు. పడిపోయిన యిళ్ల విషయంలో ఒక చోట వేయి, మరొక చోట రు. 500 చొప్పున యిస్తున్నారు. ఈ విషయంలో యూనిఫార్మిటీ మెయిన్‌టెయిన్ చేసి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దెబ్బతిన్న ఇళ్ళకు కనీసం రు. 2000 యివ్వాలని కోరుతున్నాను. సత్వరంగా రిలీఫ్ అందేలా చర్యలు చేపట్టాలి. ప్రమాదం జరిగేక రెండు మూడు రోజులు కాకుండా, యిమీడియెట్‌గా రిలీఫ్ యివ్వాలి. పునరావాసానికి సంబంధించి, ఒక్కోచోట ఒక్కోవిధంగా 20 లేక 50 లేక 60 గజాల చొప్పున యిస్తున్నారు. నగరాలకు ఒకే విధంగా గ్రామాలకు ఒక విధంగా నిర్ధారించి దీనికి యూనిఫారం పద్ధతి పెట్టాలి.

వాణిజ్య పన్నుల పేరుతో రకరకాల పద్ధతులు పెడుతున్నారు. ప్రజానీకం యిబ్బందులు పడుతున్నారు. వర్తకులపై హెరాస్‌మెంట్ పెరుగుతుంది. పెంచిన

పన్నుల ద్వారా అవినీతి జరుగుతోంది. వీటిని నివారించడానికి చర్యలు తీసుకోవాలి.

అలాగే పేద వర్గాలు, సామాన్య ప్రజానీకం వినియోగించే వస్తువుల మీద ఉదాహరణకు – నవ్వారు వంటి వాటి మీద కూడా పన్నులు వేశారు. వీటికి సంబంధించి తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి.

ఎక్సైజుకు సంబంధించి అన్ని స్థాయిలలో కమిటీలు వేసి వకడ్బందీగా చేయాలి. ఎక్కడికక్కడ మద్యం దొరుకుతోంది. దీనిని నివారించి, కఠిన మైన చర్యలు తీసుకునేలా నిబంధనలు పెట్టాలి. కేసు పెట్టినా ఫరవాలేదులే అనుకుంటున్నారు. భయపడడం లేదు. ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుని. మద్యపాన నిషేధాన్ని సక్రమంగా అమలు చేయాలి.

మైనింగు పేరుతో ప్రభుత్వానికి రావలసినవి రావడం లేదు. ప్రైవేటు వ్యక్తులు మధ్యలో దోపిడీ చేస్తున్నారు. ఈ మైనింగు సెక్షనును ప్రక్షాళన చేస్తే, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

చివరిగా కార్మిక శాఖకు సంబంధించిన విషయం చెబుతున్నాను. రోజు రోజుకు రకరకాల వద్ధతులలో ధరలు పెరగడం వలన అసంఘటిత కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. వారికి కనీస వేతనాలు లేవు. ప్రభుత్వం స్థానికంగా అమలు చేసే అధికారం లేదు. ఎక్కడికక్కడ లాలూచి పడడం వలన ఆ వర్గం సంక్షోభంలో పడుతున్నారు. మారుతున్న ధరలకు అనుగుణంగా, రెవైజ్డ్ రేట్లతో వారికి కనీస వేతనాల చట్టం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ అవసరం వుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

(At this juncture, Sri N.Ramamohana Rao, Hon"ble Member raised his hand purporting to seek permission to speak)

MR SPEAKER: We have got BAC at 12 0' Clock. Sri P.Purushotham Rao being a Floor Leader has to attend to it. Let him speak first.

శ్రీ పి.పురుషోత్తమరావు (సీర్పూర్):- అన్ని డిమాండ్లు కలిపి మాట్లాడమన్నారు. చాలా డిమాండ్లు వున్నాయి కనుక పంచాయతీరాజ్‌కు సంబంధించి వార్డ్ మెంబర్ నుంచి ఎం.ఎల్.ఎగా వచ్చిన వాడిని కాబట్టి మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తాను. పంచాయతీరాజ్‌కు సంబంధించి నిధులు ఎక్కువ కేటాయించేదానికి, ప్రజా ప్రతినిధులకు అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామ స్థాయి నుంచి లీడర్‌షిప్ డివలప్ చేస్తూ అభివృద్ధి చేస్తారని ఆశించాను. అనుకొన్న విధంగా కాక, ముఖ్యంగా నిధుల కేటాయింపు విషయంలో పాత వద్ధతులనే అవలంభించారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వుండి ఈ నిధుల కొరత సఫలీకృతం కావడం లేదు. మన జిల్లా పరిషత్తులలో కాని, మండలాలో

కానీ లక్ష కిలోమీటర్ల రోడ్లు వున్నాయి. వాటి మెయిన్‌టెనెన్స్‌కు 95-96లో 100 కోట్లు కేటాయిస్తే 60 కోట్లు పెండింగ్ బిల్స్‌కు పోయినాయి. ఇప్పుడు 150 కోట్లు ఇస్తే ఒక లక్ష కిలోమీటర్ల రోడ్డుకు కిలోమీటరుకు 1500 రూపాయిలు ఏ విధంగా సరిపోతుంది. మనకు 2 లక్షల 12 వేల 280 హ్యాండ్ పంపులు వుంటే దానికి ఒక్కొక్క పంపుకు 295 రూపాయిలు మాత్రమే ఖర్చు చేస్తే అది ఏ విధంగా పని చేస్తుందో మనకు తెలుసు. ఒక జి.ఏ. పైపు, వుట్‌వాల్వ్ కొందామన్నా వచ్చే పరిస్థితి లేదు. వీటితో ఏ విధంగా రిపేర్లు చేస్తారో విద్యాధరరావుగారు చెబితే బాగుంటుంది. ప్రతి వేసవి కాలం 4, 3 నెలల ప్రజలకు ఇబ్బంది వుందని హరీబరీగా ఒక 50 శాతం మాత్రమే చేసి సక్రమంగా నీటి సౌకర్యం కలిగించడం లేదు. ఇక మైనర్ ఇరిగేషన్ విషయానికి వస్తే 19 వేల 240 హెక్టారులు చెరువుల క్రింద సేద్యం వున్నప్పుడు ఒక్క ఎకరానికి రిపేర్ల నిమిత్తం 500 రూ.లు ఇస్తే ఇది ఏవిధమైన కేటాయింపు? ఇది ఎంతమాత్రము చాలదు. పంచాయతీలలో ప్రతి సంవత్సరం మట్టి పని, వంటివి స్థానిక కంట్రాక్టర్లకు ఇస్తే వారు ఒకటి చేస్తే ఇంకొకటి చేయరు. ఇప్పుడు వున్న వాటిని మెయిన్‌టెయిన్ చేయలేక పోతే కొత్తవాటిని కట్టే ప్రసక్తిలేదు. ఎలక్షన్స్ విషయానికి వస్తే మా గిరిజన ప్రాంతంలో 47 మంది జడ్.పి. మెంబర్లకు ఎలక్షన్ అయి రేపో మాపో డిక్లేర్ చేస్తారని అనుకొన్న పరిస్థితిలో కోర్టు ఆర్డరుతో ఆగిపోతే 47 ఎం.పి.టి.సిలు 1800 గ్రామ పంచాయతీ ప్రతినిధులకు ఎన్నికలు డిక్లేర్ చేయకుండా సంవత్సరం పై నుండి ఆపడం జరిగింది. ఇన్ని సంవత్సరాల నుండి కోర్టులో వుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి దీనిపై ఎమెండ్‌మెంట్ చేద్దామనే ఆలోచన చేయలేదు. అది షెడ్యూల్డ్ ఏరియా. గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం మీకు సంబంధించిందే వుంది. ఈ కార్యక్రమం చేద్దామనే ఆలోచన చేయకపోవడం వలన వారంతా త్రిశంకు స్వర్గంలో వున్నట్టుగా ఉన్నారు. ఇక డి.ఆర్.డి.ఏ విషయానికి వస్తే గ్రామ పంచాయతీలకు చెక్‌పవర్స్ ఇస్తున్నామని పార్లమెంట్ ఎలక్షన్స్ ముందు చెప్పారు. జడ్.పి.టి.సి మెంబర్లకు, ఎం.పి.టి.సి మెంబర్లకు ఆనరోరియం లేదు. ఇప్పుడు జె.ఆర్.వై నిధులలో 15 శాతం ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. మండలాలలో ఎలక్షన్స్ అయిన తరువాత ఆదనంగా ఎంత గ్రాంట్ ఇచ్చారు? అది ఆలోచన చేయకపోతే కష్టం. రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి డి.పి.ఎ.పి ప్రోగ్రాంకు కోట్లు ఎలాట్‌మెంట్ చేశామన్నారు. ఇంతవరకు ఎలాట్ చేసింది ఎంత? ఖర్చు చేసింది ఎంత? వీటికి సంబంధించి ట్రైనింగ్ సదస్సులకు ఖర్చు చేశారు తప్ప వాటర్‌షెడ్ ప్రోగ్రాం క్రింద ఖర్చుపెట్టలేదు. డి.ఆర్.డి.ఎకు 94-95లో 82 కోట్లు కేటాయిస్తే 96-97లో 66 కోట్లు ఇచ్చారు. ఈ 66 కోట్లతో ఏవిధమైన కార్యక్రమం జరుగుతుంది? మీరు పెంచినప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం దామాషా వుంటుంది కాబట్టి నిధులు వచ్చే అవకాశం ఉండేది. దీనికి మంత్రిగారు

సమాధానం చెప్పాలని కోరుతున్నాను. కార్మిక మహిళా కూలీలలకు ప్రసూతి ఉపాధి పథకం క్రింద 94-95లో 1000 లక్షలు ఇస్తే ఇప్పుడు 97లో 'నిల్' చూపించారు. ఈ ఖాతా 2230 ఖాతా వద్దు క్రింద ఈ సంవత్సరానికి సంబంధించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ప్రసూతి మహిళా కార్మికులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. పారిశుధ్య విషయానికి వస్తే ఈ సంవత్సరం ప్లాన్‌లోనూ, నాన్ ప్లాన్‌లోనూ కూడా తక్కువ చేశాము. 94-95లో 9703 ప్లాన్‌లో ఎక్కువ వచ్చింది. నాన్ ప్లాన్‌లో తక్కువ చేశారు. ఈ సంవత్సరంలో ప్లాన్‌లో తక్కువ చేశారు. మనం ఏవిధంగా ఖర్చుపెడతాము. ప్లాన్ బడ్జెట్ ఖర్చుపెడతామని ఆశ వుంటుంది. ప్లాన్‌లో తక్కువ చేశారు. ఇది చాలా అన్యాయం.

(శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ఉ.11.50

మండల పరిషత్ భవనాలున్నాయి. ప్రతి మండలానికి ఒక భవనమని పెట్టుకున్నాము. పోయినసారి దాదాపు రూ.10 కోట్లు మనం కేటాయించుకుని, 80 భవనాలు కట్టాలని నిర్ణయించుకున్నాము. అయితే. 80 భవనాలలో కేవలం 12 మాత్రమే కంప్లీట్ చేసుకున్నాము. మనం 80 టార్గెట్ పెట్టుకుంటే, 12 మాత్రమే కట్టాము. ఈవిధంగా బడ్జెట్ కేటాయించుకుని, ఇంత టార్గెట్ పెట్టుకుని, ఇంతలో పెర్ఫార్మెన్స్ ఉంటే, ఇందుకు కారణం ఎవరు?

1996-97లో రూ.2.00 కోట్లు మాత్రమే కేటాయించుకున్నాము. రూ. 10.00 కోట్లు కేటాయించుకున్నప్పుడే మనం వాటిని సక్రమంగా ఖర్చుపెట్టలేదు. ఈ సంవత్సరం రూ.2.00 కోట్లు కేటాయిస్తే, ఏవిధంగా ఖర్చు చేయగలం? మండల భవనాలు ఈనాడు ఎక్కడ చూసినా అద్దె భవనాలలోనే ఉన్నాయి. వేల రూపాయలు అద్దెలు పెట్టినప్పటికీ, సరియైన వసతి సౌకర్యాలున్న భవనాలు దొరకడం లేదు. ప్రజా ప్రతినిధులు కూర్చోడానికి కాని. సర్పంచులు మీటింగులు పెట్టడానికి కాని సౌకర్యాలు లేకుండా ఉన్నాయి. కొన్ని బేస్‌మెంట్ లెవల్‌లో, కొన్ని స్లాబ్ లెవెల్‌లో విడిచిపెట్టిన భవనాలు ఈ విధంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తే, ఎన్ని సంవత్సరాలకు కంప్లీట్ చేస్తారో అర్థం కావడం లేదు.

పంచాయతీరాజ్ విషయంలో, మంత్రిగారికి నేను ఒకటే చెబుతున్నాను. ఏజెన్సీ ఏరియాలలో ప్రజా ప్రతినిధులకు డీ సెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ మనం ఇవ్వడం లేదు. మనం ప్లానింగు బోర్డులను పెట్టుకున్నాము. ఎం.ఎల్.ఎలకు సంతోషంగా ఉన్నా, జిల్లా పరిషత్తు, మండల పరిషత్తుల అధికారాలు హరించుకుపోయాయి. మనం దానిమీద ఏవిధంగా చేతులెత్తివేస్తున్నామో పత్రికలు అన్నీ వ్రాస్తున్నాయి. అందరికీ తెలుసు. ప్రజా రాజ్యం కావాలి, స్థానిక సంస్థలు పరిపుష్టం కావాలన్నప్పుడు వారికి అధికారాలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం దగ్గరే అధికారాలన్నీ కూడా ఉన్నాయి. జిల్లా పరిషత్తులలో చైర్మన్

కాని, డి.డి.ఓ, కాని కారు కొనుక్కోవాలంటే, దానికి ప్రభుత్వం యొక్క పర్మిషన్ కావాలి. ఈ మధ్య మంత్రిగారు అధికారాలు ఇచ్చామని చెప్పడం జరిగింది. ఇవన్నీ ఆలోచించాలని మంత్రిగారు విద్యాధరరావుగారిని కోరుతున్నాను.

మునిసిపాలిటీల విషయంలో ఎంత అధ్వాన్నమైన పరిస్థితి ఉందంటే, 3వ గ్రేడు, 2వ గ్రేడు మునిసిపాలిటీలలో జీతభత్యాలు ఇచ్చే పరిస్థితి లేదు. మేము ఎప్పటినుంచో కోరుతున్నాము. అంజయ్యగారి పీరియడ్‌లో లోకల్ బాడీస్‌కు జీత భత్యాల నిమిత్తమై ప్రభుత్వం గ్రాంటును ఇచ్చేది. అప్పుడు కూడా గ్రామ పంచాయతీలలో కాని, మండల పరిషత్తులలో కాని ప్రాబ్లమ్ ఉండేది, కాని అప్పుడు జీతభత్యాలకు ప్రభుత్వం గ్రాంటునిచ్చేది. మేము ఎప్పటి నుండో కోరుతున్నాము, మునిసిపల్ అధ్యక్షులు కూడా కోరుతున్నారు, మా జీతభత్యాలు ప్రభుత్వం భరించాలి, గ్రాంటు ఇవ్వాలని. కాని ఎప్పుడైతే గ్రాంటు లేదో, టాక్సుల క్రింద వచ్చే ఆదాయం జీతభత్యాల క్రింద పోతోంది. మునిసిపాలిటీలలో సిబ్బంది జీతభత్యాలను ప్రభుత్వం గ్రాంటు ద్వారా భరించాలి. అప్పుడు కాని దీనికి న్యాయం జరగదు.

ఇక మంచినీటి సరఫరా విషయానికి వస్తే, 1992-93లో శాంక్షన్ అయిన స్కీములు కూడా నేటికీ పూర్తి కాలేదు. ఎందుకంటే దానికి బడ్జెట్‌లో రూ.3.00 కోట్లు అవసరమైతే, కోటి రూపాయలు ఇస్తాము. తరువాత మళ్ళీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ తయారు చేస్తాము. 'హడ్కో' లోన్ అని, ఆ లోన్ అని, ఈ లోన్ అని, ఇంటరెస్టు పెరిగిపోవడం, స్కీములు కంప్లీట్ కాకపోవడం జరుగుతోంది. నేను మీ ద్వారా కోరేది, వాటర్ సప్లయి ప్రజలకు అత్యవసరం కాబట్టి దీని కోసం మీరు ఏ స్కీములను టేకప్ చేశారో, దానిని పూర్తి చేయవలసిన అవసరం ఉంది. కొత్త స్కీములను నెదర్లాండ్స్ నుంచి కాని, ఎక్కడెక్కడ నుంచో తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వస్తున్నాయి. 50:50 క్రింద కాని, 80:20 క్రింద కాని వచ్చే నిధులతో కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రభుత్వం లోన్ తెచ్చినా డబ్బులు సరిగా ఖర్చు కావు.

నా నియోజకవర్గంలో దాదాపు రూ.4.00 కోట్లు కాగజ్‌నగర్ మునిసిపాలిటీకి అవసరమైతే, 1992-93లో రూ. 1.00 కోటి ఇచ్చారు. 1994-95లో రూ. 1.00 కోటి ఇచ్చారు. ఈవిధంగా చేయడం వల్ల ఇప్పటివరకూ 50 శాతం పనులు కూడా కంప్లీట్ కాలేదు. పరిస్థితి ఈ విధంగా ఉండడం వల్ల పనుల కాస్ట్ పెరుగుతోంది, తెచ్చిన అప్పులపై ఇంటరెస్టు కూడా పెరిగిపోతోంది. ఆఫీసర్లు కూడా ఓవర్‌హెడ్ ట్యాంకుల విషయంలో కాని, ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ విషయంలో కాని పైపులు కొనేసి అక్కడ పారేసి ఖర్చు అయిపోయిందని చబుతున్నారు. అలా కాకుండా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని, మంచినీటి కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలని మనవి చేస్తున్నాను.

మునిసిపాలిటీలకు ఇన్‌సెన్టివ్ గ్రాంటు క్రింద రూ.10, 15 లక్షలు ఇచ్చారు. టెండర్లు పిలిచారు. టెండర్లు పిలిచి 6,7 మాసాలైంది. మేము అందరమూ అనుకున్నాము, కొత్తగా ఇన్‌సెన్టివ్ గ్రాంటు ఇచ్చారు, చాలా మంచి పని చేశారు మంత్రిగారు అని సంతోష పడితే, ఆ టెండర్లను ఇంతవరకూ ఫైనలైజ్ చేయలేదు. ఆ పనులన్నీ ఆగిపోయి ఉన్నాయి. మునిసివల్ చైర్మన్లు ఎస్టిమేట్లు చేసి పంపిస్తే ఆ ఫండ్స్ ఈనాడు రిలీజ్ కాలేదు. డబ్బు లేదు. ఆ టెండర్లను ఫైనలైజ్ చేయాలని నేను కోరుతున్నాను.

మునిసిపాలిటీలలోని స్లమ్ ఏరియాలలో కాని, అదర్ ఏరియాలలో కాని పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. మెయిన్ పట్టణాలకు పోతే, షాపింగు కాంప్లెక్సులు అవీ ఉన్నచోట టౌన్స్‌లాగా కనబడతాయి కాని, పల్లెలలో జె ఆర్ వై నిధులతో కొంత మట్టిపోశాము కాబట్టి నడిచే పరిస్థితి ఉంది కాని స్లమ్ ఏరియాలలో నడిచే పరిస్థితి లేదు. ఒక లే అవుట్ లేదు. ఇండస్ట్రీస్ పెరిగిపోతున్నాయి. మేమే ఎ.సి.డి.ఎఫ్ క్రింద ఏమైనా ఇద్దామంటే, దానికి లే అవుట్ అప్రూవల్ లేదు కాబట్టి వారు కోర్టుకు పోతే ఒక్క నిమిషంలో స్టే దొరుకుతుంది. నేను అడుగుతున్నాను. ఎవరైనా వెంటబడి స్పెసిఫిక్‌గా చెబితే తప్ప మీరు ఎందుకు పనులు చేయడం లేదు? హైదరాబాదు మునిసిపాలిటీకే కాకుండా, ఇతర మునిసిపాలిటీలలో రోడ్లు, డ్రెయిన్స్ వంటి సదుపాయాలను కల్పించవలసిన అవసరం ఉంది. ఒక్కొక్క చోట ఇంటి ముందే శవాన్ని వడ్డవేసే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితికి కారణం అధికారుల అలసత్వం.

ఎస్టిమేటు ఉంటే, కాంట్రాక్టరో, ఎవరో వస్తారు. లే అవుట్ అప్రూవల్‌లో కాని, టౌన్ అప్రూవల్‌లో కాని, కాంట్రాక్టర్లకు కాని, అధికారులకు కాని ఇంటరెస్టు ఉండదు. నా నియోజకవర్గంలోని బెల్లంపల్లిలో కాని, సింగరేణి కాలరీస్ వద్ద కాని, సర్‌సిల్క్ వద్ద కాని ఇదే రకమైన పరిస్థితులున్నాయి. ఈ మధ్య నోటిఫైడ్ విలేజెస్ మునిసిపాలిటీలయ్యాయి. కాగజ్‌నగర్ నోటిఫైడ్ ఏరియా, మునిసిపాలిటీ అయింది. ఇవన్నీ కూడా లే అవుట్ అప్రూవల్ లేనందువల్ల 3 ఫీట్ ఉంటే, 3 ఫీట్ రోడ్ వేస్తున్నారు. అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. అందుచేత ఇవన్నీ పరిశీలిస్తే మునిసిపాలిటీలు ఎంత అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయో తెలుస్తుంది. దీనిని గురించి మేము ఎన్నోసార్లు రిప్రజెంట్ చేయడం జరిగింది. ఫ్లడ్, డ్రాట్ వచ్చినప్పుడు తాత్కాలికంగా మెయిన్‌టెనెన్సు ఇవ్వడం కాకుండా మునిసిపాలిటీలలో శాశ్వత పద్ధతిన కార్యక్రమాలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

ఇక్కడ చాలా సబ్జక్టులకు సంబంధించిన మంత్రిగార్లున్నారు. రెవిన్యూ, మెడికల్ అండ్ హెల్త్ మంత్రులున్నారు. అనేక విషయాలను మాట్లాడాము. నేను కోరేది ఒక్కటే, పంచాయతీరాజ్‌ను, స్థానిక సంస్థలను పరిపుష్టం చేయవలసిన అవసరం ఉంది. మీరు నమ్ముతారో, నమ్మరో మమ్మల్నందరినీ

సర్పంచ్ లెవల్‌కి దిగజార్చే పరిస్థితి వచ్చింది. వారికి శాంక్షనింగ్ అధికారం, ఎగ్జిక్యూషన్ అధికారం ఉంటే మా దగ్గరికి వచ్చే అవసరం ఉండదు. ఒక బోర్ కావాలన్నా మా దగ్గరికి రావాలి, బోర్ రిపేర్ కావాలంటే కూడా మా దగ్గరకే రావాలి.

మీరు ఎన్నో పుస్తకాలు ఇచ్చారు, చదువుకుందామంటే ఖాళీ లేదు. ఇంతకుముందు ఎం.ఎల్.ఎ చదువుకుని డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం వుండేది. మనం అధికారాలను కేంద్రీకరించుకున్నామో, వికేంద్రకరించుకున్నామో తెలియదు కాని, ఎం.ఎల్.ఏల స్థాయి వార్డు మెంబరు స్థాయికి దిగజారిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకు కారణం, లోకల్ బాడీస్‌కు పరిపుష్టత లేక, వారికి డబ్బులు ఇవ్వకుండా, అధికారాలు మన దగ్గరే ఉంచుకోవడం వల్ల ఈవిధంగా చేయడం జరుగుతోందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మ:12.00

శ్రీ ఎస్. రామ్మోహనరావు (మంగళగిరి) :- అధ్యక్షా, రూరల్ డెవలప్‌మెంట్ మీద ఎక్కువసేపు మాట్లాడాలనుకుంటున్నాను. బడ్జెట్‌లో ఇచ్చిన గ్రాంట్ల పొజిషన్ జోలికి పోదలచుకోలేదు. కొన్ని మౌలికమయిన సూత్రాలను మీ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తాను. మాండలిక వ్యవస్థ స్వర్గీయ ఎన్.టి. రామారావు వచ్చిన తరువాత ప్రారంభమయింది, మండలాలు చాలా పరిపుష్టంగా ఉండాలి. మండలానికి అన్ని డిపార్ట్‌మెంట్స్ అటాచ్ అయి ఉండాలి. మండలంలో ఉన్న ఏ రైతయినా డిపార్ట్‌మెంట్ పనికి వెడితే అన్ని డిపార్ట్‌మెంట్స్ పనులు అక్కడే కావాలనే ఉద్దేశ్యంతో రామారావుగారు ఆ సిస్టమ్ పెట్టారు. కాని ఇప్పుడు ఆ మండలంలో ఉన్న డిపార్ట్‌మెంట్స్‌ని బయటకు తీసుకువచ్చారు. నిజంగా మండలంలో ఇప్పుడు ఒక్క డిపార్ట్‌మెంట్ కూడా లేదు. ఒక్క ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తప్ప అగ్రికల్చర్ అన్నీ కూడా బయటకు వెళ్ళాయి. ఇ.ఓ కో-ఆపరేషన్, ఇ.ఓ- పంచాయతీరాజ్ ఎవరూ లేరు. కాబట్టి ఆ మండలాలు అలా నిర్వీర్యంగా ఉన్నాయి. వాటికి కావలసిన గ్రాంట్లు అంతకన్నా లేవు. ఆ విధంగా ఎందుకు జరుగుతోంది? మిత్రులు పురుషోత్తమరావు మండలాలనే. పంచాయతీరాజ్ వ్యవస్థను పరిపుష్టం చేయాలని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏ పార్టీకయినా, ఏ ప్రభుత్వానికయినా పట్టుకొమ్మగా ఉండాలి. ఈ ప్రభుత్వం లేకపోతే ఏ ప్రభుత్వం అయినా ఎందుకు ఇలా ఆలోచిస్తున్నాయో తెలియడం లేదు. ఒక గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటే గ్రామంలో ఎలక్షన్స్, కో ఆపరేటివ్ ఎలక్షన్స్ గాని, సొసైటీ ఎలక్షన్స్ గాని నిర్వహించేటప్పుడు ప్రతిసారి ఎలక్షన్స్ కరెక్ట్‌గా నిర్వహిస్తే ఫ్యాక్షన్స్ అనేవి రావు. పార్టీ బేస్ అనేది అందులోనే ఎమర్జ్ కావాలి తప్ప ఎక్కడ నుండో

తీసుకువచ్చి రుద్దే నాయకత్వం కాదు. వీరు బేస్ ఏర్పరచుకోవాలన్నా ఆ ఎలక్షన్లే ఖచ్చితంగా జరగాలనేది నా అభిప్రాయం. ఈ నిధుల [illegible] బోర్స్ వేస్తున్నాము. ఆ వేసిన మొదటి సంవత్సరం నీరు వస్తుంది. తరువాత వచ్చే ఎండాకాలంలో నీరు రాదు. ఏమిటి అండే ఏ బోర్ వేసినా ఖచ్చితంగా దాదాపు 150 అడుగులు వేస్తే 8 పైప్స్ ఉండాలి. మొదటిసారి అందులో 8 ఉండాలి. ఆ ఎండా కాలంలో నీరు వస్తుంది. తరువాత బోర్ రిపేర్ అన్నో, [illegible] పైపుల్లో బెజ్జాలు పడినాయనో 4 పైపులు తీసివేసి తరువాత బిగిస్తారు. వర్షాకాలంలో నీరు పైకి వస్తుంది. తరువాత ఎండాకాలం వచ్చేసరికి నీరు పిండిపోతుంది. ఏ బోర్ అయినా 4 పైపులకన్నా ఎక్కువ వుండదు. ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. లక్ష రూపాయలు ఖర్చుపెట్టినా ఎక్కువ లేవు. అంతా దుర్వినియోగం అవుతుంది. ఈ గ్రాంట్ల విషయానికి వస్తే మనం ఒకసారి శ్వేతపత్రం ప్రకటించాము. ఆర్థిక ఇబ్బందులలో ఉన్నామని ప్రకటించడం జరిగింది. ఇందాక గౌరవ ముఖ్యమంత్రి సభలో వకటన చేశారు. ఎస్టిమేట్స్ తయ్యారుకాకుండా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేస్తున్నామని అన్నారు. కాస్తవం. ఎస్టిమేట్ తయారు చేయకుండా ఒక గ్రాంటు నాలుగైదు లక్షలని పెట్టిన తరువాత ఒక వర్క్ చేసిన తరువాత అది ఎవరు అడుగుతున్నారు? ఆ వర్క్‌లో ఉన్న సేవింగ్ అడుగుతున్నారా? జిల్లా పరిషత్తు, పంచాయతీలలో [illegible] సేవింగ్స్‌కి ఉన్న డబ్బులు ఎన్ని లక్షలు ఉన్నాయో తెలియదు. మా మంగళగిరి [illegible] పంచాయితీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు జీతాల బిల్లు పరిశీలిస్తే [illegible] మిగిలిన డబ్బులు రూ. 60 లక్షలు ఉండినది. ఎందుకంటే ప్రతి కి నెలలకు గ్రాంట్ [illegible] వస్తారు. ఎన్ని సంవత్సరాల క్రితం చనిపోయినవారు, రిటైర్డ్ అయినవారు, రిటైర్ అయినవారు, ఉద్యోగం మానివేసిన వారు ఉంటారు. [illegible] వీళ్ళలోవల జీతాలు [illegible] ఉంటాయి. అందుకే ఈ మిగిలిపోయిన డబ్బులన్నీ ఉంటాయి. నేను [illegible] అధ్యక్షుడిగా ఉన్న తరువాత తెలియజేసి తిరిగి రూ.40 లక్షలను ప్రభుత్వానికి [illegible]. అటువంటి గ్రాంట్లు ఎన్ని ఉన్నాయో పరిశీలించడం లేదు. అకౌంటబిలిటీ అనేది లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. వీటిని పరిశీలించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా [illegible] గ్రాంట్లు [illegible] చేస్తున్నారు. దాదాపు ఐదారు లక్షలు ఒక రోడ్డుకి పెట్టిన తరువాత [illegible] రోడ్డుల్లో మిగిలిన సేవింగ్స్ ఎంతగా మిగులు? ఫండ్స్‌ని ఎమయ్యాయి? దానిని ఏమి చేస్తున్నారు? అటువంటిది ఏమీ తూడడం లేదు. ఒక [illegible] సమితిలో [illegible] కుండల ఆఫీసులో చూసినట్లయితే 45 పాస్‌బుక్స్ ఉంటే వాటన్నింటిలో మిగిలిపోయిన పాస్‌బుక్స్ ఏ విధంగా ఉన్నాయనేది చూడాలి. మొత్తం చూసినట్లయితే రూ. 15, 16 లక్షలు ఉంటాయి. ఇది ఏమి చేస్తారు, ఉంది అంటే ఖర్చు పెట్టడానికి వీలు లేదు. అందులో అలానే ఉంచవలసినదే. మొన్ననే మంగళగిరి మండలంలో ఈ

రూరల్ శానిటేషన్ క్రింద రూ.2,000/- చొప్పున 890 మరుగుదొడ్లు నిర్మించారు. వారి వద్ద నుండి తీసుకున్నది రూ.400/-లు. యూనిసెఫ్‌ది 500, మిగతాది 1,100. వివిధ బ్యాంకులలో [illegible] బి. అకౌంట్‌లో వేసిన వడ్డీ రూ. 60,000/- వచ్చింది. అయితే రూ.[illegible]0/-లు ఈ మరుగుదొడ్లకు వాడుకుంటామంటే వర్మిషన్ ఇవ్వటం లేదు. అలాగే ఉన్నాయి. ఈవిధంగా జనరేట్ అయిన క్రింది లెవల్ డబ్బులు పై నుండి శాంక్షన్ చేయడం తప్ప దాని అకౌంటబిలిటి, భాధ్యత, మిగిలిన డబ్బులు ఎవరూ పట్టించుకోలేని పరిస్థితి ఈనాడు ఉంది. ఎగోఇజం గురించి చెబుతాను. ఆఫీషియల్‌కి నాన్ ఆఫీషియల్‌కి కో-ఆర్డినేషన్ లేదు. నేను 1981లో సమితి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు మా జిల్లాలో ఒక సమితి ప్రెసిడెంట్, వి.డి.ఓ.కి [illegible]డవ: ఎవరు జీవులో ముందు సీట్లో కూర్చోవాలనేది? [illegible]కి 4 సంవత్సరాలు పోట్లాడుకున్నారు. ఇలా ఉంటే డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ఇంకేమి ఉంటాయి? ఈ ఎగోఇజమ్ అనేది తగ్గించుకోవాలి. ఎలా కో [illegible]మూలనేది నాన్ ఆఫీషియల్ తెలుసుకోవాలి. ఆఫీషియల్‌కి కూడా ఉంటుంది. ఆఫీషియల్స్, ఈ చదువురాని వారికి, వేలిముద్రల వారికి [illegible]పై అకౌంటబిలిటీ ఏమిటని అనుకుంటారు. ఏదయినా ఓరియంటేషన్ అనేది చాలా ముఖ్యము. దీని కొరత వల్ల చాలా చాలా ముఖ్యమయిన ఫనులు ఆగిపోతున్నాయి.

మ.12.10

పావర్టీ ఎలియేషన్ ప్రోగ్రాం క్రింద బెనిసిషరీలను గుర్తించడానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంటారు. అవి ఎలా ఉంటాయంటే ఇంటర్వ్యూకి వచ్చినాయని ఒక గేదె కొనుక్కోడానికి సహాయం ఇప్పించండని అడుగుతాడు. ఇంటర్వ్యూ చేసే బ్యాంకర్లు, తదితరులు గేదెలు లేవని చెపుతారు. కాగా, ఆ వచ్చినాయన ఏదో ఒక దానికి డబ్బు ఇప్పించమని అంటాడు. అంటే ఆ వచ్చినాయనకు దేంట్లోనూ అనుభవం లేదు. ఏదో వారిచ్చే 5 వేల రూపాయల గురించి తప్పితే మరొకటి లేదు. నేను బ్యాంకర్లను అనడం కాదు. కో-ఆపరేటివ్ బ్యాంకులు తీసుకొంటే- మా జిల్లాలో వారు విల్లింగ్ లెటర్స్ ఇస్తున్నారు. ఈ బెనిఫిషరీస్ దగ్గర వారు ఇవ్వాల్సిన లోన్ ఎమౌంట్ వారి దగ్గరే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించుకుని ఈ విల్లింగ్ లెటర్స్ ఇచ్చి ఎం.డి.ఓ ద్వారా స్పాన్సర్ చేసి, తరువాత డి.ఆర్.డి.ఎ ఆఫీస్‌కి పంపిస్తే మంజూరౌతున్నాయి. దీని అర్థమేమంటే లోన్ అమౌంటు వాడు తీసుకుంటున్నాడు. సబ్సిడీ మాత్రం ఇద్దరు పంచుకుంటున్నారు. అసలు ఎలా జరగాలంటే ఒక చేతి వృత్తి పని వారితోనో లేక తెలిసిన వారిని గుర్తించే వారినో ఖచ్చితంగా వెడితే ఈ దారిద్ర్య రేఖ నుంచి ప్రజలు పైకి వస్తారు. ఈ విధంగా జరిగినంత కాలం ఏమీ జరగదని తెలియజేస్తున్నాను. ఈ డి.ఆర్.డి.ఎ. ద్వారా ఇచ్చిన లెక్కల వివరాలను చూస్తే గేదెలను నిజంగా ఇచ్చి ఉంటే ఈ రోడ్లపైన బస్సులు, కార్లు తిరగని పరిస్థితి

ఉండేది. దీనిని మనం సమూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. ఎన్నో కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నప్పటికీ అవి ఈ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికి సక్రమంగా అందకుండా పోతున్నాయి. ప్రభుత్వం కోరుకున్న పద్ధతులలో ఈ స్కీమ్స్ జరగడం లేదు. యాక్షన్ ప్లాన్ రాష్ట్రం నుంచి జిల్లాకి, జిల్లా నుంచి గ్రామానికి వస్తోంది. నేను చెప్పేది ఏమంటే ఈ యాక్షన్ ప్లాన్ అనేది గ్రామం నుంచి మండలానికి, మండలం నుంచి జిల్లాకి రావాలి. అంటే క్రింది నుంచి పైకి వెళ్ళాలి. అలా కాకుండా పై నుంచి క్రిందకి రుద్దితే సాధ్యం కాదు. క్లస్టర్ విలేజీల సంగతి గురించి ఆలోచించాలి. యాక్షన్ ప్లాన్ అన్నది విలేజ్ నుంచి రావాలి. ఈ విషయాన్ని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేస్తున్నాము. ఇవి నిజంగా జరుగుతున్నాయా? నా ఉద్దేశ్యంలో ఎక్కడా జరగవు. దీని నాధారంగా చేసుకునే మన ప్రణాళిక తయారవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఫలానా క్రాప్ ఇంత పండిందని ఎక్స్‌పెరిమెంట్ చేయడానికి ఎట్ ర్యాండమ్ సర్వే నెంబర్స్ సెలెక్ట్ చేస్తున్నారు. క్రాప్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్స్ గతంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా జరిగేవి. వీటిని చేయడానికి స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన ప్రోగ్రెస్ అసిస్టెంట్స్ అని ఉండేవారు. వారు ఎక్కడ ఎంత ఉందో పరీక్ష చేయకుండా ఊజ్జాయింపున వ్రాసుకుని పంపేవారు. దీనిని ఆధారంగా చేసుకుని భారతదేశం యొక్క ప్రణాళిక కాకుల లెక్కల లాగా తయారైనది. ఇవన్నీ చేయాలంటే ఖచ్చితమైన నిఘా ఉండాలి. ఈ విషయాలన్నీ ప్రభుత్వం ఆలోచన చేయాలని తెలుపుతున్నాను. అఫీషియల్‌కి నాన్ అఫీషియల్‌కి మధ్య సమన్వయం ఉండాలి. నేడు ఇది చాలా లోపించింది. వీరిద్దరినీ కలిపి ఒక త్రాటిపైన పెడితే ఖచ్చితంగా అభివృద్ధిని సాధించగలుగుతాము. పంచాయతీ గ్రాంట్ల విషయానికి వస్తే ఎమ్.ఎన్.పి ఆర్.ఆర్.ఎం రోజ్‌గార్‌లో 20 పర్సెంటు ఇవి జిల్లా పరిషత్ క్రింద వస్తాయి. మిగతావి క్రూషియల్ గ్రాంట్లు కానీయండి ఎం.ఎస్.ఎస్. గ్రాంట్లు తదితరమైనవి కలెక్టర్ ఆధీనంలో పెట్టారు. ఒకే జిల్లాలో రెండూ జరుగుతున్నాయి. జిల్లా పరిషత్ సమావేశం జరుగుతోంది. అలాగే ప్లానింగ్ బోర్డు సమావేశం జరుగుతోంది. ఈ రెండింటికీ ఎట్లా సయోధ్య ఉందో నాకు అర్థం కావడం లేదు. గతంలో హౌజింగ్ ప్రోగ్రాం అన్నది పంచాయతీరాజ్ శాఖలో ఉండేది. ఎవరికైనా ఇళ్ళు మంజూరు చేయాలంటే మండలాలలో డిసైడ్ చేసేవారు. ఇప్పుడు ఎం.ఎల్.ఎలకు ఇస్తున్నారు. మంచిదే. కానీ ఒక పర్సన్ గుర్తించే దానికంటే ఒక బాడీ గుర్తించే దానికి అధిక ప్రాధాన్యం ఉంటుందని తమరు గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈవిధంగా మీరు చేసినట్లయితే నిజమైన బెనిఫిషరీలు ఎవరైతే ఉంటారో వారికి ఖచ్చితంగా అందుతుంది. డి.ఆర్.డి.ఎ స్కీమ్స్, బెనిఫిషరీ ఇండివిడ్యువల్ స్కీమ్స్ ఇవన్నీ నిర్వీర్యమైపోతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేయాలి. మా పార్టీ తరపున మేము

అనుకొనేది ఏమంటే చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం పది కాలాల పాటు ఉండాలని మంచి సలహాలను వారు తీసుకోవాలని కోరుకుంటున్నాము. మిత్రపక్షాలలో ఉంటున్న మేము ఊళ్ళలోకి వెళ్ళినపుడు ఎంతో డిస్‌ప్యారిటీ ఫీల్ అవుతున్నాము. బాధ పడడం లేదు. మిత్రపక్షంగా మీరు ఉన్నారు, కదా, ఇళ్ళు ఇప్పించలేరు ఏదో తెలుగుదేశం కార్యకర్తలను అడగాలంటే మరి ఎం.ఎల్.ఏలుగా మీరు ఎందుకు అని ప్రజలు మమ్మల్ని అంటున్నారు. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించి ఇళ్ళను పేద వారికి కేటాయించే నిర్ణయాన్ని మాకు ఇవ్వాలని ఈ విషయమై ఆలోచించాలని తెలియజేస్తున్నాను.

బ్యూరోక్రసీ గురించి 20 సంవత్సరాల క్రితం మా పార్టీ నాయకుడు ఒక మీటింగ్‌లో చెప్పారు. బ్యూరోక్రసీ అన్నది ఒక సింహం లాంటిది. దీనిపైన కూర్చోవలసినదే. కాంగ్రెస్ ప్రభుత్వమైనా, తెలుగుదేశం ప్రభుత్వమైనా ఏ ప్రభుత్వం వచ్చినా ఆ సింహం లాంటి దానిపైన కూర్చోని దానిని ఆటు, ఇటు తిప్పడానికి ప్రయత్నం చేశాయంటే అది పడేసి తింటుంది. ఆ సింహాన్ని మచ్చిక చేసుకోవడం ఎవరివల్లౌతుంది. ఎప్పుడో చరిత్రలో భరతుడి వశమైనదని చదివాము. ఈనాడు మళ్ళీ ప్రోగ్రెసివ్‌గా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయన మరొక భరతుడుగా కావాలని ఈ అఫీషియల్ కో-ఆర్డినేషన్‌లో ఆయన ముందుకు తీసుకువెళ్ళాలని ఆంధ్ర రాష్ట్రానికి పూర్ణ చంద్రోదయం కలగాలని అభిలషిస్తున్నాను. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.12.20

శ్రీ ఎం. రంగారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదు నగరంలో అత్యధిక జనాభా కలిగివున్నాము. అయితే ఈనాడు యిక్కడ నగరంలో అనేక అస్తవ్యస్త పరిస్థితులు ఉన్నాయి. వీటిని సవరించాలంటే మునిసిపాలిటీలకు కేటాయించిన నిధులు చాలవు. అయితే ఈనాడు హైదరాబాదు నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు, ముఖ్యంగా పాతపట్నాన్ని అభివృద్ధి చేసేందుకు మునిసిపల్ కార్పొరేషన్ నిధులే కాకుండా, కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ ద్వారా కూడా ఇస్తున్ననిధులు ఎక్కువ చేయవలసి ఉంది. ఎందుకంటే ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్రంలోని నలుమూలల నుంచీ ప్రజలు బ్రతుకు తెరువు కోసం హైదరాబాదు నగరానికి వస్తున్నారు. నలుమూలల నుంచి వస్తున్న ఈ పేద ప్రజలు నగరంలోని భవన నిర్మాణాలు వంటి పనులు, కూలీ నాలీ చేసుకుంటూ జీవిస్తున్నారు. రోడ్ల ప్రక్కన నివసించడం ప్రక్కన జీవనం సాగిస్తున్న పరిస్థితులున్నాయి. వీరందరికీ కనీస సౌకర్యాలను యివ్వవలసిన బాధ్యత మన ప్రభుత్వంపైన ఉన్నది. అధ్యక్షా, బాపిరాజుగారు మంచిమాట చెప్పారు. వారు ఇప్పుడు సభలో లేరు; వుంటే బాగుండేది.

పెట్టుబడిలేని వాగ్దానాలు చేయడం కాదు పనులు చేయాలన్నారు. నిజమే నుంచి మాట చెప్పారు. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 50 సంవత్సరాలు అయినా, ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని ఒక్క 8 సంవత్సరాలు తప్ప ఇక్కడ 40 సంవత్సరాలూ కాంగ్రెసు పార్టీయే పరిపాలించింది. మరి వారు ప్రజలకు ఏమి చేశారు? ఎన్ని వాగ్దానాలను నిలుపుకున్నారు? కోట్లాది మందికి ఉద్యోగాలు అన్నారు. గరీబీ హఠావో అన్నారు. ఎన్నెన్నో కార్యక్రమాలు చెప్పారు. ఏకధాటిగా రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించారు. అయితే ఎప్పుడూ ప్రజల, పేదల పరిస్థితుల గూర్చి ఆలోచించలేదు. కనుకనే ప్రజలు వారిని అధికారం నుంచి బయటకు పంపించారు. కనుక మన ప్రభుత్వంపై ఈ పేద ప్రజలకు సౌకర్యాలను కల్పించవలసిన గురుతర బాధ్యత ఎంతైనా వుంది. ఈ విషయాన్ని మునిసిపల్ శాఖామాత్యులు గుర్తించాలని మనవి చేస్తున్నాను.

అలాగే నిజాం పరిపాలనా కాలంలో హైదరాబాదు నగరానికి అవసరమైన విధంగా డ్రైనేజ్ వ్యవస్థను, మంచినీటి వ్యవస్థను, రహదారి (రోడ్ల) వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే పెరిగిన నేటి జనాభా అవసరాల కనుగుణంగా అది యిప్పుడు చాలడం లేదు. కనుక ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించి తగు విధంగా అయా వ్యవస్థలలో కాలానుగుణంగా, అవసరమైన మేరకు మార్పుచేసి, సౌకర్యాలను అధికం చేయవలసిన అవసరం ఎంతైనా వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అలాగే హైదరాబాదు నగరానికి చుట్టుప్రక్కల గల 9 మునిసిపాలిటీలలో కూడా ఆంధ్ర రాష్ట్రం నుంచి వలు ప్రాంతాల నుంచి వచ్చిన జనులు నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అక్కడ కూడా వారికి తగువిధమైన ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రస్తుతం అక్కడి పంచాయతీలు వారికి తగువిధమైన మంచినీరు, తదితర సౌకర్యాలను అందించలేకపోవడంతో ఈ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

మన ముఖ్యమంత్రిగారు తమ పరిపాలనా కాలంలో ఈ నగర చుట్టుప్రక్కల గల ప్రాంతాలను పర్యటించడం, అక్కడి ప్రజల స్థితిగతులను విచారించడం జరిగింది. ఆయన మొట్టమొదటిసారిగా నగర శివార్లలోని, ఉప్పల్, ఎల్.బి.నగర్ ప్రాంతాలను పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితులను చూసి, మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడిచినా యింకా ఈవిధమైన పరిస్థితులను అభివృద్ధి లేమిని చూసి, ఆశ్చర్య చకితులయ్యారు. వెంటనే అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలసిందిగా అధికారులనాదేశించడం జరిగింది. కనుక తమ ద్వారా మనవి చేసేదేమంటే నగరంలోనూ, చుట్టుప్రక్కల ప్రాంతాలలోను నేటి జనాభా ప్రాతిపదికగా ప్రజలకు డ్రైనేజ్, మంచినీటి, రోడ్ల సౌకర్యాలను కల్పించవలసిందిగా కోరుతున్నాను.

ఇకపోతే మన నగరంలోని రోడ్ల పరిస్థితి హైదరాబాద్ మునిసిపల్

కార్పొరేషన్, ఆర్ అండ్ బి, కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ సంస్థ. హుడా నాలుగు సంస్థలు చూస్తూ వుంటాయి. అయితే ఈ నాలుగు సంస్థలూ కూడా తమ వంతు కార్యక్రమాలను రోడ్ల నిర్మాణంలో నిర్వహిస్తున్నప్పుడు ప్రతిసారీ ఒకటిన్నర అంగుళం రోడ్డును పెంచుతున్నాయి. ఆదీ వరుసగా ఒక సంస్థ తరువాత ఒక సంస్థ ప్రతి రెండు నెలలకొకసారి రోడ్లను బాగు చేయడం వేరిట ఎత్తును పెంచడం జరుగుతోంది. ఉదాహరణకు: విజయవాడ నేషనల్ హైవేను పరిశీలించినట్లయితే అది మలక్‌పేట నుంచి చాదర్‌ఘాట్ బ్రిడ్జి వరకు స్పష్టంగా కనపడుతుంది. వీరు ఈవిధంగా ప్రతి రెండు మాసాలకొకసారి ఒకటిన్నర అంగుళం మెటల్ రోడ్‌నువేయడం ద్వారా రోడ్డు ఎత్తు పెరిగి, వర్షాలు వచ్చినప్పుడు ఆయా ప్రాంతాల కాలనీలలోకి నీరు జొరబడి, నాలుగు అడుగుల దాకా కాలనీలు మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనివల్ల కాలనీవాసులకు యిబ్బందులు కలగడమే కాకుండా, ఆయా సంస్థల డబ్బులు కూడా వృధా అవుతున్నాయి. కనుక ఈ నాలుగు సంస్థలలోనూ సమన్వయం కుదిరి కాలనీలలోని రోడ్లను బాగు చేయవలసిందిగానూ, ప్రజల యిబ్బందులను తీర్చ వలసిందిగానూ తమ ద్వారా కోరుతున్నాను.

ఈ విషయాలన్నిటినీ గమనించి హైదరాబాదు నగరంలోనూ, చుట్టుపట్ల ప్రాంతాలలోనూ మంచినీటి, డ్రైనేజీ, రోడ్ల వ్యవస్థలను నేటి జనాభా ప్రతిపదికగా పెంచి, ప్రజల ఇబ్బందులను రూపుమాపవలసిందిగా తమ ద్వారా, ముఖ్యమంత్రి గారికి, సంబంధిత శాఖామంత్రికి, శాసనసభ్యులందరికి మనవి చేసుకుంటున్నాను.

ఆఫీసర్లు కూడా ఓవర్‌హెడ్ ట్యాంకుల విషయంలో కాని, ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ విషయంలో కాని పైపులు కొనేసి అక్కడ పారేసి ఖర్చు అయిపోయిందని చెబుతున్నారు. అలా కాకుండా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని, మంచినీటి కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలని మనవి చేస్తున్నాను.

మునిసిపాలిటీలకు ఇన్‌సెన్టివ్ గ్రాంటు క్రింద రూ.10, 15 లక్షలు ఇచ్చారు. టెండర్లు పిలిచారు. టెండర్లు పిలిచి 6,7 మాసాలైంది. మేము అందరమూ అనుకున్నాము, కొత్తగా ఇన్‌సెన్టివ్ గ్రాంటు ఇచ్చారు, చాలా మంచి పని చేశారు మంత్రిగారు అని సంతోషపడితే, ఆ టెండర్లను ఇంతవరకూ ఫైనలైజ్ చేయలేదు. ఆ పనులన్నీ ఆగిపోయి ఉన్నాయి. మునిసిపల్ చైర్మన్లు ఎస్టిమేట్లు చేసి పంపిస్తే ఆ ఫండ్స్ ఈనాడు రిలీజ్ కాలేదు. డబ్బు లేదు. ఆ టెండర్లను ఫైనలైజ్ చేయాలని నేను కోరుతున్నాను.

మునిసిపాలిటీలలోని స్లమ్ ఏరియాలలో కాని, అదర్ ఏరియాలలో కాని పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. మెయిన్ పట్టణాలకు పోతే, షాపింగు కాంప్లెక్సులు అవీ ఉన్నచోట టౌన్స్‌లాగా కనబడతాయి కాని, పల్లెలలో జె ఆర్ వై నిధులతో కొంత మట్టిపోశాము కాబట్టి నడిచే పరిస్థితి ఉంది కాని స్లమ్

ఏరియాలలో నడిచే పరిస్థితి లేదు. ఒక లే అవుట్ లేదు. ఇండస్ట్రీస్ పెరిగిపోతున్నాయి. మేమే ఎ.సి.డి.ఎఫ్ క్రింద ఏమైనా ఇద్దామంటే, దానికి లే అవుట్ అప్రూవల్ లేదు కాబట్టి వారు కోర్టుకు పోతే ఒక్క నిమిషంలో స్టే దొరుకుతుంది. నేను అడుగుతున్నాను. ఎవరైనా వెంటబడి స్పెసిఫిక్‌గా చెబితేతప్ప మీరు ఎందుకు పనులు చేయడం లేదు? హైదరాబాదు మునిసిపాలిటీకే కాకుండా, ఇతర మునిసిపాలిటీలలో రోడ్లు, డ్రెయిన్స్ వంటి సదుపాయాలను కల్పించవలసిన అవసరం ఉంది. ఒక్కొక్క చోట ఇంటి ముందే శవాన్ని పడవేసే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితికి కారణం అధికారుల అలసత్వం.

ఎస్టిమేటు ఉంటే, కాంట్రాక్టరో, ఎవరో వస్తారు. లే అవుట్ అప్రూవల్‌లో కాని, టౌన్ అప్రూవల్‌లో కాని, కాంట్రాక్టర్లకు కాని, అధికారులకు కాని ఇంటరెస్టు ఉండదు. నా నియోజకవర్గంలోని బెల్లంపల్లిలో కాని, సింగరేణి కాలరీస్ వద్ద కాని, సర్‌సిల్క్ వద్ద కాని ఇదే రకమైన పరిస్థితులున్నాయి. ఈ మధ్య నోటిఫైడ్ విలేజెస్ మునిసిపాలిటీలయ్యాయి. కాగజ్‌నగర్ నోటిఫైడ్ ఏరియా, మునిసిపాలిటీ అయింది. ఇవన్నీ కూడా లే అవుట్ అప్రూవల్ లేనందువల్ల 3 ఫీట్ ఉంటే, 3 ఫీట్ రోడ్ వేస్తున్నారు. అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. అందుచేత ఇవన్నీ పరిశీలిస్తే మునిసిపాలిటీలు ఎంత అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయో తెలుస్తుంది. దీనిని గురించి మేము ఎన్నోసార్లు రిప్రజెంట్ చేయడం జరిగింది. ఫ్లడ్, డ్రౌట్ వచ్చినప్పుడు తాత్కాలికంగా మెయింటెనెన్సు ఇవ్వడం కాకుండా మునిసిపాలిటీలలో శాశ్వత పద్ధతిన కార్యక్రమాలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

ఇక్కడ చాలా సబ్జక్టులకు సంబంధించిన మంత్రిగార్లున్నారు. రెవిన్యూ, మెడికల్ అండ్ హెల్త్ మంత్రులున్నారు. అనేక విషయాలను మాట్లాడాము. నేను కోరేది ఒక్కటే, పంచాయతీరాజ్‌ను, స్థానిక సంస్థలను పరిపుష్టం చేయవలసిన అవసరం ఉంది. మీరు నమ్ముతారో, నమ్మరో మమ్మల్నందరినీ సర్పంచ్ లెవల్‌కి దిగజార్చే పరిస్థితి వచ్చింది. వారికి శాంక్షనింగ్ అధికారం,

మ.12.30

అధ్యక్షా, హైదరాబాద్ నగరం అంటే ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని. రాజధాని నగరం చక్కగా లేకపోతే, రాజధాని నగరంలో అస్తవ్యస్తమైనటువంటి పరిస్థితి వుంటే ఆంధ్రరాష్ట్రం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉంటుందనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వారానికి ఒకరోజు పర్యటించడం అనేది జరుగుతున్నది. స్వాతంత్ర్యం వచ్చేక 50 సంవత్సరాలలో ఎన్నడూ లేనివిధంగా ఈనాడు మనకు అన్ని సౌకర్యాలు కల్పించాలనేటువంటి ఉద్దేశంతో ముందుకు సాగుతున్నంటువంటి పరిస్థితి ఉంది. హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దడం కోసం ఒకవైపు రాజకీయ నాయకుల సహకారం మరోవైపు అధికారుల సహకారం ఉండవలసిన అవసరం ఉంది. హైదరాబాద్ నగరంలో ఎవరైనా

భూమిని కబ్జాచేస్తే ఒక నాయకుడు వచ్చి 'ఫరావాలేదులే' అని చెప్పే పరిస్థితి ఉన్నది. రాజకీయంగా ఒకరికి బాధ కలిగినా వేలాదిమందికి ఏమీ ఇబ్బంది కాదు. ఒక్కరిని సేవ్ చేయాలంటే వేలాదిమందికి ఇబ్బంది జరుగుతుంది. ఈ పరిస్థితులు మనం గమనించవలసిన అవసరం ఉంది. నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. నా నియోజకవర్గంలో ఒక చిన్న టీ కొట్టుపెట్టుకొన్నాగు. కొంతమంది రాజకీయ నాయకులు ఆ టీకొట్టు దగ్గరకు పోయి మీ ఎంఎల్ఏ ఆ టీకొట్టును తీసివేయమంటున్నారని చెప్పారు. అక్కడ కూడా రాజకీయం చేసేటటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఆది విజయవాడకు వెళ్ళే నేషనల్ హైవేలో ఉన్నది. ఒకరు తిట్టుకొంటే తిట్టుకోవచ్చు, బాధలేదు. కాని వేలాదిమంది దానిని అప్రిషియేట్ చేసే పరిస్థితి ఉన్నది. హైదరాబాద్ నగరంలో ఒక చిన్న వర్షపు జల్లు షడిత రోడ్లు అన్నీ జలమయిపోతాయి. మలక్‌పేట నుంచి ఎయిర్‌పోర్ట్‌కు పోవాలంటే వర్షం వచ్చినప్పుడు మూడు గంటలు ముందు బయలు దేరవలసిన పరిస్థితి ఉన్నది. మలక్‌పేట బ్రిడ్జి దగ్గర వర్షం వస్తే నీరు నిలబడుతుంది. ఆరోజు స్కూలు పిల్లలు, సెక్రటేరియట్ ఉద్యోగస్తులు, అసెంబ్లీ ఎంప్లాయీస్ కార్యాలయాలకు వెళ్ళలేరు. ఆ ప్రాంతం నుంచే ఎక్కువ శాతం వస్తారు. డ్రైనేజి వ్యవస్థను, రోడ్లను అన్నిటినీ కూడా సక్రమంగా చేయడానికి తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. పారిశుధ్యం విషయంలో ముఖ్యమంత్రిగారు హైదరాబాద్ నగరంలో తీసుకొన్నటువంటి చర్యలవల్ల కనీసం ఒక చలనం స్టార్ట్ అయినది. అంతకుముందు ఎవరు ఎక్కడ ఊడుస్తున్నది తెలియదు. వారికి ఏ రోడ్డు ఇచ్చినదీ వారికే తెలియనటువంటి పరిస్థితి ఉన్నది. ఈ చలనం స్పీడు అందుకుంటే తప్ప ముఖ్యమంత్రిగారు అనుకొన్న రీతిలో సక్రమంగా జరగదు అనేది ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కొన్ని రోజులు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ విద్యుద్దీపాలను మెయిన్‌టెయిన్ చేశారు. మరికొన్ని రోజులు ఎ.పి.ఎస్.ఇ.బి మెయింటెయిన్ చేసినప్పుడైనా వాటియొక్క నాణ్యతను గుర్తించాలి. స్మాల్‌స్కేల్ పరిశ్రమల నుంచి కొనుగోలు చేయాలని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అనుకూలంగా ఉన్నా నాణ్యత చూడవలసిన అవసరం ఉంది. ట్యూబ్‌లైట్స్ కాని స్ట్రీట్ లైట్లు కాని ఎవరైతే ఇస్తారో వాళ్ళ దగ్గర లేక పారిశ్రామిక వేత్తల దగ్గర కొనే పరిస్థితి ఉంది. ఈ నాణ్యత లేని లైట్లు వేయడం వల్ల వేసిన 24 గంటలలోపలే లైట్లు వెలగని పరిస్థితి ఉంది. ఎక్కడ ట్యూబ్ లైట్స్ వేశారో తెలియనటువంటి పరిస్థితి ఉంది. దానిని వెంటనే సరిదిద్దవలసిన అవసరం ఉంది. మురికివాడల అభివృద్ధికోసం ఈరోజు 40 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. హైదరాబాద్ నగరంలో ఎన్నో మురికివాడలు ఉన్నాయి. అందులో మంచినీరు డ్రైనేజి వ్యవస్థతో కలసి వాళ్ళు అక్కడ జీవనం సాగిస్తున్నారు. మంచినీరు డ్రైనేజి వ్యవస్థ కలిసి పారుతున్నటువంటి పరిస్థితి

ఉంది. మురికి వాడలలో ఉన్నటువంటి ప్రజలు మంచినీరు త్రాగగలసిన అవసరం ఉంది. వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. హైదరాబాద్ కార్పొరేషన్‌లో పాఠశాలలు కూడా అస్తవ్యస్థమైనటువంటి పరిస్థితిలో వున్నాయి. డబ్బు వున్న వాళ్ళు మాత్రమే ప్రయివేటు పాఠశాలలో చదివించుకోడానికి వీలు ఉంది. పేద పిల్లలకు తగినన్ని పాఠశాలలు లేవు. దాని కోసం 42 లక్షల రూపాయు మాత్రమే కేటాయించారు. ఇంకా ఎక్కువ మొత్తాన్ని కేటాయించి ఈ యొక్క వ్యవస్థను బాగుచేయవలసిన అవసరం ఉంది. హైదరాబాద్ నగరంలో దోమలు ఎక్కువగా ఉన్నాయి. వాటిని ఎక్స్‌పోర్ట్ అయినా చేయాలి లేదా పూర్తిగా నివారణ అయినా చేయాలి. వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

శ్రీ టి.సీతారాం:- ఇప్పుడు ఇంపోర్టు ఏజన్సీ ఏది వుందో నాకు తెలియదు కానీ ఎక్స్‌పోర్ట్ ఏజన్సీ ఎవరిదో చెప్పమనండి. తప్పనిసరిగా ఎక్స్‌పోర్ట్ ఏజెన్సీకి పంపించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

(నవ్వులు)

శ్రీ ఎం.రంగారెడ్డి:- అధ్యక్షా, హైదరాబాద్ రోడ్ల వల్ల ట్రాఫిక్ చాలా ఇబ్బందికరంగా ఉన్నది. మన హైదరాబాద్ వ్యవస్థను బాగుచేయాలంటే ముందుగా రోడ్లను సక్రమమైనటువంటి పద్ధతులలో సరైన రీతిలో రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమానికి దాదాపు 2 కోట్లరూపాయలు ఈ సంవత్సరం కేటాయించారు. ఈ కార్యక్రమానికి నిధులు సరిపోకుండా ఉన్నాయి. మెగాసిటీ నిధులు తెస్తారో ఏమి చేస్తారో తెలియదు. మన ముఖ్యమంత్రిగారు హైదరాబాద్ నగరంలో తిరగడం అనేది ట్రాఫిక్ వ్యవస్తని కాని రోడ్ల వ్యవస్థను కాని ఎవరూ వూహించని విధంగా చేస్తారని, తప్పకుండా చేయవలసిన అవసరం ఉంది.

మ.12.40

ఈ ట్రాఫిక్ వ్యవస్థ, రోడ్ల వ్యవస్థ, అదేవిధంగా మంచినీటి వ్యవస్థ- వీటిని మెరుగుపరచి కనీస సౌకర్యలు కలిగించడములో ప్రయత్నం చేయాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్ (తెనాలి):- ఈ బడ్జెట్ డిమాండ్స్‌పైన మాట్లాడబోయే ముందుగా ఒక మనవి మీకు. బడ్జెట్‌పైన సమగ్రమైన, ఫలప్రదమైన...

ఛైర్మన్: 10 నిముషాలు.

శ్రీ ఆర్.రవీంద్రనాథ్:- దీనిపైన మాట్లాడడానికి వచ్చాము కాని తెనాలి నియోజకవర్గం గురించో, హైదరాబాద్ నగరం గురించో కాదు. దయచేసి

మీరు బెల్లు కొట్టకండి.

(అంతరాయం)

ఈ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిమాండ్స్ పైన మాట్లాడతాను. ముందు స్థానిక స్వపరిపాలన అనే దానికి ఈ వేళ మనము వాస్తవంగా ఆలోచిస్తే ఎంతవరకు దగ్గరలో ఉన్నావము? నిజం మాట్లాడుకోవాలంటే తొమ్మిది సంవత్సరాలు మున్సిపల్ ఛైర్మన్‌గా చేసిన నేను ఆ నిర్వచనానికి ఇంకా చాలా దూరములో ఉన్నామని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఈవేళ ఉన్న మున్సిపాలిటీస్ ఆక్ట్ ఏనాడో బ్రిటిష్ వారసత్వం నుంచి సంక్రమించేసుకొని ఆ తరువాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఏవో కొద్ది కొద్ది సవరణలు చేసుకొని వచ్చిన చట్టమే కాని ఈనాడు రాష్ట్రానికి అవసరమైన లేదా అనుగుణ్యమైన పద్ధతిలో లేని ఈ చట్టాన్ని తక్షణమే మనము రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా అలాగే నగరపాలిక బిల్లుకు అనుగుణంగా సవరించుకోవలసిన అవసరం ఉందని ముందుగా మనవి చేస్తున్నాను. తరువాత మున్సిపాలిటీలకు వచ్చేటప్పటికి వాటికి ప్రధాన ఆదాయం ప్రాపర్టీ టాక్స్. చాలా సంతోషం. ఈ మధ్య పాత పద్ధతులు తీసేసి స్లాబ్ సిస్టమ్ పెట్టడం జరిగింది. అయినప్పటికీ కూడా దీనిలో చదరపుమీటర్‌కి జోనల్ వారీగా డివైడ్‌చేసి ఏరియా వైజ్‌గా ఇండస్ట్రియల్ ఏరియా, కమర్షియల్ ఏరియా, రెసిడెన్షియల్ ఏరియా అని చెప్పి డివైడ్ చేశాము. దీనిపైన టాక్స్ విధించారు. దీనిలోకూడా యూనిఫారమ్‌గా లేదు. ఒక గ్రేడ్ మున్సిపాలిటీ ఉంటే రాష్ట్రములో అన్ని గ్రేడుల మున్సిపాలిటీలలోను యూనిఫారమ్‌గా ఈ స్లాబ్ సిస్టమ్ ఉండడం వంచిది, ఉండాలని కోరుకుంటున్నాను. ఉదాహరణకు గుంటూరు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్స్. రెండు మున్సిపల్ కార్పొరేషన్స్‌ను కంపేర్ చేసుకుంటే గుంటూరులో చాలా తక్కువగా ఉంది ఈ స్లాబ్ సిస్టమ్ రేట్స్. అలాగే రాజమండ్రి పట్టణంలో చాలా ఎక్కువగా ఉంది. అలాగే మిగతా సిటీస్‌లో గ్రేడ్ మున్సిపాలిటీస్, సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీస్ కాని పట్టణం పట్టణానికి డిఫరెన్స్ ఉంది. వీటిని మనము రాష్ట్రం మొత్తం మీద యూనిఫారమ్ సిస్టమ్‌గా చేసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమైనది ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్. ఇంతకుముందు ఎంటర్ టెయిన్‌మెంట్ టాక్స్ స్థానిక సంస్థలు వసూలుచేసుకున్నాయి, మొత్తంమీద వాటికి ఆ ఆదాయం దాదాపుగా జమ అవుతూ వుండేది. దీనిలో ప్రధానంగా మనము తీసుకోవలసిన మార్పు ఏమంటే మంచికో చెడుకో పాత సినిమాలకు 50 శాతం కన్సెషన్ ఇవ్వడం జరిగింది. అది ఇప్పటికీ కొనసాగుతూ ఉంది. దీనిని ఆధారం చేసుకొని థియేటర్ యజమానులు ఈ వేళ్టికి కొత్తసినిమా రిలీజ్ అయిన రోజున కూడా పాత సినిమా అని రిజిస్టర్ చేయించి 50 శాతం

టాక్స్ లోకల్ బాడీకి ఎగవేయడం జరుగుతోంది. కనుక పిక్చర్ అన్నప్పుడు పాత సినిమా అయినా, కొత్త సినిమా అయినా, స్కోప్ సినిమా అయినా, బ్లాక్ అండ్ వైట్ అయినా, కలర్ అయినా ఒక్కటే. కనుక గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుకునేది ఏమిటంటే ఇమ్మీడియెట్‌గా ఈ రాయితీని తీసివేసి స్థానిక సంస్థలకు ఆదాయాన్ని పెంచుకోవడానికి మార్గం సుగమం చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే కేబుల్ టి.వి. మనము ఈనాడు కేబుల్ టి.వి. ఆపరేటర్స్‌తో నెగోషియేట్ చేసి టాక్స్ సరిగా వసూలు చేయగలిగితే ఎన్‌టైర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఎంతో వస్తుందని దానికి కనీసం మూడురెట్లు కేబుల్ టి.వి.ద్వారా ఆదాయం వచ్చే వనరులు ఉన్నాయి. దానిని కూడా మంత్రిగారు పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తరువాత ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్. మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ వేళ స్థానిక సంస్థలలో ఇటువంటి ఆర్థిక సంక్షోభానికి గురి అవడానికి ప్రధాన కారణం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతోపాటు మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకోకుండా డి.ఏ.ని పెంచుకుంటూ పోతున్నారు. దానివల్ల పురపాలక సంఘాలో ఈ వేళ 80 శాతం, 90శాతం ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చవుతోంది. కనుక మనము పురపాలక సంఘాల అభిప్రాయాలు తెలుసుకొని అవి భరించగలవా లేదా అని తెలుసుకొని డి.ఏ పెంచడం అనేది జరిగితే ఈ ఆర్థిక సంక్షోభం నుంచి కొంతవరకు బయటపడతాయి లేదా అదర్ ఆల్టర్‌నేటివ్‌గా వారిని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించడం జరిగాలి. Let us declare them as Government employees. Let the Government pay their salaries and let the Goveernment have right over their appointments and promotions అలాగే శానిటరీ కండిషన్స్. ఈ రాష్ట్రములో, మరి మిత్రులు రంగారెడ్డిగారు చెప్పారు హైదరాబాద్ నగరం గురించి. ఒక్క హైదరాబాద నగరమే కాదు రాష్ట్రంలో ఏ పట్టణం చూసినా కూడా సుమారు 40 సంవత్సరాల క్రితం ఏ శానిటరీ సిబ్బంది ఉందో ఈవేళ వర్టిక్యులర్‌గా క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్ అదే సిబ్బందితో పని చేయించుకోవలసిన దుర్భరమైన పరిస్థితి స్థానిక సంస్థలు జరువుకుంటున్నాయి. కనుక పెరుగుతున్న జనాభాను, పెరుగుతున్న పట్టణ వైశాల్యాన్ని దృష్టిలో పెట్టుకొని శానిటరీ సిబ్బందిని వర్టిక్యులర్‌గా క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్‌ని పెట్టుకోవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా దీనికి ప్రత్యామ్నాయం చాలా కంట్రీస్‌లో ఈ శానిటేషన్ ప్రైవటైజేషన్‌గా ఉంది. మన కంట్రీలో కొన్ని చోట్ల ఈ ప్రైవటైజేషన్ జరుగుతోంది. ఉదాహరణకు తమిళనాడులో ఎక్కోడా అని చెప్పి ఒక వాలంటరీ ఆర్గనైజేషన్ ఉంది. వారు ఇంటికి నెలకు రు.10 వసూలుచేసి సొసైటీస్ ఫారమ్ చేసి ఆ గార్బేజ్ అంతా వారే కలెక్ట్ చేసి కీప్ చేసుకుంటే ప్రైవేటు ఏజన్సీస్ ద్వారా మున్సిపాలిటీలు కలెక్ట్ చేస్తాయి. దీనివల్ల శానిటరీ కండిషన్స్ ఇంప్రూవ్ అవడమే కాకుండా

మునిసిపాలిటీస్ ఈ వేళ శానిటేషన్‌కి ఖర్చు పెట్టేది చాలా ఆదా అయ్యే అవకాశాలు ఉన్నాయి.

తరువాత టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్. ఇది ఈవేళ మున్సిపాలిటీస్ ఏమో కన్నకూతరుగాను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు దత్తపుత్రికగాను ఉంది. ఈ డ్యూయల్ రోల్ వల్ల టాక్స్‌పేయర్ చాలా ఇబ్బందులలో పడుతున్నాడు. ఒక ప్లాన్‌కి మున్సిపాలిటీ ఆఫీసుకు పోవాలి, రీజినల్ ఆఫీస్ ఆఫ్ ది యు.డి.ఏకి పోవాలి. తరువాత యు.డి.ఏ ఆఫీసుకి పోవలసిన పరిస్థితి ఉంది. దీనిని మార్చి కంప్లీట్‌గా, టోటల్‌గా వదిలేస్తే మున్సిపాలిటీకి వదిలేయండి లేకపోతే యు.డి.ఏ పర్‌వ్యూలో పెడితే ఈ పట్టణ ప్రాంతాలలో ఉండే ప్రజలు ఈ బిల్డింగ్ ప్లాన్స్ కసం పడే అవస్థలు చాలావరకు తగ్గుతాయని మీ ద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. తరువాత గవర్నమెంట్ గ్రాంట్స్ ఉన్నాయి. పట్టిక్యులర్‌గా ఎన్.ఆర్.వై గ్రాంట్స్‌కి ఒక పథకం ఉంది. అలాగే సువి పథకం ఉంది. ఈ స్కీమ్ అర్బన్ ఏరియా ఇంప్రూవ్‌మెంట్ స్కీము. ఈ వేళ వన్ లేక్ పాపులేషన్ టౌన్స్‌కి మాత్రమే అప్లయి అవుతోంది. మీ ద్వారా కోరుకునేది ఇది అన్ని పట్టణాలకు విస్తరించేలా చూడాలని కోరుకుంటున్నాను. అలాగే ట్రెయినింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టి అడ్ ఐ స్కీమ్ ఉంది. దీనిలో ఈవేళ ఉన్న పద్ధతి ప్రకారంగా మూడుమాసాలు ట్రెయినింగ్ ఇస్తున్నాము. మూడు మాసాలలో ఎవరయినా కాని ఈ ట్రెయినింగ్ ఎలా నేర్చుకుంటారు, నాకు అయితే అర్థం కావడం లేదు. కేవలం రు.200 స్టయిఫండ్ ఇవ్వడం జరుగుతోంది. దీనిని మినిమమ్ వన్ ఇయర్ చేసి కనీసం రు.500 స్టయిఫండ్ చేసే విధంగా కేంద్రముతో అవసరం అయితే చర్చించి మార్చే దానికి గౌరవ మంత్రిగారిని చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్. రాజకీయ నాయకులు ఎన్నికలలో ఓడిపోతేనో బహిరంగముగా ఎలక్షన్‌లో పోటీచేసే దమ్ము లేకపోతేనో ఆనాటి ప్రభుత్వాలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఏర్పరచినటువంటి సంస్థలు ఇవి. మరి ఈ వేళ మనము కూడా అటువంటి చెడు సంప్రదాయలను అనుసరించడం అటే అది మంచి పద్ధతి కాదు. కనుక ఇమ్మీడియెట్‌గా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌ని ఎబాలిష్ చేసి ప్రజలకు సౌకర్యం కలిగేవిధంగా అంటే మున్సిపాలిటీకి తిరిగాలి; రీజినల్ ఆఫీసు చుట్టూ తిరగాలి. మళ్ళా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి పోవాలి-కనుక ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా ఉన్నాయి. వీటిదగ్గర ఫండ్స్ లేవు. ఏ రకంగాను పట్టణాభివృద్ధికి తోడ్పడకపోగా పట్టణ ప్రజలకు మరింత అసౌకర్యం గురిచేసేవిధంగా ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ తయారయినాయి. అట్లాగే కొంతమంది హైదరాబాదులో ఉండడానికి ఇష్టపడని అధికారులకు ఒక హోదా కల్పించి రాజమండ్రికో, విశాఖపట్టణానికో, విజయవాడకో, తిరుపతి పంపడానికి ఇవి

ఉపయోగపడుతున్నాయి, అధికారులకు, అదేవిధంగా రాజకీయంగా కొంతమందికి ఉపాధి కల్పించడానికి ఇవి పునరావాస కేంద్రాలుగా తయారయ్యాయి తప్పితే వేరే ప్రయోజనం వుండడం లేదు. కాబట్టి ఖర్చు తగ్గించడానికి, అదేవిధంగా పౌరుల సౌలభ్యం కోసం వెంటనే వీటిని ఎబాలిష్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఇక ఎడ్యుకేషన్ విషయానికి వస్తే మునిసిపాలిటీల ఛైర్మన్‌ల పిల్లలుగానీ, కౌన్సిలర్ల పిల్లలుగానీ, ఎం.ఎల్.ఏల పిల్లలుగానీ మునిసిపల్ పాఠశాలల్లో విద్యను అభ్యసించడం లేదు, ఉన్నత స్థాయిలో వున్న వారెవరూ వారి పిల్లల్ని మునిసిపల్ పాఠశాలల్లో చేర్చడానికి ఇష్టపడడం లేదు. కాని వాటిపై మనం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం. ఉపయోగం లేనప్పుడు ఎందుకు ఈవిధంగా ఖర్చుపెడుతున్నామో అర్థం కాని పరిస్థితి ఉంది. అందువల్ల ప్రాథమిక విద్యను గరపడం ప్రభుత్వ బాధ్యత కాబట్టి ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయుల ఖాళీలను మాత్రం ప్రభుత్వం భర్తీచేసి, వాటి నిర్వహణ బాధ్యతను మాత్రం ప్రభుత్వం తీసుకొని మిగతా విద్యను ప్రైవేట్‌పరం చేయడం సముచితంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఇక పౌర సదుపాయా కల్పనకు వస్తే ప్రభుత్వం వున్న నిబంధనల ప్రకారం పంచాయతీలలో ఒక ట్యూబ్‌లైట్ వేసే ధరకు మునిసిపాలిటీలలో రెండు ట్యూబ్ లైట్స్ వస్తున్నాయి. ఈ నిబంధనలను ఇంతవరకు ఎందుకు మార్చలేదో తెలియని పరిస్థితి ఉంది. అందువల్ల మంచి నాణ్యత ఉంటే ట్యూబ్‌లైట్స్‌ను కొనుగోలు చేసేందుకు, అట్లాగే సరైన ధరకు కొనుగోలు చేసేందుకు పంచయాతీలకు స్వేచ్ఛ ఇవ్వాలని, ఈ విషయం గురించి పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ముత్తా గోపాలకృష్ణ (కాకినాడ):- అధ్యక్షా, మనందరికీ తెలుసు, మన రాష్ట్రంలో 7 కార్పొరేషన్లు, 114 మునిసిపాల్టీలు ఉన్నాయి, అంటే సుమారు 40 నుంచి 45 శాతం జనాభా అర్బన్ ఏరియాలలో నివసిస్తున్నారు. అయితే అర్బన్ ఏరియాలలో సుమారు 65 శాతం స్లమ్స్ వుండి ఎలాంటి సదుపాయాలు లేని పరిస్థితులలో జనం నివాసం ఉంటున్నారు. అలాంటి మునిసిపాలిటీల వ్యవస్థ గురించి ప్రభుత్వం కూడా సరైన విధానంలో ఆలోచించడం లేదు. వాటిని అభివృద్ధి చేయాలనిగానీ, ప్రజలకు సదుపాయాలు కల్పించాలనిగానీ ఒక సరైన ఆలోచన జరగలేదని నేను విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈనాడు మనందరం ఆందోళన చెందుతున్నాం, దేశంలో అవినీతి పెరిగిపోయిందనీ, రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందనీ ఆందోళన చెందుతున్నాం. నిజానికి మన రాష్ట్రంలో అత్యధికంగా అవినీతి పెరిగిపోయిన వ్యవస్థ మునిసిపాలిటీ అని చెప్పక తప్పదు. క్రిందిస్థాయిలో వున్న బిల్లు కలెక్టరు

మొదలు పై స్థాయివరకూ అన్ని స్థాయిలలోనూ లంచగొండితనం పేరుకుపోయి లంచాలు లేనిదే ఏపనీ అయ్యే పరిస్థితి మన రాష్ట్రంలో లేదని మనవిచేస్తున్నాను. రేపు 30వ తారీఖున ఇక్కడ అవినీతిపై చర్చ జరిగినప్పుడు ప్రత్యేకించి మునిసిపాలిటీలలో అవినీతిని ఏరకంగా అరికట్టాలో ఆలోచించవలసిందిగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను. నేను ఈ సందర్భంలో కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. మునిసిపాలిటీలో అవినీతిని అరికట్టడానికి ప్రధానంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్లుగా ఐ.ఎ.ఎస్ అధికారులను నియమించాలి. మునిసిపాలిటీలలో ఏవిధమైన సమస్యలు ఉన్నాయో అవగాహన చేసుకుని వాటిని పరిష్కరించడానికి ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లకు కొంత కమిట్‌మెంట్ ఉంటుంది కాబట్టి వారిని రీజినల్ జాయింట్ డైరెక్టర్లుగా నియమించాలనేది నా అభిప్రాయమని మనవి చేస్తున్నాను. ఇకపోతే అర్బన్ ఏరియాలలో మనం ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య ఆర్థిక సమస్య. తగిన ఆర్థిక వనరులు లేకపోవడంవల్ల అక్కడ మంచినీరు, డ్రైనేజ్, ఫెలక్ట్రిసిటీ వంటి కనీస సదుపాయాలను కల్పించలేని పరిస్థితి ఉంది. ఈవిధంగా పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న సుమారు 65 శాతం జనాభా కనీస సదుపాయాలు లేని పరిస్థితి ఉంది. అందువల్ల పౌర సదుపాయాల కల్పనకు మొదట మునిసిపాలిటీలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వం భరించేవిధంగా మునిసివల్ ఉద్యోగుల సర్వీసులను ప్రొవెన్షియలైజ్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక మునిసిపాలిటీలకు సంబంధించి గతంలో కొన్ని చట్టాలను తెచ్చి పరిస్థితిని అస్తవ్యస్థం చేయం జరిగిందని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు మునిసిపాలిటీల ఆదాయాన్ని పెంచాలన్న ఉద్దేశంతో ఆస్థి పన్నును వసూలు చేయడానికి స్లాబ్ సిస్టం ఏర్పాటు చేశారు, గతంలోగానీ, ఎప్పుడు గానీ రెసిడెన్షియల్ ఏరియాలలో ఇంత పన్ను, కమర్షియల్ ఏరియాలలో ఇంత పన్ను అని ఆక్కడి రెంటల్ వాల్యూను బట్టి పన్నులను వసూలు చేయడం జరిగింది. ఈనాడు మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలన్న సదుద్దేశంతో స్లాబ్ సిస్టంను ఏర్పాటుచేశారు. కాని దీనివల్ల మునిసిపాలిటీల ఆదాయం పెరగని పరిస్థితి ఉంది. ముఖ్యం కాకినాడ పట్టణం పారిశ్రామికంగా, అదేవిధంగా వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితులలో మీరు ఆదాయాన్ని పెంచాలన్న ఉద్దేశంతో స్లాబ్ సిస్టంను పెట్టారు కాని దానివల్ల వున్న ఆదాయం కూడా తగ్గిపోయిందని మనవి చేస్తున్నాను. అందుకు కారణం రెంటల్ వాల్యూగానీ, లేక స్లాబ్ సిస్టంగాని – ఈ రెంటిలో ఏది ఏక్కువైతే అది– విచ్ ఎవర్ ఈజ్ హై అన్న క్లాజు పెట్టకపోవడం మూలం ఈనాడు లక్షలాది రూపాయల ఆదాయాన్ని పోగొట్టుకోవడం జరిగిదని మనవి చేస్తున్నాను. ఇకపోతే స్లాబ్ సిస్టం అనేది అన్నిచోట్లా యూనిఫాంగా వుండాలని కొంతమంది సభ్యులు ఆలోచన చేస్తున్నారు, కాని ఆ ఆలోచన సరైంది కాదని మనవిచేస్తున్నాను. కొన్ని అభివృద్ధి చెందిన ప్రాంతాలు ఉంటాయి, అక్కడ

కొన్ని సదుపాయాలు కల్పించినట్లయితే ఎక్కువ పన్నులు వెల్లించడానికి ప్రజలు సిద్ధంగా ఉంటారు, అంటే అక్కడ ఇన్‌కం ఎక్కువగా వుండి ఎక్కువ పనుల్ని చెల్లించగలిగే పరిస్థితిలో ప్రజలు వుంటారు. కాబట్టి ఇలాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఆలోచించవలసిన అవసరం ఉంది. అందువల్ల పారిశ్రామికంగా, ఇతరత్రా కూడా అభివృద్ధి చెందుతున్న కాకినాడ వంటి పట్టణంలో ఐ.ఎ.ఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు కాకినాడ పట్టణాన్ని గురించి సరైన ఆలోచన చేయకపోతే అది ఒక మురికివాడగా మారిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రభుత్వం కాకినాడ మునిసిపాలిటీ గురించి ఆలచోన చేయాలని మనవి చేస్తున్నాను. ఇక ఆదాయం పెంచుకోవడానికి ఒక ఆలోచన మీ మందు పెడతాను. అక్కడ సుమారు 15 సంవత్సరాల క్రితం మాస్టర్ ప్లాన్‌ను తయారుచేశారు, రెసిడెన్షియల్ ఏరియాస్‌ను కమర్షియల్ ఏరియాస్‌గా మార్చినట్లయితే చాలా ఆదాయం పెరిగే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు అనేకమంది రెసిడెన్షియల్ ఏరియాస్‌లో కమర్షియల్ యాక్టివిటీస్ చేస్తున్నారు. దానిని అరికట్టడం మనకు సాధ్యం కాదు. దీనివల్ల టాక్స్ రూపేణా రావాలసిన ఆదాయం రాక మునిసిపాలిటీలు నష్టపోతున్నాయి. కాబట్టి మాస్టర్ ప్లాన్‌ను రివైజ్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. పట్టణానికి, పట్టణానికి మధ్య అనేక వ్యత్యాసాలు ఉంటాయి కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టి మాస్టర్ ప్లాన్‌లను తయారుచేయడం, పన్ను వసూళ్ళకు స్లాబ్ సిస్టంను అమలు చేయడం వంటి కార్యక్రమాలను చేయాని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈనాడు మునిసిపాలిటీలో తగిన సిబ్బంది లేకపోవడమే తగిన వసతులు కల్పించలేకపోవడానికి ప్రధాన కారణం.

మ.1.00

క్లాస్‌ఫోర్ సర్వీసెస్‌కు సంబంధించిన స్టాఫ్‌కు ఈనాడు బ్యాన్ పెట్టడం వల్ల అక్కడ సదుపాయాలు కల్పించలేకపోతున్నారు. ఉదాహరణకు కాకినాడలో మొత్తం మునిసిపాలిటీలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో 15 మంది స్టాఫ్ ఉంది. అప్పుడు 2000 లైట్లు ఉండేవి. ఈనాడు 12000 లైట్లున్నాయి. 6 మందే స్టాఫ్ ఉన్నారు. ఎన్నో లక్షల విలువచేసే ట్యూబ్ లైట్స్, చౌక్స్ కొని వాటికి రిపేర్స్ చేసే పరిస్థితి లేదు. అన్ని వృధా అవుతున్నాయి. నిరుపయోగం అవుతున్నాయి. ఈ బ్యాన్ తొలగించవలసిన అవసరం ఉంది. క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్ కాని మెయిన్‌టినెన్స్ స్టాఫ్ కాని లేకుండా వెంటనే అక్కడ ప్రజానీకానికి కావలసిన సదుపాయాలు చేయడానికి, న్యాయం చేయడానికి కాని వీలు కాదు. కనుక స్టాఫ్‌ని పెంచవలసిన అవసరం ఉంది.

విద్యా వ్యవస్థ ఎంతో పాడైపోయింది. మనం బాధ పడుతున్నాము. మునిసిపాలిటీలకు దానిని అప్పజెప్పారు. కాని అన్ని డిపార్ట్‌మెంట్‌లలో ఈ

బ్యాన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ గురించి ఎత్తివేశారు కాని మునిసిపాలిటీలలో బ్యాన్ తీయలేదు. మునిసిపాలిటీలలో సగం టీచర్స్ లేరు. కొన్ని సబెక్టులు చెప్పడానికి అసలు టీచర్స్ లేరు. రిజల్ట్స్ ఏవిధంగా ఆశించగలము? ఈ పోస్టులు మునిసిపాలిటీలకు భారం కాదు. ఈ బ్యాన్ ఇక్కడ ఎందుకు పెట్టాలో నాకు అర్థం కాని పరిస్థితి. కనుక బ్యాన్ తొలగించి టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు వెంటనే ఆదేశించాలి.

అలాగే అక్కడ మెటర్నిటీ హాస్పిటల్స్ ఉన్నాయి. కాని డాక్టర్లు లేరు. స్లమ్స్‌లో ఉన్న లేడీస్ కాని పిల్లలు కాని పేద ప్రజానీకం కాని డాక్టర్లు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇమీడియట్‌గా మెటర్నిటీ హాస్పిటల్స్, డిస్పెన్సరీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం అనేక జీ.ఓ లు ఇస్తున్నారు. గ్రాంట్స్ ఇస్తామంటున్నారు. జి.ఓ.లు మాత్రం వస్తున్నాయి. ఆ జీ.ఓలు తీసుకుని అక్కడ టెండర్స్ కాల్‌ఫర్ చేస్తున్నారు. డబ్బు రిలీజ్ కాకపోవడం వల్ల ఏ పనులు కొనసాగడం లేదు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో డ్రింకింగ్ వాటర్‌కు ఎస్.సి. కాంపొనెంట్ క్రింది జి.ఓలు ఇచ్చారు. డబ్బు కేటాయించి రెండు సంవత్సరాలయినా ఒక్క మునిసిపాలిటీకి రిలీజ్ కాలేదు. ఎస్.సి లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మంచినీరు సౌకర్యం కలుగజేయాలనే ప్రభుత్వం ఆలోచన మంచిదే. చాలా రకాల స్కీమ్స్ పెట్టారు. నామ మాత్రం పెడుతున్నారు కాని ప్రజలకు ఉపయోగపడడం లేదు. ఆ డబ్బు కూడా రిలీజ్ కాని పరిస్థితిలో మన రాష్ట్రం ఉంది. మీరు స్లమ్ గ్రాంట్. ఎస్.సి. కాంపొనెంట్ గ్రాంట్, ఇన్సెంటివ్ గ్రాంట్ అనేకరకాల గ్రాంట్స్ ఎనౌన్స్ చేశారు. జి.ఓ.లు ఇచ్చారు. వర్క్స్ ఐడెంటిపై చేశారు. టెండర్స్ కాల్‌ఫర్ చేశారు. డబ్బు రిలీజ్ కాకపోవడం వల్ల ఏ పని కొనసాగే పరిస్థితి లేదు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేని పరిస్థితిలో మునిసిపాలిటీస్ ఉన్నాయి. ఈ స్కీమ్స్ రాష్ట్రప్రభుత్వానికి భారం కాని స్కీమ్స్. ప్రత్యేకంగా డ్రైవ్ చేసి అభివృద్ధి చేస్తే సదుపాయాలు కలుగజేయడానికి వీలవుతుంది.

ఇకపోతే ఎలక్ట్రిసిటీ బోర్డులో డబ్బు లేదంటున్నారు. కాని డబ్బు కట్టినా ఇవ్వడం లేదు. లక్షల రూపాయలు మునిసిపాలిటీలు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు కట్టారు. లే ఔట్స్ అయ్యాయి. 4 సంవత్సరాల నుంచి డబ్బు కట్టినా మీరు ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఉన్నారు. మునిసిపల్ మినిష్టరుగారు చైర్మన్, ఎలక్ట్రిసిటీ బోర్డు వారిని పిలిచి డబ్బు కట్టినా వర్క్స్ ఎందుకు అమలు చేయలేకపోతున్నారో అడగవలసిన అవసరం వుంది. టైం బౌండ్ ప్రోగ్రాం తీసుకోవాలి. మూడు సంవత్సరాల నుంచి డబ్బుకట్టిన దానికి చేయడం లేదు. ఏదయినా అంటే స్తంభాలు లేవని, అదని, ఇదని కుంటిసాకులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదు. కాకినాడ మునిసిపాలిటీ పరిధిలో కొన్ని

విలేజెస్‌ను మిక్స్ చేయాలని గత ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది. రెండు సంవత్సరాలయింది. అక్కడ విలేజెస్‌కు పంచాయతీ ఎలక్షన్లు పెట్టలేదు. జి.ఓ.లు ఇచ్చారు. మునిసిపాలిటీలలో మిక్స్ చేయడానికి ఆదేశాలిచ్చారు. కాని ఫార్మాలిటిస్ కంప్లీట్ కాలేదు. సంవత్సరం క్రితం మినిష్టరుగారు చెప్పారు. ఫార్మాలిటీస్ కంప్లీట్ చేసి ఆ జీ.వో. ప్రకారం ఆ విలేజెస్‌ను అన్నిటిని మునిసిపాలిటీలో కలిపి ఒక ప్రణాళికా బద్ధంగా పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానిపైన ఆలోచన చేస్తామన్నారు. కాని ఇప్పటి వరకు జరగలేదు. అందులో కూడా కొన్ని పొరపాట్లు జరిగాయి. పట్టణానికి దగ్గరగా ఉన్న విలేజెస్ కపలడం మానేశారు. దూరప్రాంతంలో ఉన్న విలేజెస్‌ను కలపడం జరిగింది. ఈ విషయం మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని ఈ విలేజీలన్నిటిని కూడా కలపడానికి ప్రయత్నించాలి. ఇది ఆర్థికపరమైన విషయం కాదు. అడ్మినిస్ట్రేటివ్ మ్యాటర్‌కాదు. మీరు శ్రద్ధ తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడంవల్ల అనేకరకాల అస్తవ్యస్థమయిన పరిస్థితులు కొనసాగుతున్నాయి. అలాగే ఈ మునిసిపాలిటీలలో డ్రైనేజీ సిస్టం కూడా, ఈనాడు కోస్టల్ ఏరియాలో అస్తవ్యస్థంగా హానికరమైన పరిస్థితిలో, భయంకరమైన పరిస్థితిలో ఉన్నాయి. ఎందువల్లనంటే కోస్టల్ ఏరియా గ్రౌండ్ వాటర్ మూడు అడుగులలోతులోనే వస్తుంది. ఎక్కడ చూసినా సెప్టిక్ లోవెటరీస్ కట్టడం జరుగుతోంది. ఈ నీరంతా భూమికి ఫిల్టర్ చేసే కెపాసిటీ లేదు. మూడు అడుగుల లోతులో నీరు ఉన్న పరిస్థితిలో అక్కడ గ్రౌండ్ వాటర్ అంతా నాశనమయ్యి చాలా భయంకరమైన పరిస్థితులు భవిష్యత్తులో వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి కోస్టల్ ఏరియాలలో ఉన్న మునిసిపాలిటీలలో డ్రైనేజ్ సిస్టం గూర్చి ప్రత్యేకంగా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రజల ఆరోగ్య పరిస్థితి ఆందోళన కలిగించే పరిస్థితులు ఉన్నాయి. వీటిపై మంత్రిగారు ఆలోచన చేసి రిజల్ట్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి :- అధ్యక్షా, మా మిత్రులకు నేను ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. పట్టణాలు చాలా అభివృద్ధి చెందాయి బాగా ఉన్నాయి అనుకుంటున్నాము కాని పల్లెటూర్లకంటే చాలా అన్యాయంగా మారిపోయాయి. అధ్వాన్నంగా ఉన్నాయి. ఈ బడ్జెటు చూస్తే తెలుస్తోంది. ఈ బడ్జెటు పేపర్లో మొత్తం హైదరాబాదు సిటీకి కేంద్రీకృతం అయ్యాయి కాని వివరాలు 114 మునిసిపాలిటీల గురించి ఎలాంటి వివరాలు లేవు. ఇది మొక్కుబడిగా బడ్జెటు పెట్టడమే కాని ఎక్కడా నిధులిస్తున్న విధానాలు లేవు. యువకులు పాపం మా మంత్రిగారు ఆముదాలవలస, శ్రీకాకుళం ఒకసారి పరిశీలిస్తే రాష్ట్రంలోని 114 మునిసిపాలిటీలను అదేవిధంగా కార్పొరేషన్ల పరిస్థితి ఆయనకు అవగాహన అవుతుంది. ఎందుకంటే ప్రభుత్వం జీ. ఓ.లు ఇస్తున్నది.

అనేక స్కీముల మీద సెంట్రల్ స్పాన్సర్‌డ స్కీమ్స్‌కు సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్స్ రిలీజ్ అంటూ జీ. ఓ.లు ఇస్తున్నారు. జీ. ఓ.లు మాత్రం ట్రెజరీలో ఆపడం జరుగుతోంది. గత సంవత్సరమున్నర కాలంలో ఒక్క రూపాయి కూడా స్థానిక సంస్థలకు బదలాయింపు కానివ్వకుండా చెత్తకుప్పలా అతి బాధాకరంగా ఉంటోంది. వల్లెటూర్లలో అవకాశాలు లేక పొట్ట చేతపట్టుకుని పట్టణాలకు ఎగబడుతున్నారు. అక్కడ మురుగు కాలువల పక్కన గుట్టల మీద, పుట్టల మీద నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. కనీసం పౌర సదుపాయాలు లేవు. గతంలో ఏర్పాటైన సౌకర్యాలు చిన్నాభిన్నం అయ్యి నిధుల కొరతతో స్థానిక సంస్థలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అస్థవ్యస్థ పరిపాలనకు గురయ్యాయి. ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు హక్కులు, బాధ్యతలు లేవా? వివిధ బాడీస్ కార్పొరేషన్లకు మేయర్స్ కాని, మునిసిపల్ చైర్మన్‌లు కాని, వార్డ్ మెంబర్స్ కాని మా బాధలు హక్కులు ఏమి చెప్పాలన్నా ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వానికి చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా

అయ్యా రామారావు గారి పుణ్యమా అంటూ ఎన్నికలు పెట్టడం జరిగింది. బడుగువర్గాలకు, బలహీన వర్గాలకు, మహిళలకు పదవులు ఇవ్వడం జరిగింది. ఏదో తపనతో చేయాలన్న వారికి ఏమి చేయాలో తోచక, ఏమిచేయలో పాలుపోక వారు మీ దగ్గరకు వస్తున్నారు. దయచేసి పరిశీలించి వారికి సహకరించి వారి విధులు సక్రమంగా నిర్వహించే దానికి అవకాశం కలుగచేయండి. అధ్యక్షా మూడు విషయాలు చెప్పదలచుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ఈ మునిసిపాలిటీలలో సక్రమంగా అమలు చేస్తామని చెప్పింది. అంతేకాకుండా ఏదయితే గత సంవత్సరం చట్టబద్ధంగా ఇవ్వవలసిన నిధులు వృత్తిపన్ను వినోదపన్ను ఇన్సెంటివ్ గ్రాంట్స్ కాని మీరు జీ. ఓ.లు ఇచ్చారు కాని ఒక్క రూపాయి కూడా స్థానిక సంస్థలకు జమచేయడం జరగలేదు. అదేవిధంగా మోటారు వాహనాలపై కాని ఇతరత్రా అమ్మకం పన్ను నుంచి వచ్చే ఆదాయాల నుంచి ఒక్క రూపాయి కూడా మునిసిపాలిటీలకు కార్పొరేషన్లకు నిధులు ఇస్తున్నారా? కర్రపెత్తనం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు కాని వీటిని ఆర్థిక పరిపుష్టి చేయడం కోసం సరయిన చర్యలు తీసుకోవడం లేదు. ప్రయత్నం చేయడం లేదని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు.

మ.1.10

ఎన్నో వాహనాలు తిరుగుతున్నాయి. రోడ్లు పాడైపోతున్నాయి. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఏర్పాల వల్ల, అధిక ట్రాఫిక్ వల్ల రోడ్లు నాశనం అవుతున్నాయి. ఒక్క రూపాయి అయినా గ్రాంట్ ఇవ్వకపోవడం సరయిన విధానం కాదు. దయచేసి మీరు ఇచ్చిన జి. ఓ.లను అమలు చేయండి. ఎందుకంటే ఇక్కడ చూశాము. ఈ పద్దులలోనే టూరిజానికి రు. 3.50 కోట్లు కేటాయింపు చేశారు.

ప్రధానమైన ప్రచారానికి మాత్రం రు. 24 కేటాయింపు చేశారు. అంటే పనిచేయకపోయినా ప్రచారం మాత్రం రు. 24 కేటాయింపు చేశారు. అంటే పని చేయకపోయినా ప్రచారం బాగా ఉంటే ప్రజలు నమ్ముతారని ఆ ప్రచారం కోసం రు. 24 కోట్లు కేటాయింపు చేశారు. ఆ విధంగా మీరిచ్చిన నిధులు విడుదల చేయకుండా ఇచ్చినని చెప్పడం కోసం ఆ డబ్బు ప్రచారానికి వాడుకుంటారేమోనన్న అనుమానం ఉంది. ఎందుకంటే అక్కడ స్థానిక సంస్థలను పటిష్టపరిచేయడానికి సరయిన చర్యలు తీసుకోకుండా పంచాయతీరాజ్ సిబ్బందిని ప్రొవెన్షియలైజ్ చేశారు. అదేవిధంగా మీరు నిధులు సమకూర్చినపుడు, అక్కడున్న సిబ్బందిని ప్రొవెన్షియలైజ్ చేసి భరించినపుడు కనీస పౌర సదుపాయాలు కల్పించడానికి వీలవుతుంది.

అంతేకాకుండా మురికివాడలు పెరుగుతున్నాయి. జనాభా పెరుగుతున్నారు. కనీసం మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో అనేక పట్టణాలు ఉన్నాయి. నదుల ఒడ్డున ఉన్నా మంచినీరు అందక అల్లాడిపోతుండడం సరయిన విధానం కాదు కాకూడదు కనుక వీటిని ఆర్థిక పరిపుష్టి చేయడానికి సరయిన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా కేంద్రం ఇచ్చే రుణాలుకాని గ్రాంట్స్ కాని మనం సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు. షెల్టర్ అప్‌గ్రడేషన్ స్కీమ్ దీనికి కేంద్రం కూడా మార్జిన్ మనీ సబ్సిడీ ఇస్తున్నది. గత సంవత్సరం వందలాది వేలాది మంది పేదవారు మార్జిన్ మనీ రు.300లు కట్టుకుని అప్లికేషన్స్ పెట్టుకుంటే ఈనాటి వరకు పరిష్కారం కాలేదు. కేంద్రం ఇచ్చే నిధులు మురిగిపోతున్నాయి. అదేవిధంగా మధ్యతరగతి క్రింది తరగతి పట్టణాల సమగ్రాభివృద్ధి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రుణాలను మనం సరిగా ఉపయోగించుకోలేకపోతున్నాం. వారు చెబుతున్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించనందువల్ల వారు గ్రాంట్స్ విడుదల చేయడం లేదు ఈ సంవత్సరం. పైగా ఇక్కడ కూడా చెబుతున్నారు. పట్టణాలలో పరిస్థితి మాటోటి వారం మా మిత్రులు అడిగారు. కాకినాడ, రాజమండ్రి మాకు పట్టణం ఉంది. మాకు గ్రామాలు లేవు. మేము పట్టణాలలోనే ఉన్నాము. కాని మేము చేయవలసిందేమిటో మాకు తెలియడం లేదు. వీదో ఎం. ఎల్. ఎ. అని మూడు అక్షరాలతో రోడ్లమీద తిరగానికి వచ్చామో, అక్కడ పని చేయడానికి వచ్చామో మా కయితే తెలియడం లేదు. అధికారులు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశాలకు రారు. హౌసింగ్ గురించి కాని, రోడ్ల గురించి కా, సాంఘిక సంక్షేమం గురించి కాని ఏ విధమైన వివరాలు అడిగి తెలుసుకోవడానికి వారిని ప్రశ్నించడానికి కూడా అవకాశం లేదు. జడ్.పి.లకు మమ్ములను పిలవడంల లేదు. గతంలో మమ్ములను పిలిచేవారు. సుబ్బరాజు గారు

మమ్ములను అందరినీ ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచేవారు. వోటు హక్కు లేకపోయినా కాని అనేకమంది శాసనసభ్యులకు ఈరోజుకు పిలుస్తున్నారు. కేంద్ర చట్టానికి భిన్నంగా వీరిని పిలుస్తున్నా మమ్ములను ఎందుకు పిలవరు? అందుకని ఇక్కడ వివరంగా చెప్పుకోవలసి వస్తున్నది.

అదేవిధంగా మ్యాచింగ్ గ్రాంట్‌ని ఎప్పటికప్పుడు రిలీజ్ చేయగలిగితే ఉన్న ప్రణాళికలను సక్రమంగా అమలు చేయడానికి వీలవుతుంది. అంతేకాకుండా మంచినీటి పథకాలు 1986లో మాస్టర్ ప్లాన్ చేయడం జరిగింది. అనేక మునిసిపాలిటీలలో అప్పుడు సక్రమంగా కొన్ని పథకాలు అమలు చేయడం జరిగింది. ఆ తరువాత చివరిలో పూర్తికావలసిన దానికి కేవలం రు. 2కోట్లు విడుదల చేస్తే అనేక పట్టణాలలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయవచ్చు. కాని రు. 2 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. గతంలో నేను కోరాను. రు. 2 కోట్లు రిలీజ్‌చేస్తే రాజమండ్రి అనేక పట్టణాలలో ఉన్న ప్రాజెక్టులు పూర్తవుతాయని అన్నాము. ఎంత దురదృష్టం అంటే 1988లో ఫిల్ట్రేషన్ కోసం మా పట్టణంలో రు. 33 లక్షలకు ఎస్టిమేషన్ వేశారు. దానికి కార్పొరేషన్ సగం, రాష్ట్ర ప్రభుత్వం సగం భరించేలాగ ఆరోజు అనుమతించడం జరిగింది. కాని పి.డబ్ల్యు.డి. సరయిన చర్య తీసుకోనందువల్ల ఈ రోజున చెబుతున్నారు అది రు. 86 లక్షలవుతుందని. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు మొత్తం మీరే భరించుకోవాలని అంటున్నారు. గోరుచుట్టుమీద రోకటి పోటులాగ ఉంది. ఆసలే ఆదాయం లేకపోతుంటే 1988లో రు. 33 లక్షలతో పూర్తికావలసిన ప్రాజెక్టుకు రు. 86 లక్షలు మునిసిపాలిటీని భరించమని చెబితే అయ్యే విషయమా? ఇప్పటికీ టెండర్స్ పూర్తికాలేదు. పైనలైజ్ కాలేదు. మంత్రిగారిని అడుగుతున్నాను. సెక్రటరీగారు ఎందుకు అంత బిజీగా ఉంటున్నారో ఇంటర్‌వ్యూ కూడా ఇవ్వడం లేదు. ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల గురించి వస్తున్నాము కాని ఊరికే రాము. వారికి అంత తీరిక లేదు. అదేవిధంగా ఇవ్వాళ గ్రాంట్స్ రిలీజ్ చేయమని అశోకగజపతి రాజు గారిని, ఛీఫ్ సెక్రటరీ గారికి అడుగుతున్నాము. జీ. ఓ.లు వున్నాయి. నిధులు విడుదల కావడం లేదు. దయచేసి ప్రధాన సమస్య. (బెల్)

- మాకు వేదికలు లేవు. ఎన్నికలు లేవు. మునిసివల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు పెట్టరు. మంత్రిగారు బిల్ పాస్ చేశారు. ఎప్పుడు పెడతారో మరో బిల్ పెట్టి పోస్ట్ పోన్ చేస్తారో, 4 సంవత్సరాల తరువాత పెడతారేమో మాకు తెలియదు. ఎవరికి చెప్పుకోవాలి?

శ్రీ ఎ.జె.వి. ఋచ్చి మహేశ్వరరావు :- వారే వద్దన్నారు.

శ్రీ జి. ఋచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :- నేను వద్దనలేదు. నేను మొదటి నుంచి చెబుతున్నాను. స్థానిక సంస్థలకు రెగుయలర్‌గా ఎన్నికలు పెట్టండి. ఎన్నికలు

పెట్టి అధికారాలు ఇవ్వాలని అడిగాము. ఇప్పుడు గోపాలకృష్ణగారు చెప్పారు. మునిసిపల్ కార్పొరేషన్ చుట్టుప్రక్కల గ్రామాలను కలపడం జరుగుతోంది. మాస్టర్ ప్లాన్ చేస్తున్నారు. కనుక రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకుని సౌకర్యాలు కల్పించాలి. ఎందుకంటే మా దగ్గర చిన్న ఎక్టాంపుల్ చెబుతాను. గాంధీనగర్ – 2, 3 అంటూ సుబ్బారావుపేట, నగర్ అని అనేక పేర్ల మీద పంచాయితీలున్నాయి. పట్టణాలలో చేర్చి అవన్ని కూడా చెత్తకుప్పలుగా మారిపోయాయి. మునిసిపాలిటీలలో కలిపిన తరువాత ప్లాన్ చేయడానికి వీలు లేకుండా పోయింది. రోడ్లు అన్ని కూడా 10, 12 అడుగులు మించి లేవు. మురుగు కాలువలతో చెత్తకుప్పలుగా మారిన వాటిని చేయడానికి ఈరోజుకు సాధ్యం కావడం లేదు. గతంలో 8 గ్రామాలను కలుపుతూ తీర్మానం చేశారు. పట్టణానికి చేరువుగా ఉన్న వీటిని అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రభుత్వం కర్నూలులోనికాని, గుంటూరులో, వరంగల్‌లో, హైదరాబాద్‌లోకాని అనేక చుట్టుప్రక్కల మునిసిపాలిటీలను గ్రామాలను కలుపుతూ ఒక్క రాజమండ్రి పట్టణంలోనే ఎందుకు తొలగించారు? కారణం ఏమిటి? ఇది ఎంతటి అన్యాయం? నా కోసం చేస్తున్నారా? ప్రజల కోసం చేస్తున్నాము. దయచేసి ఆలోచించండి. రాబోయే తరాల అభివృద్ధి కోసం చేసే కార్యక్రమం. కేవలం రాజకీయ కార్పణ్యం కోసం బలిపెట్టడం సమంజసం కాదు. దయచేసి ఆలోచించండి. రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు తీసుకోండి. రాజమండ్రి అని కాదు, గుంటూరు అని కాదు అభివృద్ధి కార్యక్రమాలు చేసేటప్పుడు రాజకీయాలను చొరబడనీయవద్దు. అభివృద్ధిని అభివృద్ధిగా చూడవలసిందిగా కోరుతున్నాను. పట్టణ మురికివాడల పరిసరాల అభివృద్ధికి రు.40 లక్షలు, ఇ. ఎ. ఎస్. స్కీమ్స్ 7619 వాడల కోసం ఎంతో ప్రేమగా రు. 25 కోట్లు కేటాయింపు చేశారు. పాఠశాలలకు రు. 42 లక్షలు అంతా కలిసి ఒక కోటి రూపాయలు ఎంత ప్రేమ మునిసిపాలిటీల మీద ఉన్నదో దయచేసి ఆలోచించండి. వస్తున్న ప్రజావసరాలను తీర్చడానికి సరిపోతాయారు సరిపోయే నిధులను ఎప్పటికప్పుడు రిలీజ్ చేయాలి.

టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి – ఇవ్వాళ టౌన్ ప్లానింగ్స్ అవులు జరుగుతున్నాయా హైదరాబాదులో! కాని ఎక్కడైనా కాని టౌన్ ప్లాన్ సక్రమంగా జరుగుతున్నదా? ఆలోచించండి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీతో కాని ఎక్కడయినా సరే మీరు ఇస్తున్న రిలాక్సేషన్ ఏమిటి? ఎవరయితే అనుమతి తీసుకువెళ్లి పార్కింగ్ ప్లేస్ కాని ఏమీ లేకుండా. కమర్షియల్ కాంప్లెక్సులుగా మార్చి వాహనాలు రోడ్డుమీద పెడుతున్నారు. పెరుగుతున్న జనాభాకు ఈ రోడ్లు పనికిరాకుండా పోతున్నాయి. ఏవిధంగా ముందుకు వెళతాము? వారి మీద ఏమి

చర్యలు తీసుకుంటున్నారు? నీవు కట్టేసుకో అని చెప్పడం, కోర్టుకు వెళ్ళి స్టేలు తెచ్చుకుని రూ.500లు, రూ.5 వేలు పెనాలిటీ వసూలు చేస్తున్నారు. ఏమి ప్రయోజనం? కేవలం పెనాలిటీతో సమస్య పరిష్కారం అవుతుందా? ముఖ్యమంత్రిగారు మనలనందరినీ కంప్యూటర్ యుగంలోకి ప్రవేశపెడుతున్నారు. విజన్ రెండువేల సంవత్సరాలకు చూడండి. రెండువేల తరువాత రాబోయే పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపుదిద్దండి. హైదరాబాద్‌లో మీరు హడావిడిగా శంకుస్థాపనలు చేశారు. ఫ్లైఓవర్స్ కోసం. మీరు కట్టేవి రెండువేల సంవత్సరం తరువాత ఉపయోగించుకోగలుగుతారో లేదో ఆలోచించారా? దయచేసి ఆలోచించండి. దేశంలో, ప్రపంచంలో ఏవయితే పెద్ద పట్టణాలుగా అభివృద్ధి చెందాయో అక్కడ జరుగుతున్న పరిణామాలను ముందుగానే గమనించి ప్లాన్ చేశారు.

పంజగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట విడివిడిగా ఫ్లైఓవర్స్ కడుతున్నారు. అలా కాకుండా మద్రాసులో జెమినీ లాగ రాబోయే అవసరాలకు వీలవుతుంది కనుక కొద్దిగా డబ్బు ఎక్కువ అయినా సరే నిర్మాణాలు చేయండి.

(బెల్)

అధ్యక్షా, నాకు 5 నిముషాల అవకాశం ఇవ్వండి. మీరు ఎటుతిరిగే అవకాశాలు ఇవ్వరు. నేనేమీ ఎవరినీ తిట్టడం లేదు. నిర్మాణాత్మకమైన విమర్శలతో సూచనలు చేయడానికి ఉన్నాను. ఇన్నిశాఖలిచ్చారు. కనుక 5 నిముషాలు అవకాశం ఇవ్వండి.

అట్లా అనకండయ్యా, మాపైన దయ చూపండయ్యా, కఠినంగా వుంకండయ్యా, మా బాధలు చెప్పుకోనిండయ్యా, ఎన్నో బాధలతో వచ్చామయ్యా. మాట్లాడుతూ వుండగానే బెల్ కొడితే ఏమి మాట్లాడేటట్లా? అధ్యక్షా, టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి ఒక సమగ్రమైన ప్లాన్‌తో అన్ని పట్టణాలను తీర్చిదిద్దవలసిన అవసరం వుంది, కానీ ఎక్కడికక్కడ రిలాక్సేషన్స్ యిస్తూ వున్నారు. సమగ్రంగా రింగ్ రోడ్స్, ఫ్లైఓవర్స్ లేకపోవడం వల్ల పట్టణాలు నష్టపోతున్నాయి. ఒక సమగ్ర విధానం ద్వారా పట్టణాలను తీర్చిదిద్దండి. 2010 సంవత్సరం వరకు రాబోయే పరిణామాలను, అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్లానింగ్ చేయవలసిందిగా కోరుతున్నాను. నీతివంతమైన పరిపాలన యిస్తాము. నీతివంతమైన అధికారులను ఎంకరేజ్ చేస్తాము అని అంటున్నారు. ఒక జీవో వుంది. డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌గా ఒకరినే పెట్టారు. జీవోయంయస్ న.1169, తేది 14-11-95 ద్వారా ఈ యొక్క అధికారిని నియమించారు. ఆయనమీద హౌస్ కమిటీ, నిజాం ఆస్తులకు సంబంధించి హౌస్ కమిటీ రిపోర్టు యిచ్చి, ఆ వ్యక్తిని దోషిగా నిర్ణయించి, అతనిపై చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది. కానీ ఆయనకు ప్రమోషన్ యిచ్చి. రెండు పదవుల్లో కూర్చోపెట్టారు. ఇది నీతివంతమైన

పరిపాలనా అని అడుగుతున్నాను. జీవ కాపీ నా దగ్గర వుంది, తమకు పంపుతాను. తమరు కూడా చూడండి. గతంలో వేసిన హౌస్ కమిటీ రిపోర్టు కూడా చూడండి. హౌస్ కమిటీ ప్రొసీడింగ్స్‌ను, ఎసిబి కేసులను పక్కకు పెట్టారు. ఇటువంటి కేసులను మధ్యలోనే విత్‌డ్రా చేస్తున్నారు. అటువంటి నేరస్థులకు ప్రమోషన్స్ యిస్తున్నారు. ముఖ్యమైన పదవుల్లో కూర్చోబెడుతున్నారు. ఇది నీతివంతమైన పరిపాలనా? రాజకీయ నాయకులు, అధికారి తప్పుచేస్తే మందలించడం పోయి ఈవిధంగా చేయడం సరియైనది కాదు. అందువల్ల సమర్థులైన అధికారులను, నీతివంతమైన అధికారును నియమించవలసిందిగా కోరుతున్నాను.

పోలీసు డిపార్ట్‌మెంట్ గురించి కొన్ని విషయాలు మనవి చేస్తాను. ఇక్కడ అధికార పక్షం, అక్కడ ప్రధాన ప్రతిపక్షం, 'త్వం సుర. త్వం సుర' నువ్వు సురవంటే నువ్వే సువంటున్నారు. వారు చేశారు, కాబట్టి మేమూ చేస్తాము అనుకోవడం సరికాదు. తప్పుచేసిన వారు ఏ పార్టీ వారైనప్పటికీ దోషి, దోషులే. శిక్ష పడవలసిందే. మధ్యలో కేసులను విత్‌డ్రా చేసుకోవడం సరియగు విధానం కాదు. అంతేకాకుండా రాజకీయ నాయకులు గూండాలను పెట్టి పోషిస్తున్నారు. హైదరాబాద్ నగరం గూండాల రాజ్యం అయింది. బీహారు తరహా విధానం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. గత 15 రోజులుగా భూ కుంభకోణాలను గురించి పేపర్లలో చదువుతున్నాము. చూస్తున్నాము. శాసనసభలోని మనందరం అండదండలతో, ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు, అన్ని పార్టీల వారి సహకారంతో, అన్ని పార్టీలవారు పెంచి పోషిస్తున్న గూండాల ద్వారా భూకబ్జా కొనసాగుతోంది.

(ఇంటరప్షన్)

అధ్యక్షా, మిత్రులు ఎందుకు బాధపడుతున్నారో కానీ, నేను ఒకటి చెబుతున్నాను. ఈరోజు లాబీలోకి వెళ్ళి చూస్తే, ఎంట్రీనీ చాలా స్ట్రిక్టుగా పెట్టారు. మనతో కూడా ఎవరినీ వెంట తీసుకురావడనికి వీలులేదు. కానీ ల్యాండ్ గ్రాబర్స్ పెద్దపెద్ద కార్లు వేసుకొని, ఎంఎల్ఎల వెంట లోపలికి వెడుతున్నారు. లాబీలో వారే వుంటున్నారు. ఇంత సిగ్గుమాలినతనం ఎందుకు? ఆత్మవంచన చేసుకోవడం ఎందుకు? రాజకీయ నాయకుల ప్రమేయంతోనే అంతా జరుగుతోంది.

చైర్మన్: ఈ విషయం గురించి ఎల్లుండి చర్చించవచ్చు.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, పోలీసుశాఖ పనితీరును మెరుగుపర్చవలసిన అవసరం వుంది. మనం పోలీసుస్టేషన్లు చూస్తూనే వున్నాము. ఎంతమంది కానిస్టేబుల్స్ వుంటున్నారు? ఐజి, ఎసిపి మొదలగు పై అధికారులకు ప్రమోషన్స్ యిస్తూ వున్నారు. కానీ అవసరమైన కానిస్టేబుల్స్ సంఖ్య మాత్రం పెంచడం లేదు. రూరల్ పోలీస్‌స్టేషన్స్‌లో ఒకే కానిస్టేబుల్ వుంటాడు. ఆ గ్రామంలో ఏదయినా గొడవ జరిగితే అతడు పారిపోయి దాక్కుంటున్నాడు.

పోలీసుశాఖను స్ట్రెంగ్తెన్ చేసి అవసరమైన వాహనాలను యివ్వండి. పై లెవెల్‌లో ప్రమోషన్స్ యివ్వడం ఎవరి ఆనందం కోస? ఇది సరియైనది కాదు. దయచేసి పోలీసుశాఖ సమర్థవంతంగా వ్యవహరించే విధంగా చేయండి. రాజకీయ వత్తిడులకు గురికాకుండా పనిచేసే విధంగా చేయండి. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి): అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్ గురించి సుబ్బరాజుగారు మాట్లాడారు. నేను అందులోకి పోను. నేను ప్రత్యేకంగా రూరల్ డెవలప్‌మెంట్ గురించి మాట్లాడదలచుకున్నాను. గాంధీగారు స్వాతంత్ర్య సమరాంగణంలో పోరాడేముందు పల్లెలకు, పట్టణాలకు మధ్య వుండే తేడాలు పోవాలనే వుద్దేశంతో పాటుపడ్డారు. పల్లెలు బాడుపడినట్లని, గ్రామ రాజ్యమే రామరాజ్యమనే నినాదంతో పోరాటం సల్పినారు. అనేకమంది అమరవీరుల ఆత్మత్యాగం ఫలితంగా, ఆక్రుతర్పణం ఫలితంగా స్వరాజ్యం వచ్చింది. మనకు స్వరాజ్యం వచ్చి 49 సంవత్సరాలు అయింది. అయినప్పటికీ, గ్రామీణాభివృద్ధికొరకు చేస్తున్న కేటాయింపులను చూస్తే ఆశించిన ఫలితం లభించే విధంగా లేవు. గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధి అనే దానికి, ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో గ్రామీణాభివృద్ధి బడ్జెటు, దాని కేటాయింపులు ప్రజాస్వామ్య విధానానికి అద్దం పడుతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. గ్రామీణాభివృద్ధి అంటే పల్లెలు, పట్టణాలు అనే తేడా పోవాలి, ధనికులు, పేదవారు అనే తేడా లేకుండా అభివృద్ధి సాగిస్తే, అప్పుడే గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధి అనడానికి ఆస్కారం వుంటుంది. ఈనాడు గ్రామీణ వ్యవస్థ ఎలా వుందంటే అనేక గ్రామాలలో మంచినీటి సరఫరా లేక మలమలా మాడుతున్నారు. అటువంటప్పుడు గ్రామీణాభివృద్ధి ఎలా సాధ్యం? పాఠశాలలు వుంటే విద్యార్థులకు కావలసిన ఉపాధ్యాయులు వుండరు. పాఠశాల బిల్డింగులు లేక విద్యార్థులు చెట్లక్రింద కూర్చోవలసిన పరిస్థితి వస్తోంది. ఈవిధమైన అస్తవ్యస్థ పరిస్థితి ఏర్పడుతూ వుంటే వల్లెలు ఏవిధంగా అభివృద్ధిచెంది, విద్యార్థులు అభివృద్ధి చెందుతారో ఆలోచించవలసిన అవసరం వుంది. ఎలక్ట్రిసిటీ లేని మారుమూల గ్రామాలు కూడా అనేకం వున్నాయి. ఈనాటివరకు మంచినీరు, ఎలక్ట్రిసిటీ, రోడ్లు లేని గ్రామాలు అనేకం వున్నాయి. బస్సులు రోడ్ల మీద వుండే గుంతల్లోపడి యాక్సిడెంట్ అయ్యే పరిస్థితి వుంది. ఇవన్నీ గ్రామీణాభివృద్ధికి అద్దం పడుతున్నాయా అని అడుగుతున్నానను. వల్లెల్లో పశుసంపద వుంది. కానీ వైద్య సదుపాయాలు సరిగా లేవు. మనుషులను కాపాడుకునేందుకే వైద్య సదుపాయాలు మృగ్యంగా వున్నాయి. ఇటువంటి తరుణంలో కేటాయింపులు ఎక్కువగా చేయడవలసి వున్నది. కేటాయించలేద అంటే లేదని కాదు. ఒకవిధంగా

ఎప్రిషియేట్ చేస్తున్నాను. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ.155.3 కోట్లు ఎక్కువ పెట్టారు. 1995-96లో

రూ.1623.16 కోట్లు వుంటే 1996-97 సంవత్సరంలో రూ.1778.19 కోట్లు పెట్టారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 3 శాతం అధికంగా కేటాయించామనే సరిత్పప్తి ఈ ప్రభుత్వానికి వుందేమో కానీ నాకు మాత్రం సంతృప్తిలేదని ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్థంగా వుండడం వల్ల పొట్టకూటి కొరకు, పొట్టను చేతపట్టుకొని గ్రామీణ పేదలు పట్టణాలకు వస్తున్నారు. అందువల్ల పట్టణాలు కూడా చెడిపోతున్నాయి. కాలుష్యం పెరిగిపోతంది. ఈ విషయాలన్నీ ముందు మాట్లాడిన మిత్రులు చెప్పారు. అటువంటివి బాగుచేయడానికి మనం ఆలోచన చేస్తున్న ఈ తరుణంలో ఈ డబ్బు చాలుతుందా అంటే చాలదు, చాలదు అని చెప్పదలచుకున్నారు. గత సంవత్సరంతో పోల్చిచూసినప్పుడు ఈ సంవత్సరం డబ్బువిలువ పడిపోతోంది. రేట్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కూలీ రేట్లు కూడా పెరుగుతున్నాయి. రోజు రోజుకూ దుర్భర పరిస్థితి ఏర్పడుతోంది. వీటన్నింటితోబాటు అవినీతి, లంచగొండితనం, లంచగొండి అధికారుల సాచివేత ధోరణివల్ల ఒక సంవత్సరం కేటాయించిన డబ్బు రెండు సంవత్సరాలు గడిచినా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇంత దుస్థితిలో ఈ వ్యవస్థ వుంటే దీన్ని బాగుచేయడానికి కేటాయించిన బడ్జెటు చూసి సంతృప్తిపడమంటే ప్రభుత్వం సంతృప్తిపడినా, మిత్రపక్షంగా ప్రభుత్వానికి చెప్పవలసిన బాధ్యత మాపైన వుంది.

వు.1.30

ఏదైనా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవినీతి, అరాచకాలను అరికట్టినప్పటికీ 45 శాతం కేటాయింపులు ఎక్కువ కేటాయిస్తే గత సంవత్సరం బడ్జెట్‌కు సరిపోతుంది. ఈ దుర్గంధాన్ని, దుర్మార్గాలను ఆణిచివేస్తాము అన్నప్పటికీ 25 శాతం అయినా ఎక్కువ పెట్టుకోవాలి. ఎక్కువ పెట్టాలటే, 1623 కోట్ల నుంచి కనీసం 2070 కోట్లకు అయినా పెంచాలి. అప్పుడు గత సంవత్సరం బడ్జెట్‌కు సమానం. రూ.155 కోట్లు పెడితే 250 కోట్లు తక్కువ అవుతుంది. గత సంవత్సరాని కంటే తక్కువ వస్తుంది. నేను కల్లబొల్లి మాటలు మాట్లాడడం లేదు. ఎగ్జాంపుల్ చెపుతాను- మంచినీటి సరఫరా వ్యవస్థలో ఒక కరెంట్ మోటారు, 5 హెచ్‌పి సరఫరా కొరకు 17 వేలు వున్నది. దానికి వైరు, పైపులు, స్టార్టర్, మోటార్ వాటిని సరఫరా చేయడానికి సి.ఇ.ఆర్డర్ ప్రకారం 40 వేలు కావాలి. అంటే సుమారుగా 50 వేలు కావాలి. ఒక పంచాయతీ సర్పంచ్‌లు క్రమబద్ధంగా బిజినెస్ చేయించడం జరుగుతూనే వున్నది. ఒక పంచాయతి సర్పంచ్‌లు క్రమబద్ధంగా బిజినెస్ చేయించడం జరుగుతూ వున్నది. అన చెప్పినచోట తీసుకొస్తే రూ.32

వేలు మాత్రమే. ఒక కరెంట్ మోటారు సప్లయి చేయడంలో అధికారులవైపునుంచి 25 వేలకే తెచ్చుకున్నారు. సర్పంచ్ స్వయంగా పరిశీలన చేసి కొనుక్కొస్తే 32 వేలకు వచ్చింది. ఎంత దుర్మార్గము జరుగుతూ వున్నది. ఎంత అవినీతి ఆక్రమం జరుగుతూ వున్నది. యీ అక్రమాలను లెక్కపెట్టుకుంటే, బడ్జెట్ కేటాయించాలంటే ఏమవుతున్నాయి? ఎక్కడ పోతున్నాయి? అర్థం కాని పరిస్థితి వున్నది. దీన్ని లెక్కలు పెట్టుకుని బడ్జెట్ కేటాయింపు వుంటే బాగుంటుంది. గ్రామీణాభివృద్ధి పరిస్థితి చాలా అస్తవ్యస్థంగా వున్నది. 1954 నుంచి 49 సంవత్సరాల తరువాత కూడా గ్రామాలు అభివృద్ధి చెందడం లేదు. యీ 45 శాతం బడ్జెట్‌కు 295 కోట్లు తక్కువ వున్నది. యిది బాగుచేస్తామనే ఆలోచన లేదు. అందుకు డబ్బులు అదనంగా కేటాయించాలని యీ సందర్భంగా చెపుతున్నాను. దీనిపై 1620 నుంచి 2070 కోట్లను కేటాయించాలన నిక్కచ్చిగా, ఖచ్చితంగా చెపుతున్నాను. దీనికి లెక్కకడితే గత సంవత్సరానికి సరిపోతుంది, కొత్త సంవత్సరానికి కేటాయించాలి. మంచినీటి పరిస్థితి చూస్తే గతంకంటే 10 కోట్లు ఎక్కువ కేటాయించినందుకు సంతోషం. నేను చెపుతున్నాను ఒక్క కరీంనగర్‌లో వుండే ఎఆర్‌డబ్ల్యుఎస్‌కు, ఆర్‌డబ్ల్యుఎస్ స్కీమ్స్‌కు గత సంవత్సరం యిచ్చిన దాంట్లో రూ.10 కోట్లు అదనంగా ఖర్చుచేయడం జరిగింది. 10 కోట్ల సరిపోవు. మొత్తం రాష్ట్రానికి రూ.10 కోట్లు యిస్తే అన్ని జిల్లాలకు ఏమి వస్తుంది? ఒక జిల్లాకు యిదివరకు ఖర్చుచేసిన డబ్బు కూడా సరిపోని పరిస్థితి వున్నది. మంచినీటి పరిస్థితి గందరగోళంగా వున్నది. 250 జనాభా వున్నచోట బోర్ చెడిపోతే ఆ 250 మంది ప్రజలకు నీరులేకుండా పోతున్నది. మంచినీటి పథకం ప్రారంభిస్తే వాటిని నడిపేవారు లేక, మోటార్లు కాలిపోయినా, స్టార్టర్లు చెడిపోయినా మరోరూపంలో గ్రామ పంచాయతీ నిర్వహించే ఖర్చు చేయలేకపోతే, మంచినీరు లేక మళ్ళీ మళ్ళీ మూలన పడిపోతాయి. గ్రామాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. ఫ్లోరైడ్ నీరువల్ల అనేకరకాలైన రోగాలు వస్తున్నాయి. పళ్ళుపోయి, కాళ్ళు పోయి, సర్వవికలాంగులైన తరుణం వున్నది. నీరు వున్నచోట యిటువంటి పరిస్థితులున్నాయి; నీరు లేనిచోట్ల ఆవిధంగా వున్నది. వల్లెల్లో బోరువేస్తే, చెడిపోతే సరిచేందుకు ఒక నాథుడు కూడా లేడు. బడ్జెట్‌లో ఒక 10 కోట్లు ఎక్కువ పెట్టామని సంతోషపడం కాదు. ఫ్లోరైడ్ గురించి మీరు ఏమిచేశారు గ్రామాల్లో. శాశ్వత రక్షిత మంచినీటి పథకాలను జిల్లాల నుంచి పైకి పంపించడం జరిగింది. ఆ జిల్లాల పరిస్థితి చూస్తే అనేక జిల్లాలకు కూడా తిరిగి పంపలేనట్లు వున్నది. కేంద్రప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులు, కృష్ణా ప్రాజెక్టు ఆమోదించింది. చిత్తూరు, కర్నూలు, వరంగల్లు, ఖమ్మం, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాలకు మాత్రం కేంద్రప్రభుత్వం గ్రాంటు

మంజూరు వచ్చింది. మిగతా జిల్లాల్లో పరిస్థితి ఎమిటి? మిగతా వాటిని కూడా కేంద్రప్రభుత్వానికి పంపించాలి. కరీంనగర్ జిల్లాలో దాదాపు నిన్నగాక మొన్న ఒక ప్రత్యేకమైన స్కీమును తీసుకుని కేంద్రానికి అప్పగిస్తే ఆ స్కీమును పంపించిన పాపాన పోలేదు. ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండ, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో మీరు అనేకమంది నీరులేక గ్రామాలలో ప్రజలు మలమలలాడుతున్న తరుణం ఏర్పడుతోంది. మంచినీటి సరఫరా పథకాలు మీరు యిచ్చే 10 కోట్లతో ఎక్కడ అవుతాయి? వివక్ష చూపకూడదు. మంచినీరు కూడా పోయని ప్రభుత్వం అని అపఖ్యాతి వస్తుంది. దీనివల్ల లోపాలను సవరించి మంచినీటిని కల్పించాలి. బోర్లు ఏమాత్రం పనిచేయడం లేదు. 10 కోట్లు సరిపోవు; వాటితో నిమిత్తం లేదు. కనీసం 100 కోట్లు అయినా యీ సంవత్సరం పెంచవలసిన అవసరం వున్నది. 'తథాస్తు' అని – పెంచిన డబ్బు కూడా పాత వాటినే పూర్తిచేయడానికి పనికి వస్తుంది. ఒక సంవత్సరం బడ్జెట్‌కేటాయిస్తే రెండు సంవత్సరాల వరకు పూర్తికానటువంటి అసమర్థత, అజాగ్రత్త కనిపిస్తున్నది. వెంటనే యిటువంటి స్కీమ్స్‌ను ప్రభుత్వం ఆలోచించి మొత్తం రాష్ట్రంలో ఎన్ని వున్నయి. ఎంత డబ్బు అవసరం వున్నది? కాబట్టి ఎంత యివ్వాలి, రాష్ట్రం ఎంత పెట్టాలి? ఎంతకాలంలో పూర్తిచేయాలి? పంచవర్ష ప్రణాళికలో యివ్వాలని ఆలోచన చేయాలి. మంచినీరు యివ్వాలనే ఆలోచన లేకుండా, చేపట్టకపోతే, చేయకపోతే ప్రభుత్వాన్ని యీ ప్రజలు మన్నించారు అని గట్టిగా నొక్కి చెపుతున్నాను. కాబట్టి మంచినీటి పథకాలలో జాగ్రత్త వహించాలి. శాశ్వత కార్యక్రమాలను వెంటనే శాశ్వతం చేయడానికి పూనుకోవాలి అని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామీణాభివృద్ధి గురించి, మహిళల అభివృద్ధి కార్యక్రమం గురించి ఒక మాట చెప్పదలచుకున్నాను. మహిళలు జవాబాలో సగం వున్నారు. ఓటర్లలో సగం వున్నారు. అదేకాదు, పరిపాలనలో 33 1/2 శాతం వారికి అవకాశం కల్పించారు. మహిళాభ్యుదయం గురించి కేటాయింపులు ఎంత వున్నాయి? మహిళలకు కేటాయింపులు పంచాయతి వ్యవస్థలో లేదు. తీసివేశారు. ప్రత్యేకంగా పెట్టినా సంతోషం. మంచిగ చేశారు. 42 పద్దులో మహిళలకు కేటాయింలు లేవు. 45.6120 శాతం మాత్రమే వున్నాయి. 1996 బడ్జెట్‌లో కేటాయించారు. 140.32 కోట్లు-ఎక్కువ కేటాయించినట్లు చూపించారు. అభ్యంతరం లేదు. ఎక్కువ, తక్కువ కేటాయింపుల గురించి మళ్ళీ మళ్ళీ వివరించాను. అది దీనికి వర్తించదని చెప్పదలచుకున్నాను. 3-4 కోట్ల మహిళా జనాభా వున్నది మన రాష్ట్రంలో. మీ కేటాయింపులు కూడా సగభాగం వుండాలి. జిల్లా వారీగా మీరు కేటాయించిన వాటిలో 80 శాతం ఖర్చులకే పోయాయి. 20 శాతం మాత్రమే వారి గురించి ఖర్చుచేయడం జరుగుతున్నది. సహాయ గ్రాంట్ల

కింద 0.29; యంత్రాలు, పరికరాలు కొనడానికి 0.10 పెట్టుబడి పెట్టడానికి, 37.5 శాతం వస్తుసామగ్రి ఖర్చుచేయడానికి 4.56 శాతం ప్రత్యేకమైన సర్వీసులకు, 20.97 యివి అంతా కలిపితే 57.22 శాతం మాత్రమే వారికి ఖర్చుచేయబడినదని చెప్పదలచుకున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

నాలుగు కోట్ల జనాభావుంటే, రూ.50 కోట్లు ఖర్చుచేసి చేతులు దులుపుకుందామంటే స్త్రీల అభివృద్ధి ఎట్లా జరుగుతుందని అడుగుతున్నాను. ఈవిధంగా డబ్బు కేటాయించినందువల్ల మహిళాభ్యుదయం సాధ్యమయ్యేదికాదు. దీనివల్ల ప్రయోజనం లేదు. ప్రభుత్వం దీన్ని గమనించి సరిపడే కేటాయింపులు చేయాలి. వేతనాలు మొదలగు ఖర్చులను ప్రక్కకు పెట్టి, అదనంగా రూ.150 కోట్లు దీనిపైన ఖర్చుచేస్తేనే కొద్దోగొప్పో 80 సంవత్సరాలకన్నా పూర్తిచేయగలిగే అవకాశం వుంటుంది. లేనట్లయితే నామకార్థం చేసినట్లు అవుతుంది. గ్రామీణాభివృద్ధి, గ్రామీణ పారిశుధ్యం, యితరత్రా కార్యక్రమాలను గురించి కూడా ఒక మాట చెప్పదలచుకున్నాను. ఈనాడు అతిసార వ్యాధి వ్యాపించడానికి కారణాలు ఏమిటి? అనేకరకాల యిబ్బందులవల్ల అతిసార వ్యాధి ప్రబలుతోంది. మంచినీరు దొరక్కపోవడం, మోరీలు సాఫుగా లేకపోవడం, గ్రామీణ వ్యవస్థ పూర్తిగా చెడిపోవడం వల్ల ఈవిధంగా వుంది. పారిశుధ్యం విషయంలో గ్రామాలలో ఎక్కడ మల, మూత్ర విసర్జన చేయాలో తెలీని పరిస్థితి వుంది. దీనికి సంబంధించి రూ.13 లక్షలు యింతవరకు ఖర్చుచేసినట్లుగా మీరు అంటున్నారు. 1-4-96 నాటికి 96,00,913 మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టించినట్లు చెబుతున్నారు. డబ్బు కేటాయించారే కానీ గత సంవత్సరం కేటాయింపుల్లో కొంత డబ్బు మిగిలిపోయింది. ఆ మిగిలిపోయిన డబ్బును ఈ సంవత్సరం బడ్జెట్‌లో చూపించి ఖర్చు చేయడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప కేటాయించిన మొత్తం ఖర్చు చేయడం లేదు. ఖర్చు కాకపోవడానికి కారణాలు ఏమిటి? నేను యింతకుముందే చెప్పాను. అసమర్థతే కారణం. అజాగ్రత్త, అధికారుల సాచివేతవైఖరి దీనికి కారణాలని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. కేటాయింపులను పూర్తిగా ఖర్చుచేసే విధంగా అధికారులకు ఆర్డర్ వేసి ఖర్చు అయ్యేటట్లుగా చూడవలసిందిగా కోరుతున్నాను. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం క్రింద రూ.278.8 కోట్లు కేటాయించారు. ఇందులో కేంద్రం సగం, రాష్ట్రప్రభుత్వం సగం భరించవలసి వున్నది. 1995-96 సంవత్సరంలో ఒక లక్షా 68 వేల కుటుంబాలకు లాభం చేకర్చుతామని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం రూ.287.87 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కేటాయించడం జరిగిదిబ్బు. ఈ సంవత్సరం లక్ష కుటుంబాలకు సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం

క్రింద మేలు చేకూరే విధంగా కృషిచేస్తామని చెబుతున్నారు. ఒక కోటి 20 లక్షల కుటుంబాలు రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు క్రింద వున్నాయి. ఒక కోటి 20 లక్షల కుటుంబాలు రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు క్రింద వున్నాయి. ఒక 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేస్తారనుకున్నా యింకా కోటి కుటుంబాలు వుంటాయి. ఆ కుటుంబాలకు కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున యిచ్చినా ''సోమే సాఠ్, సాఠ్ మే ఆఠ్'' అన్నట్లుగా పరిస్థితి వుంటుంది.

సంవత్సరానికి లక్ష కుటుంబాలకు యిస్తామనుకున్నా యింకా 80 లక్షల కుటుంబాలకు యివ్వడానికి మరో 80 సంవత్సరాలు పడుతుంది. ఇంక మనం ఎందుకు? 5 సంవత్సరాల ప్రణాళిక ఎందుకు? లేనట్లయితే ఐదు సంవత్సరాలకు కుదించి సంవత్సరానికి 16 లక్షల కుటుంబాలకు యిచ్చే ఏర్పాటు చేయాలి. ఇచ్చిన దాన్ని సమగ్రంగా ఖర్చుచేసే పద్ధతులు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కలిసి ఖర్చుచేయ్యేట్లు చేయాలి. ఈనాడు పరిస్థితి ఏమిటి? ఎంత యిచ్చినా గానీ వ్యవహారం అంతా బ్యాంక్స్‌మీద ఆధారపడి నవడాలి. బ్యాంక్ వారు కన్‌సెంట్ యిస్తే తప్ప లోన్‌గ్రాంట్ దొరకదు. అంతా బ్యాంకుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వుంటుంది. బ్యాంక్‌లపైన ప్రభుత్వం యొక్క కంట్రోలు వుండాలి. పేదవారి అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రజాప్రతినిధులు చేస్తే, ఐదు సంవత్సరాల కాలంలో దాన్ని పూర్తిచేయడానికి ఆస్కారం వుండే పరిస్థితులు వున్నాయి. ఆవిధంగా ఆలోచించి ఖర్చుచేయడానికి పూనుకుంటే బాగుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గ్రామీణాభివృద్ధితోబాటు, గ్రామీణ పేదప్రజల బ్రతుకులు బాగుచేయడానికి ప్రత్యేక బడ్జెట్‌ను రూపకల్పన చేయవలసిన అవసరం వుంది. నా నియోజకవర్గానికి సంబంధించి నేనొక బడ్జెటు చేయవలసిన అవసరం వుంది, నా నియోజకవర్గానికి సంబంధించి నేనొక బడ్జెటు తయారుచేశాను, నా నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలున్నాయో, ఎంతమంది పేదలు వున్నారో, ఎన్ని కులాలవారు వున్నారో లెక్కతీసి, శాశ్వత అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందో అనే విషయంలోకావలసిన బడ్జెట్ రూపొందించాను. నేను ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి ఒక సూచన యిస్తున్నాను. ప్రత్యేకమైన గ్రామీణాభివృద్ధి బడ్జెటును గ్రామాల వారీగా, కులాలవారీగా, వృత్తుల వారీగా రూపకల్పన చేయాలి. వీరందరిని ఎట్లా అభివృద్ధి చేస్తాము, మంచినీరు, విద్య, గృహాలు మొదలైన సౌకర్యాలను వీరకంగా సమకూర్చగలం అనేది ఆలోచించాలి. నేను ఈరకమైన లెక్క నా నియోజకవర్గానికి సంబంధించి యిచ్చాను. అందుకుగాను రూ.16 కోట్ల 20 లక్షలు ఖర్చవుతుంది. 5 సంవత్సరాలలో ఆ మొత్తం ఖర్చయితే శాశ్వతంగా కరవు లేకుండా అన్ని వృత్తులవారు బాగువడతారు. మంచినీటికొరత తీరేటట్లు, రోడ్లు బాగువడేటట్లు,

అన్నిరకాల అభివృద్ధికి అవకాశం వుండేట్లు బడ్జెట్ రూపొందించాను. నా దగ్గర లెక్కలున్నాయి. నా నియోజకవర్గంలో లెక్కవేసిన పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా లెక్కలు తీసుకొని, బడ్జెటు కేటాయింపులు చేసి, గ్రామాలను బాగుచేసే విధంగా రూపకల్పన చేస్తేనే గ్రామీణాభివృద్ధి జరుగుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన వున్నవారు బాగుపడే ఆస్కారం వుంది. దీనిపై దృష్టిని కేంద్రీకరించి ప్రభుత్వం పనిచేయవలసి వున్నది.

(బెల్)

అధ్యక్షా, మరొక విషయం. దేశంలోని పేదప్రజలు బాగుపడాలంటే భూ సంస్కరణలు చాలా అవసరం. భూ సంస్కరణల ద్వారా ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల భూమిని యిస్తే వారు సాగుచేసుకుంటారు. గ్రామీణ వ్యవస్థ బాగుపడుతుంది. రోడ్లు, మంచినీరు, విద్య, వైద్యం మొదలగువాటికి సరిపడే విధంగా ఖర్చుపెట్టవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు): అధ్యక్షా, పోలీసుశాఖకు రూ.576 కోట్ల పైచిలుకు కేటాయించడం జరిగింది. పోలీసుశాఖకు సంబంధించి కేటాయింపులు బాగానే వున్నాయనేది నా అభిప్రాయం కూడా. స్పెషల్ పోలీస్ అనే ఐటం క్రింద రూ.88 కోట్ల 31 లక్షల 77 వేలు కేటాయించినట్లు డిమాండ్‌లో చూపించారు. స్పెషల్ పోలీస్ అనే దానిలో ప్రజలకు అనుమానం బాగా వుంది. ఇంత మొత్తాన్ని స్పెషల్ పోలీస్ క్రింద కేటాయించడం జరిగింది. వారు ఎటువంటి పనులు చేస్తారో, దేనిక్రింద ఖర్చుచేస్తారో చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఏదిఏమైనప్పటికీ ఈ రాష్ట్రంలో పోలీసులు ఎలా వ్యవహరిస్తున్నారనేది శాసనసభ్యులందరికీ తెలుసు. పోలీసులు అంటే శాంతిభద్రతలు, ధన, మాన, ప్రాణాలు కాపాడవలసిన అవసరం వుంది. ఈనాడు శాసనసభలో ప్రతిరోజూ చర్చిస్తున్నాము. పోలీసులు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అఘాయిత్యం చేసినట్లు ప్రతిరోజూ నేరారోపణలు చేయడం, ప్రస్తావించడం ప్రతిపక్షాల వారు, అధికారపక్షం వారు చేస్తున్నారు. నక్సలైట్స్ ఎడల ఈ ప్రభుత్వం ఎటువంటి విధానాన్ని, పాలసీని అవలంభిస్తున్నదో యింతవరకు తేల్చి చెప్పలేదు. ఎన్.టి.రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత పీపుల్స్‌వార్ గ్రూప్ మీద కొంతకాలం బ్యాన్ లిఫ్ట్‌చేశారు. ఈ ముఖ్యమంత్రిగారు తిరిగి బ్యాన్ పెట్టడం జరిగింది. నక్సలైట్ల పట్ల ఈ ప్రభుత్వం యొక్క నిర్దుష్టవైఖరి ఏమిటనేది తెలియకుండా వుంది. అంతేకాకుండా నక్సలైట్లు వాలంటరీగా తమంతట తాము ప్రభుత్వానికి లొంగిపోతే, వారికి జీవనోపాధిని కల్పించడంలో ప్రభుత్వమునకు స్పష్టమైన వైఖరి లేకపోవడంవల్ల, ఈనాడు నక్సలైట్లు లొంగిపోయే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితులను ప్రభుత్వం కల్పించవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్

ప్రభుత్వంలో నక్సలైట్లు ప్రభుతావనికి తమ్ముంత తాము సరెండర్ అయ్యేవాళ్ళు. ఆ ప్రభుత్వంలో వారందరికీ పునరావాస కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. వారంతా ఈనాడు జనజీవన స్రవంతిలో వుంటున్నారు. ఈనాడు నక్సలైట్స్ ఎడల ప్రభుత్వం యొక్క స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోవడానికి కారణాలు ఏమిటి? ఈ మధ్య హోంమినిస్టర్ గారి యింటిని పేల్చివేశారు. ముఖ్యమంత్రిగారి యింటిని కూడా పేల్చుతారనే భయంతోనో ఏమో, నక్సలైట్ల పట్ల ప్రభుత్వ విధానాన్ని ప్రకటించడం లేదు. నక్సలైట్ల పట్ల ప్రభుత్వ వైఖరి ఖచ్చితంగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

పోలీసులు ఈ రాష్ట్రంలో వ్యవహరిస్తున్న తీరు తమకు బాగా తెలుసు. ఉదాహరణకు ప్రజలు పంచాయతీరాజ్, రెవిన్యూ, యితర డిపార్ట్‌మెంట్స్‌కు పోయి ఏవైనా రిప్రజంటేషన్స్ యివ్వగలుగుతున్నారు. కానీ పలుకుబడి కలవారు కూడా పోలీస్‌స్టేషన్‌కు పోయి చెప్పుకోవాలంటే చెప్పుకోలేని పరిస్థితులు ఈ రాష్ట్రంలో వున్నాయని మనవి చేస్తున్నాను.

మ.1.50

ప్రత్యేకించి కడప జిల్లాలో ఇంకా ఎక్కువగా వున్నాయి. ప్రజలకు రక్షణ, వారియొక్క బాగోగులను ప్రాణ, ధన, మానాన్ని కాపాడవలసిన పోలీసులు తమ శాఖ అన్ని శాఖల్లోకల్లా ప్రత్యేకమైన శాఖగా భావిస్తున్నారు. వాళ్ళు లేకపోతే ఏమీ జరగదు అన్న ఫక్కతిలో పోలీసులు నడుచుకొంటున్నారు. ప్రభుత్వ శాఖలన్నీ ఒకటి అయితే, మోదీ ప్రత్యేకమైన శాఖ అని చెప్పుకొంటున్నారు. వాళ్ళు లేకపోతే రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో బ్రతకలేరనే అభిప్రాయంలో వారు ఉన్నారు. ఈరోజు రాష్ట్రప్రభుత్వం హత్యలుచేస్తున్నట్లు వినవలసిందే. ప్రభుత్వం చెపితే వినే పరిస్థితిలో వాళ్ళు లేరని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. లాకప్ డెత్ విషయంలోకాని, ఇతర మరణాల విషయంలోగాని, లేకపోతే ఐ.పి.సి. 307 క్రింద వున్న కేసుల విషయంలోగాని ఒక నిర్దిష్టమైన విచారణ లేకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఎవరితే కంప్లయింట్ ఇస్తారో వారిమీదనే తిరిగి కేసులు పెడుతున్నారు. ప్రత్యేకించి రాయలసీమ ఏరియాలో మర్డర్‌చేసేది ఒకరు, కేసుల్లో ఇరికించేది ఇంకొకర్ని. నేరం జరిగిన వెంటనే పోలీసులు ఇన్‌వెస్టిగేషన్‌చేస్తే నిజమైన ముద్దాయిలు ఎవరో తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ఆవిధంగా చేసినట్లయితే రాయలసీమలో కేసులు భాగా తగ్గిపోయే పరిస్థితి వస్తుంని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కేసులు త్వరగా పరిష్కరించేందుకు, నేరస్థుల్ని అరెస్టు చేసేందుకు పోలీసుశాఖలో ప్రత్యేకమైన విభాగం, వారికి త్వరగా పరిష్కరించేందుకు, నేరస్థుల్ని అరెస్టు చేసేందుకు పోలీసుశాఖలో ప్రత్యేకమైన విభాగం, వారికి అధికారం ఉన్నప్పటికీ వారు వెంటనే ఇన్‌వెస్టిగేషన్స్ జరపడం

లేదు. మేము ఈ సలహాలిస్తున్నప్పుడు కనీసం సభలో హోమ్ మినిస్టర్ లేకపోవడం విచారకరం. శాసనసభలో ప్రతి బడ్జెట్ సమయంలో సభ్యులు చెప్పే మంచి వియాన్ని పరిగణనలోకి తీసుకొని మార్పులు చేస్తే బాగుంటుంది. కాని ఇప్పుడున్న ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రికాని, హోమ్ మినిస్టర్‌గాని హౌస్‌లో లేనందువల్ల మేము చెప్పే విషయాల్ని నోట్ చేసుకొనే వాళ్ళే లేరు. ఏదిఏమైనా రాయలసీమకు సంబంధించి ముఖ్యమంత్రి, హోం మినిస్టర్, డిజిపిలు కేసుల పరిష్కారం పట్ల శ్రద్ధ తీసుకొని వెంటనే ఇన్‌వెస్టిగేషన్ జరిగేటట్లు నిజమైన ముద్దాయిల్ని అరెస్టు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పోలీసు డిపార్టుమెంట్‌లో డబ్బులు ఇవ్వందే ఏ పనీ జరగదు. అధ్యక్షా, ఈ విషయం రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలుసు. శాసనసభ్యులందరికీ తెలుసు. మీకూ తెలుసు అధ్యక్షా, పోలీసుస్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చి, దానిని నమోదు చేసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలి. కేసులో సెక్షన్స్ నమోదు చేయ్యాలంటే డబ్బులు ఇవ్వాలి. నేరం చేసినవాడు ఇన్‌ఫ్లూయన్స్ ఫెలో అయి తక్కువనేరంగల సెక్షన్స్ వేస్తారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా, డబ్బులు ఇస్తే తక్కువ నేరంగల కేసులు, డబ్బులు ఇవ్వకపోతే ఎక్కువ శిక్షపడే కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లో కూర్చున్న ముఖ్యమంత్రి, హోమ్‌మినిస్టర్, డిజిపిలు తాము ఏదైనా జిల్లాస్థాయి పోలీసు అధికారులకు ఆదేశాలిస్తేనే వెంటనే వారు వాటిని పాటిస్తున్నారు అనే భ్రమలో వుంటున్నారు. కాని క్రిందిస్థాయి అధికారులెవరూ, ముఖ్యంగా ఎస్.పి,లు హయ్యర్ అఫీషియల్స్ చెపుతున్న ఆదేశాల్ని వెంటనే అమలుచేసే పరిస్థితి లేదని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

వాళ్లది ఒక ప్రత్యేకమైన సంస్థగా పోలీసులు భావిస్తున్నారు. మేము లేకపోతే ప్రజా ప్రతినిధులు బయటకు పోలేరు, మేము లేకపోతే ముఖ్యమంత్రి బయటకు వెళ్ళలేడు, మేము లేకపోతే హోమ్ మినిస్టర్ బయట తిరగలేడు, మంత్రులు బయటకు పోలేరు అనే పరిస్థితుల్లో పోలీసులు చెప్పుకొంటూ, తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప, భారత రాజ్యాంగానికి లోబడి, భారత శిక్షాస్మృతికి లోబడి పనిచేయడం లేదని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక ఉదంతాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇంతవరకు ఒక్క ఎన్‌కౌంటర్ కడప జిల్లాలో జరుగలేదు. కాని కడప జిల్లా ఎస్.పి,గా ఉమేష్ చంద్ర 1995 జూన్ 5వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అంటే ఒక సంవత్సరం నాలుగు నెలల్లోనే 7 ఎన్‌కౌంటర్లు జరగడం, అందులో 10 మంది దాకా చనిపోవడం జరిగింది. ఈ విషయమై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడంలేదని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. పోలీసుస్టేషన్లలో ఉన్నవారిని, లాకప్‌ల్లో వున్నావారిని, దొంగతనం

చేసి పట్టుబడ్డ వారిని, వారందరూ పోలీసులు మీద తిరగబడ్డారని చెప్పి, కాబట్టి తమ రక్షణ కోసం, కాల్పులు జరిపామని చెపుతున్నప్పటికీ, నిజంగా వారిని దూరంగా తీసుకొని వెళ్ళి కాల్చి చంపుతున్నారు.

కడప జిల్లా పులివెందుల దగ్గర ఒక డిస్‌మిస్డ్ కానిస్టేబుల్ అయిన చలపతి జగదీష్ అనే సబ్-ఇన్‌స్పెక్టరును కాల్చి చంపడం జరిగింది. చలపతిని ఎన్‌కౌంటర్ చేసేందుకుగాను జగదీష్ అనే సబ్-ఇన్‌స్పెక్టర్ తీసుకొని వెళుతూ వుండగా ప్రభుత్వం మాత్రం ఎస్.ఐ. దగ్గర నుండి రివాల్వర్ తీసుకొని చలపతి కాల్చి చంపాడని తప్పుగా చిత్రీకరించి చెప్పడం జరిగింది. అప్పుడు అక్కడ మరో ఎస్.ఐ. శ్రీనివాస్ కూడా ఉన్నారు. ఈ విషయమై ఒక ఉన్నతమైన న్యాయస్థానం ద్వారా న్యాయవిచారణ జరిపించి, వాస్తవాలు బయటకు పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక అధ్యక్షా, అక్రమ ఆయుధాల వెలికితీత విషయానికి వస్తే, ఈ ప్రపంచంలో ఎక్కడా కనీవినీ ఎరుగని పద్ధతిలో పోలీసులు రాయలసీమ ప్రాంతాల్లో ఆయుధాల్ని స్వాధీనపరచుకొంటున్నారు. సామాన్య మానవులు దగ్గర మారణాయుధాలు లేకపోయినప్పటికీ, వారిని కొట్టి, చిత్రహింసలకు గురిచేసి, వారం పదిరోజులు లాకప్‌లో పెట్టి హింసిస్తున్న సంఘనలెన్నో జరుగుతున్నాయి.

ఈ పరిస్థితులలో ఎక్కడో డబ్బులు తెచ్చి పోలీసులకు తుపాకులు, బాంబులు యివ్వడం జరిగింది. వాస్తవానికి రైడ్‌చేసి ఏ ఒక్కచోట తుపాకీని గాని, బాంబును గాని పట్టుకోలేదు, జూడీషియర్ కస్టడీ విషయంలో పోలీసులు నేరారోపణ చేసి ముద్దాయిని ఎస్.పి. అనుతితో పోలీసు రిమైండ్‌లో పెట్టకూడనిక్లియర్ ఇనస్ట్రక్షన్లు వున్నాయి. కాని కడప జిల్లాలో ఎస్.పి. గారు ఒక నియంతగా, నేతగా వారం నుంచి నెల, రెండు నెలల వరకూ కూడా ముద్దాయిలను పోలీసు రిమాండ్‌లో పెడుతున్నారు. కడపలో పరిస్థితి అట్లా వుంది. అడ్వకేట్సును కొట్టడం జరిగింది. ఇక్కడ పోలీసుల పరిస్థితి హీనాతిహీనంగా వుంది. ఈ పరిస్థితులలో బాంబులు, తుపాకులు లేవు. మద్యపాన నిషేధం రాష్ట్రంలో అమలు జరుగుతూ వుంటే కడప జిల్లాలో పోలీసులు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లూ ఒక్కొక్క పోలీస్‌స్టేషన్‌లో నెలకు రూ.50 లక్షల నుంచి 70 లక్షల వరకూ వసూలు చేస్తున్నారు. అక్కడ ముఖ్యమంత్రి, హోం మినిస్టరు, డిజిపి ఎవరు చెప్పినా జరగదు. అక్కడ వారనుకున్నది అనుకునేలా జరిగే పరిస్థితులున్నాయి. ఫిబ్రవరి 11వ తేదీన మైదుకూరులో ఎడ్వకేటును కొట్టడం జరిగింది. కాళ్ళతో, చెప్పులతో కొట్టారు. రాజంపేటలో ట్రైబల్‌కు చందిన శ్రీ వేమనారాయణ డిఎస్‌పిగా వున్నారు. ఆయనను ఎస్.పి.గారు ట్రైబల్ కులానికి చెందినందున 'ఎరకల నాకొడకా' అని తిట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారి బంధువునని ఎస్.పి.

ఉమేష్‌చంద్ర అధికారంతో, అహంకారంతో ఎరుకల కుల్లానికి చందిన వాని తిట్టడం జరిగింది. ఇది ఎంతటి నీచ పరిస్థితో చూడండి. ఈ ఎస్.పి.గారు రాకముందు హెబియస్‌కార్పస్ అంటే ఎవరికీ తెలియదు. కాని ఈ ఎస్‌పి గారి మీద 140 హెబియస్ కార్పస్ కేసులు ఫైలుచేయడం జరిగింది. ఈవిధంగా ఎస్‌పిగారి ప్రవర్తన వుంది. ఎంఎల్‌ఎతోగాని, ఎంపితో గాని ప్రొద్దుటూరు ఫోనుచేయిస్తే, ఎమ్మెల్యేతో ఫోనుచేయిస్తావా అని చిత్రహింసలు పెట్టడం, రిమాండులో పెట్టడం మరోపక్క నేరస్థులు కారని కొందరిని వదిలిపెట్టం జరుగుతోంది. ఈ రాష్ట్రప్రభుత్వం, చంద్రబాబు నాయుడుగారు పోలీసులను తన సీజంటుగా రాష్ట్రంలోను, జిల్లాలలోనూ పెట్టుకుని ఎన్నిరోజులు పాలిస్తాడు? ఈ పరిస్థితులలో నేను చెప్పేది, చరిత్రలో రాజాధిరాజులు, చక్రవర్తులు కూలిపోయారు. మిమ్మల్ని ఎన్నుకున్నది ప్రజలు. ఈ పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ వారకి అన్యాయం చేయకండి. ప్రభుత్వాలు వస్తా, పోతాయి. ఈ పరిస్థితులు కాకుండా న్యాయబద్ధంగా యంత్రాంగాన్ని నడిపించాలని, ప్రత్యేకించి పోలీసు వ్యవస్థను ప్రజలకు అందుబాటులో వుంచాలని, ఖాకీల చేతుల్లో చట్టం కీలుబొమ్మ కాకూడని మనవిచేస్తూ, ముఖ్యమంత్రి బంధువు, కడప ఎస్‌పి ఉమేష్‌చంద్ర నేరాల విషయంలో జుడిషియల్ లేక సిబిసిఐడి గాని హైకోర్టు ప్రస్తుత న్యాయమూర్తిచేతగాని విచారణ జరిపించి, అటువంటి ఎస్‌పిల విషయంలో చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడించడం జరుగుతుంది. కాబట్టి తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.హెచ్.విద్యాసాగరరావు (వెంకట్‌పల్లి): అధ్యక్షా, రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలను యివ్వాలన్నపుడు అది లెజిస్లేచర్, జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్ సమర్థించేదిగా వుండాల్సిన అవసరం వుంది. దేశవ్యాప్తంగా వాతావరణం చూస్తే, సమర్థవంతమైన పాలనతోబాటు, నీతివంతమైన పాలన యివ్వడానికి ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ పోటీపడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎంత ఉన్నతమైన స్థానంలో వున్నవాళ్ళయినా చట్టానికి అతీతులు కారని ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనల వల్ల స్పష్టం అవుతోంది. మన రాష్ట్రంలో దీనిని గురించి 1985 నుంచి 1989 మధ్య రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలనను యివ్వాలనుకుని, పరిపాలనా సంస్కరణలు అనివార్యమని ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు అనుకున్నారు. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారవ్స్ తీసుకురావడానికి అన్ని రంగాలలోనూ, అన్ని ప్రభుత్వ రంగాలలోనూ పరిశీలించి, ఏవిధంగా సంస్కరణలు తీసుకువస్తే బాగుంటుందో సూచనలు తీసుకోవడం కోసం కమిటీ వేయడం జరిగింది. రస్తోగీ కమిటీ ద్వారా కొన్ని

లక్షల రూపాయలు వెచ్చించగా, ఆయన అందరి సూచనలూ తీసుకుని, పెద్ద పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్‌కు యిచ్చిపోవడం జరిగింది. దానిని గురించి మనం ఆలోచించలేదు. దాని తర్వాత వచ్చిన కాంగ్రెస్ పార్టీగానీ, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వంగానీ పరిపాలనా సంస్కరణల గురించి ఆలోచించని పక్షంలో మనం సమర్థవంతమైన పాలనను అందించలేరని మనవి చేస్తున్నాను. ఆ కమిటీ రిపోర్టు తిరిగి పరిశీలించండి. లేక మరో కమిటీని రూపొందించండి. పరిపాలనా సంస్కరణలను తీసుకురాకపోతే రాష్ట్రప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేసే పరిస్థితి లేదు. లెజిస్లేచర్ విషయానికి వస్తే, మీ నేతృత్వంలో రూల్స్ కమిటీ సమర్థవంతంగా ఉన్నతమైన ప్రమాణాలను నిలుపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ల మధ్య ఫోటీపడి మేము పెద్ద అంటే మేము పెద్ద అనుకుంటూ, రాజకీయనాయకులం అని ఒకరు, తీర్పు చెప్పే మేము అని ఒకరూ పోటీ వచ్చింది. ఇది ఆరోగ్యకరమే. మంచి ప్రమాణాలు నెలకొంటే హర్షించవలసిన అవసరం వుంది.

మ.2.10

కాబట్టి మన ఆంధ్రరాష్ట్రంలో కూడా కౌన్సిల్స్ లెజిస్లేచర్స్‌గానీ లెజిస్లేచర్‌గానీ గతంలో మొరార్జీదేశాయి గారి నేతృత్వంలో ఉన్న కమిటీ, లెజిస్లేచర్ క్యాబినెట్‌లో పదవవంతు మంది వుండవచ్చునని వచ్చింది. ముఖ్యమంత్రిగారు దాదాపు 19 పోర్ట్‌ఫోలియోలు అతి ప్రధానమయినవి దగ్గర ఉంచుకున్నారు. ఇది చాలా స్పష్టంగా అధికారాన్ని కేంద్రీకృతం చేయడం ద్వారా అసమ్మతిని, మరొకవిధంగా లెజిస్లేచర్‌ను కంట్రోల్‌లో పెట్టుకోవడం అనే ఆలోచనను, అనుమానాన్ని కలిగిస్తుంది. 19 పోర్ట్‌ఫోలియోలు ముఖ్యమంత్రిగారి దగ్గర వున్నా దేనికీ న్యాయం జరగని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ కూడా అదే జరుగుతోంది. అది మానవునికి అసాధ్యమయిన విషయం. 19 పోర్ట్‌ఫోలియోస్‌తో ఎన్నో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సంబంధిత జిల్లా లెజిస్లేచర్స్‌తో డిస్కషన్చేస్తున్నారు. విధానవరమయిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్స్‌లో ఈ సెషన్ రోజులలో కూడా డిస్కస్‌చేస్తున్నారు. శాసనసభ సమావేశాలు అయిన తరువాత కొంతమంది సమర్థతమీద అనుమానం వచ్చి దానికనుగుణంగా మంత్రి పదవి ఇస్తే ఫేరవాలేదు. అప్పుడయినా మినిమం మంత్రులు ఉంటారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించి మహిళలను కూడా ఉంచాలి. ఆవిధంగా చేస్తే న్యాయం చేసినట్ల అవుతుంది. కేంద్రీకరం నియంతృత్వ పోకడలను స్పష్టం చేస్తుంది. కాబట్టి క్యాబినెట్‌ను ఎక్స్‌పాండ్‌చేయాలని కోరుతున్నాను. మాధవరెడ్డిగారు ఎప్పుడూ వుంటారు. వారికి ఢోకాలేదని అనుకొంటాను. అందువలన ఎక్స్‌పాన్షన్ చాలా అవసరం అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఇప్పుడు వున్న 23 మంది మంత్రులు ముఖ్యమంత్రి గారితో కలుపుకొని సమర్థవంతంగా

పనిచేయడానికి సరిపోదు కనుక వెంటనే డీసెంట్రలైజ్ చేయాలి. ముఖ్యమంత్రిగారు భారం పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను.

లెజిస్లేచర్ విషయానికి వస్తే ఎన్నోసార్లు దేశవ్యాప్తంగా చర్చలు జరిగాయి లెజిస్లేచలో ఈనాడు దేశంలో వున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకొని రాజకీయ నాయకులు ఏ పార్టీకి చెందినవారయినా నీతివంతమయిన రాజకీయాలకు కట్టుబడి వుండేదానికి చర్యలు తీసుకోవలసి ఉంది. రూల్స్‌కమిటీ సమావేశం అవుతున్నాము. రూల్స్‌కమిటీలో అసలు శాసనసభ్యులకు ఉన్న అధికారాలేమిటి అనే విషయం వివాదాస్పదం అయింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 105, 194 గానీ శాసనసభ్యునికి ఉన్న అధికారాలు, ప్రివిలేజెస్ నిర్వచించడం జరిగింది. రాజ్యాంగంలో శాసనసభ్యునికి ఉన్న అధికారాలు ఇంతవరకు సరిగా పార్లమెంటులో కూడా నిర్వచించబడలేదు. ఇంతవరకు క్రోడీకరించబడిన హౌస్ ఆఫ్ కామన్స్‌కు అధికారాలు వున్న రీతిగానే లెజిస్లేచర్స్‌కు కొనసాగాలని మన ముందున్న రూల్స్‌కమిటీ పార్లమెంట్‌కు రికమండ్ చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో ఈ కోవలో మొట్టమొదటగా పార్లమెంట్‌కు సూచనచేసింది అనే గౌరవం దక్కాలంటే మీ నేతృత్వంలో లెజిస్లేచర్స్‌కు ఉన్న పవర్స్‌ను డివైన్ చేయడం, క్రోడీకరించడం జరగాలని కోరుతున్నాను.

85-89 మధ్య వున్న ప్రభుత్వం అవినీతిపరమయిన ఆరోపణలు గానీ, చర్చ వచ్చిన సందర్భంలో అందరూ శాసనసభ్యులు స్పీకర్గారికి త తమ ఆస్తుల వివరాలను – నిన్ననే బాల్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. మన రాష్ట్ర శాసనసభలో వున్న ఎం.ఎల్.ఏలు వారికి ఉన్న ఆస్థిపాస్థులను ఎన్నికయిన తరువాత ఉన్న గృహాలు, వారిపేరిట వున్న గృహాలు, వారి శ్రీమతి పేరిట వున్న గృహాలు, ఇతర ఆస్తులు మీ ముందు ప్రకటించాలి. గతంలో ప్రకటన చేశాము. గతంలో చర్చకు పెట్టడం కూడా జరిగింది. అవి ఏమయినాయో, మరి ఆ లిఫాఫా ఏమయిందో తెలియదు. దీనినే పునరాలోచన చేసి ఎన్నికలు అయిన వెంటనే వారి ఆస్తుల వివరాలు మీ ముందు వుండే విధంగా మీరు డైరెక్ట్ ఇవ్వాలని కోరుతున్నాను. దీని ద్వారా ప్రజలకు నీతివంతమయినా పాలన పరిపాలన ఇస్తామనే నమ్మకం, ఆస్కారం కలగడానికి అవకాశం వుందని మనవిచేస్తున్నాను.

మనం ఎన్నో సందర్భాలలో హౌస్ కమిటీ వేస్తున్నాము. హౌస్ కమిటీకి చెందిన సభ్యులు టూర్స్‌కు వెళ్ళినప్పుడు కొంత అధికార దుర్వినియోగం అవుతోంది, కొంత డబ్బు కూడా ఎక్కువ అవుతోంది. కాబట్టి మనం రూపొందించే కమిటీ యొక్క పీరియడ్‌ను మనం ఖచ్చితంగా నిర్దేశించాల్సిన అవసరం ఉంది. ఈ అపోహ ప్రజలలో కలిగిన దానిని నివారించాలి.

శాసనసభ కార్యక్రమాలు జరిగేప్పుడు శాసనసభ్యులు అనేక శాసనాలకు బదులు శాపనార్థాలకు పోతున్నాము. ఎన్నో సందర్భాలలో మనం చూస్తున్నాము.

అతి తక్కువ్క శాసనాలు రూపొందిస్తున్నాము. ప్రజా సమస్యలపై ఎక్కువ చర్చలు చేస్తూ, పరస్పర దూషణలు చేస్తున్నాము. దీనిమీద రూల్స్ కమిటీల్లో 'సిగ్గు లేదు' అనే పదం 'బుద్ధిలేదు' అనే పదం వచ్చినప్పుడు ప్రత్యారోపణలు చేసినప్పుడు అటువంటి పదాలు వాడకుండా ఉండేందుకు సభ్యులను వీవిధంగా బంధించాలనే విషయం రూల్స్‌కమిటీలో రూపొందించాల్సిన అవసరం ఉంది. ఎప్పుడూ పోడియం వద్దకుగాని వెళ్ళే పద్ధతిపై కొన్ని రాష్ట్రాలు ఆలోచిస్తున్నారు. పోడియం వద్దకు వెళ్ళిన తరువాత స్పీకర్ గారిని బెదిరించి సమయం తీసుకోవాలనే ఆలోచన. ఇది పార్టీ రహితంగా చెబుతున్నాను. సమంజసం కాదు. రోజురోజుకు ఈ చట్టసభల మీద నమ్మకం పోతోంది. పోవాలనే ఆశిస్తున్నారు. మౌలిక ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం కోసం– ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నారు. ప్రజస్వామ్య మౌలిక విలువల ఆధారంగా భారతదేశ పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నికలలో పాల్గొంటున్నా. దీనిని పునరుద్ఘాటన చేయాలంటే రూల్స్ వివరించాలి. ఎవరయినా సభ్యుడు మిమ్ములను అతిక్రమించి తన సీటు వదిలి స్పీకర్‌గారి పోడియం వద్దకు వస్తే ఆటోమ్యాటిక్‌గా ఒకరోజుకు సస్పెండ్‌చేయాలనే విషయం మీ రూల్స్ కమిటీలో ఫ్రేమ్‌చేస్తూ, లెజిస్లేచర్స్‌కు కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను రూపొందించాల్సిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించి ఒక హౌస్ కమిటీ వేయడం జరిగింది. ఎంత బాధాకరం అంటే, చాలామంది లెక్చరర్లు, టీచర్లు అంటున్నారు. శాసనసభలో కొంతమంది నాయకుల బంధువులు ఉన్నారు కాబట్టి ఆ రిపోర్టు తొక్కిపెట్టారని ఆరోపణ వచ్చింది. హౌస్ కమిటీ నిశితంగా చర్చించిన తరువాత టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ చర్చించి దానికి విరుద్ధంగా చేయబడింది. ఎజెండా మీద వున్న పేజి రిఫరెన్స్ పరిగా లేదు. ఇండెక్స్ సబ్జక్టుకు విరుద్ధంగా ఆ పేజి రిపోర్టు వచ్చిందని మీ దృష్టికి తెస్తే పిటీషన్స్ కమిటీకి ఎంక్వయిరీకి ఇచ్చారు. అవుతుండవచ్చు. దీనిమీద పకడ్బందీగా లెజిస్లేచర్ హౌస్ కమిటీ, ప్రభుత్వ డబ్బుగానీ, సబ్జెక్టుకు సంబంధించి సరైన సమాచారం తీసుకొని రిపోర్టు ఇస్తున్నారనే దానివలన ప్రజలకు ఉపయోగపడుతుంది అనే అభిప్రాయం కలిగించాలి. అందుకే స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయం జరిగింది.

జూడీషియరీకి సంబంధించి రాష్ట్రంలో జడ్జిమెంట్స్, అపాయింట్‌మెంట్స్‌గానీ పార్లమెంటు, లెజిస్లేచర్లు ఆలోచించాల్సిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి. జస్టిస్ భగవతిగారు చాలా స్పష్టంగా చెప్పారు. పెండింగ్ కేసులు వలన మొత్తం న్యాయవ్యవస్థ కూలిపోతుందని ఎన్నో సందర్భాలలో చెప్పారు. అమెరికాలో 10 లక్షల జనాభా వుంటే 100 మంది జస్టిస్‌లు ఉంటారు. మన దేశంలో 10 లక్షల జనాభాకు 10, 12 మంది జస్టిస్‌లు కూడా లేరు.

వివాదాస్పదమయిన సమస్యలు పెండింగులో వున్నాయి కాబట్టి జుడిషియరీల ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన అంశాలు పరిగణలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. లోక్ అదాలత్‌లకు చట్టబద్ధత రాష్ట్రంలో వివాదాస్పదమయిన భూముల తగాదాలు వెంటనే పరిష్కారం చేయడం కోసం ప్రయత్నం చేయాలి. మండల న్యాయాస్థానాలకు కూడా చట్టాలు ఆస్ చేసుకున్నాము. కొంతమంది అడ్వకేట్స్ దీనిని వ్యతిరేకించారు. ఎడ్వకేట్ ప్రమేయం లేదని యాజిటేషన్ చేయడం మన ఆవడం జరిగితే. సుప్రీంకోర్టువారికి కొన్ని కేసులు తెగకపోతే మారుమూల ప్రాంతాలకు గ్రామాలలో కేసులకు సంబంధించిన వివాదాస్పదమయిన అంశం పరిష్కారం అయిన సందర్భాలు ఎన్నో వున్నాయి.

వు.2.20

కాబట్టి మారుమూల ప్రాంతాలలో, ఖచ్చితంగా నుంచి న్యాయవ్యవస్థను బిల్డప్ చేయాలి. అమెరికాలాంటి దేశాలలో నెగోషియేషన్స్ ద్వారా, సంప్రతింపుల ద్వారా ఎన్నో కేసులు కోర్టుకు వెళ్ళకుండా పరిష్కరించుకునే అవకాశం కలుగుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో మనం ఒక అడుగు ముందుకేసి మండల న్యాయస్థానం రూపొందించుకున్నాము. అది అమలులో లేదు కాబట్టి దానిని సమీక్షించి సమర్థవంతమైన సూచనలు తీసుకుని వాటిని పునరుద్ధరణ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

హైకోర్టులో ప్రస్తుతం దాదాపు 1,52,000 కేసులు పెండింగులో ఉన్నాయి. ఎంతోమంది చదువుకున్న న్యాయవాదులు జడ్జీలు కావాలంటే భయపడుతున్నారు. జడ్జీలు అయినా తరువాత సరియైన సదుపాయలు ఉండవు. రోజంతా చాకిరీ చేసినా సరియైన సదుపాయాలు ప్రభుత్వం కల్పించడంలేదు కాబట్టి వారు భయపడుతున్నారు. జడ్జీలకు కావలసిన కనీస సదుపాయాల గురించి మనం గతంలో జుడిషియరీ క్రింద చర్చించాము. జడ్జీలు అవినీతి కార్యక్రమాలలో పాల్గొంటే ఎసిబి వారు అరెస్టు చేయడం వంటివి మనం చూస్తున్నాము. ఇటువంటి సంఘటనల వల్ల దేశం మొత్తంమీద శాంక్టిటీ వస్తుంది. ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలంటే, ప్రభుత్వపరంగా కల్పించవలసిన సదుపాయాను జడ్జీలకు త్వరతిగతిన కల్పించి, ఈ కేసులను డిస్పోజ్ చేయడానికి కావలసిన అన్ని హంగులను సమకూర్చవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్ర హైకోర్టు ముందు పెండింగ్లో ఉన్న ఈ1,52,000 కేసులలో సగానికి సగం కేసులు మన ప్రభుత్వానికి సంబంధించినవే. మెయిన్ లిటిగెంట్ మన ప్రభుత్వమే. అలా ఉన్నపుడు మన గవర్నమెంటు ప్లీడర్లు ఏమి చేస్తున్నారో తెలియడంలేదు. భూములకు సంబంధించి కొన్ని కేసులలో గవర్నమెంటు ప్లీడర్లు కాల్యూడ్ అయి ఉన్నారని అనుమానం వస్తుంది. దానిని పరిశీలించవలసిన అవసరం ఉంది. రామస్వామిగారు హైదరాబాదు వచ్చినపుడు చాలా స్పష్టంగా

చెప్పారు. 1,52,000 కేసులు ఉంటే, అందులో సగం కేసులు ప్రభుత్వానికి సంబంధించినవే ఉన్నాయి, త్వరితగతిన వీటిని పరిష్కరించాలని చెప్పడం జరిగింది.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోర్టులలో ట్రయల్ అయిపోయి కేవలం జడ్జిమెంట్ మాత్రమే డిలివర్ చేయవలసిన కేసులు 17,294 కేసులున్నాయి. ట్రయల్ అయిపోయింది. ఇక కేవలం జడ్జిమెంట్ మాత్రమే ఇవ్వాలి. జడ్జిమెంట్ ఇవ్వకపోతే జడ్జిమీద అనుమానం వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోర్టులలో జడ్జితీర్పు కోసం వేచి ఉన్న కేసులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

(శ్రీమతి కె. ప్రతిభా భారతిచే అంతరాయం)

చట్టానికి ఎవరూ అతీతులు కారు. ఒక జడ్జి తానూ, తన భార్యా డబ్బు తీసుకుంటూ అరెస్టు అయి, జైలుకి వెళ్లారు.తప్పని అనలేము. రాజకీయ నాయకులకుక్కాని, జడ్జీలకుకాని ఇది వర్తిస్తుంది. ఎవరూ చట్టానికి అతీతులు కాదు.

జుడీషియరీ మాద అనుమానం రావడానికి ఆస్కారం వుంది. అనుమానం రాకుండా వెంటనే డిస్పోజ్ చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వపరంగా సగం కేసులు పెండింగులో ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో 1987 నుంచి 18,500 కేసులు పెండింగులో ఉన్నాయి. ఛైర్మన్ అపాయింట్‌మెంట్, మెంబర్స్ అపాయింట్‌మెంట్ - అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో కూడా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చినప్పటికి ప్రభుత్వం వాటిని అమలు చేయని సందర్భాలున్నాయి. మీరు వెంటనే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను తీసివేయండి. ఎందుకంటే, వాటి తీర్పు మీరు ఎన్నో సందర్భాలలో అమలు చేయడం లేదు కాబట్టి, లేక ట్రిబ్యునల్ సమర్థవంతంగా పనిచేయాలనే ఆలోచన ఉంటే, పెండింగ్ కేసులను వెంటనే పరిష్కారమయ్యే పద్ధతిని ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

అక్టోబరు ఫస్ట్ నుంచి ' ఆపరేషన్ అరియర్స్ హరావో' అనే కార్యక్రం తీసుకుంటామని కేంద్ర న్యాయశాఖ సహాయమంత్రిగారు చెప్పడం జరిగింది. గరీభీ హఠావో మాదిరిగా కాకుండా, ఆపరేషన్ అరియర్స్ హఠావో అనే కార్యక్రమం క్రింద వివిధ కోర్టులలో ఉన్న కేసులను వెంటనే డిస్పోజ్ ఆఫ్ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. అక్టోబరు ఫస్ట్ రానే వస్తుంది. హైకోర్టు జడ్జీలు కాని, జిల్లా జడ్జీలు కాని, అందుకు అనుగుణంగా ఏ విధంగా ఎరియర్స్ పూర్తి చేస్తున్నారనే ఆలోచన లేదు. కాబట్టి ప్రభుత్వ పరంగా మన చీఫ్ జస్టిస్‌గారితో ముఖ్యమంత్రిగారు కాని, మీరు కాని మాట్లాడి, వారు జడ్జీలు, వీరు మా లెజిస్లేచర్ వారు అనే పద్ధతి కాకుండా, ఈ ప్రాతిపదిక మీద ఆంధ్ర రాష్ట్రంలో డిస్పోజ్ కాని కేసులను ఏ విధంగా డిస్పోజ్ చేయాలని వెంటనే

ఆలోచించవలసిన అవసరం ఉంది.

పోలీసు వ్యవస్థకు సంబంధించి చెప్పవలసి వస్తే, వారందరూ కూడా ఫ్రస్‌ట్రేటెడ్ మూడ్'లో ఉన్నారు. ప్రమోషన్లకు సంబంధించి మీ దృష్టికి తీసుకువస్తే మీరు పరిశీలిస్తామని అన్నారు. ప్రమోషను ఇవ్వాలని క్రింది స్థాయిలో మీరు నియమించిన... పోలీసు డిపార్టుమెంటు సీక్రెట్ మెయిన్‌టెయిన్ చెయ్యాలి, కాదని అనడంలేదు... బహిరంగంగా జి. ఓ.లో ఇచ్చారు. అందుల ఒక ఎం. ఎల్ ఎ పేరు ఇచ్చారు. వారి మీద చర్యలు తీసుకుంటామని అన్నారు. చాలా సంతోషం. ఎవరికి ప్రమోషన్లు రావాలో వారికి రావడంలేదు. బంధుత్వాలు ఉన్నవారికి, పైరవీలు చేసుకునేవారికి వస్తున్నాయనే అనుమానం ఉంది. పోలీసు వ్యవస్థలో అటువంటి అనుమానం ఉంటే, వారు ఎవరిమాట వినరు. బహిరంగ సభలో నేను మాజీమంత్రిని అని హెచ్చరించినా ఎవరూ మాట్లాడడంలేదు. హోంమంత్రిగారు సరియైన కార్యక్రమాలు నిర్వహించాలన్నా, శాంతిభద్రతలు పరిరక్షణ చేయాలన్నా, పోలీసు వారి సహాయంలేని పరిస్థితి వస్తుంది.

గతంలో శాసనసభలో చర్చించాము. ఎస్.పి.పోస్టుకాని, వివిధ పోస్టులకు ఇచ్చే ప్రమోషన్లలో రిట్రాస్పెక్టివ్‌గా ఆర్డర్లు ఇచ్చి, కొన్ని లక్షల రూపాయలు పోలీసులు కాజేశారని రాష్ట్ర శాసనసభలో సుదీర్ఘంగా చర్చించాము. రాష్ట్రంలో ఉన్న పోలీసు వ్యవస్థలో, మన అసెంబ్లీలో డ్యూటా చేసే కానిస్టేబుల్స్ కాని, లేక వేరే చోట డ్యూటీ చేసే కానిస్టేబుల్స్‌కు కాని అలవెన్సులు ఇవ్వడం లేదు. మేము సైకిల్ మీద వచ్చినా, హైదరాబాదు సిటీలో కాని, జిల్లాల వ్యాప్తంగా కాని, తమకు అలవెన్సులు కాని, రిజర్వు పోలీసులుకాని, వారు కొన్ని నెలలకు నెలలు బయటనే డ్యూటీ మీద ఉంటున్నారు. ఇది గతంలో కూడా చెప్పడం జరిగింది. వారు డ్యూటీ మీద బయటకు వెళ్ళిన తరువాత, కొడుకు పుడితే, వారు తిరిగివచ్చిన తరువాత డాడీ అని కాకుండా అంకుల్ అని సంభోధించే పరిస్థితి ఉంది. నెలల తరబడి ఇల్లు విడిచి తిరుగుతున్నా కాని అలవెన్సు ఇవ్వడంలేదు.

పోలీసు డిపార్టుమెంటు వివర్శలకు అతీతం కాదు. ఎన్నోసార్లు విమర్శిస్తున్నాము. దీనిని పటిష్ఠం చేయాలంటే, హైలెవల్ కమిటీని కానిస్టిట్యూట్ చేయండి. కాన్‌స్టిట్యూట్ చేసి, ఈ డిఫెక్ట్స్‌ను ఏ విధంగా రూపుమాపాలి, దీనిని ఏ విధంగా సమర్థవంతంగా చేయాలి-అనే దానిని ఆలోచించండి. మీరు ప్రమోషన్లు ఇచ్చారు. వివిధ విభాగాలు మీ దగ్గర ఉన్నాయి. సమర్థవంతంగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి కొన్ని విభాగాలున్నాయి. వీరందరిలో అసంతృప్తి మీ డిపార్టుమెంటు మీద ఉంది. హైలెవల్ కమిటీని వేసి వీటన్నిటిని విచారణ చేయండి. అంతవరకూ ఆంధ్రరాష్ట్రంలో ఎవరికీ ప్రమోషన్లు ఇవ్వవద్దని మనవి చేస్తున్నాను.

(బెల్)

పంచాయతీరాజ్‌కు సంబంధించి ఎన్నో సందర్భాలలో మంత్రిగారికి చెబుతున్నాను. మంత్రిగారు వినీ విననట్లు ఉంటున్నారు. మొత్తం భారతదేశంలోనే పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడిన రాష్ట్రాలలో మొదటిది రాజస్థాన్ కాగా రెండవది ఆంధ్రప్రదేశ్. దాని ద్వారా ఎన్నికలు జరుపుకున్నాము. షెడ్యూల్డు ఏరియాలలో ఎన్నికలు జరపలేదు. దానిమీద వివరణ ఇస్తున్నామని అన్నారు.

కొన్ని ప్రాంతాలను షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతుల వారికి కేటాయించారు. అక్కడ ఉపసర్పంచ్ ఎన్నిక కాని గ్రామాలు ఎన్ని ఉన్నాయి. వాటిని ఆలోచించమని మనవి చేస్తున్నాను. పంచాయతీరాజ్ వ్యవస్థలో 29 సబ్జెక్టులున్నాయి.

ము ముఖ్యమంత్రిగారు పరిపాలన కేంద్రీకరణ అంటున్నారు. కాని మన వికేంద్రీకరణ ప్రాతిపదిక మీద చట్టాలను చేసి ఎన్నికలు జరిపాము. పంచాయతీరాజ్, మునిసిపాలిటీస్ మిగతా మంత్రులు, ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్ర పరిపాలన కేంద్రీకృతం చేస్తున్నారు కాబట్టి మేము ఎందుకు కేంద్రీకరణ చేసుకోవద్దని మిగతావారు శాఖలను సమర్థవంతంగా నడపలేకపోతున్నారు. మునిసిపాలిటీస్‌కి సంబంధించి 15 సబ్జెక్ట్స్ మున్సిపాలిటీస్‌కి ట్రాన్స్‌ఫర్ చేస్తే అసలు శాంతిభద్రతల సమస్య ఉండదు. పీపుల్‌వార్ మీద బ్యాన్ ఎత్తివేయవచ్చు. పోలీస్ స్టేషన్స్ ఎత్తివేసే పరిస్థితులు కనపడవచ్చు. ఒకవైపు వికేంద్రీకరణ అంటూ మరోవైపు కేంద్రీకృతంగా అన్ని అధికారాలు తీసుకుంటున్నారు. గ్రామ సర్పంచ్‌కి సంబంధించి ఏ అధికారాలు ఇవ్వలేదు. జాయింట్ అకౌంట్ గురించి వారు ఉద్యమం చేస్తే చెక్ పవర్ ఇస్తామన్నారు. తరువాత అనుమతి ఇచ్చారు. కొన్ని యం.పి.టి.సి. జడ్‌పిటిసి మెంబర్లకి సరయిన అధికారాలు లేవు. అసెంబ్లీ నడిచేటప్పుడు 'ఛలో అసెంబ్లీ' అంటూ వారంతా ఇక్కడకు వచ్చారు. ఆ విషయం అందరికి తెలుసు. ఉన్న అధికారాలు ఏ మేరకు ఉన్నాయి, ఎవరికి ఉన్నాయి ఇవన్నీ చూడాలి. సర్పంచ్‌కి గౌరవ వేతనం రూపాయో, నయాపైసో ఏదో ఒకటి ఇవ్వమనండి. కొత్త పంచాయతీరాజ్ చట్టం వచ్చిన తరువాత గౌరవప్రదంగా సర్పంచ్ ఉండాలంటే గౌరవ వేతనం ఫిక్స్ చేయవలసిన అవసరం ఉంది. అధికారాలన్నీ ట్రాన్స్‌ఫర్ చేయాలి. ఫైనాన్స్ కమీషన్ ఇంతవరకూ నివేదిక సమర్పించలేదు. సమర్పిస్తే శాసనసభ ముందు పెట్టమనండి. ఎన్నికలు జరిపి ఎన్నో రోజులు అయింది. అయినప్పటికి మన ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎంత డబ్బు వస్తుందనే నివేదిక రూపొందించే పరిస్థితి లేదు. రూపొందించడానికి ప్రభుత్వం సహకరించకపోతే కేంద్రం నుండి వచ్చే డబ్బులు రావు. డార్క్ ఏరియాస్ గురించి చెప్పదలచాను. డార్క్ ఏరియాస్ డిక్లేర్ అయినాయి. అసలు డార్క్ ఏరియాస్ అంటే ఏమిటని మంత్రులు విలేఖరులని ప్రశ్నించిన సంగతి రాష్ట్ర

శాసనసభలో చర్చకు వచ్చింది. వారి పేర్లు నేను చెప్పను దాని తరువాత కమిటీ వేశారు.

సంబంధిత అధికారులు డార్క్ ఏరియాస్ గురించి ఎన్నో విషయాలు చెప్పారు. డార్క్ ఏరియాస్‌గా డిక్లేర్ అయిన గ్రామాలలో ఎస్.సి, ఎస్.టి.లు పెట్టుకున్న ధరఖాస్తులు డి. ఆర్.డి. ఏ. వారు మంజూరు చేశారు. ఎటక్ట్రికల్ పంపుసెట్లు, బావులు త్రవ్వడం మొదలయిన వాటికి వారు సిద్ధంగా ఉన్నారు. ఈనాడు డార్క్ ఏరియాస్ కోసం బ్యాంకులు వారికి అబ్జెక్షన్ చెబుతున్నారు. నాబార్డ్‌ని సంప్రదించి ఈ డార్క్ ఏరియాస్‌లో హరిజనులు, గిరిజనులకు డి ఆర్ డి ఏల ద్వారా వచ్చిన పథకాలను మంజూరు చేయడానికిగాను సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి. బ్యాంకర్స్ మన చేతుల్లో లేరు. మారుమూల ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితి లేదు. క్రెడిట్ డిపాజిట్ రేషియో గురించి అడగదలచాను. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్యాంకులలో కోట్లాది రూపాయలు డిపాజిట్ చేస్తున్నారు. పేద రైతాంగం డిపాజిట్ చేస్తే తోటి కూలీలకు ఆ బ్యాంకులలో అంటే హరిజన, గిరిజనులకు లోన్ ఇవ్వడం లేదు. ఆ నిష్పత్తి మెయిన్‌టైన్ చేయడం లేదు. అలా మెయిన్‌టైన్ చేయకపోతే మనము ఒక లెజిస్లేషన్ చేద్దము. అది ఉండేది లేనిది వేరే విషయం. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే రెండురోజులలో తెలుస్తుంది. ఏ మేరకు డిపాజిట్స్ బ్యాంకులలో ఎలా ఉన్నాయనేది, ఈ రేషియో ఏ విధంగా మెయిన్‌టైన్ చేస్తున్నారనేది తెలుస్తుంది. బ్యాంకర్స్‌ని పిలిచి మాట్లాడే పరిస్థితి లేదు. ఈనాడు కోట్లాది రూపాయలు బ్యాంకుల్లో వేయడం, స్కాములు మొదలయినవన్నీ జరుగుతున్నాయి. ఇతర దేశాలు లక్షల లక్షలు దోచుకు పోయే పరిస్థితి ఉంది. సరళీకృత విధానాల ద్వారా లక్షల కోట్లాది రూపాయలు ఈనాడు భారతదేశంలో ముఖ్యంగా మన ఆంధ్రదేశంలో పోయిన సందర్భాలు ఉన్నాయి కాబట్టి జిల్లాల వారీగా తెలుసుకుని ఈ క్రెడిట్ డిపాజిట్ రేషియోని మెయిన్‌టైన్ చేసే అవకాశం కలుగుతుందని తెలుపుతూ నాకు ఇచ్చిన సమయానికిగాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI ASSADUDDIN OWAISI:- Speaker Sir, the Government has announced a Master Plan for the all round development of Hyderabad City especially the Old City, but so far nothing has been materialised. The city of Hyderabad has become one of the fastest-developing cities in the whole of India. Day by day the urbanisation is growing. Notwithstanding that, no concrete or long term plan has been drwan-up for providing basic amenities to the people of Twin-cities.

The very problem that has been confronted by the twin cities is

environment. The whole garbage that bas been dumping in several parts of twin-cities and its outskirts is causing lot of hardships. Golconda is an area where a lot of gabage is being dumped everyday by using very old methods. As a result the drinking water is getting polluted and causing lot of inconvenience to the people. Sometimes when the entire garbage is put to fire, the whole Golconda area is covered by dark clouds with black smoke causing environmental problems. I request the Government to adopt latest methods to convert the garbage into manure so that good ecological balance can be maintained. Though there was a financial and from the Australian Govenment towards maintenance of environment and drainage system, it was not being spent and it was also not mentioned in the recent budget.

Sir, regarding transport, the Government has said that they are allocating a sum of Rs.136 towards construction of 18 flyovers in various parts of Tiwn-cities. Though it is a welcome factor, so far the works have not been taken-up and this is not a permanent solution. Unless and until the State Government initiate steps towards Light Rail System for easy transportation, allocates sufficient required funds for it in the budget and work on it as immediately as possible to complete this project, the problem of transportation will always be there and there is no end for it. Under this project, the Government has sanctioned only a meagre sum of Rs.5.00 lakhs.

Speaker Sir, the Municipal Corporation of Hyderabad is starved of funds. Approximately an amount of Rs.11.00 crores is due to MCH towards rents from the Government buildings. So far this amount has not been paid to MCH. The State Government has also taken away the property tax, compensation tax, octroi tax etc. from the purview of MCH. Regarding motor vehicle tax, the MCH is paying more tax to the Government. Whereas the MCH was paid only a very meagre amount by the Government. This should be stopped with immediate effect.

Sir, of the condion of Osmania Hospital is very very worse. The Hospital is not in a position to buy atleast first- aid medicines. The financial situation of the Hospital is very bad and if this state-of -affairs is

continued even in future, I think the hospital may be forced to be closed. Hence, I request that there should be some sort of co-ordination between Health Department and Municipal Corporation, Hyderabad.

The responsibility of fixing of street-lights has been entrusted to the Municipal Corporation of Hyderabd. In Hyderabad city there are about 75 thousand street lights which are very meagre and to maintain these street lights in the entire city, there are only 10 Assistance Engineers, 1 Executive Engineer, 7 Deputy Engineers. Is it possible to maintain all these streetlights? As a result of lack of man-power, half of the city is under darkness. I request that the Electrictiy Board must take this responsibility to maintain at their own.

Sir, with regard to decentralisation of works, there are six circles in Hyderabad. The irony of situation is that a lot of staff will not work. There are a very few people who can do work. Because of inefficiency, so many problems are unsolved. Earlier, there was a tender Committee, where out of many people, there is only one person who knows about work i.e. the Superintending Engineer. Regarding sanitation works in Hyderabad City, despite the Honble Chief Ministers recent frequent visits to the Old city and its adjoining areas, there is no improvement.

Sir, I heard about ODA which has been continued during this year also. There are about 6000 slums in Hyderabad city and day by day their number is increasing. During the rainy season the situation in these areas is causing a lot of hardships to the people living in these areas. During recent heavy rains, the slum aras are submerged. The condition of roads is very worse. There is not even a metal road; forget about B.T.road. Not only in slum areas, due to recent heavy rains, all the roads in twin-cities have been damaged. I hope the Government would soon concentrate upon all the roads including that of slum are roads. The Government also came-up with concrete proposals to construct apartments to the slum dwellers, but so far no works have been taken-up in this direction.

Speaker Sir, in my constituency, there are about 30,000 people who are living in slum areas. The Hyderabad Metro Water Works has refused

to regularise the tap connections. They have laid certain conditions taht if at all, all these connections are regularised, they have to pay the bills with retrospective effect. Disguested with the attitude of this department, the people are put to lot of problems as some times even for a period of one to two weeks, water is not supplied. The Government has sanctions an amount of Rs.1.20 crores. A.G.O. MS.No.58 dated 5th February, 1985 was also issued. But the officials of Hyderabad Metro Water Works Department have wrongly advised the Minister for Municipal Administration stating that it is not within their powers to regularise the tap connections. I request the Government to come to the rescue of these people and regularise water connections as early as possible. The Government has sanctioned a sum of Rs.50.00 crores to the Quli Qutub Shahi Urban Development Authority as grant-in-aid. Since there are umpteen outstanding bills to be paid by the QQSUDA, this meagre amount is not at all suffficient enough to meet the requirements. Hence I request that this grant-in-aid should be increased immediately.

Sir, as reagards drainage system, in the entire twin-cities especially the Old-city, during rainy season, is very bad, there are over-flows everywhere every time causing inconvenience to the people especially the vehicular traffic. There is no proper drainage system. A proper and concrete drainage system is the need of the hour. As a matter of fact, sufficient man-power is not available with MCH. The Government should look into this aspect and early steps in the right direction should be taken. Recently, the state Government has sanctioned an amount of Rs.24.00 crores to the Minorities Welfare Department. But the Government has failed to devise ways and means or guidelines as to how this money should be utilised and for what purpose. There were so many contradictions in the statement given by the Honble Minister for Municipal Administration with regard to this Minorities Welfare Department. I request the Government to prepare necessary guidelines to spend this amount properly on various development activities and loans to the needy. I would like to take this opportunity in bringing to the direct notice of the Government through you, the plight of minorities. The irony of the situation

is that the Monorities Finance Corporation is not directly giving loans to the minorities, with the result, the minorities are put to lot of problems and hardships and as a result, the money which is put in this corporation is still lying. I also request the Government to look into this matter and see that the loans are directly given to the needy people without any problem. Another aspect whcih I would like to submit is that, recently the state Government has sanctioned a sum of Rs.2.00 crores to the State Wakf Board. But still that money was not utilised. The Government has also given an amount of Rs.5.00 crores to the Wakf Board for the purpose of protecting grave-yards from encroachments and to save the wakf properties situtated in different parts of state. I request that this amount should be utilised properly especially for the purpose of constructing compound walls around the grave-yards and wakf land. Again the Government has sanctioned an amount of Rs.2.00 crores towards construction of Community Centers and Shadi Khanas. But, the minoriteis dont need these shadi Khanas. I request the Government to spend this amount on various other developmental activities which would be beneficial to the people at large, instead of spending this amount on shadikhanas, as there are number of shadi khanas in Hyderabad City. I expect that some concrete plans should be prepared to utilised this amount.

Sir, again, regarding law and order whenever a case is booked and a person is arrested, at the moment the police are demanding bribe or something like that from the arrested person and harassing him. This should be curbed immediately and the concerned police should be suspended for his action.

Moreover, they have to produce him before the Magistrate before 4.30 PM. So that he is sent to jail. These police constables collect money then and there. The court issues them non-bailbale warrants for execution. These police constables go to the persons, collect money and keep the warrants in abeyance. These constables who are there working for court duties have been working there for the last 8 years. They take money from the pople. They should be transferred immediately from the criminal court, Nampally. They know as to how the system works. They make

thousands of rupees every day.

Regarding surity problem, these persons are hand in glove with the police people. False surities are there and there is no check on them. Every Week how many surities are given? There is no check. They are working after 9.30 A.M. The 1968 City Police act deals with indecency. The police just maintain statistic. The same woman is brought there and she pays fine and goes away. Why not the Government take steps to reform them? 498 IPC is a very good section. It has become like A.K.47 in the hands of women who are not actually harassed. The woman files a complaint with the police departmnet and that person is arrested. The Whole family is arrested and the person is suspended from the Government job. In respect of 498 IPC, these constable collect money from them.

Regarding women plice, there is a lot of corruption. There is additional Mahila Court. Dowary Prohibition Act is there. Cases can be disposed off immediately. The S.C and S.T. courts which are formed are not working. They were only inaugurated.

There is a need for bringing one Human Rights Act. Even the Human Rights Commission said that Human Rights Court should be established.

There are grave yeards at Kukatpally and Nehru Nagar and nearly 2.27 acres of Wakf Land has been given. The land is registered and also noted in the gazette. They wanted to take back this land. I have put up those cases in front of Wakf Board. They want to give back this land. The Wakf Board officials wanted to give it to the owner. Wtih these words. I than you for given men this opportunity to speak.

మ.2.50

శ్రీ ఎ.జె.వి.బి.మహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, ఈ రోజు మీరు ప్రవేశపెట్టిన 29 డిమాండ్స్‌కూ నేను పూర్తిగా మద్దతును తెలుపుతున్నాను.

మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని గురించి, వాటి అభివృద్ధి కొరకు పంచాయితీ వ్యవస్థను ప్రవేశపెట్టి, గ్రామ పంచాయతీలను, గ్రామాలను అభివృద్ధి చెందేలా చేసేందుకు కృషిచేసిన నెహ్రూగారి కలలు ప్రతిఫలించే విధంగా నేటి ప్రభుత్వం చక్కటి నిర్ణయాలు తీసుకుని, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేవిధంగా ఈ బడ్జెటును రూపొందించేందుకు అభినందనలు

తెలుపుతూ 2 వేల సంవత్సరం నాటికి ప్రతి గ్రామానికి మంచినీటి పథకాలను కల్పించేందుకుగాను మన ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమాల నిర్ణయానికి ముందుగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గ్రామీణాభివృద్ధిలో భాగంగానే నేడు మన ముఖ్యమంత్రిగారు ప్రజలవద్దకు పాలన, శ్రమదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమం వంటివి చేపట్టారు. వారి చొరవను నేను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి నా హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నాను.

మన రాష్ట్రంలో 90 శాతం ప్రజలు గ్రామాలలో నివశిస్తున్నారు. అక్కడ నివసించే వారు ఎదుర్కొనే యిబ్బందులను అధిగమించేందుకు గాను నేటి ప్రభుత్వం చక్కటి నిర్ణయాలను చేసింది. అందుకు నిర్ణయించబడిన ప్రతి పైసను కూడా గ్రామీణాభివృద్ధికే వినియోగించాలని, అందుకు తగువిధమైన చర్యలను చేపట్టాలని మంత్రివర్యులకు తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

ఈనాడు మంచినీటి సమస్య అతి తీవ్రంగా వుంది, మనకున్న 15 వేల గ్రామాలలోనూ 2 వేల సంవత్సరాలకు మంచినీటిని యిస్తామని అన్నారు, అయితే కొన్ని ప్రాంతాలలో మంచినీటి కోసం 1983లో నేను

ఎం.ఎల్.ఏ.గా ఆనాడు వున్నప్పుడు శంకుస్థాపన చేసిన పథకాలు వున్నాయి. అయితే యింకా అక్కడ నీరు యివ్వని పరిస్థితులు వున్నాయి. కోట్లాది. లక్షలాది రూపాయలు విలువచేసే మెటీరియల్ పడి వున్నా పథకాలు మాత్రం పూర్తి చేయబడని పరిస్థితి వుంది. అందువల్ల పంచాయతీ రాజ్‌లకు ఈ పథకాలను అప్పగించి వెంటనే వాటిని పూర్తిచేసి రక్షిత మంచినీటి పథకాలను పూర్తిచేసే విధంగా తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఇక ఆక్వా కల్చర్ విషయానికి వచ్చినట్లయితే, దీనివల్ల మంచినీటి చెరువులు, బావులు పాడై పోతున్నాయి. అంతా కలుషితం అవుతున్నాయి. మా, మీ నియోజక వర్గాలలో వున్న ఈ పరిస్థితుల గూర్చి తమకు తెలుసు.

అలాగే ఉప్పునీటిని మంచినీరుగా మార్చే పథకాలకు ఈనాడు లక్షలాది రూపాయలు అవసరం అవుతాయి.

ఆక్కడ గ్రామాలు ఒక్కొక్క కిలోమీటరు దూరంలో వుంటాయి, ఈ ఆక్వా కల్చరు ద్వారా మంచినీరు కలుషితం అవుతున్నది. అయితే అక్కడ వున్న ఉప్పునీటిని మంచినీరుగా మార్చేందుకుగాను 5 లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసి వుంటుంది. కనుక తమ ద్వారా మనవి చేసేదేమంటే పైలట్ పథకంగా దీనిని చేపట్టి 5, 6 గ్రామాలకు కలిపి మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఇకపోతే పారిశుధ్యం విషయానికి వస్తే, గ్రామాలలో స్త్రీలు మరుగుదొడ్ల విషయంలో అనేక విధాల యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనుక గ్రామాలలో మరుగుదొడ్లను ఏర్పాటుచేసి, పారిశుధ్యం కోసం మనిషిని ఏర్పాటుచేసి గ్రామీణ స్త్రీలకు వసతి కల్పించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే గ్రామాలలో కరెంట్‌ను కూడా అన్నిచోట్లకూ వ్యాపించేలా చేయాలని ఈ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించేందుకుగాను పంచాయతీలపై భారం వేయాలని కూడా మనవి చేసుకుంటున్నాను.

అలాగే డి.ఆర్.డి.ఎ. వంటి గ్రామీణ వికాస పథకాలు వారికి అందుబాటులో వున్నట్లుగా చాలామంది గ్రామీణ ప్రజలకు తెలియదు. కనుక ఆ కార్యక్రమాల గూర్చి వారికి తెలిసేలా చేసి, ఆయా ప్రాంతాల ప్రజలలో మార్పును తీసుకుని రావలసిందిగా అందుకు తగు చర్యలను తీసుకునేందుకుగాను అధికారులను ఆదేశించి, కార్యక్రమాలు అమలు జరిపేలా చూడవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

ఇకపోతే బ్యాంకుల నుండి రైతులకు రుణాలు యివ్వడంలో కూడా డైరెక్టుగా రైతులకు లోన్స్ అందేలా తగు చర్యలను తీసుకోవలసి వుందని కూడా మనవి చేస్తున్నాను.

ఎండోమెంట్స్ విషయానికి వచ్చినట్లయితే దేవస్థానాలకు ఎకరాల చొప్పున భూమి వున్నప్పటికీ, దేవుడి నైవేద్యం పెట్టేందుకు కూడా లేనివిధంగా అక్కడి పూజారుల పరిస్థితులు నేడు వున్నాయి. దేవాదాయ భూముల నుండి

40, 50 బస్తాల ధాన్యం పండుతున్నా, గుడికి నైవేద్యం నిమిత్తం ఒక బస్తా, అరబస్తా కూడా యివ్వబడడం లేదు. కనుక ఈ పరిస్థితులను కూడా గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అలాగే ఇళ్ల స్థలాల విషయానికి వచ్చినపుడు పూజారులు నివసించే భూములను కూడా ఎండోమెంట్స్ వారు తీసుకుంటున్నారు. వారికి ఎటువంటి వసతి సౌకర్యాలూ లేవు.

మ.3.00

అటువంటివి పూజారుల పేరుతో కల్పించే విధంగా కృషిచేయాలి. ఇదివరలో ఎస్.సి. గ్రామాలలో దేవస్థానాలు నిర్మించడానికి 5 వేలు కడితే 25 వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చేది. గత రెండు మూడు సంవత్సరాల నుండి అటువంటి గ్రాంటు రాని పరిస్థితి కనిపిస్తోంది. దళితుల గ్రామాలలో దేవస్థానం ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ విషయానికి వస్తే మనం చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసే విలేఖరులు చాలాచోట ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఎక్రడేషన్ కార్డు ఇష్యూచేస్తే ప్రయాణాలు చేయడానికి, ఫలానా అని చెప్పడానికి అవకాశం ఉంది. చాలామంది పేదవారు విలేఖరులుగా పనిచేస్తున్న పరిస్థితి ఉంది. వారికి ఇండ్ల స్థలాలు కూడా కేటాయించాలని కోరుతున్నాను. చాలామంది విలేఖరులు ఇండ్ల స్థలాలు కోరుతున్నారు. వారికి హాస్పిటల్ సౌకర్యం కల్పించాలనేది కూడా వారి డిమాండ్స్‌లో ఒకటి. దీనిని తప్పనిసరిగా పరిశీలించి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.రంగారావు (ఏలూరు):- అధ్యక్షా, ఈ రోజు మంత్రివర్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను నేను బలపరుస్తూ ఎక్కువ టైం తీసుకోను. ముఖ్యంగా సోదరుడు బుచ్చి మహేశ్వరరావుగారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ గ్రామసీమలను స్వర్గసీమలుగా చేయాలి అని కలలు కన్నారు. మా దురదృష్టం. పట్టణవాసులు స్వర్గసీమలో వుండాలని గాంధీ మహాత్ముడు కలలు కనకపోవడం వలన పట్టణ సీమల గురించి పట్టించుకునే ప్రభుత్వం ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యమంత్రిగారు సహకరించకపోతే మంత్రిగారు ఒకరూ ఏమీ చేయలేరు. పల్లెలకు ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నారు. మంత్రిగారి ద్వారా కోరేది పట్టణాలను గుర్తించండి. పట్టణాల పట్ల ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నాయి. అసలు రెండవ తరగతి ప్రజలుగా పట్టణవాసులను చూస్తున్నారు. పట్టణాలలో ఎటువంటి బాధలు పడుతున్నారో చూస్తే తెలుస్తుంది. మంచినీరు, రోడ్లు, ఎలక్ట్రిఫికేషన్, స్త్రీలకు మరుగుదొడ్లు లేని పరిస్థితి. మునిసిపాలిటీలు కష్టాలలో వున్నాయి. పట్టణ మునిసిపాలిటీలల్లో ఏలూరు లాంటి మునిసిపాలిటీకి 70, 80 సంవత్సరాల క్రితం మంచినీటి పైపులు వేస్తే కన్నాలుపడి మురికినీరు వెళ్ళి ఆ మురుగునీరు త్రాగడం వలన, కలుషితమయిన నీరు త్రాగడం వలన వచ్చే వ్యాధులున్న పేషెంట్లు ఏలూరు పట్టణంలో వున్నంతమంది మరెక్కడా లేరు. ఈ పరిస్థితి అనేక పట్టణాలలో ఉంది. రూరల్ ఏరియాలలో డ్రింకింగ్ వాటర్ రోడ్స్ ఎలోకేషన్ చేస్తున్నారు. అదేరకంగా రాష్ట్ర బడ్జెట్ నుండి అర్బన్ ఏరియాలకు డ్రైనేజి, డ్రింకింగ్ వాటర్ వంటి వాటికి ప్రత్యేక నిధులు ఇవ్వకపోతే కొద్ది కాలంలో పట్టణాలలో వుండే ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతారు. ముందుముందు పేషెంట్స్ మరీ ఎక్కువయి పట్టణవాసులకు హాస్పిటల్స్ పెట్టాల్సిన అవసరం వస్తుంది. కాబట్టి నేను సూచన చేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్ ఎలోకేషన్‌లో కొన్ని నిధులు ప్రత్యేకించి అర్బన్ ఏరియాలకు కేటాయించే ఏర్పాటు చేయండి. మౌలికం పట్టణాలలో వున్న డ్రైనేజి స్కీములు, డ్రింకింగ్ వాటర్ స్కీములు

ప్రభుత్వం టేకప్ చేయాలి. లేకపోతే పట్టణాలలో ఉన్న ఉద్యోగస్తులకు ఇచ్చే జీత భత్యాల నుండి ప్రభుత్వం కొంత తీసుకోవాలి. పట్టణాలు అభివృద్ధి అవుతాయి అనే నమ్మకాలు లేవు. కనుక దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. గ్రామాలకు ఎలాట్‌చేసే డ్రింకింగ్ వాటర్, రోడ్స్‌లో కొంత పట్టణాలకు కూడా కేటాయించి న్యాయం చేయాలని, ఈ సూచనను తప్పనిసరిగా మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు దృష్టిలో పెట్టుకొని అర్బన్ డెవలప్‌మెంట్‌కు కృషిచేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ):– అధ్యక్షా మన రాష్ట్రంలో 110 మునిసిపాలిటీలు, 8 కార్పొరేషన్లు వున్నాయి. 30 శాతం జనాభా ఈ పట్టణాలలో, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో నివసించడం జరుగుతోంది. వీటియొక్క పరిస్థితి ఆలోచిస్తే చాలా దుర్భరంగా అనిపిస్తోంది. స్లమ్ ఏరియాల పరిస్థితి చూస్తే అక్కడ పారిశుధ్యం కానీ, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ అసలు లేకపోవడం, ఉన్నవి కూడా పూర్తిగా దెబ్బతిని మురికినీరు రోడ్లమీద ప్రవహించడం అనేక ప్రాంతాలలో చూస్తున్నాము. వీధి దీపాలు వెలగని ప్రాంతాలు ప్రతి పట్టణంలోనూ చాలా పెద్దవిగా కనిపిస్తున్నాయి. దీనివలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు, అంతేకాకుండా పట్టణాలలో ఆటోరిక్షాలు గానీ, రిక్షాలు గానీ వుండడంవలన దానికి కావలసిన రిక్షా స్టాండ్ లేకపోవడం, ఎక్కడ బడితే అక్కడ రోడ్లమీద నిలబెట్టడం వలన ప్రజలకు ఆవరోధం కలుగుతుంది. ఆ కార్మికులు పోలీసు వేధింపులకు, లారీ దెబ్బలకు గురికావడం కూడా జరుగుతోంది. అందులన రిక్షా స్టాండులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. మన బడ్జెట్‌లో కేవలం 8 శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వం 16 శాతం బడ్జెట్‌లో దీనికి కేటాయించారు. వాటికి ఆ ప్రభుత్వం ఎంత ఇంపార్టెన్స్ ఇచ్చిందో మన ప్రభుత్వం కూడా అదేరకంగా బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి అన్నివిధాల అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రయత్నం చేయాల్సిన అవసరం వుంది. నిధుల కొరత చాలా తీవ్రంగా ఉంది. మునిసిపాలిటీలకు వస్తున్న ఆదాయం జీతభత్యాలకు చాలడం లేదు. ప్రతినెల నెలాఖరుకు గానీ, రెండు మూడు నెలలకు గానీ జీతాలు ఇవ్వడం జరుగుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కావలసిన నిధులు మంజూరు చేయవు. మునిసిపాలిటీలలో వస్తున్న ఆదాయం జీత భత్యాలకు సరిపోని పరిస్థితి ఎందుకు వస్తుందనేది ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచించాలి. మన ప్రభుత్వం కొన్ని మార్పులు కొత్తగా తీసుకురావాలని కొంత కృషిచేస్తున్నారు కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని

వు.3-10 మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని, మంత్రిగారిని, మీ ద్వారా కోరుతున్నాను. మన పట్టణాలలో చూసినట్లయితే ప్రధానంగా సినిమా హాల్స్ ఉన్నాయి. వాటి మీద పన్నులు గతములో కంటే తగ్గించారు. ప్రభుత్వం కొన్ని రాయితీలు ఇవ్వడం జరిగింది. అట్లానే లాడ్జింగులు, హోటల్స్, షాపింగ్ కాంప్లెక్స్‌ల మీద పెద్ద పెద్ద బిల్డింగులు ఇలాంటి వాటిమీద టాక్స్‌లు చాలా నామినల్‌గా వసూలు చేయడం జరుగుతోంది. ఎందుకంటే ఈ వసూలు చేసే అధికారులు వారితో లాలూచీపడి వారిమీద ఎంత పన్ను వసూలు చేయాలో ఆ లెక్క ప్రకారంగా అంతా వసూలు చేయకుండా నామమాత్రంగా వసూలు చేసి చేతులు దులుపుకోవడం జరుగుతోంది. మనకు రావలసిన ఆదాయం రాకుండా ఆ రకమైన పరిస్థితి కూడా ఉండడం వల్ల ఆదాయం రావడం లేదు అనేటటువంటిది మనము దృష్టిలోకి తీసుకోవలసిన అవసరం ఉంది, ఎక్కడెక్కడయితే మన మునిసిపాలిటీ సిబ్బంది పరిశ్రమల మీద, లాడ్జింగుల మీద, హోటల్స్ మీద, కాంప్లెక్స్‌లపైన, సినిమా హాల్స్‌పైన వసూలు చేయవలసింది ఖచ్చితముగా చట్టప్రకారంగా వసూలు చేయవలసినది చేసినట్లయితే మునిసిపాలిటీలకు అదనంగా ఆదాయం రావడానికి అవకాశం ఉంది, దానికి కావలసిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. మునిసిపాలిటీలకు కూడా ఆ రకమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. అట్లాగే మునిసిపాలిటీ ఆస్థులు ఉన్నాయి. మున్సిపాలిటీ ఆస్థులకు సంబంధించి ఖాళీ స్థలాలు ఉన్నాయి కొన్ని. ఆ ఖాళీ స్థలాలలో అనేకమంది అనాధరైజ్డ్‌గా షాప్స్ వేసుకొని, డబ్బాలు పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. కాని వారి దగ్గర నుంచి టాక్స్‌లు మాత్రం వసూలు చేయడం లేదు....

శ్రీ జి.ముచ్చయ్య చౌదరి:- సభలో కోరం లేదు.

(అంతరాయం)

శ్రీ జె.రంగారెడ్డి:- షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏవయితే ఉన్నాయో వాటిమీద కూడా సరిగా రెంట్స్ వసూలు చేయడం లేదు. దానివల్ల కూడా ఆదాయం రాకుండా పోవడం అనేది జరుగుతూ ఉంది. తరువాత మన మున్సిపాలిటీలు మాస్టర్ ప్లాన్ ఒకటి తయారుచేస్తాయి. ఆ మాస్టర్ ప్లాన్ కేవలం మేప్‌ల మీద, పేపర్ల మీద తప్పితే వాస్తవంగా, ప్రాక్టికల్‌గా ఈ మాస్టర్ ప్లాన్ ఆచరణలో అమలుకావడం లేదని అనేక మున్సిపాలిటీస్ మాస్టర్ ప్లాన్ ప్రకారం పర్మిషన్ ఇవ్వడం లేదు. లే అవుట్స్ పర్మిషన్ లేకుండానే అనాధరైజ్డ్‌గా ఇష్టం వచ్చినట్లుగా ఇళ్ళు కడుతున్నారు, పరిశ్రమలు కడుతున్నారు. అనేక కాంప్లెక్స్‌లు కడుతున్నారు. అనాధరైజ్డ్‌గా ఈవిధంగా జరుగుతున్నాయి. ఈ మాస్టర్ ప్లాన్‌లు

ఎటుపోయాయి. చట్టాలు ఏమయిపోయాయి. మున్సిపల్ కమిషనర్స్, అధికారులు ఏమి చేస్తున్నారు, ప్రభుత్వం ఏమి చేస్తోంది అటువంటిది మనము ఈ వేళ ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకుని ఎక్కడెక్కడయితే ఏపీ టౌన్స్ అయితే మాస్టర్ ప్లాన్ ప్రకారంగా ఆ మునిసిపాలిటీలు ఉన్నాయా అని చూడవలసిన అవసరం ఉంది. లే అవుట్ పర్మిషన్ లేకుండా కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి, వాటిని కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. లే అవుట్ పర్మిషన్ లేకుండానే అనేకమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టం వచ్చినట్లుగా ప్లాట్స్‌చేసి కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. అధికారులకు తెలియకనే ఇది జరుగుతోందా? అధికారులతోటి వారు లాలూచీపడి, వారు అలాంటి సంబంధాలు పెట్టుకొని ఆ రకమైన అవకాశాలు తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. కాని ఇంకొకటి కాదు. అందుకనే దానిని చూడవలసిన అవసరం ఉంది, లే అవుట్ పర్మిషన్ లేకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారంగా కన్‌స్ట్రక్షన్స్ జరిగినట్లయితే టౌన్స్ నీట్‌గా చక్కగా వుండడానికి అవకాశం లేదు. ఎక్కడెక్కడయితే అవకతవకలు జరుగుతున్నాయో వాటిని కంట్రోలు చేయవలసిన అవసరం వుందని నేను మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ స్లమ్ ఏరియాస్ ఏవయితే వున్నాయో అక్కడ ఒక రకమైన బెడద కాదు. దోమల బెడద, పందుల బెడద, కుక్కల బెడద, కోమల బెడద ఒకరకమైన బెడద కాదు. దీనివల్ల పేదప్రజలు, కార్మికులు అనే జబ్బులకు గురి కావడం జరుగుతోంది. మెదడు వాపు జబ్బులు వచ్చినా స్లమ్ ఏరియాలోనే వస్తాయి. అతిసార వ్యాధి వచ్చినా ఆ ఏరియాస్‌లో వారికే రావడం జరుగుతోంది. ఈ వ్యాధులను నివారించాలి అంటే ఈ పందుల బెడద, కుక్కల బెడద, దోమల బెడద ఇలాంటివి అన్నీ కూడా నివారించవలసిన అవసరం ఉంది. వాటిని నివారించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అట్లానే కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఇతర అధికారులు రారు. ఈ వేళ మండల సమావేశం జరిగినా జిల్లా పరిషత్తు సమావేశం జరిగినా సంబంధించిన అధికారులు వచ్చి కూర్చుంటారు కాని మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు వేరే డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించినటువంటి అధికారులు మాత్రం రావడం లేదు. దానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్స్ నుంచి ఇతర అధికారులు కూడా ఆ సమావేశానికి హాజరు అయ్యేటట్లు చూడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆలోచించాలని చెప్పి కోరుతున్నాను. వర్క్స్ జరుగుతున్నాయి. రోడ్లు నిర్మాణం, తరువాత డ్రెయినేజ్ నిర్మాణం, వాటర్ సప్లయి నిర్మాణం ఇవన్నీ జరుగుతున్నాయి, దానిలో రు.40 లక్షల పనులు అయితే అందులో రు.10 లక్షల పని జరగడం లేదు. అలాగే రు.10

లక్షల వర్క్స్ శాంక్షన్ అయితే అందులో రు.5 లక్షల వర్క్స్ కూడా జరగడం లేదు. వారికి పెర్సంటేజ్‌లు ఇచ్చుకుంటూ ఆ రకంగా వర్క్స్ చేయడం జరుగుతోంది. దానివల్ల మనము ఎంత డబ్బు కేటాయించినా కూడా అది జరగకుండా ఫలితం లేని పరిస్థితి ఏర్పడుతూ ఉంది. అంతేకాకుండా ఈ వేళ రాష్ట్రం మొత్తంలో ఉన్న మున్సిపల్ కార్మికులు లక్ష మంది 25 సమస్యలతో రిప్రజెంటేషన్ ప్రభుత్వానికి ఇచ్చారు. మంత్రిగారికి ఇచ్చారు. ఆ 25 సమస్యలు చాలా ప్రాథమికమైనటువంటి సమస్యలు తప్ప ఇంకొకటి కాదు. వారు ఈ నెల 11వ తేదీన స్ట్రయిక్ నోటీసు ఇవ్వడం జరిగింది. వచ్చేనెల 11వ తేదీలోగా వారి సమస్యలను పరిష్కరించకపోతే స్ట్రయిక్‌లో పోతామని చెప్పి వారు అల్టిమేటమ్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు వెంటనే జోక్యం చేసుకొని వారితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్ (అసిఫ్‌నగర్):– ఈ రోజు మనము ఎన్నో డిమాండ్స్ మీద చర్చించుకోవడం జరుగుతోంది. కాని ముఖ్యంగా హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్ పైన తమ ద్వారా ఈ సభ ముందు నా సూచనలు పెట్టడానికి ప్రయత్నం చేస్తాను. ఈ హైదరాబాద్ ప్రాంతాన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని, మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి పరచాలనే ఉద్దేశముతో మీరు పెట్టినటువంటి బడ్జెట్ ఎలకేషన్ ఒకసారి చూసినట్లయితే 1992-93లో కాంగ్రెస్ పార్టీ అధికారములో ఉన్నప్పుడు సుమారు రు.85 కోట్లు దీనికి కేటాయించడం జరిగింది. మళ్లీ ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 1995-96 లో దానిని రు.85 కోట్ల నుంచి రు.49 కోట్లకు దించడం జరిగింది. ఈరకంగా డబ్బు కేటాయించినవి కేటాయించకుండా దినదినానికి కాస్ట్ పెరుగుతున్న సందర్భములో మీరు రు.85 కోట్ల నుంచి దానిని రు.49 కోట్లకు దించడం జరిగింది. ఇప్పుడు లేటెస్ట్‌గా ప్రపోజ్ చేయడం రు.76.57 కోట్లు కొత్తదానిలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ హైదరాబాద్ సిటీలో సుమారు 667 స్లమ్స్ ఉన్నాయి. అందులో నోటిఫైడ్ స్లమ్స్. ఎలాంటి ఫెసిలిటీస్ లేకుండా బేసిక్ ఫెసిలిటీస్ లేకుండా ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. వాటిమీద ఇంతవరకు నిర్దిష్టమైన చర్య తీసుకోకపోవడం వల్ల ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ హైదరాబాద్ సిటీకి డ్రింకింగ్ వాటర్ గురించి గతములో ఉన్నటువంటి మున్సిపల్ శాఖామాత్యులు నాలుగు సంవత్సరాలలో హైదరాబాద్ సిటీకి మంచినీరు సరఫరా చేసే కార్యక్రమం తీసుకుంటాము, చేయకపోతే మా చెవి పట్టుకోండని చెప్పి అప్పుడు ఉన్నటువంటి మంత్రిగారు చెప్పడం జరిగింది. మరి ఈనాడు మీరు ఇందులో

డబ్బు కేటాయించినది మీరు చూస్తే 1993లో రు.35.81 కోట్లు కేటాయిస్తే ఈ ఇయర్‌లో రు.33,13 కోట్లు అయితే ఏరకంగా మంచినీటిని కృష్ణా నది నుంచి హైదరాబాద్ సిటీకి తీసుకురావాలని ఎన్నోరకాల ప్రయత్నాలు చేస్తున్న సందర్భములో దీనిలో దినదినం ఏదో గేప్ కలగడం వల్ల ఈ మంచినీటికి ఇంకా ప్రజలు నోచుకొనే పరిస్థితి లేదని చెపుతున్నారు. రు.33.3 కోట్లు ఈ సంవత్సరం కేటాయించినా మళ్ళీ రాబోయే రోజుకి రు.32,00 కోట్లకి దించడం జరిగింది. మరి రోడ్ల పరిస్థితి చూసినట్లయితే ముఖ్యమంత్రిగారు నాలుగైదు సార్లు హైదరాబాద్ పరిసర ప్రాంతాలు చుట్టుముట్టి తిరిగారు. ముఖ్యమంత్రిగారు చుట్టుముట్టి వచ్చిన తరువాత కూడా రోడ్ల పరిస్థితి అస్తవ్యస్థంగా ఉంది. ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు చేపట్టిన ప్రజల వద్దకు పాలన కార్యక్రమం క్రింద అయినా హైదరాబాద్ సిటీలోని రోడ్లను, డ్రైనేజ్ వ్యవస్థను....

వు.3.20

మిస్టర్ స్పీకర్:- ఐయామ్ వెరీ పర్టిక్యులర్ ఎబౌట్ టైం....

శ్రీ డి.నాగేందర్:- హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీ భారతదేశంలోనే ఐదవ సిటీగా గుర్తింపు పొందింది. హిస్టారికల్ సిటీలలో ఢిల్లీ తరువాత స్థానం హైదరాబాదుదే. హైదరాబాద్‌ను మెగాసిటీ అంటున్నారు కాని ప్రజలకు సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. వీకర్ సెక్షన్స్ కాలనీల విషయం తీసుకుంటే లాస్ట్ ఇయర్ 1677 ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టారు. కని వాటిలో కంప్లీట్ అయినవి 274 మాత్రమే. వాటిలో కూడా ఎలాంటి ఫెసిలిటీస్ లేక ఆక్యుపై చేసుకోలేని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి కొద్ది రోజులలో అవి కూలిపోయే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇక హుడా విషయానికి వస్తే ఉన్న ఆస్థుల్ని అమ్ముకొనే వ్యాపార సంస్థగా అది తయారైంది తప్ప వేరే కార్యక్రమం లేకుండా పోయింది. దానితో వచ్చే ఆదాయంతో హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించే ఉద్దేశంతో 15 ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జెస్‌ను నిర్మిస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. హుడాకు వచ్చిన సుమారు 25 కోట్ల ఆదాయాన్ని హైదరాబాద్ మునిసివల్ కార్పొరేషన్‌లో వివిధ పనులకు ఉపయోగిస్తామన్నారు కాని అందులోంచి 17 కోట్ల రూపాయల్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ఏవిధంగా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నాను. అలాగే గ్రీన్ బెల్ట్ కొరకు, అంటే సిటీలో చెట్లు పెంచే కార్యక్రమాల కొరకు నెదర్లాండ్స్ ప్రభుత్వం వారు సుమారు 7 కోట్ల 51 లక్షల రపాయలు ఇస్తే కాలుష్య

నివారణ కొరకు ఇంతవరకూ ఎలాంటి కార్యక్రమాలను చేపట్టలేదన్న విషయం తమ దృష్టికి తెస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.వి.శ్రీనాధ్‌రెడ్డి (పీలేరు):- అధ్యక్షా, పంచాయతీ రాజ్ వ్యవస్థకు సంబంధించి పంచాయతీ రాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్స్ సందర్భంగా కొన్ని సూచనలు ఇచ్చేందుకు నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈనాడు దేశ సత్వర, సమగ్ర అభివృద్ధికి మొదట గ్రామాలు అభివృద్ధి కావాలన్న విషయాన్ని మనం గుర్తించి అందుకు స్థానిక సంస్థలను మనం ఏర్పాటు చేసుకొన్నాం. మన రాష్ట్రంలో మండలాలను ఏర్పాటు చేసుకొన్నప్పటికీ మండల స్థాయిలో మనం కావలసిన వసతులను ఏర్పాటు చేయలేకపోతున్నాం. మనం నిరంతరం వీటిపై ఎక్స్‌పర్‌మెంట్స్ చేస్తూ కొంత స్థబ్దత ఏర్పడిన సంగతి మీకు తెలుసు. ఇదివరకు అన్ని డిపార్ట్‌మెంట్స్‌పై మంచి కంట్రోలు వుండేది. కాని ఈనాడు మండల స్థాయిలో వున్నటువంటి చాలా డిపార్ట్‌మెంట్లపై కంట్రోలు లేకుండా, అలాగే గ్రామాలలో వి.డి.ఓ,లు, అలాగే మండల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు మండలాలలో జరిగే కార్యక్రమాలకు సంబంధించి ఎకౌంట్‌బిలిటీ వుండేట్లు చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఇతర డిపార్ట్‌మెంట్స్ ఎకౌంట్‌బిలిటీ వుండి మండల స్థాయిలో స్థానిక స్వపరిపాలానలో వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా మనం దోహదపడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గ్రామ స్థాయిలోకూడా ప్రతి విషయానికి ప్రభుత్వంపై ఆధారపడి తగిన ఆదాయం లేక ఈనాడు గ్రామాల అభివృద్ధి కుంటుపడడం జరుగుతోంది. కాబట్టి ప్రభుత్వం ఇలాంటి విషయాల గురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు గ్రామ పంచాయతీలకు, స్థానిక సంస్థలకు ఆదాయాన్ని సమకూర్చడానికి పన్నుల రూపంలో వసూలయ్యే డబ్బులో కొంత శాతాన్ని ప్రభుత్వం కేటాయించినప్పటికీ వాళ్లు వాటర్ స్కీమ్స్ మొదలైనవి చేసుకోలేని పరిస్థితులలో తిరిగి ప్రభుత్వంపైనే ఆధారపడి మనం ఆశించిన మార్పులు రాని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలను తీవ్రంగా ఆలోచించి పంచాయతీలకు, స్థానిక సంస్థలకు ఆదాయాన్ని సమకూర్చడానికి ఉపక్రమించాలని మనవి చేస్తున్నాను. ఈరోజున అప్‌ల్యాండ్ ఏరియాలలో మైనర్ ఇరిగేషన్ పంచయాతీ రాజ్ కంట్రోల్‌లో ఉంది. మనం మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్ గురించే మాట్లాడుతున్నాం తప్ప మైనర్ ఇరిగేషన్ గురించి మరిచిపోయిన పరిస్థితి ఉంది. కాబట్టి మైనర్ ఇరిగేషన్ గురించి గ్రామ సీమలలో శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని మనవి

చేస్తున్నాను. ఆవ్‌ల్యాండ్ ఏరియాలలోని గ్రామాలలో త్రాగునీటికొరకు 3, 4 వందల బోర్స్ వేశారు కాని త్రాగునీరు దొరకని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి మైనర్ ఇరిగేషన్‌పై, డ్రింకింగ్ వాటర్‌పై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అలాగ పర్కొలేషన్ ట్యాంకులను ఏర్పాటుచేసి గ్రౌండ్ వాటర్‌ను పెంపొందిచవలసిన అవసరం కూడా వుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు 100 ఎకరాల లోపు సాగయ్యే నీటి వనరులు పంచయాతీ రాజ్ ఆధీనంలో వున్నాయి. వాటిని ప్రభుత్వమే నిర్వహించి రైతులకు సాగునీరు, త్రాగునీరు తదితర వసతులను కల్పించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని మీద్వారా మనవి చేస్తున్నాను. అలాగే ఈనాడు ప్రభుత్వం వాటర్ స్కీమ్స్ శాంక్షన్ చేస్తున్నప్పటికీ వాటర్ సప్లయి కొరకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడానికి 20, 30 వేల రూపాయలు కడితే తప్ప కరెంట్ కనెక్షన్ ఇచ్చే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. అందువల్ల డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్‌కు డబ్బు కట్టకుండా మినహాయింపు ఇచ్చి ఎలక్ట్రిసిటి సప్లయిచేసేట్టు చూడాలని మనవి చేస్తున్నాను. అట్లాగే ఈరోజున గ్రామాలలో డి.పి.ఎ.పి ప్రోగ్రామ్స్, అట్లాగే పాడుపులక్ష్మి వంటి స్కీమ్స్‌ను చేపట్టాం. అలాగే డాక్రా గ్రూప్స్ వంటివి వున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి- వివిధ కార్యక్రమాలలో అధికారులకు ఎకౌంటబిలిటీ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈనాడు గ్రామాలలోని రోడ్ల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. గత 40 సంవత్సరాలుగా మనం గ్రామాలలో రోడ్లు వేసుకోలేని పరిస్థితి ఉంది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఇలాంటి పనులు చేయడం ఇబ్బందికరంగా ఉంది, కాబట్టి అంచెలంచెలుగా రోడ్లన్నింటినీ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కు అప్పగించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే మండలాలో మండల కార్యాలయాలకు, రెవిన్యూ కార్యాలయాలకు బిల్డింగ్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి మండల హెడ్ క్వార్టర్స్‌లో వివిధ కార్యాలయాల కొరకు కాంప్లెక్స్‌లను నిర్మించేందుకు సత్వరం చర్యలు తీసుకొని అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ వుండేట్టు చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అలాగే శాసనసభ్యులకు మండల్ హెడ్ క్వార్టర్స్‌లో ఒక ఆఫీసును ఏర్పాటు చేసినట్లయితే నియోజకవర్గానికి సంబంధించిన కార్యక్రమాలు చేసుకొనే వీలు వుంటుంది కాబట్టి ఈ విషయం గురించి కూడా ఆలోచన చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాగే జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్ చేయాలంటే, అలాగే క్లియర్ వేకెన్సీ వుండి రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్ కావాలన్నా ప్రభుత్వం వద్దకు రావాలన్న పద్ధతి సరైంది కాదు. వారు కూడా

ప్రజలచే ఎన్నుకోబడినవారే కాబట్టి వారికి ఆ అవకాశం కల్పించాలని, అలాగే మండలాలకు కూడా ఈ అవకాశాన్ని కల్పించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు ఈ డిమాండ్స్ మీద మాట్లాడాలని అనుకుంటే చాలా డిమాండ్స్ ఉన్నాయి కనుక సమయం సరిపోవడం లేదు. కనుక సమయం కేటాయించాలి.

మిస్టర్ స్పీకర్:- 10 మినిట్స్

మ.3.30

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మన రాష్ట్రంలో 110 మునిసిపాలిటీలు, 8 కార్పొరేషన్స్ ఉన్నాయి. ఎలక్షన్స్ నిర్వహించని మునిసిపాలిటీలకు, కార్పొరేషన్స్‌కు ఈ మధ్యనే మంత్రిగారు గడువు ఈ సభలో తీసుకున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వెంటనే ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి 5 సంవత్సరాల నుంచి ఎన్నికలు పెడతారని అనుకుంటున్నప్పటికీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలయినా, వీరయినా పెడతారని ఆశించినా, ఎన్నికలు నిర్వహించడం లేదు. గడువు ఒక సంవత్సరం పాటు తీసుకున్నారంటే ఎన్నికలు ఎప్పుడు పెడతారో అనే అనుమానం వస్తోంది, ఒకవైపున రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ చెబుతున్నారు. 1981 సెన్సెస్ ప్రకరాం చేస్తామని అంటున్నారు. ఈరోజు నేను డిమాండ్ చేస్తున్నాను. కార్పొరేషన్ ఎన్నికలను 1991 సెన్సెస్ ప్రకారముగా జరపాలి. ఆయా డివిజన్స్‌లో గల జనాభా, వోటర్స్ నిష్పత్తిని సరిచేసి, డివిజన్స్ డివైడ్ చేసిన తరువాత ఎన్నికలు జరవడం భావ్యం. కనుక 1991 సెన్సెస్ ప్రకరాం నిర్వహించాలి. మునిసిపాలిటీలలో కూడా ఇదేరకంగా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. జంట నగరాలకు శాశ్వతంగా నీటి సమస్య - డ్రింకింగ్ వాటర్ సమస్యను తీర్చడానికి పరిశీలించాలని కోరుతున్నాను. 50 సంవత్సరాలు కావస్తున్నా స్వాతంత్ర్యం వచ్చి, ఈనాటికి కూడా కృష్ణ నీటిని నాగార్జునసాగర్ ద్వారా హైదరాబాద్‌కు తరలించకపోవడం చాలా బాధాకరం. ఏం పాపం చేసుకున్నాం అని హైదరాబాద్ పట్టణవాసులు బాధపడుతున్నారు. మూడుసార్లు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది కానీ ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. 5.5. టి.ఎం.సి నీటిని అందించడానికి 2 వేల సంవత్సరాలలో పూర్తిచేస్తామని ప్రస్తుత మునిసిపల్ మంత్రిగారు వాగ్దానం చేస్తున్నారు. రేపు తెలుగుగంగ ద్వారా మద్రాసుకు నీరు ఇవ్వబోతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభం చెయ్యబోతున్నారు. అందుకు అభినందిస్తున్నాను. దానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మెడ్రాస్ ప్రజలు చేసుకున్న పుణ్యం

ఏమిటి, హైదరాబాద్ ప్రజలు చేసుకున్న పాపమేమిటి? వారికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. హైదరాబాద్ సిటీకి రు.100 కోట్లు ఖర్చు చెయ్యకపోవడానికి కారణం ఏమిటి? ఏదేమయినా ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రయివేటు పరంగానో లేదా ప్రపంచ బ్యాంకు ద్వారానో ఏవిధంగానయినా లోన్ తెచ్చి 5.5.టి.ఎం.సి. నీరు హైదరాబాద్‌కు త్వరగా వచ్చేలా ప్రయత్నం చెయ్యాలి. నాగార్జునసాగర్ నుంచి తేవాలని కోరుతున్నాను. ఈరోజు చూస్తున్నాము. హైదరాబాద్ మునిసిపాలిటీ పరిపాలనా విషయంలో పాలనా అంశాలను గురించి హైకోర్టు ఆదేశాలిచ్చింది. జంటనగరాల ప్రజల కష్టాలు తీర్చడానికి ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వానికి, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి, విద్యుత్ బోర్డుకు, డ్రయినేజి బోర్డుకు అధికారులకు వివిధ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రధాన న్యాయమూర్తి ప్రభాశంకర్ మిశ్రా, జస్టిస్ సుభాషిణీ రెడ్డి, హబీబ్ అన్సారీలతో కూడా ధర్మాసనం జారీచేసిన ఉత్తర్వులను కాలానుగుణంగా రాష్ట్రం మొత్తానికి వర్తింపచేసే అవకాశాలు చూసి, పనిచేయాలని జారీ చేశారు, మునిసిపాలిటీలు మురికి కూపాలుగా తయారు అవుతున్నాయి. హైదరాబాద్ సిటీ ఏరకంగా ఉందో చూస్తున్నాము. ఎక్కడికక్కడ చెత్తా చెదారంతో డ్రయినేజిలు పొంగి పోవడం జరుగుతోంది. చెత్తా చెదారంతో నిండిపోయి స్లమ్ ఏరియాస్‌లో, మురికి కూపాలలో వుండే వారు మనుషులుగా బ్రతుకుతున్నారో, పశువులుగా వుంటున్నారో అర్థం కాని పరిస్థితి ఉంది. మంచినీరు దొరకడం లేదు. వచ్చే నీరు కలుషితం అయి, ఆ నీరే త్రాగడం వల్ల ఆనారోగ్యానికి గురి అయి, ప్రాణాలు కోల్పోవడం కూడా సంభవిస్తోంది. పరిసరాల శుభ్రత విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సిటీలో మొత్తం 28,208 టన్నుల చెత్త రోజుకు వస్తోంది. ప్రతి ఇంటినుంచి వచ్చే చెత్త 28,208 టన్నులయితే కార్పొరేషన్ 1,400 టన్నులు మాత్రమే చెత్తను శుభ్రం చేస్తున్నారు. వారి దగ్గర వాహనాలు తక్కువ. వాటిలో కూడా 180 లారీలను ఉపయోగిస్తున్నారు. 88 టిప్పర్స్ ఉపయోగిస్తున్నారు. వాహనాల సంఖ్య పెంచాలి. కార్పొరేషన్‌లో శానిటేషన్‌కి సంబంధించి ఎక్కువగా పనిచెయ్యడానికి అధికారులు, అడ్మినిస్ట్రేషన్ ఇచ్చే సలహాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కార్పొరేషన్‌లో 3500 మంది సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారు. చాలామంది రిటైర్ అవుతున్నారు. చాలా ఖాళీలు భర్తీకావలసి వుంది. సిటీ జనాభా రోజురోజుకీ పెరుగుతోంది. 5 లక్షల మంది జనాభా వున్న సిటీ ఇప్పుడు 50 లక్షలకు పెరిగింది. సిబ్బంది సంఖ్య మాత్రం 9 వేలమంది అవసరం ఉండగా, 3,500 మందే ఉన్నారు. 9,000 ఎక్కడ, 3,500 ఎక్కడ? ఆ ఖాళీలను భర్తీ చెయ్యాలి. సిబ్బందిని

పెంచాలి. నగరాన్ని సుందర నందనంగా తీర్చి దిద్దడానికిగాను ముఖ్యమంత్రిగారు మూడు, నాలుగు, అయిదుసార్లు పాతనగరాన్ని సందర్శించారు. మొదటిసారి 24 సెప్టెంబర్, 95న వచ్చారు. మొదటిగా అసెంబ్లీలో వోట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టిన తరువాత వచ్చారు. అప్పుడు మేమూ ఉన్నాము. నగరాన్ని సుందర నగరంగా చేసేందుకు రెండంచెల విధానాన్ని ప్రవేశపెడతామని వారు చెప్పారు. అధికారులు, ఎం.ఎల్.ఏల సమక్షంలో తక్షణం జరగాల్సిన పనులు గురించి చెప్పారు. రోడ్లమీద చెత్తను తొలగించాలని, రోడ్ల మీద రాళ్ళు, మట్టి తీసేయాలని అన్నారు. రోడ్ల మీదకు మురుగునీరు వదిలే ప్రయివేటు వ్యక్తుల మీద చర్య తీసుకోవాలి, జరిమానాలు విధించాలి అని ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. దోమల నివారణకు కార్యక్రమం చేపట్టాలన్నారు. మురికివాడలు శుభ్రం చెయ్యాలని, ఈ విషయాలలో స్థానిక శాసనసభ్యుల సలహాలు తీసుకోవాలని అన్నారు. పాత బస్తీ శానిటేషన్, డ్రయినేజి పూడికలు వంటి కార్యక్రమాలు యుద్ధప్రాతిపదిక మీద నిర్వహించాలి. వారం రోజులలో రోడ్డుమీద అడ్డంగా ఉన్న కరెంట్ స్థంభాలను తొలగించాలన్నారు. మంచినీరు రాని ప్రాంతాలకు తక్షణం మంచినీరు అందే ఏర్పాట్లు చెయాయలన్నారు. లోపాలను సరిచెయ్యాలని చెప్పారు. మురికినీరు పోయేట్లుగా క్రమబద్ధం చెయ్యాలని, గుంటలు పడిన రోడ్లను వెంటనే పూడ్చాలని చెప్పారు. రోడ్లమీద పేరుకోకుండా మురికినీరు పోయేలా తక్షణం ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కానీ ఈ రోజుకీ చూస్తున్నాము. ప్రతిచోట డ్రయినేజిలు పొంగిపొర్లుతూ ఉంటాయి. డ్రయినేజీలకు కవర్స్ ఉండడం లేదు. డ్రెయిన్స్ వ్యవస్థ పోయింది. రోడ్స్ పూర్తిగా చెడిపోయాయి. సివరేట్ బోర్డ్ సరిగ్గా పనిచెయ్యాలి. నిధులు లేకపోవడం, ప్రభుత్వం గ్రాంటులు ఇవ్వక పోవడం వల్ల చెయ్యడం లేదని అధికారులు అంటున్నారు. ఇది మంచిది కాదు. ఏరకంగానయినా సరే పనిచేయించాలి. ప్రభుత్వం కొంత గ్రాంటు ఇచ్చే, పని చేయించాలి. కార్పొరేషన్‌లో రు.50 కోట్లు ఉన్న నిధికి, ట్యాక్స్‌ల ద్వారా, అసెస్‌మెంట్స్ ద్వారా వచ్చేది రు.100 కోట్లు వచ్చేలా చేస్తామన్నారు. కార్పొరేషన్‌లో కొంత అవినీతి ఉంది. సక్రమంగా ట్యాక్స్‌లు కలెక్ట్ చేస్తే, సక్రమంగా అసెస్‌మెంట్స్ చేస్తే రు.200 కోట్లు వచ్చే అవకాశం వుంది. ప్రభుత్వం ఏ గ్రాంటూ ఇవ్వకపోయినా కార్పొరేషన్ తన కాళ్ళమీద తాను నిలబడగలదు. కార్పొరేషన్‌లోని అధికారులను తరచుగా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. చటర్జీ ఉండేవారు. ఆయనను మార్చారు. జనత్ హుసేన్‌ను పెట్టారు. ఆయనను మార్చారు. సుజాతారావుని తెచ్చారు. తరువాత సన్వర్‌ని వేశారు. రెండు సంవత్సరాలలో నలుగురయిదుగురు స్పెషల్ ఆఫీసర్స్‌ని మారిస్తే ఎలా?

కార్పొరేషన్ వల్ల ఒక అవగాహన తెచ్చుకుని, డెవలప్‌మెంట్ మీద శ్రద్ధ పెట్టడానికి సమయం ఉండదు. స్పెషల్ ఆఫీసర్‌ను కనీసం 3 సంవత్సరాలయినా కాలపరిమితి పెట్టి ఉంచాలి. వెంట వెంటనే మార్చ వద్దు. మురికివాడల విషయంలో అభివృద్ధి చెయ్యడానికి ఒ.డి.ఎ క్రింద మొదటి దశలో రు.35 కోట్లతో 350 స్లమ్స్‌ని డెవలప్ చేశారు. 150 స్లమ్స్‌కు రు.26 కోట్లు వస్తాయి. ముఖ్యమంత్రి గారు సెంట్రల్ మినిస్టర్‌తో మాట్లాడాలి. కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్ పోకపోవడం వల్ల రాలేదు. దాంతో 156 స్లమ్స్ బాగుపడలేదు. కనుక అడిషినల్ కమిషనర్‌కి వెంటనే పంపాలి. లేదా స్పెషల్ ఆఫీసర్‌ని అయినా పంపి రు.26 కోట్లు వచ్చే ప్రయత్నం చేయాలి. కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ బోర్డు 1981లో ఏర్పాటయింది. హిందూ, ముస్లిమ్ సమైక్యత కోసం పాత పట్టణాభివృద్ధికోసం రు.4.50 కోట్లు ఇచ్చారు. రు.10 కోట్లు కావాలని మొదటి నుంచీ అడుగుతున్నాము. ముఖ్యమంత్రిగారు ఇస్తాను, ఇస్తాను అని వాగ్దానం చేశారు. ఇప్పుడు అక్కడున్న అడ్మినిస్ట్రేటర్‌ని ఇటీవల తొలగించారు. మత సామరస్యం ఉండాలని అన్ని వర్గాలు కోరుతున్నాయి. రమాణాచారి గారికి మంచి పేరు ఉంది, ఈయనికి అడిషనల్ ఛార్జి ఇవ్వకుండా, యూత్ సర్వీసెస్‌కి పంపారు. హైదరాబాద్ సిటీ డెవలప్‌మెంట్ కుంటుపడుతోంది. పాలాలను ఆక్రమించుకుంటున్నారు. ల్యాండ్ గ్రాబర్స్ పెరుగుతున్నారు. భూములు, చెరువులను రక్షించాలి. హైదరాబాద్‌కు కలెక్టర్ లేరు. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గా రమణాచారిగారిని వేసి, కులీకుతుబ్‌షా బోర్డుకు ఇన్‌ఛార్జిగా పెడితే రెండువైపులా నగరం బాగుపడుతుంది.

మ.3.40

భూములను రక్షించగలుగుతాము. చెరువులను రక్షంచగలుగుతాము. పేద ప్రజలకు ఇళ్ళు ఇవ్వగలుగుతాము. ఎన్నో విధాలుగా అభివృద్ధి పనులు కొనసాగుతాయి. ఈ విషయంలో 'శద్ధ చూపమని డిస్ట్రిక్ట్ కలెక్టర్‌కుగాని, కులీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్‌కు కాని చెప్పండి. కమీషనర్‌గా రమణాచారిగారిని నియమిస్తారా? అదేరకంగా కె.వి.రమణాచారి గారు కమీషనర్‌గా ఆయన ఆధ్వర్యంలో 1990-91లో మత కల్లోలాల గూర్చి ఎంక్వయిరీ జరిగింది. కమీషన్ రిపోర్టు ఇచ్చారు. ఆ రోజుల్లో పాత పట్టణం డెవలప్ చేయడానికి ఎన్నో సూచనలు ఇచ్చినప్పటికీ ఈరోజు వరకూ ప్రభుత్వ ఆఫీసులు రెడీ కావడం లేదు. అక్కడ పోలీసు స్టేషన్ల నిర్మాణం లేదు. ఆ రిపోర్టులో పాత పట్టణంలో కంట్రోల్ రూమ్ కావాలని అన్నారు. చార్మినార్ దగ్గర ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతోంది కానీ పాత పట్టణానికి కంట్రోల్ రూమ్

ఏర్పాటు చేయలేకపోయారు. వెంటనే కంట్రోలు రూమ్ చార్మినార్ దగ్గర ఏర్పాటు చేయండి.

ఎలక్ట్రిసిటీ విషయంలో కార్పొరేషన్ శ్రద్ధ తీసుకోవాలి. ఎలక్ట్రిసిటి బోర్డు నుంచి కార్పొరేషన్ చేత బట్టింది. కాని మెయన్‌టినెన్స్‌కు చాలా కష్టం అవుతోంది. ప్రతి సర్కిల్‌కు ఎ.డి.ఇ. ఉండాలి. వార్డుకు ఒక ఎ.ఇ. ఉండాలి. 35 వార్డులున్నాయి. వెహికిల్స్ పెంచాలి. కొంత పని జరుగుతుంది. హైదరాబాద్, సికిందరాబాద్‌లో 35 వార్డులున్నాయి. 35 వార్డులకు ఏ.ఇలను నియమించి వారికి వెహికల్స్ ఇవ్వండి. సర్కిల్‌కు ఒక ఎ.డి.ఇని నియమించి వారికి జీపు ఇవ్వండి. అదనంగా ఒక ఇ.ఇ.ని పెడితే బాగుంటుంది. మద్రాసులో కాని, బెంగుళూరులో కాని చూసినట్లయితే ఒక్క బల్బు కూడా మాడిపోయి చీకటిగా ఉన్నట్లు కనిపించదు. ఒకరోజు బల్బ్‌పోతే మరుసటి రోజుకు బల్బ్ వేస్తారు. రిపేర్స్ వెంటనే చేస్తారు. ఎలక్ట్రిసిటీ విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలని అంధకారం నుంచి తొలగించాలని మిమ్ములను కోరుతున్నాను. నాసిరకం బల్బులు, పరికరాలు ఉపయోగించకుండా నాణ్యమైన పరికరాలను ఉపయోగించాలని కోరుతున్నాను.

1981లో అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రీ మోడలింగ్ విషయంలో బోర్డు వారు చేపట్టారు. కాని ఈనాటికి కూడా రీమోడలింగ్ కావడం లేదు. రు.75 కోట్లతో ప్రారంభించింది. ఈ రోజు రు.250 కోట్లు ఖర్చుపెట్టినా రీ మోడలింగ్ జరగడం లేదు. అదేవిధంగా ఎన్.ఎ.ఎస్ క్రింద నా నియోజకవర్గంలో పురానా పూల్ నుంచ గోల్కొండ వరకూ రీ మోడలింగ్ కావాలని. డ్యామేజ్ బాగు చేయడం లేదు. 400 సంవత్సరాల చరిత్ర వున్న నా నియోజకవర్గం అత్తాపూర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టడం లేదు. నా నియోజకవర్గంలో డ్రైనేజీ లేదు. మాస్టర్ ప్లాన్ అమలు చేయడం లేదు. అమలు చేయాలి. రోడ్లు వెడల్పుగా చేయాలని, సిటీని సుందరంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, ఈ పద్దులలో జూడీషియరీకి సంబంధించి అదేవిధంగా పోలీసు శాఖకు సంబంధించి మాట్లాడాలి. ముఖ్యంగా ఈరోజు భారతదేశంలో న్యాయస్థానాల యొక్క ప్రతిష్ట స్వతంత్రానంతరం ఎప్పుడూ లేనంతగా ఉన్న విషయం తమకు తెలుసు. కోట్లాది రూపాయల కుంభకోణాలు బయట పెట్టడంలో, వారు ఎంత పెద్దవారయినా శిక్షించడానికి న్యాయస్థానాలు పూనుకోవడం వల్ల ఎంతో ప్రతిష్ఠ పెరిగింది. అందులో ఉన్న లోటుపాట్లను గుర్తించి అదేవిధంగా వారికి కావలసిన ఇతరత్రా అవసరాలు, సౌకర్యాలు కల్పించడంలో అదేవిధంగా జూడిషియరీలో క్రిందిస్థాయిలో ఉన్న అవినీతికి

అరికట్టడానికి కావలసిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటీవలనే సుప్రీం కోర్టు న్యాయమూర్తి కుల్‌దీప్‌సింగ్ గారు హైదరాబాద్ న్యాయమూర్తుల, న్యాయవాదుల సమావేశంలో చాలా స్వయంగా చెప్పడం జరిగింది. మేధోపరమైన నిజాయితీ ఈ దేశంలో కొరవడింది. జడ్జీలు, ఇతర న్యాయవాదులు వారికి సంబంధించి స్వతంత్రంగా నిజాయతీగా పనిచేయడానికి, సమాజానికి దూరంగా ఉండవలసిన అవసరం ఉందన్న వాదన సరయినది కాదని కూడా ఆయన స్వయంగా పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా వారి సమస్యలను సానుభూతితో అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా న్యాయవాదులకు సంబంధించి క్రొత్తగా ఎవరయితే ఇవ్వాళ్ళ లా పూర్తిచేసి కోర్టులకు వస్తున్నారో వారికి వెంటనే కేసులు దొరకని పరిస్థితి. అదేవిధంగా వారు ఆ ప్రొఫెషన్‌లో నిలదొక్కుకోవాలంటే ఎన్నో ఇబ్బందులున్నాయి. ప్రభుత్వం వారు వెనుకబడిన కులాల వారికి ఎస్.సి., ఎస్.టి వారికి జిల్లాకు 4 చొప్పున వారికి ప్రొవైడ్ చేస్తున్నారు. దీనివల్ల వారికి ఏమాత్రం కూడా వృత్తిలో కొనసాగడానికి, నిలదొక్కుకోవడానికి ఉపయోగం జరగడం లేదు. తమిళనాడు రాష్ట్రంలో 5 సంవత్సరాల పాటు క్రొత్తగా చేరిన న్యాయవాదులకు అంతో ఇంతో సౌకర్యాలు కలుగచేస్తున్నారు. డబ్బు కూడా ఇస్తున్నారు. దానిని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ ప్లీడర్స్‌ని ఏర్పాటు చేసినప్పుడు వివిధ రాజకీయ కారణాలతో కాని లేదా మరి ఏ ఇతర పద్ధతుల ద్వారానో మనం వారిని నియమిస్తున్నాము.

కాని అధ్యక్షా, చాలా చోట్ల ముఖ్యంగా ప్రభుత్వ వ్యాజ్యం ప్రభుత్వం తరపున చేయవలసిన ఉన్న దానిలో న్యాయం జరగడం లేదు. ఇవ్వాళ సుప్రీంకోర్టులో మన స్టేట్ గవర్నమెంట్ తరుపున ప్యానల్ అడ్వకేట్స్ ఉంటారో అదేవిధంగా ఇక్కడ ప్యానల్ అడ్వకేట్స్ ఉన్నట్లయితే మరింత మెరుగుదల ఉంటుంది. ఎవరయితే బాగా చేస్తారో వారికి అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఒకసారి గవర్నమెంట్ ప్లీడర్ అని పేరుపెట్టిన తరువాత చేసినా చేయకపోయినా ఓవర్ బర్డెన్ వర్క్ ఉన్నదని ఇనెఫిషియంట్ అయినప్పటికీ కూడా అతని మీద ఆధారపడవలసి వస్తున్నది. దీనివల్ల ప్రభుత్వానికి ప్రభుత్వం ఎవరి పక్షాన, ఏ ప్రజల పక్షాన చేయవలసి ఉన్నదో వారికి న్యాయం జరగడం లేదు. దీని అర్థం మొత్తం పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అందరూ ఇనెఫిషియంట్ అని చెప్పడం లేదు. కాని ఒక్కటి మాత్రం ఉంది. ఎవరినయితే మనం నియమిస్తున్నామో వారిని 3, 4 సంవత్సరాల టర్మ్ అయిపోయేవరకు వారు కరప్ట్ అయినా సరే వారిమీదే ఆధారపడాలన్న మాట సమంజసం కాదు. అందుకని నేను మనవి చేస్తున్నాను. ప్యానల్ ఆఫ్ అడ్వకేట్స్‌ను పెట్టండి. ఆ

రకంగా కొంతయినా న్యాయం జరుగుతుంది. దీనితోబాటు హైదరాబాద్‌లో నేషనల్ జుడిషియరీ అకాడమీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. దీనిని కూడా ప్రభుత్వం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వీటన్నిటి కంటే ముఖ్యంగా ఇప్పటికి కూడా న్యాయస్థానాల దగ్గరకు ఖైదీలను తీసుకువచ్చేటప్పుడు బేడీలు వేసుకుని తీసుకువస్తున్నారు. ఇవ్వాళ ఎ.పి.సి.ఎల్.సి న్యాయమూర్తుల ముందు కన్నాభిరామన్‌గారు ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. మన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభాశంకర్ మిశ్రా చెప్పారు. అది ఎక్కడా జరగడం లేదు. ఎక్కడయినా జరిగితే మేము చర్చ తీసుకుంటామని అన్నారు. నేను చెబుతున్నాను. హైకోర్టు పరిధిలో జరగదేమో కాని ఇవ్వాళ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుల దగ్గరకు ఎక్కడకు పోయినా పోలీసులు ఖైదీల చేతులకు బేడీలు వేసుకుని తీసుకు వస్తున్నారు. దీనిని అదుపులో పెట్టాలని కోరుతున్నారు. 20వ శతాబ్దానికి దగ్గరకు వచ్చిన ఈ సందర్భంలో కూడా జరగడం మన నాగరికత మాయని మచ్చ. అందుకోసం పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. పోలీసుల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఈ విషయంలో ఏదో రాజకీయ నాయకులు మాట్లాడడం కాదు. మేధావులు కాదు. చివరకు ప్రముఖ పత్రికలలో కూడా ఎడిటోరియల్స్ రాస్తున్నారు. ఇవ్వాళ హిందూ పేపర్‌లో ఎడిటోరియల్‌లో వచ్చినది. The police culture needs a total transformation through behavioural modifications and corrective strategies so that the person develops healthy respect for human dignity and basic rights that are consistent with the democratic concept and the rule of law. ఇది ఇక్కడే కాదు ప్రతి పేపర్‌లో వ్రాస్తున్నారు. ప్రజా సంఘాలు చెబుతున్నారు. పౌర హక్కుల సంఘాలు చెబుతున్నారు. ఇది ఏదో మన రాష్ట్ర ప్రభుత్వం హోంమంత్రి మాధవరెడ్డి అని కాదు – మొత్తం దేశవ్యాప్తంగా పోలీసు వ్యవస్థను డెమక్రటిక్ పద్ధతులలో నడిపించవలసిన బాధ్యత పునర్ వ్యవస్థీకరణ చేయవలసిన బాధ్యత అందరిపైన ఉంది. ఇవ్వాళ నేషనల్ లెవెల్లో మా పార్టీ నాయకులు ఇంద్రజిత్ గుప్తా గారు హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఆయనతో సహా మొదలుపెట్టి ఈ పోలీసు వ్యవస్థను సంస్కరించాలి. ఎందుకంటే ఇవ్వాళ మన రాష్ట్రానికి సంబంధించి ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు మెరుగైన పరిస్థితి పోలీసు వ్యవస్థలో ఉన్నది. వాస్తవమే. మేము కూడా అంగీకరిస్తాము. ముఖ్యంగా మత సామరస్యం కాపాడడంలో కాని ఇతర విషయాలలో కాని ఇతరుల కంటే మన పోలీసు వ్యవస్థ మెరుగైన పరిస్థితిలో వుంది. ఇవ్వాళ రాయలసీమ జిల్లాలో ముఠా తగాదాలు కంట్రోలు చేయడంలో ఏమాత్రం మెరుగైన పరిస్థితిలో ఉన్నారో

ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. గతంలో కంటే 10, 20 శాతం మెరుగైన మాట వాస్తవం. భవిష్యత్తులో మరింత కఠినంగా నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా లాకప్ డెత్స్ విషయానికి వస్తే ఆల్ ఇండియా లెవెల్లో మనం సెకండ్ ప్లేస్‌లో ఉన్నామని చెబుతున్నారు. నిజంగా పోలీసు వ్యవస్థ సంస్కరింపబడాలి. పోలీసులకు ఇవ్వాళ మొత్తం ఏవయితే పద్ధతులు వస్తున్నాయో ముఖ్యంగా నేరస్థులను పరిశోధన చేసే విషయంలో వారికి ఆ సామాగ్రి లేదు కాబట్టి ఇవి జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను.

సివిల్ రైట్స్ విషయంలో, డెమోక్రటిక్ రైట్స్ విషయంలో పోలీసులు పెద్ద ఎత్తున కల్పించుకుంటున్నారని చెప్పడానికి విచారిస్తున్నాను. హైదరాబాద్ నగరంలో రెండు ఉదాహరణలు చెబుతాను. ఎక్కడో మారుమూల ప్రాంతాలలో వారి సమస్యలపైన అక్కడ పరిష్కారం కాని సందర్భంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, పార్టీల ఆధ్వర్యంలో పరిష్కారం కాని సమయంలో హైదరాబాద్‌కు ఊరేగింపు చేయడానికి ధర్నా చేయడానికి వస్తే సెక్రటేరియట్ దగ్గర అసెంబ్లీ దగ్గర ధర్నా చేయనివ్వకుండా ఇందిరా పార్క్‌లోనో ఎక్కడో చేయమంటున్నారు. ఇందిరా పార్క్‌లో ధర్నా చేయడానికి వస్తారా? హైదరాబాద్. అది నిర్ణయించవలసింది ఎవరు? పోలీసు కమీషనర్ అప్పారావు గారు నిర్ణయిస్తారా? మరో డి.సి.పి గారు నిర్ణయిస్తారా? గవర్నమెంట్ నిర్ణయిస్తుందా? ఎబివిపి వారు గడబిడ చేశారు, ఎఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.సి వారు చేశారు. అదేవిధంగా మాదిగ దండోరా వాళ్ళు చేశారు. అయినా ఎక్కడా గలాటా జరగలేదు. అయినా సరే సెక్రటేరియట్ దగ్గర, అసెంబ్లీ దగ్గర ప్రజాస్వామ్య పద్ధతులలో వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయమని ఇక్కడికి వస్తే మీరు ఇందిరా పార్క్‌లో అంటారు. రేపు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గరకు పోయి ధర్నా చేసుకోమంటారు. అందుకోసం ఇది వద్దతికాదు. నిర్ణయించవలసింది **మ.3.50** వారు కాదు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ పోలీసుల పేరుతో సివిలియన్లను, ముఖ్యంగా టు వీలర్స్ వాళ్ళను ఇన్సల్ట్ చేస్తున్నారు. వాళ్లనుంచి పెద్దఎత్తున వసూలు చేసిన డబ్బుతో పోలీసులకు జీతాలు ఇస్తున్నారని చాలామంది అంటున్నారు. ఈరోజు ట్రాఫిక్ పెరిగిన మాట, వెహికిల్స్ పెరిగిన మాట వాస్తవమే. కావున ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంచండి. కట్టుదిట్టమైన ఏర్పాటు చేయండి. తప్పు వాళ్ళదని కమిట్ అయిన తరువాత ఫైన్ వేసి తద్వారా డబ్బులు వసూలు చేయడం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె.రామకృష్ణ:- ముఖ్యంగా టు వీలర్ వాళ్ళను నిలబెట్టి ఇన్సల్ట్

చేస్తున్నారు. గతంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు పోలీసులపైన కామెంట్స్ చేయడం జరిగింది. ఇక్కడ కూడా అలాంటి కామెంట్స్ వచ్చే పరిస్థితులు వున్నాయి. పోలీసులంతా పిక్ పాకెటర్స్ అండ్ యూనిఫామ్ అని బయట ప్రజలు అనుకొంటున్నారు, కాబట్టి ఆ చెడ్డపేరు మాత్రం రాకుండా చూడమని మనవి చేస్తున్నాను. జైళ్లలో వున్న ఖైదీలను ప్రధాన జీవన స్రవంతికిలోకి తీసుకు రావడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ వై.కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలన్నిటిని కూడా సకాలంలో అమలుపరచి ప్రజలకు సౌకర్యాలు కల్పించడం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిన అవసరం వున్నది. బీద ప్రజలకు గ్రామ ప్రాంతాలలో స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించండి. ఈనాడు ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాల్లో వున్న ప్రజానీకం, ఉపాధి కార్యక్రమాలు లేక, కనీస అవసరాలు లేక పట్టణ ప్రాంతాలకు వలసపోతున్న పరిస్థితి ఈనాడు కనపడుతున్నది. ఈనాడు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వెనుకబడిన ప్రాంతాలు కరువుకు గురి అయిన సమయంలో ఉపాధి లేక కొన్ని సందర్భాలలో మంచినీటికి ఇబ్బంది కలుగుతున్న ప్రాంతాల అభివృద్ధికోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆశించిన రీతిలో నీతివంతమైన, సమర్థవంతమైన, స్వచ్ఛమైన ప్రజారంజకమైన పరిపాలనను అందించవలసిన బాధ్యత మనందరిపైన వున్నది. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో వున్న హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలు, మైనారిటీ మరియు మహిళా శిశుసంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలన్నిటిలో అవినీతికి, లంచగొండితనానికి అవకాశం లేకుండా, మధ్య దళారీల ప్రమేయం లేకుండా సకాలంలో సక్రమంగా అమలుపరిచి ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో, ప్రత్యేకించి తెలంగాణా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలను చూసినట్లయితే స్వాతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ కూడా ఈనాటివరకు మంచినీరు దొరకని పరిస్థితులు వున్నాయి. చాలాదూరం వెళ్ళి మంచినీరు తెచ్చుకొనే పరిస్థితి ఈనాడు కనబడుతున్నది కాబట్టి మానవతా హృదయంతోటి, రాజకీయాలకు తావులేకుండా ఏ ప్రాంతంలో అయినా, ఏ గ్రామంలో అయినా, ఏ జిల్లాలో అయినా, ఏ తాండాలో అయినా మంచినీటికి ఇబ్బంది వున్న చోట మంచినీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం, సంబంధిత సంస్థలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి గురించి ఆలోచించినట్లయితే ఎందువల్లనో లక్షలాది రూపాయలు, కోట్లాది

రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, పథకాలు అమలు జరగడం లేదు. ఒకవేళ పథకాలు అమలు జరిగినా బాధ్యతగా వుండడం లేదు. ప్రభుత్వం ఆలోచించి ఆ పథకాలలో వున్న లోపాలను సరిదిద్దవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇంజనీరింగ్ విధానంలో వున్న లోపభూయిష్టమైన విధానాలను కూడా, ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు సూచించిన మేరకు సంస్కరించవలసిన అవసరం వున్నది. ఈనాడు ఇంజనీరింగ్ అధికారులలో వున్న అవినీతి, లంచగొండితనం రూపుమాపవలసిన అవసరం వున్నది. ఆ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వున్నది. పెద్ద, పెద్ద గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు వున్నా గ్రామ ప్రజలకు రెండుపూటలా మంచినీటి సౌకర్యం కల్పించలేని పరిస్థితి వున్నది. ఈనాడు కరెంట్ పరిస్థితి మెరుగయిందని ముఖ్యమంత్రిగారు చాలా సంతోషంగా సభలో ప్రకటించడం జరిగింది. రోజుకు గం.9లు కరెంట్ ఇస్తే సరిపోదు. కనీసం రాత్రి మొత్తం, ఉదయం గం.6లు మొత్తం కనీసం గం.16లు కరెంట్ ఇచ్చి వ్యవసాయదారులకు, రక్షిత మంచినీటి పథకాలు వున్న గ్రామాలలోని ప్రజానీకానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి. మండల్ ప్రజా పరిషత్ ఉత్తర్వుల మేరకు సంబంధించిన అధికారులు సమావేశాలకు హాజరు కావడం లేదు. కాబట్టి ఆ మండల్ ప్రజా పరిషత్‌ల్లో కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలుపరచడానికి గౌరవ మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నది.

ఈనాడు రోడ్ల అభివృద్ధి విషయంలో ఎక్కడ ఏ రోడ్డు అభివృద్ధి పరచినట్లయితే ఎక్కువ గ్రామాలకు సౌకర్యం కలుగుతుందనేది ఆలోచించి చేయాలి. కుంటలు చాలా ప్రధానమైనవి. తెలంగాణా ప్రాంతంలో, మహబూబ్‌నగర్ ప్రాంతంలో గత సంవత్సరం నుంచి ఈనాటి వరకు కూడ అవి మరమ్మతులు జరుగలేదు. యుద్ధప్రాతిపదికపైన తెగిపోయిన కుంటలు మరమ్మతు చేయాలని ప్రభుత్వం చెబుతన్నది. నా నియోజకవర్గంలో గత సంవత్సరం నుంచే ఈనాటి వరకు పైన తెగిపోయిన కుంటల విషయం సంబంధించిన అధికారుల దృష్టికి మేము తీసుకురావడం జరిగింది. ఈనాటి వరకు తెగిపోయిన కుంటలు గురించి ఇచ్చాము. కాబట్టి దయచేసి తెగిపోయిన కుంటలను వెంటనే మరమ్మతు చేసినట్లయితే మంచినీటికి ఉపయోగపడే అవకాశం వుంటుంది.

ఈనాడు డార్క్ ఏరియా ప్రాంతాలలో కానీ, లేదా తీవ్రాదుల ప్రాబల్యం వున్న ప్రాంతాలలోని ప్రజలకు ఉపాధి కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని గతంలో అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది.

దయచేసి ఆ ప్రాంతాలలో వున్న పేద ప్రజానీకానికి ఉపాధి కల్పించే కార్యక్రమాలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అవసరం వున్న వాటికి ప్రాధాన్యత యివ్వకుండా, రాజకీయం అయిన ఆలోచనతోటి ఇ.ఎ.ఎస్ నిధులు మంజూరు చేయడం మంచిదికాదు. నా నియోజకవర్గంలో నాలుగు గ్రామాల ప్రజలు ఒక ఊటెరువు అడిగారు. నేను చెప్పాను. యు.పి.ఎస్.కు సంబంధించి రెండు గదులలో 7 మంది ఉపాధ్యాయులు వున్నారు. అక్కడ ఇంకొక రెండు గదులు ఇవ్వలేదు. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యాలు కానీ, రోడ్లు అభివృద్ధి పరచడంలోకానీ, విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించడం కానీ, విద్యాభివృద్ధి విషయంలో కానీ, కుంటలు, మరమ్మతులు విషయంలో కానీ ఈ నిధులు ఇవ్వడంలో కూడా, దయచేసి అవసరం వున్న చోట ప్రజలకు ఉపయోగపడే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేసుకుంటున్నాను. ఈనాడు మా జిల్లాలో నేను ఒక్కడినే స్వతంత్ర అభ్యర్థిగా గెలిచాను. ఈనాడు ఒకసారి వారు మానవతా హృదయంతో చూసినట్లయితే వెనుకబడిన నా నియోజకవర్గంలో రెండు పంచాయతీ సమితులు వున్నవి. అలాంటి నియోజక వర్గంలో నిధుల కేటాయింపులో జిల్లా ప్రజా పరిషత్ నిధులు కానీ, ఇ.ఎ.ఎస్.నిధులు, 20 శాతం రోజ్‌గార్ నిధులలో కానీ, లేదా పంచాయతీ డివిజన్‌కు రావలసిన నిధుల కేటాయింపులలో నాకు 100కి 100 పాళ్ళు అన్యాయం జరుగుతున్నది. మంచినీటి విషయంలో గత సంవత్సరం ప్రతిపాదనలు ఇవ్వమని చెప్పారు. మేము ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వైపు నుంచి బోర్‌లు వేయడం జరగలేదు. నా నియోజకవర్గంలో 200 తాండాలు వున్నాయి. ఈనాడు తాండాలకు వెళ్ళినపుడు, లేదా మండల సర్వసభ్య సమావేశానికి వెళ్ళినపుడు గిరిజనులు వచ్చి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ కూడా మాకు కనీస సౌకర్యాలు మంచినీటి సౌకర్యం కానీ, వీధి దీపాలు, బడి, పక్కా ఇళ్ళు సౌకర్యాలు లేవు. సంవత్సరం మొత్తం మీద మా గ్రామాలలో నివసించడానికి ఉపాధి కల్పించే కార్యక్రమాలు కావాలని వాళ్ళు అడుగుతున్నారు. కాబట్టి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం యొక్క అభివృద్ధి కోసం, వెనుకబడిన ప్రాంతాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచిచేస్తే తప్పనిసరిగా సమర్థిస్తాము. దయచేసి వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతం విషయంలో శ్రద్ధ తీసుకొని ఈ కార్యక్రమాలను అన్నిటిని అమలుపరచి మంచిపేరు తెచ్చుకోవాలని కోరుకొంటూ తమరు నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

4.00

MR.SPEAKER: Now, Mr.K.R.Suresh Reddy to speak. The time given is 10 minutes.

SRI K.R.SURESH REDDY (Balkonda):- Sir, mine being the winding-up speech, I need more time. So, kindly consider my request.

MR.SPEAKER: There is no such thing as winding -up in Demands.

SRI K.R.SURESH REDDY: Sir, I was told that mine is the winding-up speech....

MR.SPEAKER: There is no such thing in Demands. Please start your speech.

.SRI K.R.SURESH REDDY: Sir, first of all, let me express my thanks to you, for giving me this opportunity to speak in Demands. Sir, I start with Rural Development. The Honble Minister, while going through the Demands had pointed out that Rs. 1789.19 crores is available with the Minister for Panchayat Raj, in terms of alocation, that is with reference to this budget and also in the budget provided by the other Depaitments. The Minister stated that Rs.1,778.19 crores is the money available with him for Rural Development. But what is more surprising is Sir.... మినిష్టరుగారి షర్టు పాకెట్‌లో పెట్టుకుని నా దగ్గర యింత ఎమౌంటు వున్నదని చెపుతున్నారు. ప్యాంటు పాకెట్‌లో వున్న డబ్బును చెప్పడం లేదు. సెంట్రల్ షేర్ గురించి చెప్పడం లేదు. that .... he has not referred. Basically in Rural Development, the major chunk of finances comes from the Government of India.

They had stated on many occasions (Government of India) that the State Governmens are not utilising the Central allocations. That is number One. The second point is that the State Government are diverting the Central allocations to some other purposes. ఈరోజు ప్రత్యేకంగా కేంద్రం నుంచి వచ్చిన మంత్రులు రూరల్ డెవలప్‌మెంట్ మినిష్టర్స్ వారు కామెంట్ చేయడం జరిగింది. ఈవిధంగా గతంలో మినిష్టర్స్ చెప్పారు. మొన్న కూడా శ్రీ కె.యర్రం నాయుడు గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. It is at a very, very high level. Now, the priority should be to utilise whatever Central allocations are there to the utmost, because every subject deals

with rural development. Hence, proper planning hs to be done. today when we see allocations for Rural Development, there is enormous increase from the Government of India. Now, this Indias Policy of Liberalisation. An allocation of nearly Rs.30,000 crores was made in the 8th Plan, for which the Hon'ble Prime Minister, Sri Deva Goudaji, went on record in Parliament and congratulated the Congress Governemnt for initiating a measure wherein the thrust could be given to Rural Development and there is a record increase in the allocation for the same for the first time after Independence. The 8 th Plan itself indicated Rs.30,000 crores may be allocated but whereas the 9th Plan has gone much ahead with Rs.60,000 crores.

Today when we look at Andhra Pradesh, the population growth has been estimated as 2.4% annually, but whereas the food production growth is only 1.8%. The increase in population not matching with the increase in food production. It is very unhealthy sign and the Government should look at it with all seriousness and see that this gap which is there in between population and food production is bridged.

Sir, whenever we talk of rural development, most of the Members have also stated that we should never forget the thought provoking statement made by Mahatma Gandhi who said that there is enough on this earth to meet the need but not the greed. Sir, this statement of his, till today statnds relevant not only in India but world-wide. World-wide in terms of environmental preservation and also for sustainable development. Rural Development, when we critically analyse, indicate that many programmes and schemes in this direction are being implemented by the Government. But, if we go back to district level or Mandal level most of the schemes whether they are DRDA Schemes or DWACRA Schemes, or the Scheme taken up by SC and BC Welfare Corporation, the benefeciary is not being benefitted because of rampant corruption. Earlier, Rajiv Gandhi had stated that only 15% of what the Government of India would give, goes to the needy, the rural poor. He decided to revamp the Panchayat Raj System. He had formulated some amendments to the Panchaat Raj System, wherein Rozgar and other Programmes came into being. Even

today most of the rural development schemes are hampered because of corruption. We have agencies whcih presently deal with corruption but our experience is that they have not done enough on this front to create confidence among the people. My suggestion to the Government, through you, is that atleast at the district level you create a fund and also an agency to deal with all rural development activities. Where there is corruption..

ఆయన పేరు రాకుండా ఫలానా అధికారి డబ్బు తీసుకున్నాడు అంటే.....

basing on that letter, let the concerned higher officer, stationed by the Government there, should take action, because we have to keep in mind the huge amounts that wer are spending on these programme. Sir, my practical experience says that atleast 30% of the total amount given by the Government would straight away go into the pockets of corrupt officers. And if you take into account the administrative charges the various departments are incurring towards rural development, only 10% reches the actual benefeciary. Hence, the allocations meant for the poor are being eaten away by the Corrupt Officers as well as the administration. The minister has to revamp the hole system of administration and see that it may not eat away the funds meant for the upliftment of poor. As far AS DRDA Programmes are concerned, thousands of crores are being pumpedin the country, but ultimately they are not being grounded. The reason for this is, that banks are not co-operating as far as implementation of these programmes are concerned. So much of money is being deposited, but when it comes to expenditure, the banks are not coming forward. This was discussed in this House earlier also. My request to this Government is that the Honble chief Minister should convene a meeting of State Level Bankers and fix certain targets for the effective implementation of DRDA Programmes. Sir, coming to beautiful DWACRA Programme, where the rural woman folk are involved, I would rather call it a skitty party of rural women. A group of enterprising rural women meet in the villages and take up works with lot of creativity and enthusiasm. Not only this, lot of social changes which are to be needed may also be discussed at these meetings. But Sir, today in none of these DWACRA

meetings public representatives are involved. Sir, my request is primarily the MPTC Members and concerned Panchayat Officer may also be involved in these DWACRA meetings, at any cost, so that proper utilisation and implementation of DWACRA Programmes may be taken up in an effective manner.

Sir, another major area in rural development is drinking water supply. Inspite of so many years of independence we are unable to give potable (hygiene) water to many rural areas, thus making them vulnerable to amy water borne diseases. Sir, when we look at any transfer request of Government Employees.... దాంట్లో వార్తగా వ్రాశారు. ఒకటి ఏమిటంటే తల్లిదండ్రులు ముసలివారు: బాగా లేదు, వారి ఆరోగ్యం చూసుకోవడానికి వుండాలి. రెండవది - ఆ ప్రాంతంలో నాకు సీరువడడం లేదని, జ్వరాలు వస్తున్నాయని. రకరకాలుగా కోరుతూ ప్రత్యేకంగా అధికారులు ట్రాన్స్‌ఫర్ నోటులో వ్రాస్తుంటారు.

సా.4.10

This problem is still there. It is really disgusting but is is still prevalent.

Sir, we have a very experienced Minister as Panchayat Raj Minister. Sri Vidyadhara Rao is a very experienced Minister. His experience should have been utilised for getting more funds and in formulation of more Rural Schemes. కానీ వారు తప్పని పరిస్థితిలో ఏమి చేశారంటే, He has done lot of jugglery with the figures. మంచినీటి సమస్యను తీర్చడానికి ఏదో చేస్తామని డిమాండ్‌లో వ్రాసారు. In the Demands it was clearly shown that the Government is not too sure as to how much money it wants to spend under Rural Water Supply Programmes. You have identified about 8 to 9 problematic issues to be settled. దాన్ని సాల్వ్ చేయడానికి రు.350 కోట్లు అవసరం వుంది, రు.350 కోట్లు గత రెండు సంవత్సరాల్లో ఖర్చుపెట్టి పూర్తి చేస్తామని చెప్పారు. కాని డబ్బు కేటాయించలేదు. you have not given any money. కేవలం రు.60 కోట్లో, రు.70 కోట్లో ఈసారి యిచ్చారు. సెంట్రల్ షేర్ గురించి చెప్పలేదు. You have different programmes such as NMP, ARWS etc.

ఏ హెడ్ క్రింద ఎంత యిచ్చారో స్పెసిఫై చేయలేదు. కాబట్టి ఈ రోజుల్లో there are still villages where Protected Water supply is not there. If any

village wants OHSR sanction, what are the guidelines? Not a single officer till today, inspite of many requests, is not in a position to explain the guidelines. They are purely discretionery. There is no proper planning. There are no proper guidelines. I request that proper guidelines are given with regard to OHSR Progreammes. పోయిన బడ్జెటులో సత్యసాయిబాబా దొరికారు. వారి పుణ్యమా అని అనంతపురం జిల్లా నీటి సమస్య సాల్వ్ చేశారు. ఈ సంవత్సరం వారి లాంటి మహనీయులు ఎవరూ దొరకలేదు. I have a suggestion to this Government. డ్రింకింగ్ వాటర్ క్రింద, ఫ్లోరైడ్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చాలా డబ్బు యిచ్చింది. Today because of the liberalisation policy many multi-nationals are coming. ఈ మల్టీ నేషనల్ కంపెనీలలో కూడా గతంలో రాజీవ్ గాంధీ తరువాత, when Rajiv Gandhi was there, he formed National Fund for Rural Development. Today I ask the State Government also to constitute a State Fund for Rural Development. Let these multi- nationals contribute for this. Let them take up schemes in rural areas, which would ease the burden fallen on the Government in solving the drinking water supply problem. This should be taken up in a big way. Recently, may NRIs are also coming forward to solve this drinking water supply problem. ప్రభుత్వానికి వుంటాయని చేస్తున్నారు. Sir, there was a sying that roads indicate the culture of a nation. ఈరోజు రోడ్లు చూస్తే, when we go on highways, when we go on rural roads, they themselves indicate the state of affairs. We are liable to see the length and breadth of a road but only the depth of it. అన్నీ పాట్ హోల్స్ ఉన్న రోడ్లను రు.150 కోట్లు ఖర్చుచేసి – కిలోమీటరుకు రు.15 వేల చొప్పున – ఏదో సాధిస్తారని నాకు నమ్మకం లేదు కాబట్టి పంచాయతీరాజ్ రోడ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేయటానికి you have to increase the allocation - that is number one. Secondly, for strengthening of Panchayat Raj Roads, there are no procedural laws. 30 సంవత్సరాలుగా అలాగే వున్నాయి. పంచాయతీ రాజ్ రోడ్స్‌ను 15 సంవత్సరాలు అయితే మెటల్, 20 సంవత్సరాలు అయితే విటి చేసి చివరకు, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. Unfortunately, the Panchayat Raj Department do not fix any priorities. With due apologies to the Panchayat Raj Minister I request that the maintenance of roads may be entrusted to R & B Departmet, because the maintenance of roads R & B Department is much better than the

Panchayat Raj Department. Sir, coming to Prajala Vaddaku Palana and Shramadanam, the Hoble Finance Minister, whiel presenting the Budget, has given a major thrust to them. He stated that it is the achievemnt of the Govemment and a lot more was also said in the Budged with regard to the same. But when it came to the implementation, not a word has been mentioned in his Demand about this. ప్రజల వద్దకు పాలన, శ్రమదానం అని చెబుతున్నాము. That was the last item shown in the table. Is this the priority that the Government giving? ఏది ఏమైనప్పటికీ, Sir, Prajal Vaddaku Palana is a good way of administrative reforms. మరలా ప్రజల వద్దకు పాలన కొరకు పోయేముందు తమను ట్రాన్స్‌ఫర్ చేయవలసిందిగా అధికారులు అంటున్నారు. If the Government is really serious about Shramadanam let it be more realistic and fix certain targets and try to take them up. Sir, now, for rural development we have taken district as a unit for planning. Earlier, we use to consider the state as a unit, and it proved more difficult, unimaginable, inevitable to plan state-wide. That is the way, we have decentralised it to the district level. Today even at the district level, I can assure the Honble Minister that it is impossible to do planning. You further reduce it to mandal level and mandal should be made a unit for planning. Sir, when Dr. M.Chenna Reddy was the Chief Minister, in order to create confidence and impression among the people, he allocated Rs.65.00 crores to the Remote Ares Development Programm. When Sri Vijaya Bhaskara Reddy was the Chief Minister, he ave Rs.50.00 crores to Employments Guarantee Programme. But this Government has hardly spent anything on that. కాబట్టి బ్యాక్‌వార్డ్ ఏరియా ప్రజల్లో విశ్వాసం కలగాలంటే వెనుకబడిన ప్రాంత ప్రజలలో ప్రభుత్వం, ప్రజాస్వామ్యం వుంది అనే విశ్వాసం కలగాలంటే ఒక ప్రత్యేకమైన హెడ్ మీరు క్రియేట్ చేయాలి. You are going to spend only Rs.5.oo on the rural development and backward areas programmes. Sir, I am living in the city of Hyderabad and I have a few words to say about it. Hyderabed, as we know is a city of minerals and pearls. But today what is its fate? Even though it is a city of 400 years old, now what we see is overflowing sewerage, traffice jams, pollution and total chaos. Sir, there was a professor form NASA. He was here a few days back. He made a comment. గంటలో ప్రపంచం అంతా

తిరిగి రావచ్చు. కానీ ఇంటి నుండి ఎయిర్‌పోర్ట్‌కు పోవడానికి గంట కావాలి. One hour to travel around the world and another hour to travel from your house to airport. ముందు వుంటే వెహికిల్స్ సౌండ్‌కు చెవులు పగిలిపోతాయి. వెనుక వుంటే పొగకు ముక్కు మండుతుంది. Sir, I have a few suggestions to make. The traffice jams take place primarily due to non-syncronisation of traffic lights. Suppose, if you cross a greenlight the next light again will be red light. Like in other major metropolies the traffic lights here also may be synchronised, so that a study flow of traffic will be maintained. New technique have also come in terms of traffic control. The Government should also take note of it. Sir, regarding RTC buses, it is a sin to stand before an RTC bus and would be disastrous to stand behind it. శబ్ద కాలుష్యం, పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతాము. Finally sir, the problem of monkeys.... మరొక క్రొత్త ప్రాబ్లం, కోతుల బెడద హైదరాబాద్ సిటీకి వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక, మీ కార్యక్రమాలకు ఆకర్షించాయో ఏమోగాని విపరీతంగా కోతులు వచ్చాయి. కోతుల విషయంతో స్పెషల్ డ్రైవ్ తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. Today the whole of Secunderabad is invaded by monkeys. తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. Today lot of percolation tanks are there around the city. These have to be preserved. సిటీ ఔట్ స్కర్ట్స్‌లోని పెర్కొలేషన్ ట్యాంక్స్‌లో నీరు ప్రిజర్వ్ చేస్తే సిటీలోని బోరేవేల్స్‌లో వాటర్ పెర్కోలేట్ కావడానికి అవకాశం వుంది. Sir, if you call secretariat the available number is 230111. It will ring and ring and ring, nobody replies. If at all God forbids, somebody lifts it. వారు యిచ్చే జవాబు ఏమిటి? సీతారాం గారికి కనెక్షన్ యివ్వమంటే యింద్రారెడ్డికి ఇస్తారు. పొరబాటుగా యిచ్చారంటే, మమ్మల్నే మందలిస్తారు. That itself indicates how the Secretariat is functioning. This 230111 itself is an indicator for the Government to be more cautious and also take care to see that some change may be brought in the attitude of such employees. గవర్నమెంట్ స్టాఫ్‌కి సేర్పవలసింది చాలా వుంది.

పా.4.20

మనం రెండు సంవత్సరాలైంది ఎం.ఎల్.ఏ.లు అయి. ఇంతవరకు ''హూ ఈజ్ హూ'' అన్న వుస్తకాలు దొరకడం లేదు అధ్యక్షా, మనం ఎలక్ట్ అయిన మొదటి మాసంలోనే ఆ బుక్ రావాలి. ఈరోజు వరకు ఎవరు ఏమిటో తెలియకుండా ఉంది. ఆవిధమైన పరిస్థితులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో

కొనసాగుతున్నాయి. with due apologies to you, I request the Hoble Minister for Legislative Affairs to be more stringent on this. అదేవిధంగా సెషన్స్ జరుగుతున్నప్పుడు the poor employees are staying upto 9.00 AM to 10.00 PM, during session days and you are paying them only Rs.12/- per day towards conveyance. ఇచ్చే ఆ 12 రూ.లు కూ ఈ సంవత్సరం బడ్జెట్‌కు చెందిన డబ్బులు వచ్చే సంవత్సరం వస్తున్నాయి. కాబట్టి వారిపైన కూడా సానుభూతి ఉండాలి. ఈ విషయం గురించి లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ ఆలోచించాలి. క పోలీసు శాఖకు వస్తే the Home Minister probably gave gun to the Finance Minister with a silencer. ఎందుకంటే వారి డిమాండ్స్ గురించి మాట్లాడేటప్పుడు he was totally silent. There was no mention about it. Because when the Home Minister came, he came up with a Rs.512.00 crores Budget. Nothing was mentioned about it. Today the policemen need two things.... మనం ముఖ్యంగా ప్రజలకు విశ్వాసం కల్పించాలంటే, పోలీసు వాళ్లకు బిహేవిరియల్ యాటిట్యూడ్ ఉండాలి, అది రావాలంటే మీరు ఎన్ని ఆదేశాలిచ్చినా సాధ్యం కాదు. ప్లానింగ్ బోర్డు, జిల్లా పరిషత్తు మీటింగ్స్‌లో you enusre that S.P. attend these meetings, so that there will be a direct feed-back from the representatives. ఆవిధంగా ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలన్నింటిని గురించి వారికి వివరించడానికి బాగుంటుంది. అదేవిధంగా Tourism is the most neglected area. Sir, in the coming 10 years, Tourism is a major infrastructure for investments area, where you can make lot of money. Unfortunately, in the case of Andhra Pradesh....

ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే Government have India have recently identified certain tourist important places. Sir, but Andhra Pradesh State does not fit into that scheme. ఆంధ్రరాష్ట్రంలో ఒక్క స్థలం అయినా చూడండి అని చెప్పడం లేదు. మొన్న మినిస్టర్‌గారు చెపుతున్నారు– ఆదిలాబాద్ జిల్లాలో కుంతల వాటర్ ఫాల్స్ డెవలప్ చేయాలంటే అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉందని.,, Sir, you goto Sri Lanka. The country is burning on the one side but on the other lakhs and lakhs of tourists are visiting Sri Lanka. We have to take that as an example, and I request the Government not to give law and order as an excuse. మీకు మరో ఉదాహరణ చెపుతున్నాను. ఎన్.ఆర్.ఎన్.పి ఉంది. You kindly develop it. It is one of the best areas to be developed. అధ్యక్షా, దేవుడి గుళ్ళు కట్టుకోవాలంటే గతంలో సి.జి.ఎఫ్ నుండి నిధులు వచ్చేవి. ఇప్పుడు రావడం లేదు. గుళ్ళు గోడలన్నీ కూలిపోయే

ప్రమాదంలో ఉన్నాయి. అయితే సి.జి.ఎఫ్ నిధుల రిలీజ్ విషయంలో బ్యాన్ పెట్టడం వల్ల గుళ్ళకు రిపేర్స్ చేసుకొనే పరిస్థితి లేదు. అదేవిధంగా మైనార్టీస్ మినిస్టర్ కూడా మజీద్‌లు కట్టుకోవడానికి డబ్బులు రిలీజ్ చేయడం లేదు. అసైన్‌మెంట్స్ కమిటీల విషయానికి వస్తే there is not specific direction from the Government. Every time there is a change. అసైన్‌మెంట్ కమిటీల్లో ఒకసారి ఆర్.డి.వో. కన్వీనర్‌గా ఉంటాడు. ఒకసారి ఎం.ఎల్.ఎ కన్వీనర్‌గా ఉంటాడు. కాబట్టి స్పెసిఫిక్ రూల్స్ ఫ్రేమ్ చేసి you give specific direction that these committes should start functioning.

మనం మొన్నటిదాకా నాన్-ఆఫీషియల్ రిజల్యూషన్ విషయం మాట్లాడుకున్నప్పుడు లక్షల ఎకరాల పంపిణీ కావడం లేదని ఒక ప్రక్కన చెపుతూ వుంటే, ఈ అసైన్‌మెంట్స్ కమిటీల్లో we are not ablel to formulate. సరైన పద్ధతిలో ఫార్ములేట్ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాం. Sir, finally industries.... ఇక స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ విషయానికి వస్తే అధ్యక్షా, ఈ కార్పొరేషన్ నుంచి లోన్ రావాలంటే, గ్రామీణ ప్రాంతం వారికి లోన్ ఇవ్వం అని అంటున్నారు. ఎందుకంటే వారికి కొల్లేటరల్ సెక్యూరిటీ కావాలంటున్నారు. గ్రామంలో ఉండే రెండు ఎకరాలున్నా, దానిని కొల్లేటరల్ సెక్యూరిటీగా తీసుకోవడం లేదు. మండల హెడ్ క్వార్టర్స్‌లో గాని మండలానికి ఒక కిలోమీటర్ దూరంలో గాని ఉన్న భూముల్నే we will take them as security but not in other ares....

అని అంటున్నారు. It is really very glaring because SFC is meant for the development of small scale and medium scale industries. They need lot of encouragement.

ఆవిధంగా లాకునే పెట్టారు. మండల హెడ్ క్వార్టర్స్‌ల్లో భూములు వున్న వారికే ఇస్తాం అని చెపుతున్నారు. దానిని పరిశీలించి, గ్రామీణ ప్రాంతాల యువకుల్ని ప్రోత్సహించేందుకు కొల్లేటరల్ సెక్యూరిటీకి సంబంధించి నిబంధనలు సడలించాలని అందుకు మీరు చర్యలు తీసుకోవాలని I request the Government, through you, Sir.

Mr.Speaker, Sir, today inspite of such hectic activity, you were kind enough to give me this opportunity. I thank you for giving me this opportunity. I wish the concerned Ministers all the best. Thank You.

ANNOUNCEMENT

MR.SPEAKER: I have an announcement to make. Sarvasri

J.C.Divakara Reddy, P.Janardhan Reddy, D.Nagender and Gade Venkata Reddy MLAs were arrested under Section -151 CRPC, AT 1-20 hrs. on 27-9-1996, at A.R.Petrol Bunk, while staging dharna to exempt Ananthapur District from the purview of enhancement of power tariff and water cess, obstructing the free flow of traffic. Later, they were relased at 2.30 PM Now, the reply by the Finance and Legislative Affairs Minister.

శ్రీ కె.బాపిరాజు: చిన్న సజెషన్ సార్. వాళ్ళకు ఉన్న బడ్జెట్ కెపాసిటీని బట్టి మాట్లాడమంటున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, నేను వేరే పద్దులు తీసుకోను. నేను నా పద్దులపై జరిగిన చర్చకు మాత్రమే సమాధానం ఇస్తాను. Administration of Justice, Treasure and Accounts and ohter Fiscal Services, Pensions, Loans Commercial Taxes Administration, Governor and Council of Ministers, Elections, Secretariat and Miscellaneous Administrative services and State Legislature. Sir, these are the demands, for which I am going to give my reply. Sir, first of all, I have to profusely thank tow Members who have spoken on these demands. one, is relating to Commercial Taxes, which was a general suggestion that Commercail Taxes should be reduced, and it can be done etc. Sir, if it is further explained, it is possibel, we will definitely do it. Then Sri Suresh Reddy talked about keeping some pepople here and paying them only Rs. 12/-, I think this is below the minimum wages. If he can give further details we will look into it.

SRI K.R. SURESH REDDY: This money which I had mentioned is being paid in addition to their regular salary and perks which the Government is giving. This Rs.12/- is given because these employees are staying for extra hours.

SRI P.ASHOK GAJAPAHI RAJU: Sir, we will see their Service Conditions, their jobs etc. If anybody is overburdened and the quality of work comes down, we will definitely look into it. Do not worry on that.

Sir, there are also a whole pile of cut-motions, ostly relating to Courts Judgements and other general things. I request the Hobble Members to withdraw their cut-motions and pass the Demands.

శ్రీ కె.రామకృష్ణ: సార్, లెజిస్లేటివ్ ఆఫైర్స్ మినిస్టర్ ఏమి చెప్పారండీ?

శ్రీ వంకా సత్యనారాయణ: సార్‌య చిన్న ఒకసారే అడగండి. who is

who book is under printing. It will be circulated very soon.

సా.4.00

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, Relief on account of natural calamities, administration of survey and statistics, revenue, district administration, stamps adn duties and with your permission, industries... ఇవన్నీ కూడా ఈ రోజు తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడేరు. మీకు తెలుసు. ఈనాడు ల్యాండుకు సంబంధించిన సమస్యలు రాష్ట్రంలో చాలా వున్నాయి. మన రాష్ట్రంలో ఎక్కువ మంది అగ్రికల్చర్ మీద ఆధారపడి వున్నారు. ఏదైనా కొత్తగా తయారు చేయవచ్చును గానీ భూమి వంటి వాటిని మనం కొత్తగా తయారుచేయలేము. భూమిని సరైన విధంగా ప్రిజర్వు చేసుకోవడం, ప్రజల అవసరాలకు తగినట్లు వినియోగించుకోవడం, వారికి సంబంధించిన హక్కులకు భంగం కలగకుండా, సమస్యలు లేకుండా చూస్తే మరి సమస్యలు వుండవు. కాబట్టి వాటికి సంబంధించి భూమి ప్రాధాన్యత మరొకసారి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం వచ్చేక ఎప్పుడూ ఈ భూసమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తూనే వుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చేక సుమారు 8 వేల ఎకరాల యిళ్ళ పట్టాలు 2,63,000 మందికి యివ్వడం జరిగింది. 88,627 ఎకరాలు 57,600 మంది లబ్ధిదారులకు పంచాము. ల్యాండు రిఫారమ్స్ వచ్చాయి. వచ్చేక మొత్తం రాష్ట్రంలో డిక్లరేషన్ చేస్తే 7,44,158 డిక్లరేషన్ వస్తే, 5 లక్షల 93 వేల ఎకరాలు మాత్రమే తీసుకోవడం, 5 లక్షల 23 వేలు పంచడం జరిగింది. లక్షా 50 వేల ఎకరాలు కోర్టుల్లో వివాదాలలో వున్నాయి. వీటన్నింటిని పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలియజేసుకుంటున్నాను. రెండు మూడు సందర్భాలలో చెప్పాను. ప్రత్యేకమైన సమావేశాలు జరిపి అయినా సరే వివిధ రాజకీయ పార్టీల సూచనలు తీసుకున్నాక, స్పెషల్ కోర్టులు పెట్టడమా లేక ఏమి చర్యలు తీసుకుని భూ తగాదాలు కోర్టులలో వున్నవి పరిష్కరిచవచ్చునో చూసి, వచ్చిన భూమిని పేద ప్రజలకు పంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోంది. ఇక ఆర్ఓఆర్‌లు తీసుకుంటే ఈనాడు యిప్పటివరకూ ప్రభుత్వం వచ్చేక కొత్తగా డ్రైవ్ యివ్వడం, జిల్లాలలో రెవ్యూ చేయడం, 86 శాతం పట్టాదారు పాస్ పుస్తకాలు యివ్వడం జరిగింది. రైతాంగానికి అందరికీ యివి చేరలేదని విమర్శను ప్రభుత్వం దృష్టిలో వుంచుకుని ఫారం 17లో ఎక్‌నాలెడ్జిమెంట్ యిచ్చిన దానిలో ఆవిధంగా గ్రౌండు చేయాలని చెప్పడం జరిగింది. అతి త్వరలోనే నూటి నూరు పాళ్ళూ పట్టాదారు పాస్ పుస్తకాలు యివ్వడం జరుగుతుంది. వివీఓలు ఉన్నారు. వారికి సంబంధించినంత

వరకూ జీతాలు పెంచాము. కొన్ని కోర్టు వ్యవహారాలవల్ల ఆగిపోయాయి. కోర్టుల నుంచి రాగానే వారి సమస్య కూడా పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. విలేజి సర్వెంట్స్ 50 వేలమంది వున్నారు. వారికి సంబంధించి నాన్ ఫినాన్షియల్ కమిట్‌మెంట్ డిమాండ్స్ పెట్టారు. వాటిని కూడా పరిష్కరించాము. ఈనాడు స్టాంపు రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ చాలా చక్కగా పనిచేస్తోంది. రూ.400 కోట్లు టార్గెట్ పెట్టి రూ.192 కోట్లు ఇప్పటికే సాధించాము. 119 శాతం చేసుకోగలిగాము. పేద ప్రజలు పన్నులు కట్టలేరని, ధనవంతుల వద్ద పన్నుల రూపంలో తీసుకుని పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని, స్టాంపులు మీద 1 శాతం మంది మాత్రమే యిస్తారని కనుక భారం అయినప్పటికీ ఫరవాలేదని వీటిని డ్రైవ్ చేయడం జరిగింది. తరువాత మొత్తం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను కంప్యూటరైజ్ చేయాలనే ఉద్దేశంతో వున్నాం. రూ.14 కోట్లు ఖర్చు పెట్టి, 3వ ఫేజ్‌లో స్టేట్‌లో రిజిస్ట్రారు ఆఫీసులను కంప్యూటరైజ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రెవిన్యూ యాక్షన్ ప్లాన్ కూడా ప్రిపేరుచేసి, సంవత్సర కాలంలో వీఏఓల నుంచి కలెక్టర్ల వరకూ ఏఏ కార్యక్రమాలు సంవత్సర కాలంలో తీసుకోవాలి, ఏ నెలలో ఎప్పుడు తీసుకోవాలి అనేది రూపొందించడం జరుగుతుంది. రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఏ డిపార్ట్‌మెంటూ చేయని కార్యక్రమాలు చేపట్టి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించే మార్గాలను అన్వేషించడం అవసరం. మొన్న ప్రజల వద్దకు పాలన నిర్వహించిన సందర్భాలలో ప్రజానీకం వద్దకు ప్రభుత్వం పోయిన సందర్భాలలో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ చాలాప్రముఖ పాత్ర వహించింది. రాత్రనక పగలనక కష్టపడ్డారు ఉద్యోగులు. వీరికి వచ్చిన పిటిషన్లు భూ సమస్యలకు సంబంధించినవి. వీటిని పరిష్కరించడంలో యితరుల కంటే మనం ముందున్నాం. కొత్తకొత్త సమస్యలు వచ్చినపుడు వారంతట వారే పరిష్కరించుకునేటట్లు యాక్షన్ ప్లాన్ కూడా ప్రిపేరు చేశాం. ఈనాడు సర్వే ప్రాబ్లమ్స్ కూడా వున్నాయి. సర్వేలు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడో తీసుకున్నాం, మళ్లీ జరగలేదు. ప్రభుత్వం ఆలోచిస్తోంది. మొత్తం రాష్ట్రానికి ఒకసారి సర్వేచేస్తే బాగుంటుందనే ఉద్దేశంలో ఉంది. దురదృష్టం ఏమిటంటే చాలామటుకు ఈనాడు బౌండరీలు లేవు. సమస్యలున్నాయి. ఇబ్బందులు వస్తున్నాయి. ఎవరి ల్యాండు ఏ సర్వే నెంబరులో వున్నది వంటి సమస్యలు తెలంగాణాలో ప్రబలంగా వున్నాయి. వీటిని పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ల్యాండు ప్రొటెక్షన్ కూడా ప్రతిరోజూ అసెంబ్లీలో చర్చకు వస్తోంది. కబ్జాల గురించి వస్తోంది. ల్యాండు ఖరీదు విపరీతం పెరిగిపోవడంతో కబ్జాదారులు పెరిగిపోయి, కొత్తకొత్త డాక్యుమెంట్స్ పుట్టిస్తున్నారు. ముఖ్యంగా

హైదరాబాద్ సిటీలో స్క్వాడ్ యిచ్చినట్లే, రంగారెడ్డి జిల్లాలో కూడా స్క్వాడ్ యిచ్చి ల్యాండును ప్రొటెక్టు చేయాలని, సరోండింగ్స్‌లో ట్యాంకులను ప్రిజర్వు చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సబ్జెక్టు చాలా పెద్దది. మీరు ఇచ్చిన సలహాలకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, మీరిచ్చిన కట్ మోషన్స్‌ను విత్ డ్రా చేసుకోవాల్సిందిగా కోరుతూ, ఈ డిమాండ్‌ను పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి: అధ్యక్షా, డిమాండ్ నెం.12 పోలీసు ఎడ్మినిస్ట్రేషన్, డిమాండ్ నెంబరు 13 జెయిల్స్ ఎడ్మినిస్ట్రేషన్, డిమాండ్ నెం.16 ఫైర్ సర్వీసులు గురించి గౌరవ సభ్యులు మాట్లాడుతూ తమ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు చెప్పినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు సరైన పద్ధతులలో అమలు కావాలన్నా శాంతిభద్రతలు వున్నపుడు, ప్రజలకు రక్షణ కల్పించినపుడే సాధ్యమవుతుంది, అపుడే ఆ కార్యక్రమాలు విజయవంతంగా అమలు కాగలవు.

సా.4.40

ఈ సంవత్సరం శాంతి భద్రతల విషయానికి వచ్చినప్పుడు అన్ని రాజకీయ పార్టీల నాయకులతోటి ఎన్నోసార్లు ఎన్నో సందర్భాలలో చర్చించుకొని వాళ్ళ అభిప్రాయాలు తీసుకొని కొన్ని నిర్ణయాలు అమలుచేసిన సంగతి మీ అందరికీ తెలుసు. రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడడం కోసం అయితేనేమి, ఎక్స్‌ట్రిమిస్టులతో అయితేనేమి ఫ్యాక్షన్ పాల్టిక్స్‌తో అయితేనేమి కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలలో చూసినట్లయితే కొన్ని సంవత్సరాలుగా అక్కడ గ్రూపు తగాదాలు ఉన్నాయి. ఈనాడు స్పెషల్‌గా ఒక ఐ.జి.ని పోస్టు చేయడం జరిగింది. ఇప్పుడు వరదరాజుల రెడ్డిగారు కొన్ని సలహాలు చెప్పారు. ముఖ్యంగా నేరస్థుల విషయానికి వచ్చేటప్పటికి ముద్దాయిలపై సరైన చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో లైసెన్స్‌లేని ఆయుధాలను, బాంబులను రికవరీ చేయడమే కాకుండా ఎన్నో కేసులు పెట్టడం కొంతవరకు శాంతి భద్రతలను కాపాడడం కోసం తగుచర్యలు తీసుకోవడం జరిగింది. కడప విషయాన్ని చూసినట్లయితే నిజంగా సామాన్య ప్రజానీకాన్ని ఎవరినైనా అడిగినట్లయితే పోలీసు వ్యవస్థ బాగా వుందని మాట్లాడుకుంటున్నారు. కొందరికి ఇబ్బంది వుంటే ఉండవచ్చు. అక్కడ రైడింగ్స్ విషయానికి వచ్చినప్పుడు 1994లో 155 వుంటే ఈరోజు కేవలం 93 ఉన్నాయి. హర్ట్ కేసెస్ విషయానికి వస్తే 1994లో 456, 1995లో 500, ఇప్పుడు 434 ఉన్నాయి. ఐ.పి.సి. కేసులు విషయానికి వస్తే 1994లో 2055, 1995లో 2036, ఈరోజు 1870 ఉన్నాయి. శాంతి భద్రతల విషయంలో పోలీసుల పనితీరు ఎస్.పి.లు కాని మిగతావాళ్ళు కాని

చాలామంది ఎప్రిషియేట్ చేసిన సంఘటనలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికలలో కాని స్థానిక సంస్థల ఎన్నికలలో కాని చూసినట్లయితే కొన్ని ప్రాంతాలలో నక్సలైట్లు ''ఎన్నికలలో పాల్గొనవద్దు అని, ఎన్నికల్లో పాల్గొన్నట్లయితే మేము ఊరుకొనేది లేద''ని బంద్ కాల్ ఇచ్చిన సంఘటనలు కూడా మీ అందరికీ తెలుసు. పోలీసులు ప్రాణాలు సైతం తెగించి ఎన్నికలు జరిపించడం కోసం నక్సలైట్లు యొక్క బంద్‌ను విఫలం చేశారు. శాంతి భద్రతలు కాపాడడం కోసం ఎంతో కృషిచేస్తున్నారు. అయినా కూడా అక్కడక్కడ కొన్ని సంఘటలు జరుగుతున్నాయి. పోలీసు అధికారులు ఎవరైనా పొరపాటు చేసినట్లయతే ఈ మధ్యన కొన్ని చర్యలు తీసుకొన్న సంగతి మీ అందరికీ తెలుసు. వరదరాజులు రెడ్డిగారు మాట్లాడుతూ లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం విషయం గురించి చెప్పారు. వీళ్ళమీద బ్యాన్ పెట్టినపుడు కూడా ఎవరైతే జనజీవన స్రవంతిలో కలుస్తారో వారికి పునరావాసం కల్పించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. గతంలో నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం. ఎప్పటికప్పుడు రివ్యూ చేయడం కోసం పునరావాసం కల్పించడం కోసం క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. నక్సలైట్లు వల్ల ఎవరైతే ప్రాణాలు కోల్పోతున్నారో, ఆస్తులు కోల్పోతున్నారో వాళ్ళకి నష్టపరిహారం చెల్లించడం కోసం ఉద్యోగాలు ఇవ్వడం కోసం ఎప్పటికప్పుడు సంబంధిత జిల్లా అధికారులు తగుచర్యలు తీసుకుంటున్నారు. దానిని రాష్ట్రస్థాయిలో రెవ్యూ చేయడం జరుగుతుంది. అదేవిధంగా విద్యాసాగర రావుగారు, ఓవైసీగారు మాట్లాడుతూ కంట్రోలు రూమ్స్ విషయం చెప్పారు. రోజురోజుకు జనాభా పెరిగి పోతున్నది. జనాభాను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్స్, క్రైం పోలీస్ స్టేషన్స్ సిబ్బందిని పెంచవలసిన అవసరం ఉంది. పోలీసు సంక్షేమం విషయానికి వచ్చినట్లయితే ఎప్పటికప్పుడు సంబంత సిబ్బంది కోసం అలవెన్సులు అందజేయడం జరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు సిబ్బందికి ఇప్పటివరకు 30 వేల క్వార్టర్స్ కట్టించుకోగలిగాము. ఇంకా 2వేల క్వార్టర్లు ఈ సంవత్సరం పూర్తి చేసుకోబోతున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా 1477 పోలీస్ స్టేషన్స్ వున్నాయి. సర్కిల్ ఆఫీసెస్ 363 ఉన్నాయి. సబ్ డివిజన్ ఆఫీసెస్ 137 ఉన్నాయి. భవనాలు కట్టించుకోడానికి ఈ సంవత్సరం మంజూరు చేసుకొని అంచలంచలుగా అన్నీ భవనాలు కట్టించుకోవాలని తగుచర్యలు తీసుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రిగారు రాష్ట్ర స్థాయిలో అందరి అధికారులతో ఎన్నోసార్లు చర్చించడం జరిగింది. ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొని చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా పనిచేయవలసిన ఆవసరం వున్నదని ప్రజలలో విశ్వాసం కల్పించవలసిన అవసరం వుందని ఎన్నోసార్లు చెప్పడం

జరిగింది. కావలసిన అవసరాలు తీర్చాలనే ఆలోచనతోటే గత సంవత్సరం ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నప్పటికీ కొన్ని మంజూరులు ఇవ్వడం జరిగింది. పోలీస్‌స్టేషన్‌కు వెళితే గతంలో స్టేషనరీ కూడా లేని పరిస్థితులు ఉండేవి. ప్రతి సంవత్సరం కూడా పోలీస్‌స్టేషన్‌లో స్టేషనరీ కోసం కోటి రూపాయలు మంజూరు ఇవ్వడం జరిగింది. ఈ 2 కోట్ల 37 లక్షల రూపాయలు ఫర్నీచర్‌కు మంజూరు ఇవ్వడం జరిగిది. ఎస్.పి. ఆఫీస్‌కు ఫేజ్డ్ మ్యానర్‌లో కంప్యూటరైజేషన్ చేయాలని ఆలోచనతోటే అదనంగా ఒక కోటి 50 లక్షల రూపాయలు అంది ఇవ్వబోతున్నారు. కలెక్టరు, ఎస్.పి.సంబంధిత ముఖ్యమైన ఆఫీసర్లకు అందరికీ ఈరోజు హాట్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. డెకాయిట్స్‌కాని రాబరీస్‌కాని ఈరోజు పెరిగిపోయిన మాట వాస్తవం. అందుకని ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో క్రైమ్ కంట్రోల్ స్క్వాడ్రన్స్‌ను రేంజిస్థాయిలో ఏర్పాటుచేయడం జరిగింది. మంచి రిజల్ట్స్ కూడా వచ్చాయి. ఈ 5 నెలల కాలంలో చూసినట్లయితే 900 నేరస్థులను అరెస్టు చేయడం జరిగింది. 550 డెకాయిట్లు, 250 రాబరీస్ జరిగినాయి. 500 ఇండ్ల దొంగతనాలను పరిష్కరించి ఒక కోటి 70 లక్షల రూపాయలు రికవరీ చేయడం జరిగింది. స్పెషల్‌గా చీఫ్ జస్టిస్‌గారు 7 కోట్ల రూపాయలు రేంజస్ లెవెల్లో ఇచ్చారు. స్పెషల్‌గా పి.పి.లకు కూడా మంజూరు ఇవ్వడం జరిగింది. విద్యాసాగర రావు మాట్లాడుతూ కేసులు బాగా పెండింగ్‌లో వున్నాయి అని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 80 వేల కేసులు కోర్టులలో పెండింగ్‌లో వున్నాయి. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. కొన్ని కోర్టులలో పి.పి.లు లేక కొన్ని కోర్టులలో ఎ.పి.పి.లు లేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 81 పోస్టులు ఎ.పి.పి,లను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. త్వరలోనే రిక్రూటుమెంట్ చేయడం జరుగుతుంది. ఎవాల్యుయేషన్ విషయానికి వస్తే సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. పోలీస్‌స్టేషన్ స్థాయిలో, సర్కిల్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో సర్‌ప్రయిజ్ విజిట్స్ ఇన్‌స్పెక్షన్స్ ఏర్పాటు చేయడం కోసం తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఫిజికల్ ఫిట్‌నెస్ విషయంలో పెరేడ్స్ తప్పకుండా చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డి.ఎస్.పి., ఎస్.పి., డి.ఐ.జి స్థాయిలో సర్‌ప్రయిజ్ విజిట్స్ చేయాలన ఇన్‌స్పెక్షన్ చేయాలని అదనంగా కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రజల నుంచి కంప్లయింట్స్ వచ్చినట్లయితే సంబంధిత అధికారులతోటి చర్చించి అధికారుల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. పోలీస్ చట్టాన్ని తీసుకురావాలని నేషనల్ పోలీస్ కమిషన్ వాళ్ళు రికమండ్ చేశారు. దానకి అనుగుణంగానే మన రాష్ట్రంలో ఒక సమగ్రమైన చట్టాన్ని తీసుకురావడం

కోసం తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

సా.4.50

ఎన్నో ట్రాఫిక్ సమస్యల గురించి చెప్పారు, అది వాస్తవం. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రోజురోజుకూ వెహికిల్స్ బాగా పెరిగిపోతున్నాయి. ట్రాఫిక్ రూల్స్‌ను ఎవరూ పాటించడం లేదు.. అందుకని ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికి తగుచర్యలు తీసుకోబోతున్నాము. క్రైమ్స్ విషయానికి సంబంధించి, క్రైమ్ పోలీస్ స్టేషన్లను అదనంగా మంజూరు చేయాలని ముందుకువెళుతున్నాము. కొన్ని ఓల్డ్ పోలీస్‌స్టేషన్ల గురించి చెప్పారు. వాటిన కూడా స్ట్రెంగ్తెన్ చేయడం కోసం, మంజూరు చేయడం కోసం కొన్ని చర్యలు తీసుకోబోతున్నాము.

ఈరోజు ఈ డిమాండ్ల సందర్భం మీ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు చెప్పారు. వాటిని అన్నిటినీ దృష్టిలో ఉంచుకుని మునుముందు ప్రభుత్వం పోలీసుశాఖకు ప్రజలతో మంచి సంబంధాలు వుండేలా, పోలీసుశాఖకు మంచి పేరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. స్పీకరు గారు సమయం లేదని అంటున్నారు కాబట్టి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ కట్ మోషన్లను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ, ఈ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.విద్యాధరావు: అధ్యక్షా, 21 మంది గౌరవ శాసనసభ్యులు తమ యొక్క అమూల్యమైన సందేశాలను, సలహాలను, వివిధ డిమాండ్లమీద ఇచ్చారు. ఎక్కువమంది గ్రామీణాభివృద్ధి గురించి వారి యొక్క దృష్టిని కేంద్రీకరించి, అభిప్రాయాలను వెలిబుచ్చారు. వారందరికీ సమాధానం చెప్పాలంటే, కనీసం 60 నిమిషాల సేపైనా చెప్పాలి. మా బాపిరాజుగారు 10 నిమిషాలలో ముగించాలని కోరుతున్నారు. వీలైనంత త్వరలో ముగించడానికి ప్రయత్నిస్తాను కాని, వారియొక్క అనుమానాలు తీర్చడానికి వివరాలు మాత్రం ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా, కోదండరెడ్డిగారు ప్రప్రథమంగా మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి అదనం నిధులు కేటాయించారు, గత సంవత్సరం కంటే మెరుగని ప్రభుత్వాన్ని అభినందించడం జరిగింది. కొంతమంది అదే సమయంలో నిధులు సరిపోవు. ఇంకా అదనంగా నిధులను కేటాయించాలని అభిప్రాయపడ్డారు. రూ.859.00 కోట్లు దీనికి కేటాయించడమే కాకుండా, సెంట్రల్ షేర్ కూడా మేము ఏదో పాంటు జేబులో పెట్టుకుని బయట పెట్టలేదని మా మిత్రులు మురేష్‌రెడ్డిగారు అన్నారు. దానికి సుమారు

రు.506.00 కోట్లు మనకు కేటాయించడం జరిగింది. మొత్తం రు.1365 కోట్లకు ఎట్టి పరిస్థితులలోనూ తగ్గకుండా పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్‌కు ఈనాడు నిధులు ఖర్చుపెట్టడం జరుగుతుంది. సూచనప్రాయంగా కొన్ని మ్యాచింగ్ గ్రాంటులను బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఉదాహరణకు రూరల్ డెవలప్‌మెంట్‌కు దాదాపు రు.43.00 కోట్లు మన స్టేట్ షేర్ అయితే, కేవలం రు.28.00 కోట్లు చూపించడం జరిగింది. ఆవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ ఏమైతే రిలీజ్ చేస్తారో, దానికి మ్యాచింగ్ గ్రాంట్లు రాష్ట్రప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

గత 3 సంవత్సరాలుగా తీసుకుంటే, ప్రతి సంవత్సరం ఆదనంగా మనం ఖర్చు పెడుతూనే వచ్చామని, తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నిధులకు ఎటువంటి కొరత లేదని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రప్రథమంగా మార్చి 1995లో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్తు, అదేవిధంగా జూన్, జూలైలలో గ్రామ పంచాయతీలకు, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాము. కాని మిత్రులు విద్యాసాగరరావు వంటి అనుభవం వున్న వ్యక్తులు కొన్ని విమర్శలు చేయాలని చేశారో, లేక వాస్తవాలు తెలియక చేశారో తెలియదు కాని, కొన్ని విమర్శలు చేశారు. షెడ్యూల్డు ఏరియాలలో ఎలక్షన్లు నిర్వహించలేకపోయాము. ఫలితాలు ప్రకటించలేకపోయామని చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టులో జడ్జిమెంట్ రిజర్వ్ అవడం వల్ల, రాజ్యాంగ సవరణవల్లనైతేనేమి, రాష్ట్ర యాక్ట్‌లో నైతేనేమి, కొన్ని లోపాలు ఉన్నాయని జగన్నాధ మిశ్రాగారు పంచాయతీరాజ్ మినిస్టర్స్ మీటింగు పెట్టినపుడు వారి దృష్టికి జనవరి 1996లో తీసుకురావడం జరిగింది. అదేవిధంగా మొన్న ముఖ్యమంత్రుల మీటింగ్ జరిగినపుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పార్లమెంటులోనే హామీ ఇవ్వడం జరిగింది. కేంద్రమంత్రిగారు రాజ్యాంగ సవరణ చేసి, నోటిఫైడ్ ఏరియాలలో కూడా ఎలక్షన్లను సక్రమంగా నిర్వహించడానికి అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టంగా పార్లమెంట్‌లో స్టేట్‌మెంట్ చేయడం జరిగింది.

మీరు అమెంట్‌మెంట్ తీసుకొచ్చి ఎన్నికలు జరపలేక, అస్యూరెన్స్‌తోనే సరిపుచ్చుతున్నారు. Is it not the failure on the part of the state governemnt. కొంతమంది చెప్పారు, కేంద్రప్రభుత్వం ఇస్తున్న విధులను రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా ఖర్చు పెట్టడంలేదని. మిత్రులు సురేష్ రెడ్డి గారు తెలుసుకోవాలి. ఆంధ్ర రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సామాన్య నిధులకంటే కూడా ఆదనంగా కేంద్రం నుంచి తెచ్చుకోగలిగాము. భారతదేశంలో ఏకైక రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం మాత్రమే. యి.ఎ.ఎస్.లో దాదాపు రూ.61.00 కోట్లు 80-20

పర్సంట్‌లో అడిషనల్‌గా తెచ్చుకోగలిగాము. జె.ఆర్.వై.లో, రూరల్ డెవలప్‌మెంట్ క్రింద రు.80.00 కోట్లు అదనంగా తెచ్చుకోగలిగామని చెబుతున్నాను. డి.పి.ఎ.పి.లో కేంద్రనిధులు రూ. 7.00 కోట్లు రాష్ట్రప్రభుత్వ నిధులతో పాటు దాదాపు రూ.12.45 కోట్లు తెచ్చుకోగలిగాము. సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్, డి.పి.ఎ.పి.లో ఆంధ్ర రాష్ట్రానికి తప్ప ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదు. ఇదే కాకుండా స్థానిక సంస్థలను బలపరచాలనే అభిప్రాయంతో రాష్ట్రప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కమీషన్‌ను నియమించడం జరిగింది. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ కూడా వివిధ సంస్థలలో సంప్రతింపులు జరుపుతున్నారు. వారు కూడా రిపోర్టు త్వరగా ఇవ్వాలని చూస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను ఏమాత్రం విస్మరించకూడదనే ఉద్దేశ్యంతో పంచాయతీలకు అదనంగా నిధులు సమకూర్చడానికి, మండల ప్రజా పరిషత్తులకు నిధులు సమకూర్చడానికి అన్ని చర్యలు తీసుకుని, అదేవిధంగా బ్లెసింగ్ ఇన్ డిజ్‌గైజ్ క్రింద 10వ ఫైనాన్స్ కమిషన్ వరుసగా 4 సంవత్సరాల పాటు మన రాష్ట్రానికి కూడా దాదాపురు.8760 కోట్లు అదనంగా పంచాయతీలకు శాంక్షన్ చేయడం జరిగింది. ఇదే కాకుండా ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీము క్రింద, సభ్యులందరికీ తెలుసు, కేవలం 185 బ్లాకులుంటే, ఈ ప్రభుత్వం చేసిన కృషివల్లనే మొట్టమొదటిసారిగా ఈనాడు కేంద్ర రూరల్ ఎంప్లాయిమెంట్ మినిస్టర్‌గారు మన రాష్ట్రానికి 59 అడిషినల్ బ్లాకులను శాంక్షన్ చేసినట్లుగా చెప్పడం జరిగింది. మరిన్ని బ్లాకులను కూడా శాంక్షన్ చేయబోతున్నారని తెలియజేస్తున్నాను.

మంచినీరు గురించి అయితే, ఈ సంవత్సరం ఎంత కేటాయించబడుతోంది, అసలు అంచనా అంటూ ఉందా అని అన్నారు. గత సంవత్సరం రూ. 120.00 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 132.00 కోట్లు కేటాయించాము. ఇప్పటికి రూ. 22.00 కోట్లు విడుదల చేయడం జరిగింది అన్ని జిల్లాలకు. అదే కాకుండా మరొక రూ. 20.00 కోట్లు రేపు సోమవారం నాడు విడుదల చేయబోతున్నాము. సబ్‌మెర్షన్ ప్రాజక్టుల గురించి చెప్పారు. ఫ్లోరైడ్, బ్రాకిష్, ఎక్కువగా ఉందని చెప్పారు. చాలా సంతోషం. ఇప్పుడైనా సరే, కొంతమంది మిత్రులు ఈ రాష్ట్రంలో ఫ్లోరైడ్ కంటెంట్ విలేజెస్, బ్రాకిష్ వాటర్ ఉందని గుర్తించారు.

(శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలైతే, ఎన్ని గ్రామాలకు పరిష్కారం చేయగలిగారో ఎవరైతే ఈ ప్రస్తావన చేశారో వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని

మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం మేము 26 ప్రాజక్టులకు ప్రపోజల్స్ కేంద్రానికి ఇచ్చాము. 10 ప్రాజక్టులకు అనుమతిని పొందాము. 16 ప్రాజక్టులు యాక్టివ్ కన్‌సిడరేషన్‌లో ఉన్నాయి. త్వరలో మరొక నాలుగు ప్రాజక్టులకు ప్రతిపాదనలు పంపడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. దాని కోసం ఈ సంవత్సరం కూడా కేంద్ర ప్రభుత్వం రూ. 71.00 కోట్లు కేటాయించడం జరిగిందని సోదరులందరికీ మనవి చేస్తున్నాను.

సా.5.00

గ్రామీణ ప్రాంతంలో పావర్టీ ఎలివేషన్ ప్రోగ్రాం క్రింద బ్యాంకర్స్ ఏది అనరీ చేయడం లేదన్నారు. స్టేట్ లెవెల్‌లో ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన మీటింగ్ పెట్టమని అన్నారు. ఈ విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈనాడు జిల్లా కలెక్టర్లకు, జిల్లా ప్రాజక్టు డైరెక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డిసెంబరు లోపు యాక్షన్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయకపోతే, స్టేట్ లెవెల్‌లో బ్యాంకర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి ఇంప్లిమెంట్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రూరల్ డెవలప్‌మెంట్ కోసం ఈనాడు కేంద్ర ప్రభుత్వం దేవెగౌడ గారి నాయకత్వంలో కామన్ యునైటెడ్ ఫ్రంట్ ప్రోగ్రాం క్రింద మినిమం బేసిక్ సర్వీసెస్ ప్రొవైడ్ చేయడం కోసం రూ.30,000 కోట్లు 8వ పంచవర్ష ప్రణాళికలోది కాకుండా 9వ పంచవర్ష ప్రణాళికలో రూ.60,000 కోట్లు పెంచాలని ముందే సురేష్‌రెడ్డి గారు గుర్తించారు. కాంగ్రెస్ వారు ఆ విధంగా కేటాయించారని చెబుతున్నారు. 30,000 కోట్లకు, 60,000 కోట్లకు పొంతన ఎక్కడ ఉంది? నాకు అర్థం కావడం లేదు. అయినప్పటికీ ఈ సంవత్సరం అదనంగా బడ్జెట్‌లో రూ.2,400 కోట్ల పైచిలుకు రూరల్ డెవలప్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని చూస్తున్నారు. మినిమం బేసిక్ సర్వీసెస్, లింక్ రోడ్స్ లేవని కనీస మంచినీటి సరఫరా లేదనే ఉద్దేశ్యంతో ముఖ్యంగా ప్రైమరీ ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్‌కి ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. ఇటువంటి వాటికిగాను అదనంగా నిధులు మన రాష్ట్రానికి రానున్నాయని మనవి చేస్తున్నాను. రూరల్ శానిటేషన్‌కి సంబంధించి 10 లక్షలు వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు మనతో డిస్కస్ చేయడానికి అపాయింట్‌మెంట్ ఇచ్చారు. మనతో చర్చలు జరుగుతున్నాయి. అది త్వరలోనే శాంక్షన్ అవుతుందని ఆశిస్తున్నాను. అలా అయితే ఈ రాష్ట్ర అవసరాలు తీరుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.బాపిరాజు: రూరల్ వాటర్ స్కీమ్ గురించి చెప్పమనండి.

శ్రీ కె.విద్యాధరరావు: ఇందాకే చెప్పాను. రూ.132 కోట్లు దీనికి కేటాయించారు. ప్రాజక్ట్ సబ్మిషన్ క్రింద ఈనాడు రూ.71 కోట్లు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి కేటాయించింది.

శ్రీ కె.బాపిరాజు: ఎంత విడుదల చేశారో చెప్పమనండి.

శ్రీ కె.విద్యాధరరావు: ఇందాకే చెప్పాను. ఇప్పటికి రూ.22 కోట్లు విడుదల చేయడం జరిగింది. సోమవారం రూ.20 కోట్లు విడుదల చేస్తామని చెబుతున్నాను.

శ్రీ డి.నాగేందర్: పెండింగ్ బిల్స్ గురించి చెప్పమనండి.

SRI K.VIDYADHARA RAO: I have already said that the funds are being released and bills are paid. There is not going to be any deficiency.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె.విద్యాధరరావు: గౌరవ సభ్యులందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తప్పకుండా వారి సూచనలు పరిగణనలోకి తీసుకుంటాను. ముఖ్యంగా విద్యాసాగరరావు జీరో అవర్‌లో 4 అంశాలు లేవనెత్తారు. Regarding the conduct of election in the notified areas.

29 సబ్జక్ట్స్ గురించి చెప్పారు. మండల ప్రజాపరిషత్తులకు 15 సబ్జక్ట్స్ 73వ అమెండ్‌మెంట్ ద్వారా అసైన్ చేయడం జరిగింది. ఈ మాట వాస్తవం. ఈనాడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలన చేస్తున్నాయి. ఈ రోజు ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి ఒక కమిటీ నియామకం చేయడం జరిగింది. This committee is going to tour throught the state to verify the implementation of transfering of these 29 subjects and also will hold workshops at mandal levels for transfering these 29 subjects to local bodies.

ఆ నివేదిక వచ్చిన తరువాత తప్పకుండా పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుంది. పంచాయతీరాజ్ ఛాంబర్స్ గురించి చెప్పారు. 1994లో కమీషన్‌ని నివేదిక ఇవ్వమని ప్రభుత్వం అడగడం జరిగింది. 7/95న ఈ పంచాయతీరాజ్ ఛాంబర్‌ని రద్దు చేయాలని నేను రాక ముందే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎందుకంటే వారి రశీదులు రూ.46 లక్షలకు సంబంధించి రావలసి ఉంటే రూ. 63 లక్షలు బకాయి పెట్టారు. అదీ కాకుండా ఫంక్షనింగ్ సరిగ్గా లేదని దానిని వైండప్ చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అక్కడున్న ఉద్యోగస్తుల విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది. వవర్స్ ట్రాన్స్‌ఫర్ చేయలేదు. సర్పంచ్ కానివ్వండి, జడ్.పి.టి.సి అయినా, యం.పి.టి.సి

అయినా ఎవరయినా కానివ్వండి. విద్యాసాగరరావు గారి సభ్యులు కరీంనగర్ జడ్.పి.టి.సిలో ఉన్నారు. వారిని అడిగి తెలుసుకోమనండి. వారంతా ఈ ప్రభుత్వాన్ని ఏవిధంగా అభినందించారో తెలుసుకోమనండి. జడ్.పి.టి.సి వారు కోరిన కోర్కెలు ఈ ప్రభుత్వం ఏవిధంగా అంగీకరించిందో, చట్టంలో లేనివి, రాజ్యాంగంలో లేనివి ఈ ప్రభుత్వం గుర్తించి గౌరవించింది. వారంతా ఈనాడు సంతోషంగా ఉన్నారు. యం.పి.టి.సి సభ్యులకు సంబంధించినంతవరకూ ఆ సంఘాలతో మాట్లాడడం జరిగింది. యం.పి.టి.సి సభ్యులు, పంచాయితీల్లో ఇన్‌వైట్ చేయడం జరిగింది. ఈ రోజు వరకు డి.ఆర్.డి.ఎ సెలెక్షన్ ఆఫ్ బెనిఫిషరీలో వారిని మెంబర్స్ చేయడం జరిగింది. మండల ప్రజాపరిషత్తు నిధులు పెంచడం కోసం, వారికి అవకాశాలు ఎక్కువ కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసి 15 శాతం జె.ఆర్.వై ఫండ్స్ నవంబర్ 1వ తేదీ నుండి మండలానికి తరలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రూరల్ శానిటేషన్ శాంక్షనింగ్ అండ్ మెయింటెనెన్స్‌కి సంబంధించి అవి ఈనాడు మండలాలకు ఇవ్వడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. హౌజింగ్ గురించి సభ్యులు బాపిరాజు గారు అడిగారు. ఈనాడు ఆర్థిక పరిస్థితి గురించి వివరంగా చెప్పడం జరిగింది. ఆది ఇంప్రూవ్ అయినప్పుడు తప్పకుండా వారి కోర్కె పరిశీలిస్తాను. వారు దానితో సంతృప్తి చెంది వారి కోర్కెలు ఇచ్చారు. అవి అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. గ్రామ పంచాయతీ విషయంలో సర్పంచ్‌కి సంబంధించి చెక్ పవర్ విషయంలో కొంత మంది సభ్యులు ఇక్కడ నిరాకరించారు. ఎన్నుకొన్న వ్యక్తులకు గౌరవం ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం గ్రామ పంచాయతీలో సర్పంచ్‌కి చెక్ పవర్ ఇవ్వడం జరిగింది. జె.ఆర్.వై. ఎందుకు ఇవ్వకూడదు? గౌరవ సభ్యులు చెప్పినట్టు 80 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం నుండి లభిస్తుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని గైడ్ లైన్స్ పెట్టారు. దాని ప్రకారంగా ఈ రోజు ఇంప్లిమెంట్ చేయాలని అందువల్ల ఇద్దరు నామినీస్ పెట్టక తప్పలేదు. ఈనాడు స్థానిక సంస్థలో ప్రజా ప్రతినిధులను గౌరవించి స్థానిక సంస్థల మీద పూర్తి విశ్వాసం ఉండబట్టే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థల్లో ఎన్నికలు జరపడం జరిగింది. గత ప్రభుత్వాలు ఎన్నికలు జరపలేదు. స్థానిక సంస్థలను బలపరుస్తూ ఈ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకున్నదని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ దాదాపు అందరూ చాలా కట్ మోషన్స్ ఇచ్చారు. పెద్ద మనస్సుతో వాటిని విత్ డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. వాటిని పరిశీలించి నిర్ణయం

తీసుకుంటామని మనవి స్తున్నాను. డిమాండ్ నం. 36, డిమాండ్ నం, 14, డిమాండ్ నం. 40 అన్ రూరల్ డిపార్ట్‌మెంట్, స్టేషనరీ అండ్ ప్రింటింగ్ డిపార్ట్‌మెంట్, విలేజ్ అండ్ స్మాల్ ఇండస్ట్రీస్ ఈ పద్దులను ఆమోదించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* **శ్రీ సింహాద్రి సత్యనారాయణ:** ప్రభుత్వ ఖజానా మీద భారం వేయని డిమాండ్ ఇది ఒక్కటే. ప్రభుత్వం మొట్టమొదట చెల్లించినప్పటికీ తరువాత డిపార్ట్‌మెంట్ అమౌంట్ రీ-ఇంటర్స్ చేస్తుంది. కాబట్టి ఈ డిమాండ్ ప్రభుత్వానికి ఎటువంటి భారం లేని డిమాండ్. ఇంతకుముందు సభ్యులు బుచ్చి మహేశ్వరరావు, సురేష్‌రెడ్డి మాట్లాడారు.

సా.5.10

వారు మాట్లాడుతూ లక్షలాది ఎకరాల దేవాలయ భూమి భూస్వాముల ఆధీనంలో ఉన్నందువల్ల మెయిన్‌టెనెన్స్‌కి వీలు కావడం లేదని, వాటిని స్వాధీనం చేసుకుని పేద రైతులకు ఇవ్వాలని అన్నారు. అందువల్లనే 1987లో యాక్ట్ 30/87 ఎండోమెంట్ యాక్ట్‌ని పాస్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. దింట్లో సెక్షన్ 82, క్లోజ్ వన్ అండ్ టు ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది, క్లోజ్ వన్ ప్రకారం ఆరోజున ఉన్న కౌలు రద్దైపోవడం క్లాజ్ (2) ప్రకారం స్మాల్ ఫార్మర్స్‌కి అవకాశం ఇచ్చాము. ఎందుకంటే 75 శాతం మార్కెటు రేటు నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో చెల్లించేట్లు ఇవ్వడం జరిగింది. అందువల్ల బిగ్ ఫార్మర్స్ హైకోర్టుకి వెళ్ళారు. స్మాల్ ఫార్మర్స్‌కి, బిగ్ ఫార్మర్స్‌కి తేడా ఏంటి? టెనెన్సీ అంటే టెనెంటటే అని స్ట్రక్ డౌన్ చేయడం జరిగింది. దీనిపైన సుప్రీంకోర్టుకి వెళ్ళడం జరిగింది. అది అక్కడ పెండింగ్ ఉంది. అది తేలిన తరువాత స్వాధీనం చేసుకొంటాము. అదే కాకుండా ఏవైతే ఆర్థికంగా లాభాలు లేని భూములు ఉన్నాయో వాటిని సేల్‌కి తీసుకోవడం జరిగింది. ఆవిధంగా చేయడం వల్ల ఇన్‌స్టిటయ్షన్‌కి లాభం వస్తుంది. ఆ రకంగా వీకర్ సెక్షన్స్‌కి ప్రభుత్వం అమౌంట్ చెల్లించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వం, ప్రభుత్వ భూములను ఏవిధంగా చూస్తుందో అదేవిధంగా ఎండోమెంట్ భూములను చూస్తుంది. ప్రభుత్వ భూములనైతే ఫ్రీగా ఇవ్వవచ్చు. ఎండోమెంట్ యాక్ట్, గైడ్‌లైన్స్ ప్రకారం ఫ్రీగా ఇవ్వడానికి వీలు లేదు. మార్కెటు రేటు ప్రకారం ఇవ్వాలి. అది దీంట్లో ఉన్న సమస్య. ఎవరో మహానుభావులు గిఫ్ట్‌గా దేవాలయాలకు ఇచ్చిన భూములు ఇవి. అందువల్ల మార్కెట్ రేటు ఇస్తేనే ఇవ్వాలని ఎండోమెంట్ యాక్ట్‌లో రూల్స్ చెపుతున్నాయి. కొన్ని దేవాలయ భూములకు పట్టాలు యిర్రెగ్యులర్‌గా ఇచ్చినట్టు చెప్పారు. ఎండోమెంటు భూములు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌కు స్వాధీనం చేయడం వరకే. ఆ తరువాత

రెవిన్యూ డిపార్టుమెంటు చూస్తుంది. దానికి డిపార్ట్‌మెంట్‌కి సంబంధం లేదు. ఈవిధంగా పేదలకు పంచి ఇవ్వలేదు. సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్నందువల్ల కూడా ఇవ్వలేకపోతున్నాము. ఆ విషయంలో తగిన చర్యలు తీసుకుంటున్నాము. అన్యాక్రాంతముగా ఉన్న భూములను సర్వే చేయించడం జరిగింది. 16 వేల ఎకరాలు అన్యాక్రాంతమైనట్టు తెలిసింది. కట్‌మోషన్స్‌ని విత్ డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ డిమాండ్స్‌ని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.సీతారాం:- అధ్యక్షా, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ గురించి 21 మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. వారి వారి విలువైన సలహాలు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కొంతమంది సభ్యులు చేసిన సలహాతో నేనూ ఏకీభవిస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలవుతున్నప్పటికీ ఏదైతే స్థానిక స్వపరిపాలన పేరుతో, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అలాగే పట్టణాభివృద్ధికి సంబంధించి అనుకున్నంత అభివృద్ధిని సాధించడంలో కొంతమేరకు వైఫల్యం చెందామని ఒప్పుకోక తప్పదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వ పాలసీలు కానీయండి, స్థానికంగా ఎన్నుకోబడినటువంటి ఎలక్టెడ్ బాడీలు కానీయండి, అధికార యంత్రాంగం యొక్క పర్‌ఫార్‌మెన్స్‌లో ఉన్నటువంటి కొంత లోపం కానీయండి, మొత్తానికి 50 సంవత్సరాలుగా పట్టణాలకు మనం ఇవ్వాల్సిన సివిక్ అమినిటీలు ఇవ్వడంలో, అభివృద్ధిని సాధించడంలో కొంతమేరకు వెనకబడ్డామని ఇక్కడ ఒప్పుకోలసి ఉంది. జనాభా పెరిగింది. అవసరాలు పెరిగాయి. పెరుగుతున్న జనాభాతో బాటు ఆదాయాలు పెరగాలి. ఆదాయాలు పెరిగితేనే మనం ఈనాడు స్థానిక స్వపరిపాలనను మనం నడిపించగలమని గౌరవ సభ్యులకు తెలియంది కాదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే. ఇప్పుడు ప్రధానంగా ఈ మునిసిపల్ పరిపాలనకు సంబంధించి వచ్చినప్పుడు చాలామంది ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించినంత వరకు ఒక డైరక్షన్ ఒక సిస్టంని మనం ఎస్టాబ్లిష్ చేసుకోవడంలో మన వైఫల్యం చెందామని తెలియజేస్తున్నాను. పెరిగిన జనాభాను, వారి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా మనం స్థానిక స్వపరిపాలనను ముందుకు తీసుకువెళ్లాలన్న ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రభుత్వ అధికారులు, నేను, క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయాలు అన్నిటితో అనేకమైన డెసిషన్స్ తీసుకుంటున్న తీసుకుంటున్న విషయం మీకందరుకు తెలిసిందే. వీటిలో ప్రధానమైనది మునిసిపాలిటీలకు వస్తున్న ఆదాయం పరిమితంగా ఉన్న పరిస్థితులలో వాటిని విచ్చలవిడిగా ఒక ప్లాన్ లేకుండా మనం ఖర్చుపెట్టడం కానీయండి దుబారా చేస్తున్న పరిస్థితులలో ఈనాడు మనం జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో 22 మునిసిపాలిటీలలో జీతాలు ఇవ్వలేని

పరిస్థితులు ఉన్నాయని అయిడెంటిఫై చేయడం జరిగింది. వాటికి డైరెక్ట్‌గా గవర్నమెంటు నుంచి గ్రాంట్స్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సభ్యులు శానిటేషన్‌కి సంబంధించిన విషయాల గురించి ఆందోళన చేశారు. రోడ్లు, డ్రయినేజీ, డ్రింకింగ్ వాటర్ మొదలైన సివిక్ అమినిటీలు మనం ఖచ్చితంగా చేసి తీరాల్సినదే. వారికి వస్తున్న ఆదాయాలకు ఒక డైరెక్షన్ ఇవ్వాలన్న ఆలోచనతో ఫైనాన్షియల్‌గా ఆర్థికపరమైన క్రమశిక్షణ ఇవ్వాలన్న ఆలోచనతో ప్రభుత్వం మునిసిపాలిటీలకు ఒక ఫార్మెట్ రిలీజ్ చేయడం జరిగింది. అందుకు సంబంధించినంత వరకు ప్రియారిటీ తీసుకొని గవర్నమెంటు ఇస్తున్న గ్రాంట్లు కానీయండి, షేడ్ బ్రేకప్‌లో కానీయండీ, ఇన్‌సెంటివ్ గ్రాంట్లు కానీయండి, మునిసిపాలిటీల నుంచి ట్యాక్స్ రూపములో కలెక్ట్ చేసినటువంటిది కానీయండీ అన్నిటిలో కూడా మనం ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఇవ్వాలి. ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో ఆ అవసరాలను మనం అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఒక ఫార్మాట్ ఇస్యూ చేయడం జరిగింది. దీనిని అనుసరించి శానిటేషన్, రోడ్లు, డ్రయినేజీ, ఎలక్ట్రిఫికేషన్, ఎడ్యుకేషన్, డ్రింకింగ్ వాటర్ వీటన్నిటినీ మేన్‌టేన్ చేయాలన్న ఆలోచనతో ఇష్యూ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. శానిటేషన్ విషయమై అనేక చర్యలు చేపడుతున్నాము. గార్బేజ్ నుంచి పవర్ ప్రొడ్యూస్ చేసే కార్యక్రమాన్ని విశాఖపట్టణంలో ఫైనలైజ్ చేశాము. అలాగే విజయవాడలో ఎక్సెల్ ఇండస్ట్రీస్ ద్వారా ఫైనలైజ్ చేశాము. హైదరాబాద్‌లో కూడా ఈ ప్రోగ్రాంని టేకప్ చేయడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. హైదరాబాద్‌కి సంబంధించి ఒక ప్రత్యేకమైన ఎం.సి.హెచ్. యాక్ట్ వుందని, దీనిని అన్ని కార్పొరేషన్స్‌కి వర్తింపజేస్తున్నారని దీనిని ఎ.పి. కార్పొరేషన్ యాక్ట్ క్రింద మార్చాలని కొంతమంది గౌరవసభ్యులు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆ సలహాలను తప్పకుండా ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. శానిటేషన్‌కి సంబంధించి అన్ని కార్పొరేషన్స్‌కి కమిషనర్స్‌కి ఆదేశాలు ఇచ్చాము. అక్కడ ఉన్న సెక్షన్ హెడ్స్‌కి అకౌంటబిలిటీ ఫిక్స్ చేసి వార్డ్స్ వారీగా సర్కిల్ వారీగా అకౌంటబిలిటీ ఫిక్స్ చేసి క్లీనింగ్ ఎలా చేయాలన్న విషయమై ఒక స్పష్టమైన డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. మునిసిపాలిటీలకు సంబంధించి ఏరియావైజ్ ఒక కమిటీని వేయడం జరిగింది. వార్డుల వైజ్‌గా కమిటీలు వేయడం జరిగింది. ఈవిధంగా క్లీనింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను.

సా. 5.20 మీ అందరికీ తెలుసు. మరి శానిటేషన్ అన్నది డ్రైవ్ పెట్టడం జరిగింది. అంతా యిప్పుడే జరుగుతుందని చెప్పడం లేదు గాని, ఆ ప్రయత్నం

జరుగుతున్నది. అకౌంటబిలిటీని ఫిక్స్ చేశాము. డ్రై పెట్టాము. అందులో కాంప్రమైజేషన్ లేకుండా కమీషనరును గానీ, అధికార యంత్రాంగాన్ని గానీ చిత్తశుద్ధితో పనిచేసే విధంగా నియమించినాము. అందరూ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. కొంత టైము కూడా పడుతుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారి దగ్గర నుంచి కూడా స్పెషల్ కాన్‌సంట్రేషన్ జరుగుతుందని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డ్రింకింగు వాటరు గురించి గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు, డ్రింకింగు వాటరు అన్నది యిప్పుడు పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఏజన్సీగా మునిసిపాలిటీలు ఎస్టిమేషను తయారుచేసి, ఇన్వెస్టిగేషను తయారుచేసి యిక్కడకు పంపిస్తున్నారు. డ్రింకింగు వాటరును మూడు దశాబ్దాల ముందుచూపుతో యిన్వెస్టిగేషనును పూర్తి చేసి ప్రభుత్వానికి యివ్వడం జరపాలని చెప్పాను. మనం ఫైనాన్షియల్ ఎస్టిమేషను తయారు చేస్తున్నామని కూడా మనవి చేస్తున్నాను. డ్రింకింగు వాటరుకు సంబంధించి పబ్లిక్ హెల్త్‌లో సుమారు 404.78 కోట్ల రూపాయలు ఈనాడు మనం ఎగ్జిక్యూటివ్ ఏజన్సీగా పబ్లిక్ హెల్త్‌ను పెట్టి పనులను పూర్తి చేస్తున్నామని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

డ్రైనేజీకి సంబంధించి కూడా 40 కోట్ల రూపాయలకు ఎక్కువ పెట్టాము. అంటే 40.21 కోట్ల రూపాయల ఖర్చుతో అండర్ గ్రౌండు డ్రైనేజ్ క్లియర్ చేసేందుకు పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు అప్పగించడం జరిగింది. వాటికి స్పష్టమైన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ముందుగా డ్రింకింగు వాటరుకు ప్రయారిటీ క్రింద తీసుకుని మూడు దశాబ్దాలకు అంటే 2001, 2011, 2021 నాటి పెరుగుతున్న జనాభా అవసరములను దృష్టిలో పెట్టుకుని డ్రింకింగు వాటర్ ఇన్వెస్టిగేషన్ చేసి సంబంధించిన రిపోర్టు యివ్వవలసిందిగా ఆదేశించడం జరిగింది. దానికి సంబంధించి సుమారు 61 స్కీములు రాష్ట్రం మొత్తం మీద వున్న మునిసిపాలిటీలకు ఇంప్లిమెంటు చేయడం జరుగుతుంది. అలాగే సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్స్‌తోను, హడ్కో నుంచి, అలాగే ఎల్.ఐ.సి నుంచి లేదా ప్రపంచ బ్యాంకు నుంచి గాని ఫారిన్ ఏజెన్సీల దగ్గర నుంచి మొట్టమొదటిసారిగా ఒక్క సంవత్సరంలో 404 కోట్ల రూపాయలతో ఈనాడు ఒప్పందం కుదుర్చుకుని, మూడు సంవత్సరాల గ్యారంటీతో, మూడు సంవత్సరాల లోపే ఈ స్కీము పూర్తి చేయమని కూడా స్పష్టమైన ఆదేశాలు యివ్వడం జరిగింది.

అలాగే టాక్సేషన్ గురించి పెద్దలు చాలామంది మాట్లాడారు. హోటల్స్ సినిమాహాల్స్ వారు టాక్స్ కడుతున్నారు. అయితే యిక్కడ క్రింద వున్న

అధికార స్థాయిలో కొల్యూషన్ జరుగుతోందని. అందువల్ల టాక్సేషన్ వసూలు చేయడం లేదని అన్నారు. మునిసిపల్ చట్ట ప్రకారం 5 ఏళ్ళకు ఒకసారి రివిజను చేయాల్సి వుంది. బేసిక్‌గా దీనిని రివిజను చేసుకోవలసిన అధికారం ప్రభుత్వానికి వుంది. అయితే ప్రభుత్వం సిన్సియర్‌గా ఆలోచన చేస్తున్నది. ఆవసరం వచ్చినప్పుడు రివిజను చేసి కలెక్టు చేసుకోవలసిందిగా కౌన్సిలుకే అక్కౌంటబిలిటీ పెట్టి, దానిని రివిజను చేసే అధికారం మునిసిపాలిటీలకు యివ్వాలన్న ఆలోచన కూడా ప్రభుత్వానికి వుంది. మనకు 108 మునిసిపాలిటీలు వున్నాయి. అందులో 87 కోట్ల 98 లక్షల రూపాయలు డిమాండు వుంటుంది. కలెక్షను 78 కోట్ల 45 లక్షల రూపాయలు. అలాగే 9 కోట్ల 53 లక్షల రూపాయలుగా మనకు పాలసీ డిమాండు వుంది. కార్పొరేషన్స్‌కు సంబంధించి మొత్తం వైజాగ్, విజయవాడ, గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, వరంగల్ మొత్తం మునిసిపాలిటీలను, కార్పొరేషన్స్‌ను కలిపి 167.62 కోట్ల రూపాయలు మన టోటల్ డిమాండు వుంది. ఇప్పుడు కలెక్షను 151.27 కోట్ల రూపాయలు. 16 కోట్ల 31 లక్షల రూపాయలు యింకా రావలసిన ఎరియర్స్ డిమాండు వుంది. కనుక మనం వీటన్నింటిని డ్రైవ్ పెట్టడం జరిగింది. స్థానిక స్వపరిపాలనా చట్టం పెట్టడం జరిగింది. ఎన్నికలు జరపకపోవడం గురించి కూడా అడిగారు. 14 మునిసిపాలిటీలకు, 2 కార్పొరేషన్స్‌కు, ఆంధ్ర రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ఇన్‌టైములో జరిపిన ఘనత టి.డి.పి ప్రభుత్వానికే దక్కిందని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈనాడు ఈ 14 మునిసిపాలిటీలకు, రెండు కార్పొరేషన్స్‌కు ఎన్నికలు జరుపకపోవడంతో మాకు ఎటువంటి దురుద్దేశ్యం లేదని, మొన్న బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో కూడా తమకు విన్నవించుకున్నాను. కార్పొరేషన్స్‌కు అలాగే నగరం చుట్టుప్రక్కల గల గ్రామాలకు నగరపాలిక బిల్లు ప్రవేశపెట్టి, నగర పంచాయతీలను ఏర్పాటుచేసుకుని కొత్త కార్పొరేషన్స్‌ను ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. దానికి అనుగుణంగా మన నగర సరౌండింగు పంచాయతీలను, గ్రామాలను యిందులో కలపాలన్న దానికి, కొందరు కలపాలనీ, కొందరు కలపకూడదని కోర్టులకు పోయి స్టే తెచ్చుకోవడం జరిగింది. అందువల్ల ఈ ఎన్నికలు జరగడంలో ఆలశ్యం జరిగింది. ఇంచుమించు 14 మునిసిపాలిటీలకు స్టే వెకేట్ అయింది.

హైదరాబాదుకు సంబంధించి మెగా హైదరాబాద్ పాలసీ పెండింగులో వుంది. దానిని ఒక సంవత్సరం బిల్లు ప్రకారం పొడిగించారు. అంతే తప్ప ప్రభుత్వం ఎటువంటి బ్యాడ్ ఇంటెన్షన్‌తోనూ లేదు. తప్పనిసరిగా ఎలక్షన్స్ జరిపిస్తాము. మీ ఆరోపణలు నిజం కాదని తెలియజేసుకుంటున్నాను. పరిపాలనా

సౌలభ్యం కోసం ఎన్నికలు నిర్వహించడం కోసం ఒక సంవత్సరం టైము పొడిగించడం జరిగింది తప్ప వేరే ఉద్దేశ్యం కాదని మరొకసారి తెలుపుతున్నాను. 2,3 నెలలలో అతి త్వరలో ఖచ్చితంగా కార్పొరేషన్స్‌కు, 14 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రజాస్వామ్యం మీద, డెమోక్రసీ మీద టి.డి.పి ప్రభుత్వానికి అపారం అయిన నమ్మకం, గౌరవం వున్నాయని తెలియజేసుకుంటున్నాను.

గత కాంగ్రెసు ప్రభుత్వం చైర్ పర్సన్స్‌కు అధికారాలను తీసి వేస్తే, నెల్లూరులో వాళ్ళు అందరూ సమావేశం జరిపితే, ఆ సమావేశానికి నేను మంత్రిగా హాజరవడం జరిగింది. వారికి హామీ కూడా యివ్వడం జరిగింది. అలాగే కళామందిరంలో యిక్కడ సమావేశం ఏర్పాటయినప్పుడు ముఖ్యమంత్రిగారు వాళ్ళకు హామీ ఇచ్చారు. చైర్ పర్సన్స్‌కు అధికారాలు యివ్వడం జరిగింది. ఈ విషయం ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మేయర్స్ విషయం గూర్చి సభ్యులు అడిగారు. సుబ్బరాజుగారు అడిగినట్లుగా మేయర్స్ అన్నదానిని ఏదో మన ఒక్క రాష్ట్రంలో యివ్వవలసింది కాదు. దేశవ్యాప్తంగా వున్న పాలసీని అధ్యయనం చేసి చేయవలసి వుంది. కనుక తప్పనిసరిగా ఈ విషయంలో మేము ఆలోచన చేస్తామని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారితో కూడా ఈ విషయం ప్రస్తావించడం జరిగింది.

ఇక హైదరాబాదు నగరాన్ని మెగా సిటీగా మార్చడానికి సంబంధించి. యిక్కడ వున్న స్కై ఓవర్ బ్రిడ్జిల గూర్చి హైదరాబాదుకు మంచినీటిని కృష్ణా నుంచి యిక్కడకు తేవడం గూర్చి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని మనవి చేస్తున్నాను.

ఈ స్కైఓవర్ బ్రిడ్జెస్ గురించి 6 ప్యాకేజీలు ఉన్నాయి. వీటికి 54 టెండర్స్ వచ్చాయి. వీటిని రెండు నెలలలో పూర్తి చేస్తాము. కనీసం 6,7 నెలలలో పూర్తి చేస్తాము. మొత్తం ప్యాకేజీలు, 18 పనులు ఉన్నాయి. 3 ప్యాకేజీలను క్లియర్ చేసి అవార్డు పాస్ చేశాము. ఇంకో 3 ప్యాకేజీలు 10, 15 రోజులలో కంప్లీట్ చేస్తాము.

హైదరాబాదుకు కృష్ణా వాటర్‌ను తీసుకురావడం గూర్చి, మంచినీటి గురించి, మద్రాసుకు నీరు యివ్వడం గురించి కొన్ని అనుమానాలు వెల్లడించారు. మద్రాసుకు నీరు యిచ్చేరు. హైదరాబాదు ఏమి పాపం చేసుకుంది అని బాల్‌రెడ్డి గారు అంటున్నారు. మద్రాసు నగరానికి నీరు యిచ్చేటప్పుడు మేము కరవు ప్రాంతం, క్షామ ప్రాంతం అయిన రాయలసీమ ప్రాంతానికి మంచినీరు, సాగునీరు కూడా యివ్వడం జరిగింది. అలాగే కృష్ణా వాటర్‌ను హైదరాబాదు నగరానికి అనుకున్న టైములోనే తేవడానికి ప్రయత్నం

చేస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఇంకేమైనా అనుమానాలు వుంటే మీరడగండి. తప్పకుండా మీ అనుమానాలను నివృత్తి చేస్తాను. డిమాండ్ అన్నింటి మీదా చాలా వరకు కట్‌మోషన్స్ గౌరవ సభ్యులు పెట్టారు. వాటిని పెద్ద మనసుతో ఉపసంహరించుకుని డిమాండ్స్ అన్నింటినీ ఆమోదించవలసిందిగా తమ ద్వారా సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, నెంబర్ 7 ఆబ్కారీ శాఖ పద్దును ఆమోదించవలసిందిగానూ, అలాగే లేబర్ మినిస్టరు ప్రవేశపెట్టిన 43వ నెంబరు డిమాండును కూడా ఆమోదించి కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Speaker Sir, the Hon'ble Member in his speach said that the Community centres are not necessary for minorities. But, Sir, we have found that there was a good responsible to these minority community centres. The Government had also increased the amount towards construction of more minority community centres in the state. Then he has aksed for revised guidelines for lending direct loans instead of margin money. The targets earmarked for the last year were almost fulfilled. Rs. 13.2 crores is the margin money and about 60,273 people have been benefitted from this. The total amount including the bank assistance was Rs. 55.20 crores. This year, we planned an expidenture of Rs.10 crores to benefit 30,000 people. We expect Rs. 40 crores disbursement. This is the fact of the thing. I request all the Members to pass the Demands.

5.30

SRI CH.VIDYASAGAR RAO: Mr. Speaker, Sir, I want to draw your attention to a particular thing mentioned in the Police Demand because I am not able to understand the language in the Demand. I request the Hon'ble Minister for Finance to give a clarification. In Page 3: Law and Order of the Police Administration Demand it is mentipned like this: Para 2.1. "On the Law and Order front, Police have had a compled role in dealing with the violence of the Left Wing extremists particularly, the PWG

factions and Political crime and caste conflicts apart from the agitations of organised groups including the students, trade unions and others. Police acquitted themselves very well in dealing with all the above situations as can be seen from the arrests and seizures made and the promptness with which culprits were caught and brought to book." What is this acquittal? I do not understand.

(Laughter)

Why I am reading this particular sentence is, I thought that the Police qcquitted themselves. దీనికి ఇంపార్టెన్స్ ఇచ్చేవాడిని కాను. ఇప్పుడు ఉన్న బిల్స్ డిమాండ్స్‌లో ఎన్ని డిమాండ్స్ పైర్ అయినాయి? నక్సలైట్లు ఎన్ని తుపాకులు తీసుకుని పోయారు? అది చెప్పాలి. ఇకపోతే హోం మినిస్టరుగాను ఇంట్లో దాచుకొన్నారా? ఈ సెంటెన్స్ ఏమిటి? దీని ఇంపార్టెన్స్ ఏమిటి?

I request the Hon'ble Minister for Finance to read it and say whether it is correct or not. If it is incorrect, how to correct it?

మిస్టర్ స్పీకర్:- గ్రమటికల్ మిస్టేక్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎక్విటెడ్ పెర్‌ఫార్మెన్స్ క్రిందకు వస్తుంది.

శ్రీ కె.బాపిరాజు:- వారు తప్పులు చేస్తుంటారు వేవను సరిపెట్టుకొంటుంటాము. అధ్యక్షా, చాలా డిమాండ్స్ ఉన్నాయి కాబట్టి ఎక్కువ టైం తీసుకోకుండా మంచితనంతో వదిలివేస్తున్నాము. మీ ద్వారా ఒక మాట ఎ.సి.డి.పి ఫండ్స్ గురించి 95-96కు సంబంధించి నిన్న మొన్న రిలీజ్ అయింది. ఇంకా 96-97కు దిక్కే లేదు. కాబట్టి 95-96 వర్క్స్ పూర్తి చేయాలంటే డిసెంబర్ దాటిన తరువాత ఫర్‌దర్ ఎక్స్‌పాన్షన్ వీలు కాదని ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చింది కాబట్టి, 96-97కు కూడా జనవరి లోపల ప్రపోజల్ తీసుకుని డబ్బులు ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. మిగిలినవి తరువాత చూసుకుందాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU: If there are any difficulties in the kind of working of the scheme we will sort out. With regard to any fresh allotment as and when we are able to take up such a scheme, we will take it up.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, మన రాష్ట్రంలో టూరిజంలో అభివృద్ధి చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటోంది. సమాచార పౌర సంబంధాల శాఖను సమర్థవంతంగా పనిచేయించడానికి ప్రభుత్వం చర్యలు

తీసుకొంటుందని మీ ద్వారా తెలియజేస్తూ, ఈ రెండు పద్దులను సభ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

DEMAND NO.XXI - URBAN DEVELOPMENT - Rs. 165,32,37,000/-

MR. SPEAKER: The question is:

To reduce the allotment of Rs. 165,32;37,000/- for Urban Development by Rs. 100/-

జంటనగరాలలోని వివిధ ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేనందులకు. మురికివాడలకు సరియైన, కరెంటు, రోడ్లు మంచినీటి సౌకర్యాలు లేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించుటకు గాను బడ్జెట్‌లో నిధులు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరంలో శ్రీరామనగర్, లక్ష్మినగర్ మరియు ఆరోరా నగర్ ప్రాంతాల్లో మంచి నీటి కొరత తీర్చటంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరంలో గల అశోక్‌నగర్, వెంకటరమణ కాలనీల్లో కనీసమైన రహదారి వసతి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరంలో గల 11 ఎలిమెంటరీ పాఠశాలల నిర్మాణాన్ని ప్రారంభించి 4 సం.లు గడిచిననూ పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరానికి ఒక ఐ.ఎ.ఎస్ ఆఫీసరును రెగ్యులర్ కమిషనర్‌గా నియమించమని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్ననూ ప్రభుత్వం స్పందించనందుకు, నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development

by Rs. 100/-

కర్నూలు నగరపాలికా సంస్థ ద్వారా షెల్టర్ అప్ గ్రేడేషన్ కొరకు పేదలు దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంవత్సరాలు దాటినా పై స్కీము ప్రకారం సహాయంనందించడంలో జరిగిన వైఫల్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరంలో ఇందిరాగాంధీనగర్, రోజా, జంపాల శివయ్య నగర్ తదితర ప్రాంతాల్లో పేద ప్రజలు ఎన్నో సం.లుగా కోరుచున్ననూ వారికి కమ్యూనిటీ లెట్రిన్స్ నిర్మించటంలో జరుగుతున్న నిర్లక్ష్యానికి, జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

కర్నూలు నగరంలోని మురికివాడలనభివృద్ధిపర్చుటకు అక్కడ కనీస పౌర సౌకర్యాల కల్పనకు ఎన్నిసార్లు.విన్నవించిననూ అవసరమైన నిధులు మంజూరు చేయడంలో జరుగుతున్న నిర్లక్ష్యానికి, జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి బాలనగర్ మండలం భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీకి చెందిన సర్వే నెం. 169, 171, విస్తీర్ణము ఎ.15.00 భూమిని పాల నర్సింహారెడ్డి, పాల ప్రతాపరెడ్డిగారు రికార్డ్‌లను తారుమారు చేయించినారు, దానిపై నేను దరఖాస్తు చేసినా నేటివరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

బాలానగర్ మండలం కూకట్‌పల్లి గ్రామంలో సర్వే నెంబరు 50, 1092, మొదలగునవి పాల నర్సింహ్మారెడ్డి, ప్రతాపరెడ్డి అనువారు సుమారు 400 ఎకరాల భూమిని అర్బన్ లాండ్ సీలింగ్‌కు డిక్లరేషన్ చేయకుండా వున్నా దానిపై నేను దరఖాస్తు చేసి ప్రభుత్వాన్ని జోక్యం చేసుకోమని కోరినా చర్య తీసుకొనని దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

నల్లగొండ మునిసిపాలిటీలో యు.బి.ఎస్.పి, పి.యం.ఐ.ఇ.పి క్రింది లబ్ధిదారులకు బ్యాంకులు ఋణము ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

నల్లగొండ పట్టణంలో ఇన్‌సెంటివ్ గ్రాంటు క్రింద మంజూరి అయిన నిధులతో వేసిన దార్లు సరిగా చేయక లేచిపోయి డబ్బు దుర్వినియోగము అవుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

నల్లగొండలో యున్న పబ్లిక్ హెల్త్ ఇ.ఇ. కార్యాలయమునకు తరలించిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా బాలానగర్ మండలం కూకట్‌పల్లి గ్రామంలో సర్వే నెంబరు 50, 1092, మరికొన్ని సర్వే నెంబర్లు పాల నర్సింహ్మారెడ్డి, పాల ప్రతాపరెడ్డి అనే వారలు సుమారు 400 ఎకరాలు భూమి అర్బన్ లాండ్ సీలింగ్‌కు ఉన్నప్పటికీ ఎక్సెమ్షన్ ఇవ్వకుండా ఉన్న దానిపై నేను ప్రభుత్వానికి దరఖాస్తు చేసినా నేటికీ చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

మిర్యాలగూడ పట్టణములో పక్కా ఇండ్ల నిర్మాణము మంజూరు లేదా పక్కా ఇండ్లు కావాలని కోరినప్పటికీ మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

మిర్యాలగూడ మున్సిపాలిటీకి వాడపల్లి కృష్ణానది నుండి మంచి నీళ్ళు స్కీమ్ మంజూరు చేయాలని అనేకార్లు కోరినప్పటికి ఫలితం లేనందున నిరసనగా

For failure to conduct Elections for Municipalities and Municipal Corporations.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

అర్బన్ డెవలప్‌మెంట్‌లోని లోపాలు సవరించబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 165,32,37,000/- for Urban Development by Rs. 100/-

జంటనగరాలకు మరియు రాజమండ్రి మొదలకు కార్పొరేషన్ల ఎన్నికలు

జరుగుటకు అవసరమైన చర్యలు సత్వరముగా తీసుకొనునందుకు నిరసనగా.

(Pause)

The Cut motions were negatived.

DEMAND NO.XXXVI - RURAL DEVELOPMENT - RS. 859,07,31,000/

MR. SPEAKER: The question is:

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలో రక్షిత మంచినీటి సరఫరా సక్రమంగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మం జిల్లా ఎర్రాపాలెం మండలం కానవరం బి వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని పటిష్ఠంగా నిర్మించడం లేదని, ఫిర్యాదు చేసినా, నాణ్యత కలిగిన బ్రిడ్జి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

యల మంచిలి మండలం మట్లపాలెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణకు ఫెన్‌సింగ్, ప్రహరీగోడ లేనందుకు వెంటనే నిర్మించమని కోరియున్నాను. ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము వొమ్ము గిక్కాల గ్రామ పంచాయతీలో ఎలిమెంటరీ పాఠశాల భవనము కూలిపోవుటకు సిద్ధముగా వున్నప్పటికీ సొంత భవనము నిర్మాణమునకు గ్రాంటు మంజూరు చేయమని అనేకసార్లు కోరియున్నాను ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామ పంచాయతీలో ఎలిమెంటరీ పాఠశాలకు సొంత భవనము లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుచున్నను వెంటనే సొంత భవనము నిర్మాణమునకు గ్రాంటు మంజూరు చేయమని కోరిననూ యింతవరకూ మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development

by Rs. 100/-

యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామములో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణకు ఫెన్‌సింగ్ మరియు ప్రహరీగోడ నిర్మాణం చేయమని కోరియున్నాను. ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

కొడమంచిలి గ్రామము (ఆచంట మండలము)లో ఉన్న జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణకు ఫెన్‌సింగ్ లేకపోవడము అనేకసార్లు కోరియున్నాను. ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

వల్లూరు గ్రామ పంచాయతీలో అన్ని జిల్లా ప్రజాపరిషత్ ప.గో. జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణకు ఫెన్‌సింగ్ నిర్మించమని అనేకసార్లు కోసినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలం కరుగోరిమల్లి గ్రామము వద్ద యిలపకుర్రు కోడమంచిలి రోడ్డు మధ్యన డ్రైనుపై ఉన్న బ్రిడ్జి కూలిపోవుటకు సిద్ధంగా ఉన్ననూ యింతవరకూ ఈ బ్రిడ్జి నిర్మాణం చేయుటకు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ప.గో. జిల్లా గుమ్ములూరు నుండి భీమలాపురం జిల్లా పరిషత్ రోడ్డు అతిదారుణంగా గోతులుపడి ఉన్నను బి.టి. రోడ్డు చేయుటకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయమని కోరియున్నాను. బి.టి. రోడ్డు చేయుటకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ప.గో. జిల్లా యిలపకుర్రు నుండి కొడమంచిలి జిల్లా పరిషత్ రోడ్డు చాలా అధ్వాన్నంగా పాడయి గోతులు పడియున్నందున ఈ రోడ్లు వేయు నిమిత్తము 25 లక్షల రూ.ల మంచినీరు చేయమని కోరిననూ యింతవరకూ రోడ్లు వేయుటకు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలము కందరవల్లి గ్రామ పంచాయతీ యిలవకుర్రు పాడమంచలి రోడ్డు మధ్యలో కైనుపై ఉన్న బ్రిడ్జి కూలిపోవుటకు సిద్ధంగా వున్నందున బ్రిడ్జి నిర్మాణము చేయుటకు గ్రాంటు మంజూరు చేయమని కోరినను యింతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలము పెనుమర్రు గ్రామము నుండి దొడ్డిపల్లి పాలూరు అర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు వేయమని కోరినను యింతవరకు రోడ్డు వేయడానికి యింతవరకు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామము కరెంటు లోడు తక్కువగా ఉన్నందున 63 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ బదులుగా 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయమని కోరినను యింతవరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట పంచాయతీ వంగతోళ చెర్వు నుండి కొఠాలపర్రు డ్రైను వరకు రోడ్డు వేయమని అనేకసార్లు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పెనుగొండ మండలం దేవగ్రామ పంచాయతీ ఆఫీసు నుండి కాఠాలపర్ర డైనుపై నిర్మించి బ్రిడ్జి వరకు పెళ్ళి కూతురు రమ్మ చెర్వు వీరియా రోడ్డు వేయమని గ్రాంటు కోరినను యింతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట నుండి ములపర్రు వరకు జిల్లా పరిషత్ రోడ్డును బి.టి. రోడ్డు వేయమని కోరినను యింతవరకు ఏటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలం జిన్నూరు గ్రామము నుండి జిన్నూరు పాలెం వరకు రోడ్డు చేయమని కోరినను యింతవరకు ఎటువంటి గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము పెనుమదం గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను ప్రహరీగోడ, ఫెన్‌సింగ్ కల్పించమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము వీడంగి గ్రామము నుండి వీడంగి పాలెం వరకు రోడ్డు బాగా పాడయినందున రోడ్డు వెంటనే చేయమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలము కరుగోరుమల్లి గ్రామములో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణకు ప్రహరీగోడ, ఫెన్‌సింగ్ లేనందున వెంటనే నిర్మించటానికి తగు గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలం శేషమ్మ చెర్వు గ్రామ పంచాయతీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నుండి శేషమ్మ చెర్వు గ్రామము లోపలికి జిల్లాపరిషత్ రోడ్డు బాగా పాడయినందున ఎన్నిసార్లు కోరినను యింతవరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము పోడూరు నుండి పండిత నెల్లూరు వెళ్ళే మండల పరిషత్ రోడ్డు చాలా అధ్వాన్నంగా పాడయి గోతులు పడినందున రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పెనుగొండ మండల పరిషత్ ప.గో. జిల్లా అసిస్టెంటు మంచినీరు ఇంజనీరు

శ్రీ సలీమ్ శాసనసభ్యుడనయిన నన్ను దుర్భాషలాడి, అవమానించి, బూతులు తిట్టి, ప్రారంభోత్సవాలకు నన్ను పిలవకుండా అవమానించాడని ఇ.ఎన్.పి.పి.ఇ పంచాయతీ రాజ్ వారిని అనేకసార్లు కోరినను చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము మట్టువర్రు గ్రామము నుండి పెనుమడం గ్రామము వరకు ఉన్న రోడ్లు పాడయినందున రోడ్డువేయమని కోరినను ఇంతవరకూ గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

యలమంచిలి మండలం అబ్బిరాజు పాలెం గ్రామము నుండి దొడ్డిపట్ల-పాలకొల్లు ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు వేయడానికి గ్రాంటు మంజూరు చేయమని కోరినను ఇంతవరకు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

ఆచంట మండలము ఎ. వేమవరం గ్రామములో వీవర్స్ సొసైటీలో లూమ్‌లెస్ లోన్లు రీడియల్‌గా కాకుండా 80 లోన్లు మంజూరు చేసినప్పుడు నేను ఫిర్యాదు చేయగా వేరొక 80 నుండి మంజూరు చేయమని కోరగా మంజూరు చేస్తామని చెప్పినను ఇంతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము వేడంగి గ్రామ పంచాయతీ వేడంగిపాలెంలో త్రాగడానికి మంచినీరు లేనందున మినీ వాటర్ స్కీము మంజూరు చేయమని కోరినను ఇంతవరకు చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలము జిన్నూరు పంచాయతీ జిన్నూరు పాలెంలో త్రాగడానికి నీరు లేనందున మినీ వాటర్ స్కీము మంజూరు చేయమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment Rs. 859,07,31,000/- for Rural Development by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలం, పోరండ్ల గ్రామం నుండి చిప్పలపల్లి

గ్రామం వరకు రోడ్డు నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గంలోని కందుకూర్ మండలము, పులిమామిడి నుండి ధన్నోరము గ్రామం వరకు రోడ్డు మరమ్మతు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము చాంద్‌కాన్‌గూడెం గ్రామం నుండి, ఆరుట్ల గ్రామం వరకు రోడ్డు నిర్మాణము ఆపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము బండలేమూర్ గ్రామం నుండి నల్గొండ జిల్లా నారాయణపురం మండల లింకురోడ్డు ఆపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము, సాయిరెడ్డిగూడెం నుండి, ఉట్లపల్లి, గిరిజన తండాలమీదుగా తాడిపర్తి గ్రామం వరకు రోడ్డు నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము ఆరుట్ల గ్రామం నుండి, నల్గొండ జిల్లా నారాయణపురం మండలంలోని కొడలబావితండా దగ్గర నుండి వేయుచున్న రోడ్డును ఆపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలము కొంగరవిర్యాల గ్రామం నుండి, ఇబ్రహింపటన్ మండల లింక్ రోడ్డువరకు మరమ్మతు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము, దావూద్‌గూడెం గిరిజన తండాకు 50 సంవత్సరాల స్వాతంత్ర్యము తర్వాత కూడ రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము నుండి నాగార్జునసాగర్ లింక్ రోడ్డు యాచారం మండలం వరకు మరమ్మతు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

పెనుగొండ మండలము దేవ గ్రామపంచాయతీ నంగతాళచెర్వు నుండి (వయా అరుందతిపేట) కుమ్మడిగర్వు వరకు రోడ్డు బాగా పాడయినందున వెంటనే రోడ్డు వేయమనికోరినను యింతవరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

పోడూరు మండలము వద్దిపర్రు గ్రామములో మంచినీరు త్రాగడానికి అవకాశము లేనందున మంచినీటి వథకము మంజూరు చేయమని కోరినను యింతవరకు ఎటువంటి గ్రాంటు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

జనగామ డివిజన్‌లో బలహీనవర్గాల వేదలకు (బి.సి లకు) జీవనాధార బావులు, ఇన్‌వెల్ బోర్స్‌కు మంజూరి ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

లింగాలఘనపురం మండలములో నెల్లుట్ల నుండి పాకుర్తి వరకు రోడ్డు రిపేర్ చెయ్యాలని చెప్పిన దాని గురించి పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

ఆచంట మండలము శేషమ్మచెర్వు గ్రామములో త్రాగడానికి మంచినీరు లేనందున మంచినీటి వథకము మంజూరు చేయమని కోరినను యింతవరకు మంజూరు కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.859,07,31,000/- for Rural Development by Rs.100/-

పోడూరు నుండి మినిమంచిలిపాడు వెళ్ళే జిల్లా పరిషత్ రోడ్డు గోతులుపడి బాగా పాడయినందున రోడ్డు వేయమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో జడ్.పి రోడ్డు మరియు మండల రోడ్లు మరమ్మత్తు కొరకు స్పెషల్ ఆర్.ఆర్.ఎమ్ గ్రాంటు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములోని 97 గ్రామాలలో ఫ్లోరైడు ప్రాజెక్టు పనులు (ఆర్.డబ్ల్యు.ఎస్) సుమారు 10 నెలల నుండి ఆపివేసి 40 గ్రామాల ప్రజలకు త్రాగునీటికి యిబ్బంది కలిగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గము అయిదు మండలాల్లో ఉపాధి కల్పన హామీ పథకము (ఇ.ఎ.ఎస్) క్రింద మండల లింకు రోడ్లు మరియు రోడ్డు వసతులు లేని గ్రామాలకు రోడ్లు వేయుట అసంపూర్తిగా ఉన్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గ రైతులకు వనరంగ పథకము క్రింద మొక్కలు, కరెంట్ మోటార్లు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గము మహేశ్వరము మండలము మంఖాల్ గ్రామం నుండి ఆర్స్‌గూడెం గ్రామం వరకు రోడ్డు మరమ్మతు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము రామలూరు క్రాస్ రోడ్డు నుండి తుర్కగూడెం రోడ్డు నిర్మాణము ఆపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలము కొంగరరావిర్యాల గ్రామం నుండి

తుక్కుగూడ గ్రామం వరకు రోడ్డు మరమ్మత్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము మాలగూడూరు నుండి కటికేపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణము ఆపివేసినందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందకూర్ మండలము మాదాపూర్ గ్రామం వద్ద 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము కురుమిద్దె గ్రామర నుండి కురుమిద్దె తండా వరకు రోడ్డు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 859,07,31,000/- for Rural Development by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము అగర్‌మియాగూడెం గ్రామం నుండి కొంగరకలాన్ గ్రామం వరకు నిర్మాణము చేయుచున్న రోడ్డును ఆపివేసినందుకు నిరసనగా.

